Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

97/2

ఎఱ్ఱన జనజీవన చిత్రణ

డా॥ పాపిరెడ్డి నరసింహారెడ్డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Foundation C

. Gurukul Kan

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎల్లూన జనజీవన చిత్రణ

DONATION

FORWARDED FREE OF COST
AND WITH THE BEST COMPLIMENTS
OF THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA, NEW DELHI.

డా॥ పాపిరెడ్డి నరసింహారెడ్డి
తెలుగు అధ్యయనశాఖ,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

9712

ఈ గ్రంథ ముద్రణకు తెలుగు విశ్వవిద్యాలయం వారు
ఆర్థిక సాయం అందించారు.

శ్రీనివాస మురళీ పబ్లికేషన్స్
తిరుపతి

1991

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎట్టిన జనజీవన చిత్రణ

శ్రీనివాస మురళీ పబ్లికేషన్స్-8
సర్వసామ్య సంకలితం

ప్రథమ ముద్రణ
1000 ప్రతులు

వెల రూ॥ 30/-

ప్రతులకు
శ్రీమతి. పి. ప్రభావతమ్మ
15-89(1), పద్మావతీనగర్
తిరుపతి - 517 502.

ముద్రణ :
క్రిష్ణా ప్రింటింగ్ ప్రెస్,
హరినాథవీధి,
రాయచోటి - 516 269.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

..........అంకితం

ఆత్మీయ గురువులు
ఆచార్య జి. యస్. రెడ్డి గారికి

*   *   *

నన్నొక వ్యక్తిగా
సాంఘిక శక్తిగా
తీర్చిదిద్దిన మహామనీషి
మీరు....................

*   *   *

ఇన్నాళ్ళూ గురువుగా
ఇప్పుడు దివ్యాత్మగా
నడిపిస్తున్నారు నన్ను
భావి గమ్యాల వైపు

*   *   *

మాష్టారూ..............
మీ ఆశయసాధన గమ్యాల్ని
సాధించే సత్ప్రయత్నంలో
పయనిస్తున్నాం
మీ కీర్తి చంద్రికల్లో
దీవించండి...మాష్టారూ!

*   *   *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతా సుమాంజలి

నా పరిశోధనకు ఊపిరులూదిన, సాహిత్యపోటీల్లో సదా వెన్ను తట్టే మహామనీషి ఆచార్య జి. యస్. రెడ్డి గారికి కృతజ్ఞతా సుమాంజలులు.

నా శ్రేయోభిలాషులు, పెద్దలుఅయిన ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి గారికి, ఆచార్య జి. నాగయ్యగారికి కృతజ్ఞతానతులు.

నాకు వీపునామూపునా ఉంటూ నా అభ్యుదయమే తమ అభ్యుదయంగా భావించే మిత్రత్రయం డా॥ యస్జీడి. చంద్రశేఖర్, డా॥ ఇ. చంద్రమౌళి, డా॥ డి.సి. రెడ్డిలకు కృతజ్ఞతలు.

గ్రంథ రచనాసందర్భంలో శ్రమించిన పరిశోధక విద్యార్థులు డా॥ వి. గోపాల్ రెడ్డికి, శ్రమకోర్చి ఈ పుస్తకప్రతుల్ని స్వయంగా ఒంగోల్ తీసుకెళ్ళి ఎఱ్ఱనపీఠానికి సమర్పించిన శ్రీ యల్. విజయ కృష్ణారెడ్డికి కృతజ్ఞతాశీస్సులు.

నా పరిశోధనకు తగిన సౌకర్యాల్ని హార్దికంగా సమకూర్చే నా శ్రీమతి ప్రభావతికి.

'డిస్టర్బెన్స్' చేయకుండా నా గ్రంథరచనను సాగనిచ్చిన చిరంజీవులు శ్రీనూ, మురళిలకు కృతజ్ఞతాదీవెనలు.

ఈ పుస్తకం అసూర్యంపశ్య కాకుండా ముద్రణకు ఆర్థికసాయం చేసిన తెలుగు విశ్వవిద్యాలయాధికారులకు కృతజ్ఞతలు.

ఈ పుస్తకాన్ని అతితక్కువ సమయంలో ముద్రించి యిచ్చిన శ్రీ పి. రామాంజులురెడ్డికి (క్రిష్ణా ప్రింటింగ్ ప్రెస్, రాయచోటి) కృతజ్ఞతలు.

రచయితకు మేధోబంధువులు పరితలు. ఈ పుస్తకం చదవబోతున్న మీ కందరికీ కృతజ్ఞతా సుమాంజలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

ముందుమాట

1. సమకాలీన సమాజంలో కవిగా ఎఱ్ఱన 1

1.1. కవివంశం 3 2. ఎఱ్ఱనగుణగణాలు 4 3. ఎఱ్ఱనలక్షణాభిధేయాలు 5 4. ఎఱ్ఱన పూర్వరచనలు 6 5. ఎఱ్ఱన కవితా సామర్థ్యం 6 6. కావ్యప్రశస్తి 7 7. ఎఱ్ఱనపాటించిన కవి సంప్రదాయాలు 8 8. ముఖ్యాంశాలు 8 సూచికలు 10

2. ఎఱ్ఱననాటిరాజకీయ పరిస్థితులు 12

2.1. రాజు 12 1. రాజు అవసరం 13 2. రాజుపట్టాభిషేకం 13 3. రాజువేషం 14 4. ఆదర్శవంతుడైనరాజు 15 5. రాజాస్థానం-ఆస్థానమర్యాదలు 16 6. రాజుకర్తవ్యాలు 19 7. రాజు-వర్గత్రయం 22 8. రాజుకీర్తి-అపకీర్తి 24 9. రాజులపతనం 26 10. రాజు-రాజ్యం 28 11. రాజధాని 28 12. రాజు-పరివారం 30 13. మంత్రాంగం-36 14. దుర్గరక్షణ అప్పగింత 37 15. దౌత్యం 38 16. శత్రుస్నేహితులు 39 17. యుద్ధసన్నాహం 40 18. దండెత్తడం 40 19. యానం-సైన్యంవిడియడం 41 20. పురసంరోధం 42 21. ఉత్తమవాహనఅవసరం 42 22. అనంతసైన్యం 42 23. యుద్ధం 42 24. పరాజితులపాట్లు 43 25. పరాజతుల అవమానాలు 44 26. శత్రురాజులకు శిక్షలు 44 27. శత్రువుల్నిచంపడం 45 28. ప్రజలపాట్లు 46 29. విక్రమాభివందనం 46 30 బిరుదాంకాలు 47 31. ప్రత్యేక గౌరవాలు 49 సూచికలు 49

3. ఎఱ్ఱన నాటి సాంఘిక పరిస్థితులు 56

3. పరిచయం 56 3.1. కులం 56 1. బ్రాహ్మణులు 57 2. రెడ్లు 60 3. వైశ్యులు 64 4. యాదవులు 65.

3.2 [illegible]పురం — పౌరులు 65

1. ద్వారకాపురి 66 2. వైకుంఠపురం 67 3. రత్నావతీపురం 69 4. నగరం 69 5. గృహాలు 69 6. పౌరులు 70.

3.3. పల్లె-పల్లీయులు 70 1. సంఘీభావం 71 2. మంతనాలు 71 3. బండికింద పడుకోబెట్టడం 71 4. ఘోషం 71 5. గోపాలుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గృహాలు 74 6. గోపాలుల వృత్తి 75 7. చల్లచిలకడం 75 8. గోవులు 75

5. పశుపాలన 76 6 గోపులశ్రీమంతత్వం-అతిథిపూజ 77 7.అతివృష్టితో గోనాశనం 77 8. జడి-గొడుగు 78 9. పొగరుకోడెలఆగడాలు-వాటినిపట్టేవిధం 78 10.అప్పనాలు79 11.న్యాయపాలన79 12. పల్లెలనివాసయోగ్యత 80 13. వలసవెళ్ళడం-విడియడం 80 14. అమూల్యవస్తుగోపనం 81 15. దర్శనోత్సుకత 82

3.4. ప్రజలఆహారపద్ధతులు 82 1. చతుర్విధాన్నాలు 82 2 పాయసం - పిండివంటలు - చల్దివంటకం 82 3. విచిత్రాహారాలు 83 4. కూడు, కూరలు 83 5. గోపాలుల గిరియజ్ఞనైవేద్యం 83 6. విప్రభోజనాలు 83

3.5. ఆరోగ్యం - వైద్యం 83 1. దౌహృద లక్షణాలు 84 2. శిశుపోషణ 85 3. తల్లిచనుబాలు గొప్పదనం 87 4. వైద్యం 87 5. గోవులరోగాలు - వైద్యం 88

3.6. వేషభూషణాలంకారాలు 89
1. స్వరూపం 89 2. అలంకరణ 91 3. వస్త్రాలు 92 4. ఆభరణాలు 93 5. మైపూతలు 94 6. అద్దంలోచూచుకోవడం 94 7. శోకచిహ్నాలు 95 8. ఏనుగుల అలంకరణ 95.

3.7. వినోద విలాసాలు - ఆటలు, ఉపచారాలు 95
1. వినోదాలు 95 2. విలాసాలు 97 3. ఆటలు 100 4. శిశిరోపచారాలు 102. సూచికలు 103

4. ఎఱ్ఱన నాటి సాంస్కృతిక పరిస్థితులు 115
4.1. మతం 115 1. వైదికమతం 115 2. దైవసాక్షాత్కారమార్గాలు 116 3. యజ్ఞం 117; 4. మంత్రం 118 5. పూర్వ కర్మఫలం 118 6. యోగం 119 7. గురువు 120 8 శైవం 121 9. హరిహరాద్వైతం 122 10. గుళ్ళు - దేవోద్యానాలు 122 11. క్షేత్రం 123 12. తీర్థం 124 13. క్షేత్రదైవం 125 14. మఱికొన్ని క్షేత్రాలు-తీర్థాలు 125 15. మతసాహిత్యం 127.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.2. ఆచారవ్యవహారాలు 128

1. గోవుపావిత్ర్యం 128 2. దానధర్మాలు 129 3. అతిథిసేవ 131 4. షోడశకకర్మలు 132 5. పరలోకక్రియలు 132 6. నోములు 133 7. వటప్రదక్షిణం 133 8. ఉత్సవాలు - జాతరలు 133 9. మైత్రీశపథం 135 10. పెద్దలకిచ్చేగౌరవం 135 11. ఇలువేల్పులపూజ 136.

4.3. నమ్మకాలు 136

1. శుభలక్షణాలు 136 2. శుచిత్వం 136 3. శుభసమయం 137 4. శుభశకునాలు 137 5. దుశ్శకునాలు 138 6. దృష్టితీయడం 139 7. అభిచారిక విధి 139 8. భూతావేశం 140; 9. కల 140 10. రక్తబలిమొదలైనవి 141 11. ఉత్తరక్రియలు 141 12. వైద్యంలో నమ్మకాలు 142.

4.4. కళలు 142

1. సంగీతం 142 2. నృత్యం 144 3. చిత్రలేఖనం 146 4. సూచికలు 148.

5. ఎఱ్ఱననాటి సమాజంలో స్త్రీ 156

5.1. కన్య శుభలక్షణాలు 156

5.2. వధువు 157

1. కన్యాశుల్కం 158 2. అరణం 158. 3. పెళ్ళిలాంఛనాలు 158

5.3. గృహిణి 159 5.4. తల్లి 160 5.5. పతివ్రతాతత్త్వం 161 5.6. స్త్రీ అభద్రత 162 సూచికలు 163

ముందుచూపు 165

ఉపజీవ్య రచనలు 166

-oso-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముందు మాట

'ఎఱ్ఱన రచనలు - సమాజ చిత్రణ' అనే అంశంమీద 1988 సంవత్సరానికి ఎఱ్ఱన పీఠంవారు సిద్ధాంతవ్యాసాలపోటీ పెట్టడం హర్షణీయం, అభినందనీయం.

ఈ సాహిత్యస్పర్థను సద్వినియోగం చేసుకోవాలనే తపనతో, సాహిత్యపోటీల్లో పాల్గొనే పిచ్చితో నేనూ గ్రంథం రాయాలనుకున్నాను. అనుకున్నదే తడవుగా పరిశోధన ప్రారంభించాను. ఉన్న సమయం 5½ నెలలు. 'భారతభారతీ సముద్రం'లాగా 'ఎఱ్ఱనసాహితీ సముద్రం' ఈదగలనా? అని శంకించినా, ప్రయత్నం చేయడంలో తప్పులేదనుకున్నాను.

ఎఱ్ఱనరచనలు రామాయణం, భారతారణ్య పర్వశేషం, హరివంశం, నృసింహపురాణం. వీటిల్లో మొదటిది నామమాత్రావశిష్టం, మిగిలినవి దాదాపు ఆంధ్రీకరణలు. ఈకావ్యాల్లో అమూలకం ఎంత? సంస్కృత మూలకావ్యాల్లో ఉండే సాంఘిక విషయాలు భారతం, హరివంశం, బ్రహ్మాండ పురాణ రచనాకాలాలనాటివి అవుతాయి. కానీ ఎఱ్ఱనకాలం నాటివి కావుగదా! కాబట్టి ఎఱ్ఱన రచనల్లో స్వతంత్ర కల్పనలు ఏవి ఉన్నాయో అవి వెదికితే సరిపోతుందనుకున్నాను.

ఈగ్రంథభవనానికి నాలుగుమూల స్తంభాల్లాగా నాలుగు పి హెచ్.డి. సిద్ధాంతగ్రంథాలు ఉపయోగించుకున్నాను. మొదటిది మా గురువుగారు ఆచార్య వి. రామచంద్రగారి 'A Critical Study of Errapreggada's Works'. 2. తెలుగులో హరివంశములు డా॥ పి. యశోదా రెడ్డిగారిది. 3. డా॥ గోదావరీభాయిగారి 'ఎఱ్ఱయ తీర్చిన హరివంశం 4. డా॥ ఓగేటి అచ్యుతరామశాస్త్రిగారి 'ఎఱ్ఱన అరణ్య పర్వశేషము.'

పై గ్రంథాల్లో అమూలకాలు, ఎఱ్ఱన కల్పనలు అని చెప్పిన ప్రతిపద్యం చదివి, సమాజాన్ని చిత్రించే అంశాలు కార్డుల్లో ఎక్కించాను. ఆ కార్డుల ఆధారంగా పరిశీలించిన అంశాలే ఈ గ్రంథానికి మూల సామాగ్రి.

నా పరిశీలనకు అనువుగా ఈ సిద్ధాంతగ్రంథం. ఐదు అధ్యాయాలుగా రూపుదిద్దుకొంది. అవి: 1. సమకాలీన సమాజంలో కవిగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎఱ్ఱన. 2. ఎఱ్ఱననాటి రాజకీయ పరిస్థితులు 3. ఎఱ్ఱననాటి సాంఘిక పరిస్థితులు 4. ఎఱ్ఱననాటి సాంస్కృతిక పరిస్థితులు 5. ఎఱ్ఱననాటి సమాజంలో స్త్రీ అనేవి. ఈ అధ్యాయాల్లో తగినవిధంగా శీర్షికలు, ఉప శీర్షికలు పెట్టుకుంటూ, వాటిని తగిన రెఫరెన్సుగ్రంథాల్తో పోల్చుకుంటూ గ్రంథాన్ని రచించడం జరిగింది.

నిర్ణీతగడువు తీరడానికి ఒకటిరెండు రోజులు ముందుగా ఈ గ్రంథం ఎఱ్ఱన పీఠానికి మా విజయకృష్ణారెడ్డిని పంపి అందజేయడం జరిగింది.

కొన్నినెలలతర్వాత బహుశా మార్చి 89లోఅనుకుంటా, ఎఱ్ఱనపీఠం కార్యదర్శినుండి ఉత్తరంవచ్చింది-మీపుస్తకానికి బహుమతి వచ్చింది అని. కానీ, అందులో ఉత్తమగ్రంథబహుమతి అనిలేదు. పీఠంవారి కరపత్రంలో ఉత్తమబహుమతి ఒకటే ఉందికానీ మరోబహుమతి ఊసేలేదు. వెంటనే జాబురాశాను-వివరాలిమ్మని.

ఉత్తమగ్రంథ బహుమతి వేరేవ్యక్తికి లభించిందని, ఎఱ్ఱనభవన నిర్మాణం పూర్తిఅయిన సందర్భంగా నాకు ప్రత్యేకబహుమతి - వేయి నూటపదార్లు-ఇచ్చి, శాలువాకప్పిసన్మానం చేస్తాంఅని రిప్లైవచ్చింది.

రెండుసార్లు నాగ్రంథాలకు- తెలుగుసామెతలు-సాంఘికచిత్రణ, ప్రాచీనతెలుగు కావ్యాల్లో తెలుగునాడు-ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ వారి ఉత్తమ గ్రంథరచనకు ఇచ్చే అవార్డులు తెచ్చుకున్ననాకు ఈవిషయం మింగుడుపడలేదు.

అందుకే కార్యదర్శికిరాశాను. 'మీరు నాకోసం ఈసంవత్సరం ప్రత్యేకంగా ఒక బహుమతి సృష్టించి ఇస్తామన్నందుకు కృతజ్ఞతలు నేనున్యాయనిర్ణేతల్ని శంకించడంలేదు. ఉత్తమబహుమతి రానపుడు నా గ్రంథానికి మరోబహుమతి tag తగిలించలేను. మీ 'ఆఫర్'ను అంగీకరించలేనందుకు మన్నించండి' అని. అంతటితో ఆ 'ఛాప్టర్' ముగిసిందనుకున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదంతా జరిగిన సంవత్సరం తర్వాత ఒక ఆచార్యులవారు నాతో అన్నారు.'నరసింహారెడ్డిగారు! మీరు చేసింది ఏమీబాగలేదు' అని 'ఏమిటిసార్' అన్నాను. ఎఱ్ఱన పీఠంవారి బహుమతి తీసుకొని ఉండాల్సింది. ఏదైనా Prize is Prize' అన్నారాయన. 'ఏమోసార్! నాకుమనసొప్పలేదు. ద్వితీయ/ప్రత్యేక బహుమతి తీసుకోవడానికి' అని నేనన్నాను 'నీ పుస్తకంకూడా equally good ఉత్తమ బహుమతివచ్చిన గ్రంథానికి 201 మార్కులు. నీపుస్తకానికి 200 మార్కులు వచ్చాయి' అన్నారు. కొంతనన్ను సముదాయించినట్లుగా, 'దానికేముందిలెండిసార్! వెంట్రుకవాసిలో నేను కర్ణుణ్ణి అయినందుకు no regrets' అని ముగించాను. దీన్తోఎఱ్ఱన పీఠంవారి బహుమతి ప్రహసనానికి తెరపడింది.

నేనుపుస్తకం రాసేటప్పుడే మా ఆచార్యనాగయ్యగారన్నారు. నీకు Prize రాదయ్యా! అని, 'కనీసం ఈ నెపంపెట్టుకొనయినా ఒక పుస్తకం రాస్తానుసార్! Prize రావడం, రాకపోవడం అప్రస్తుతం'అని సమాధానించాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

FORWARDED FREE OF COST
AND WITH THE BEST COMPLIMENTS
OF THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA, NEW DELHI

1

సమకాలీన సమాజంలో కవిగా ఎఱ్ఱన

1. శ్రీ సూర్యసుకవి సంభవుడు, ఎఱపోతసూరి పౌత్రుడు, శ్రీశంకరస్వామి శిష్యుడు, ప్రబంధ పరమేశ్వర, శంభుదాస లక్షణాభిధేయుడు ఎఱ్ఱయకవి. ఈయన కావ్యాలు రామాయణం, హరివంశం, శ్రీమదాంధ్ర మహాభారత అరణ్యపర్వశేషం, నృసింహపురాణం. ఇందులో రామాయణం నామమాత్రావశిష్టం.

సప్తసంతానాల్లో కృతి విశిష్టం. క్రీ॥శ॥ 1161 నాటి ఒక శాసనంలో **(S.I.I. X-151)** "గుడియును, జెఱువును, వనమును, నడరిన నల్లిల్లు, గృతియు నడపెన్నిధియున్, గొడుకులను సప్తసన్తతి నొడఁగూడగ నిలిపి సరనడొప్పెం గీర్తీన్" అన్న పద్యంలో సప్తసంతాన ప్రశంస ఉండి.

హరివంశ కృతిభర్త ప్రోలయ వేమారెడ్డి. అతడు ఇష్టాపూర్తరూపమైన క్రియాకలాపం నిజకర్తవ్యానురూపంగా ప్రారంభించి అగ్రహారాలు విప్రులకిచ్చాడు. చెఱువులు, గుళ్ళు ప్రతిష్ఠించాడు. నిధులు, నల్లిండ్లు నిలిపాడు. తోటలు, సత్రాలు, చలిపందిళ్ళు పెట్టాడు. హేమాద్రి పరికీర్తితమైన వ్రతాలు, దానాలు నిర్వహించాడు. ఇవన్నీ చేశాడు, చేస్తున్నాడు, చేయగలడు.[1] అంతేగాక అప్పటికే 'చేతోమోద మెలర్పరామకథ' ఎఱ్ఱనచేత చెప్పించాడు[2] కూడా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై అంశాల్ని బట్టి చూస్తే నాటి రాజులు కృతిచెప్పిస్తే తప్పతమకు సార్థకతలేదని భావించినట్లు తెలుస్తుంది.

నాటికవులు, రాజులు, సప్తసంతతుల్లో కృతిఒకటే శాశ్వతం అని భావించారు. ఎఱ్ఱన సమకాలికుడు జక్కన. 'వనము,నిధియును నల్లిల్లు,వరసుతులును, జెఱువు,గుడియును,ధరఁ బ్రతిష్ఠితములయ్యేఁ గృతియుఁగైకొన్న సప్తసంతతుల వలనఁగీర్తి సుకృతంబులకును నేఁ గర్తనగుదు'[3] అని సిద్ధమంత్రి 'విక్రమార్క చరిత్ర' రచించి తనకంకిత మిమ్మని జక్కనను అభ్యర్థించాడు.

లలితకళల్లో కవిత్వం, సంగీతం, నృత్యం, శిల్పం, చిత్రలేఖనం ప్రసిద్ధాలు. మనోరంజకాలు. ఎఱ్ఱన"మన్మ్మఖమనీషిత కావ్యకళా కుముద్వతిని" శివేందు చంద్రికలు రక్షిస్తాయన్నాడు.[4] దీన్నిబట్టి ఎఱ్ఱన నాటికే కవిత్వం కళగా ప్రసిద్ధి పొందింది అని తెలుస్తుంది.

కావ్యం కన్యగా తిక్కన నాటికే రూపించబడింది. అందుకే మనుమసిద్ధి, 'ఏ నిన్నుమామయనియెడి దానికిఁదగనిమ్ము' అంటూ తిక్కన రచించబోయే నిర్వచనోత్తర రామాయణ కావ్యకన్యకను కన్యాదానం అడిగాడు.[5]

ఎఱ్ఱన నాటికే కవులు వాగనుశాసనులుగాను, కవి బ్రహ్మలుగాను సమాజంలో కీర్తింపబడ్డారు. ఈ కోవలోనే ఎఱ్ఱన ప్రబంధ పరమేశ్వరుడయ్యాడు. అంటే నాటి సమాజంలో సృష్టికి ప్రతిసృష్టిచేసే దైవాలుగా కవులు పూజనీయులయ్యారు. 'సుకవితాయద్యస్తి రాజ్యేనకిమ్' అన్నకవులు 'నా విష్ణుః పృథివీపతిః' అన్న గౌరవాదరాలకు నోచుకున్న రాజులకన్నా ఉన్నత గౌరవాన్ని స్వీకరించారు. శ్రీనాథుడు కనకాభిషేకాన్ని పొందాడన్నా, పెద్దన పల్లకిని రాయలుమోసి, డాకాలికి గండపెండేరం తొడిగాడన్నా - నాటి కవుల గౌరవస్థితి బోధపడుతుంది.

ఎఱ్ఱన తనవంశం, తల్లిదండ్రులగురించి, తన కవితా లక్షణాల్ని, గుణగణాలు, బిరుదులు, పూర్వరచనలు, సామర్థ్యంలాంటి అంశాల్ని గురించి తన కావ్యాల్లో చెప్పుకున్నాడు. అవి ఆధారంగా ఎఱ్ఱన నాటి సమాజాన్ని మనం ఈ అధ్యాయంలో దర్శించవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.1. వంశం : ఎఱ్ఱన ఆపస్తంభ సూత్రుడు. శ్రీవత్సగోత్రుడు. నియోగి బ్రాహ్మణుడు. ఎఱ్ఱన తాత ఎఱపోతసూరి - ప్రజ్ఞాపవిత్రుడు. ఊర్జిత చరిత్రుడగు బొల్లనకు, పోలమాంబకు పుత్రుడు. వెలనాటి చోడుని మన్ననగన్న భీమన మంత్రి పౌత్రుడు. పేరమాంబా మనః ప్రియుడు. కంసారి చరణ కమల మధుకరపతి. సారవిమలయశుడు.[6] అంతేగాదు; ఈయన ప్రాక్తన సంయమితుల్యా వర్తనుడు. పూర్వపురుషా యుష జీవితధన్యుడు. ఈ తాతకు మనుమడంటే మహా ఇష్టం. ఎందు కంటే ఆయన పేరే మనుమనికి పెట్టుకున్నారు కాబట్టి. ఈ తాతే తన ఇష్టదైవమైన శ్రీ మదహోబలనరసింహావతారాన్ని, ఆ తీర్థ విభవాన్ని కావ్యంగా రచించమన్నాడు.[7]

1.1.1. ఎఱ్ఱన తండ్రి అంబుజభవవిభుడు. పోతమాంబా విభుడు.[8] పాణిజ్ఞప్రస్తుత భవ్యభోగ విభవస్ఫారాత్ముడు. ఆరాధ్య సర్వజ్ఞుడు. అ పతిమాద్భుతోభయకవిత్వ ప్రౌఢశబ్దార్థ యోగాజ్ఞాసిద్ధి ఘనుడు. ఉద్యత్కీర్తి శ్రీ సూర్యుడు.[9] ఎఱ్ఱన తనను హరివంశ ఆశ్వాసాంత గద్యలలో శ్రీసూర్యసుకవిసంభవుడుగాను (పూర్వభాగం), శ్రీసూర్య నారాయణసుకవి సంభవుడుగాను (ఉత్తర. 1, 4ఆశ్వాసాలు) చెప్పు కున్నాడు. నృసింహపురాణ ఆశ్వాసాంత గద్యలలో శ్రీ సూర్యసుకవి మిత్ర సంభవుడుగా (1, 4, 5, ఆశ్వాసాలు), శ్రీసూర్యకవి మిత్ర సంభ వుడుగాను (2, 3, ఆశ్వాసాలు) వర్ణించుకున్నాడు.

పై అంశాల్ని పరిశీలిస్తే కవులు తమవంశంలో ప్రసిద్ధులైన వార్ని ప్రస్తుతిస్తారని, తమ సూత్రగోత్రాల్ని పుట్టుపూర్వోత్తరాలు, గుణగణాలు, మత విశ్వాసాలు, కావ్యరచనానైపుణ్యం, ఉద్యోగంలాంటి వివిధ విష యాలు తెలుపుతారని గమనించవచ్చు.

1.1.2. ఎఱ్ఱనకాలంలో 'మతం' వంశపారంపర్యంగా పాటించేది కాదని తెలుస్తోంది. ఎఱ్ఱన తాత వైష్ణవుడు. తండ్రి ఆరాధ్యశైవుడు. ఎఱ్ఱన శంభుదాసుడు అయినా రచించిన కావ్యాలన్నీ విష్ణు కథాత్మ కాలే. అంటే మత సహిష్ణుత వారి నరనరానా జీర్ణించుకునిపోయిందని రాజుల్లోనూ, ప్రజల్లోనూ అట్లాగే ఉండి ఉంటుందని భావించవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.1.3. నామకరణ విషయంలో ఒకమాట - నిన్నమొన్నటి వరకు మనం ఆచరిస్తున్న 'తాతపేరు మనుమడికి పెట్టుకోవడం' అనే సంప్రదాయం ఎఱ్ఱన నాడు బహుళవ్యాప్తిలో ఉండేది.

1.2. ఎఱ్ఱన గుణగణాలు: ఎఱ్ఱన తన పావిత్ర్యాన్ని, భక్తిని వినయాధిక్యాన్ని, చరిత్రలాంటి వివిధాంశాల్ని తన కావ్యాల్లో వర్ణించుకున్నాడు.

1.2.1. హరివంశంలో కృతిభర్త ఎఱ్ఱనను సాధుసమ్మతుడవు. నిత్యసౌమ్యమతివి. భవ్యుడవు అన్నాడు.[10] ఎఱ్ఱన తనను భవ్య చరిత్రుడుగా, గుణగరిష్ఠత నొప్పుధన్యుడుగా, ధర్మైకతత్పరాత్ముడుగా, ధీరవిచారుడుగా అరణ్య పర్వ శేషంలో వర్ణించుకున్నాడు.[11] హరివంశంలో తనను అంచితచరితునిగా చెప్పుకున్నాడు.[12] నృసింహపురాణ పీఠికలో 'అతులానుభావ భవ్యుడవు'[13] అని తాత నోట అనిపించుకున్నాడు.

1.2.2. ఎఱ్ఱన దైవ, గురు, గురుజన భక్తిపరాయణుడు. శివపదాబ్జ సంతత ధ్యాన సంసక్త చిత్తుడు.[14] గిరిశపద భక్తిరస తత్పరభావము కలిమి శంభుదాసుండనగాఁ బరగియు గోవింద గుణాదర సంభృత సౌమనస్యధన్యుడు.[15] తన హృదయ కమలంలో సదాశివుని ప్రతిష్ఠించుకొని,[16] ఎనిమిది జాముల్లో శివార్చనచేసే నిత్య శివరాత్రి వ్రతుడైన శంకరస్వామి మునీంద్రుణ్ణి[17] గురుభజన పరాయణుడు అయిన ఎఱ్ఱన భక్తితో స్మరించాడు. ఆశ్వాసాంత గద్యల్లోనూ తనను 'శ్రీశంకరస్వామి సంయమీశ్వర చరణ సరోరుహధ్యానానంద సౌందర్యుడు'గా చెప్పుకున్నాడు.

1.2.3. ఎఱ్ఱన వినుతించిన పూర్వకవులు వాల్మీకీ, వ్యాసుడు, నన్నయ, తిక్కనలు.

వాల్మీకి 'చతురామ్నాయ పయోధులన్మెలగి భాస్వద్రత్నముల్ రామసన్నుతి రూపంబుగ గూర్చి విశ్వజగమును భూషించిన' ధన్యుడుగా, ప్రతిముఖ్యుడుగా,[18] వీనుల తేనియై కురియు వింతగు కావ్యరసంబును గ్రోలిన మేధానిధిగా, రాఘవ కథానిధి కీర్తి ధురీణుడుగా ఎఱ్ఱనకు సాక్షాత్కరించాడు.[19]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్లుప్తాఖిలచ్ఛందో బృంద విభాగుడుగా, అస్పంద ధీ సందర్భాంచితుడుగా, భారతాగమ కథా సద్భావుడుగా, సర్వజ్ఞుడుగా,[20] వేదము నచ్చుకట్టి శ్రుతివిధుల తత్వముబట్టి చూచిన ఆదిమ పండితునిగా, అచ్యుతమూర్తిగా,[21] కృష్ణద్వైపాయనుడు ఎఱ్ఱనకు దర్శనమిచ్చాడు.

ఉన్నత గోత్ర సంభవము, భద్రజాతి సంపన్నము, నరేంద్ర పూజోన్నయనోచితంబునయి యొప్పెడు నన్నయ భట్ట కుంజరాన్ని,[22] 'తన కావించిన సృష్టి తక్కొరుల చేతంగాదు' అన్నట్లుగా భారత సృష్టి చేసిన కవిబ్రహ్మను[23] దర్శించాడు ఎఱ్ఱన. భాసుర భారతార్థముల భంగులు నిక్కమెఱుంగ లేకనే తెనుగువారు గాసట బీసటే చదివి గాథలు త్రవ్వేవారు. వారికి వ్యాసముని ప్రణీత పరమార్థం తేటతెల్లం చేసిన అబ్జాసనకల్పులు, ఆద్యులు నన్నయ తిక్కనార్యులు.[24] అలాంటి కవిగురుజనాన్ని భయ ప్రపత్తుల్తో వినుతించాడు. అంతేగాదు; తొల్లిటి యిప్పటి పండితుల్ని మహాకవిత్వ పదవీగరిమాఖండితుల్ని నిండు మనస్సుతో తలిచాడు.[25]

ఈ విధంగా దేవతల్ని, గురువుని, తల్లిదండ్రుల్ని, తాతను, పూర్వ అద్యతన కవుల్ని స్తుతించిన ఎఱ్ఱన పూజ్య పూజా తత్పరుండైన[26] తన్ను ధన్యుడుగా భావించుకున్నాడు.

1.2.4. ఎఱ్ఱన వినయసంపన్నుడు. రాయంచ కూసిందని క్రౌంచం కూడా కూసినట్లు మహాకవులు కావ్యరచనచేయడం చూసి తానూ రచిస్తున్నానని సవినయంగా చెప్పుకున్నాడు.[27] తాత ఎఱపోతసూరి ఆయనని వినయోదయ భరితుడవు[28] అని ప్రశంసించడం అతిశయోక్తి కాదు.

1.3. ఎఱ్ఱన లక్షణాభిధేయాలు : ఎఱ్ఱన బిరుదులు రెండు. ప్రబంధ పరమేశ్వరుడు, శంభుదాసుడు. మొదటిది కవికావ్యరచనాసామర్థ్యాన్ని, రెండోది అతని భక్తితత్పరతను తెలుపుతాయి. తాత ఎఱ్ఱనతో 'ఉన్నత సంస్కృతాది చతురోక్తి పదంబుల కావ్యకర్తవై యెన్నికమై ప్రబంధ పరమేశుడనంగ నరణ్య పర్వశేషోన్నయ మంధ్రభాష సుజనోత్సవమొప్పగ నిర్వహించితి' వన్నాడు.[29] అంతేగాక 'గిరిశ పదభక్తి రస తత్పర భావము కలిమి శంభుదాసుడనగా' ప్రసిద్ధిపొందావు అన్నాడు.[30]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరివంశ, నృసింహ పురాణాశ్వాసాంత గద్యల్లో తన్ను శంభుదాస లక్షణాభిధేయుడుగా ఎఱ్ఱన చెప్పుకొన్నాడు. ఎఱ్ఱన ప్రస్తుతిలో శ్రీనాథాది కవులు ఆయన బిరుదుల్ని చెప్పి స్తుతించారు.

1.4 ఎఱ్ఱన పూర్వరచనలు : సాధారణంగా కవులు ఏదైనా కావ్యం రచించేటప్పుడు అందులో తమ పూర్వకావ్యాల్ని గురించి చెప్తుంటారు. హరివంశం కృతిభర్త ఎఱ్ఱనతో-తన తమ్ముడు మల్లారెడ్డి ఎఱ్ఱనను 'ఆతత శ్రీతోడన్ సముపేతుఁజేసి చేపట్టి'యిచ్చాడని, 'చేతోమోదమెలర్ప రామ కథ మున్ చెప్పించి అత్యుత్తమ ఖ్యాతి'ని తాను పొందాడని[31], హరివంశాన్ని తెలుగులో నిర్వహించి తెలపమని[32] అభ్యర్థించాడు. దీనివల్ల హరివంశం కంటె ముందు రామాయణం ఎఱ్ఱన రచించినట్లు తెలుస్తున్నది. తాత ఎఱపోతసూరి నృసింహపురాణం రచించమని చెప్తూ అరణ్యపర్వశేషం సుజనోత్సవమొప్పగా ఎఱ్ఱన అప్పటికే నిర్వహించినట్లు చెప్పాడు.[33]

రామాయణం, హరివంశం; అరణ్యపర్వశేషం, నృసింహ పురాణం అనే రెండు జంటల్లో ఏది ముందు? ఏది వెనుక? అని విమర్శకులు తర్జన భర్జన చేశారు. అంకితాంశం ఆధారంగా తీసుకుంటే మొదట నరులకు, తర్వాత దైవానికి ఇవ్వడం సంప్రదాయం. కాబట్టి రామాయణం, హరివంశం రచించి ప్రోలయవేమారెడ్డికి, నన్నయరచనగానే రచించాడు కాబట్టి రాజరాజుకు అంకితం చేసిన ఎఱ్ఱన తాతకోరిక మీద నృసింహపురాణాన్ని అహోబల నరసింహస్వామికి సమర్పించి కృతార్థుడయ్యాడు అని నిర్ణయించవచ్చు. ఇలా నిర్ణయించినవారి వాదం సమంజసం.

1.5. ఎఱ్ఱన కవితాసామర్థ్యం : సాధారణంగా కవులు తమసాహితీ సామర్థ్యాన్ని కావ్యంలో అక్షరబద్ధం చేస్తుంటారు.

వేమారెడ్డి ఎఱ్ఱనను 'సకల భాషాకవిత్వవిశారదుడవు' అన్నాడు.[34] "చేతోమోదమెలర్ప రామకథ" ఎఱ్ఱన చెప్పాడని, 'కావ్యామృత రసాస్వాదన'తో తాను కలిసేటట్లు హరివంశం చెప్పమని అభ్యర్థించాడు.[35] భారత అరణ్య పర్వశేషాన్ని ఎఱ్ఱన 'సుజనోత్సవ మొప్పగ' నిర్వహించాడని,[36] అతనికి ప్రబంధ రచనా ప్రావీణ్యము 'సహజపరిణత సిద్ధ'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మని[37], అతడు 'సరసబహుపురాణ ధర్మశాస్త్ర కథా విస్తరవేది'[38] అని తాతవాక్కులు. నన్నయ తనను 'ఉభయ భాషాకావ్య రచనాభిశోభితుడు'గా, తిక్కన తనను 'ఉభయకవిమిత్రుడు'గా, నాచనసోముడు తనను 'సకలభాషా భూషణుడు'గా, ఎఱ్ఱన తనను 'సకలభాషాకవిత్వ విశారదుడు'గా చెప్పుకోవడం తమ సామర్థ్యాన్ని సమకాలికులకే కాక తర్వాతితరాలవారికికూడా తెలియజేసే ఉద్దేశంతోనే అని చెప్పుకోవచ్చు.

'నన్నయభట్ట మహాకవీంద్రుని సరస సారస్వతాంశ ప్రశస్తి తన్ను జెందుటయు, తత్కవితారీతియు కొంత తోప తద్రచనయకా' అరణ్యపర్వశేషాన్ని ఎఱ్ఱన పూరించాడు. అది "కవీంద్ర కర్ణపుటపేయం' అయింది.[39] అతడు 'ఉన్నత సంస్కృతాది చతురోక్తిపదంబుల కావ్యకర్త'[40]. మనీషులు మెచ్చే 'మధురోక్తి గుంభన' అతనిసొత్తు.[41] పై అంశాల్ని పరిశీలించినపుడు ఎఱ్ఱన నన్నయలాగే రచించాడని, మధురోక్తి అతని సొమ్మని తెలుస్తుంది. దీన్ని నిరూపించడానికి 'పరిఢవింతు ప్రబంధపరమేశ్వరుని రేవ సూక్తి వైచిత్రినొక్కొక్కమాటు' అని చాటుకున్న శ్రీనాథుని మాటలే అక్షర సాక్ష్యాలు.

1.6. కావ్యప్రశస్తి : నాటి కవులు తాము రచించబోయే కావ్యప్రాశస్త్యాన్ని అ కావ్యాల్లో కొనియాడేవారు.

హరివంశాన్ని 'భారత పరాంశం' అని పండితులంటారని అందువల్ల రమ్యమైన ఆకథను తెలుగులో తెలవమని ఎఱ్ఱనను వేమారెడ్డి అడిగాడు.[42] హరివంశం పరాశరాత్మజమునీంద్రుని వాఙ్మయం అని, ఆదిదేవుడౌ వెన్నుని వృత్తాంతమని, కాబట్టి కల్యాణావహమహనీయ రచన అని, సద్భావంతో అవధరింపమని ఎఱ్ఱన అన్నాడు కృతిభర్తతో.[43]

తాత ఎఱపోతసూరి శ్రీమదహోబలేశ నరసింహుడు తనప్రియ దైవతం, తన స్వామి అని తదీయతీర్థ విభవంబును తన్మహితావతారమును ఎఱ్ఱన మధురోక్తి గుంభనతో మనీషులు మెచ్చేట్లు ప్రస్తుతించాలి అన్నాడు. అందువల్ల ఎఱ్ఱనకు 'అఖిలేప్సి'త పుణ్య ఫలోదయోన్నతులు 'సంభవిస్తా'యన్నాడు.[44] విష్ణుధర్మ ప్రశంసా పవిత్రమైన తన ప్రబంధ సామగ్రివల్ల తన తాత అతులితానంద జలధినోలాడవలెనని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎఱ్ఱన ఆకాంక్షించాడు.[45] అంతేగాక కృతివిభుడు శ్రీవిభుడని, కృతి తద్గుణస్తుతేనని, యశోనిధులు, ఊర్జితపుణ్యులు, ఉత్తములు అయిన విష్ణుదాసులు కృతిని కొనియాడేవారని, శ్రీకర కావ్యరూపంలో తన కోర్కెలకు అది కల్పతరువని ఆనందించాడు ఎఱ్ఱన కవి.[46]

1.7. ఎఱ్ఱన పాటించిన కవిసంప్రదాయాలు : తన నాటికే పాదు కొన్న కవి సంప్రదాయాల్ని ఎఱ్ఱన పాటించాడు.

కావ్యం మొదట శ్రీకారం ప్రయోగించాడు ఎఱ్ఱన.

'శ్రీ కిం ప్రేమపదుండు..............' అని హరివంశం,
'శ్రీకి నిరంతరంబు..............' అని నృసింహ పురాణం
మొదలవుతాయి.

కావ్యాదిని ఇష్టదేవతాస్తుతి చేశాడు. వేమారెడ్డికి సుస్థిరైశ్వర్యాలు ఇవ్వాలని విష్ణువును, అత్యూర్జస్వలుణ్ణి చేయడానికి శివుణ్ణి, దీర్ఘాయువు కోసం బ్రహ్మను, భద్రం ప్రసాదించడానికి గజాననుణ్ణి స్తుతించాడు. ప్రజ్ఞా విశేషాఢ్యుల్ని రక్షించాలని వాణిని ప్రార్థించాడు. ఈ స్తుతి హరివంశంలోనిది. అహోబలేశుడు లోకాన్ని రక్షించాలని, భక్త సంతతిని ఇందిర చల్లగా చూడాలని, తన కృతికి అభీష్టచిరస్థితిని బ్రహ్మ ప్రసాదించాలని, తన కావ్యకళాకుముద్వతిని శివేందు చంద్రికలు పోషించాలని, ఏనికమోము వేలుపును, భారతిని నుతించాడు. నృసింహపురాణంలో, ఎఱ్ఱన గురుస్తుతి, తాత తండ్రుల స్మరణ ఎలాచేశాడో ఇప్పటికే గమనించాం. అలాగే పూర్వ, అద్యతన కవిస్తుతి చేశాడు. పూర్వ రచనల్ని, ప్రస్తుత రచన గొప్పదనాన్ని, తన కవితా లక్షణాల్ని, ఫలశ్రుతిని చెప్పడంకూడా నాటి కవి సంప్రదాయాలే.

1.8. ముఖ్యాంశాలు : ఎఱ్ఱన స్వీయ ప్రశంసద్వారా నాటి సమాజ చిత్రణ చేశాడు. అందులో కొన్ని ముఖ్యాంశాలు.

1. సప్త సంతానాల్లో కృతి విశిష్టం.
2. హిందూ సంస్కృతిని, మతాన్ని పరిరక్షించే, ప్రబోధించే కావ్య రచన చేయడం ఆనాడు జరుగుతున్నది. నాటి సమాజానికి అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుణంగానే సంస్కృతం నుండి రామాయణ, భారత అరణ్య పర్వశేష, హరివంశాల్ని తెనిగించాడు.

3. నాటి సమాజానికి అవసరమైన క్షేత్ర మాహాత్మ్య కావ్యాన్ని నృసింహ పురాణంగా రచించాడు.

4. కావ్యాన్ని కళగా రూపించాడు.

5. నాటి సమాజంలో కవికి ఉండే ఉన్నతస్థానాన్ని అక్షరబద్ధం చేశాడు.

6. కవులు రాజులచేత పూజింపబడతారని, పోషింపబడతారని, అయినా దైవాంకితకావ్యాలు రాయగలరని నిరూపించాడు.

7. నాటి సమాజానికి తగినట్లు పురాణాల్ని ప్రబంధాలుగా తీర్చిదిద్దే ప్రయత్నంచేసి ప్రబంధపరమేశ్వరుడయ్యాడు.

8. కవికి ఉండే దైవ, గురు, పితృజనభక్తి ప్రజల్లోకూడా ఆనాడు పాటింపబడుతున్నదని నిరూపించాడు.

9. తన కాలంనాటి కవి సంప్రదాయాల్ని పాటించాడు.

10. నాటి మత సహిష్ణుతను తన ప్రవర్తన ద్వారా, రచనలద్వారా నిరూపించాడు.

11. తాతపేరు మనుమళ్ళకు పెట్టే సంప్రదాయాన్ని తెలిపాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూచికలు

1. హరి వంశము. పూర్వ. 1-19
2. " " 1-41
3. విక్రమార్క చరిత్ర " 1-26
4. నృసింహ పురాణము, పీఠిక. 4
5. నిర్వచనోత్తర రామాయణము
6. నృసింహ పురాణము, పీఠిక. 15
7. " " " 24
8. హరి వంశము. పూర్వ. 1-36
9. నృసింహ పురాణము, పీఠిక. 26
10. హరి వంశము, పూర్వ. 1-38
11. భారతము. అరణ్య పర్వము. 7-469, 470
12. హరి వంశము. పూర్వ. 1-36
13. నృసింహ పురాణము. పీఠిక. 19
14. భారతము. అరణ్యపర్వము. 7-469
15. నృసింహ పురాణము. పీఠిక - 18
16. హరి వంశము. పూర్వ. 1-10
17. నృసింహ పురాణము పీఠిక. 11
18. హరి వంశము. పూర్వ. 1-17
19. నృసింహ పురాణము. పీఠిక. 7
20. హరి వంశము. పూర్వ. 1-6
21. నృసింహ పురాణము. పీఠిక. 8
22. హరి వంశము. పూర్వ. 1-8
23. హరి వంశము. పూర్వ. 1-9
24. నృసింహ పురాణము. పీఠిక. 1-9
25. " " " 1-10

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

26. హరి వంశము. పూర్వ. 1-11
27. నృసింహ పురాణము. పీఠిక. 13
28. " " " 19
29. " " " 17
30. " " " 18
31. హరి వంశము - పూర్వ. 1-39
32. " " 1-40
33. నృసింహ పురాణము. పీఠిక. 17
34. హరి వంశము. పూర్వ. 1-38
35. " " 1-39
36. నృసింహ పురాణము. పీఠిక. 17
37. " " " 20
38. " " " 19
39. భారతము. అరణ్యాపర్వము. 7-469
40. నృసింహ పురాణము. పీఠిక. 17
41. " " " 22
42. హరి వంశము. పూర్వ - 1-40
43. " " 1-42, 43
44. నృసింహ పురాణము - పీఠిక - 21
45. " " " 25
46. " " " 28

....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

FORWARDED FREE OF COST AND WITH THE DEPT. COMPLIMENTS OF THE DEPARTMENT OF CULTURE GOVERNMENT OF INDIA, NEW DELHI

2

ఎఱ్ఱన నాటి రాజకీయ పరిస్థితులు

2. ఎఱ్ఱన రచనల్లో కనిపించే రాజకీయపరిస్థితుల్ని పరిశీలించడం ఈ అధ్యాయంలోని ఉద్దేశ్యం. ఎఱ్ఱన రచనలు రామాయణం, భారత అరణ్యపర్వశేషం, హరివంశం, నృసింహపురాణం అనేవి. ఈ కావ్యాలలో రామాయణం నామమాత్రావశేషం. తక్కిన మూడు దాదాపు అనువాదాలే. మూలాల్ని, ఈ గ్రంథాల్ని, తులనాత్మకంగా పరిశీలిస్తే తప్ప ఏవి మూలగ్రంథాలకాలం నాటివి? ఏవి ఎఱ్ఱన రచనలనాటివి? అని సాంఘికాంశాల్ని ప్రత్యేకించి తెలుకోలేము. ఇంతకుముందే వచ్చిన సిద్ధాంతవ్యాసాలు ఆధారంగా ఎఱ్ఱన రచనల్లోని అమూలకాంశాల్ని, అన్యథాకరణాల్ని పృథక్కరించి, ఆ అంశాలు ఆధారంగా ఈ అధ్యాయం, తర్వాతి అధ్యాయాలు రాయడం జరుగుతున్నది.

2.1. రాజు : 'రాజ్ఞిరాట్పార్థివ క్ష్మాభృన్నృపభూప మహీక్షితః' అని అమరకోశం. "ప్రజలను రంజింపజేయువాడు రాజు. ప్రకాశించువాడు రాట్. భూమికి ప్రభువు పార్థివుడు. భూమిని భరించువాడు క్ష్మాభృత్. నరులను పాలించు వాడు నృపుడు. భూమిని పాలించువాడు భూపుడు. భూమినధివసించినవాడు మహీక్షితుడు"[1] క్షాత్రియుడైనా, కాకపోయినా జనులను, భూమిని రక్షించేవాని పేర్లు పైవి. పైశ్లోకపాదం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధారంగా రాజు ప్రజలను రంజింపజేసేవాడని, ప్రజలను, భూమిని పాలించేవాడని, తనపాలన ద్వారా రక్షణనిచ్చేవాడని తేల్తుంది.

'నా విష్ణుః పృథివీపతిః' అని ఆర్యోక్తి. రాజు విష్ణ్వంశ సంభూతుడని, విష్ణ్వంశసంభూతుడు కానివాడు రాజుగా మనలేడని చెప్పకోవచ్చు.

2.1.1. రాజు అవసరం: ధర్మరక్షణకు, ప్రజా సంక్షేమానికి రాజు ఎంతో అవసరం. లోకధర్మరక్షణకోసం రాజు అత్యవసరం అని భారతం శాంతి పర్వంలో చెప్పబడింది.[2] రాజ్యం ఎప్పుడూ రాజు లేకుండా ఉండకూడదు. ఉంటే అరాజకం విజృంభిస్తుంది. ప్రజల్లో అల్లకల్లోలం చెలరేగుతుంది. అన్యాయంది పైచేయి అవుతుంది. ఈ అంశాన్నే చంద్రోదయవర్ణనలో ఎఱ్ఱన హరివంశంలో స్పష్టంచేశాడు. సూర్యుడు అస్తమించాడు. ఇక తాను ఆత్మతేజాన్ని ఉద్దీప్తం చేయకపోతే ప్రపంచం అంధకారబంధురం అయిపోతుందని, దయతో చంద్రుడు కాంతివంతంగా ఉదయించాడట.[3] ఈ వర్ణనలో కొత్తరాజు అవసరం ఆలంకారికంగా, ధ్వన్యాత్మకంగా చెప్పబడింది.

ప్రజల్ని చక్కగా పాలించటానికి రాజుకు సుస్థిరఐశ్వర్యం, ఊర్జస్వలత్వం, దీర్ఘాయువు కావాలి. అందువల్లే ఎఱ్ఱన ఉత్తమశ్లోకుడైన తనరాజు ప్రోలయ వేమారెడ్డికి విష్ణువు సుస్థిరైశ్వర్యాలివ్వాలని, సర్వోర్వీదక్షుడైన వేమారెడ్డిని శంభుడు అత్యూర్జస్వలుణ్ణి చేయాలని, బ్రహ్మ దీర్ఘాయువును ఇవ్వాలని, గణపతి శుభం ప్రసాదించాలని ఆశాసించాడు.[4]

2.1.2. రాజు పట్టాభిషేకం: శుభముహూర్తంలో, రాజును అతని ధర్మపత్నిని భద్రపీఠంపై అధిష్ఠింపజేసి అగ్నివేల్చి, హోమతంత్రం ఆచరించి, పవిత్ర నదీజలాల్తో అభిషేకం చేయడం పట్టాభిషేకం. ధర్మరాజు పట్టాభిషేకం శాంతిపర్వంలో వర్ణించబడింది.[5]

ఎఱ్ఱనరచనల్లో ఒకటి రెండు చోట పట్టాభిషేక వర్ణన ఉంది. వేనుని కొడుకు పృథుడు. చతుర్ముఖుడు, దేవేంద్రుడు, సముద్రుడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దివ్యమునులు పృథునికి పట్టాభిషేకంచేశారు. వారు అతణ్ణి 'అత్యుదగ్ర పీఠమ్మునను౦చి, పావన మంత్రయుక్తతోయమ్ముల సార్వభౌమ విభవాఢ్యునిఁగా' అభిషిక్తుని చేశారు[6]. నృసింహపురాణంలో హిరణ్యకశిపుని పట్టాభిషేకవర్ణన ఉంది. 'అసురులు...... కావ్యునచ్చటికి రావించి తదుపదిష్ట ప్రకారంబునందొడంగి మయనిర్మిత మాణిక్యమయ మహిత సింహపీఠంబున నమ్మహానుభావునునిచి (హిరణ్యకశిపుని) భార్గవపురస్సరంబుగా సఖిల తీర్థోదకంబుల నభిషేకంబు గావించి దైత్యదానవ రాక్షసాన్వయంబు సకుం బతిని గమ్మని పట్టంబు గట్టి వివిధాశీర్వాదంబుల'తో ప్రస్తుతించారు.[7]

ప్రబంధపరమేశ్వరుడైన ఎఱ్ఱనకు ప్రకృతి అంతటా రాజురూపం కనిపించింది. శరత్కాలాకాశం రాజు. మరి రాజచిహ్నాలో! ఎఱ్ఱన మాటల్లోనే దర్శిద్దాం.

'మునువర్షోదక ధారలన్ ముదముతో మూర్ధాభిషేకంబుగై
కొని శుభ్రాభ్ర కిరీట శోభియయి సంక్షుభ్యన్మరాళావళుల్
ఘన వాలవ్యజనంబులై మెఱయఁగాఁ గాంతేందు బింబాతప
త్రనిరూఢిన్ శరదంబరంబమరె నుద్యద్రాజచిహ్నంబులన్'[8]

వానచినుకులే పవిత్రనదీజలాలు. నిర్మలాకాశం కిరీటం. రాజహంసలు చామరాలు. ఇందు బింబం వెలిగొడుగు. తనకాలం నాటి వేమారెడ్డి పట్టాభిషేకం కళ్ళారా చూశాడు. కాబట్టే ఎఱ్ఱన ఇంత సహజ సుందరంగా రాజ పట్టాభిషేకాన్ని వర్ణించగలిగాడు.

2.1.3. రాజువేషం : బ్రహ్మ ఆదేశంతో సముద్రుడు 'చారుఫేన వస్త్రుఁడు, నూత్న కంకణోజ్జ్వల తరంగభుజుడు, ముక్తామణి స్తోమ భూషితుడైన శంతనరాజయ్యాడు.[9] ప్రోలయ వేమునికి 'కేయూరకంకణాంకిత పరాక్రమ వితరణములు బాహు భూషణత' పొందాయని కవి పలుకులు.[10] ఇతర 'నృపమౌళి రత్నకలికా కలితాలోకంబు చరణ పీఠ శ్రీకున్నతి' చేయగా పృథుడు విలసిల్లాడు.[11] పై వర్ణనలో రాజులు ధరించే విలువైన ధవళ వస్త్రాలు, కేయూర కంకణాలు, ముత్యాల హారాలు, రత్నాల కిరీటాలు ఎఱ్ఱన నాటి వైభవోపేతమైన రాజవేషాన్ని స్ఫురింపజేస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.1.4. ఆదర్శవంతుడైన రాజు : ఆదర్శవంతుడైన రాజు ఎలా ఉండాలో, ఏయేగుణగణాలు ఉండాలో ఎఱ్ఱనరచనలు పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది.

1. బలరామ కృష్ణులు మధురాపుర వీధుల్లో నడుస్తున్నారు, పౌరులు ఆబాలవృద్ధంగా గుంపులు గుంపులుగా చేరి చూస్తున్నారు. ఆయదుశార్దూలాలు కేళివిహారంగా తిరిగే మదపుటేనుగుల్లాగా నడుస్తున్నారు.[12] ఈ వర్ణనలో రాజకుమారులకు శరీర దారుఢ్యంతోపాటు. పరాక్రమం, అభిమానం, క్రౌర్యం, సమపాళ్ళలో ఉండాలి అని చెప్పినట్లయింది. అంతకుముందు పౌరులు చూసిన రాజసుతుల్లో అవయవాలతీరు, గొప్పతేజం, విలసిల్లే దర్పం రామకృష్ణులకు లాగా ఎవరికీ కనిపించలేదట..[13] శుభలక్షణయుత దేహం, తేజం, దర్పం రాజులకు అవసరమని ఎఱ్ఱన ధ్వని. ప్రజల్ని సమ్మోహితుల్ని చేయాలంటే రాజుకు తప్పనిసరిగుణాలు ఇవి.

2. ఎఱ్ఱన ప్రోలయ వేమారెడ్డిని ఆధారంగా చేసుకొని రాజు ఎలా ఉండాలో స్వభావోక్తి రమ్యంగా వర్ణించాడు. ప్రోలయ వేమారెడ్డి సకల కవి వర్ణనీయుడు. సకల నృపతి పూజ్యుడు. అతని సంపద్విభవం. అకళంకం. సకల జగన్మంగళ ప్రసంగం.[14] వేమారెడ్డికి పరాక్రమం, వితరణం, బాహుభూషణాలు. ఉత్తమ ధర్మతాత్పర్యం, నీతిగరిమం, వివేకం, జాహ్నవీనది లాంటి స్వచ్ఛచరితం అతనికి పెట్టని సొమ్ములు.[15] అతడు సకలసమృద్ధుల ప్రసిద్ధప్రభావుడు.[16]

3. ఎఱ్ఱన భారతారణ్య పర్వశేషాన్ని నన్నయ రచనగానే పూరించాడు. నన్నయలాగానే ఆశ్వాసాంతాల్లో రాజరాజును కృతిభర్తగా సన్మానించాడు. ఆ సందర్భంలో రాజరాజుకు వేసిన విశేషణాలన్నీ రాజరాజుకు, వేమారెడ్డికి అన్వయించడమే కాదు - కవికాలంనాటి ప్రజారంజకులైన రాజుల కందరికీ చెల్లుతాయనడంలో సందేహం లేదు. ఆ విశేషణాలు వీరావతారుడు. విమలాచారుడు. మహోదారుడు. శుభవిచారుడు. సుజనమందారుడు. నవకీర్తిమౌక్తికహారుడు. అమిత వైభవోపేతుడు. లోభమోహమదాది దుర్లభుడు. కామినీజనపంచబాణుడు. సామంతరాజుల కిరీటాల రత్నకాంతుల్తో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూజింపబడిన పాదపద్మాలు కలవాడు.[17] కలికాలంలో చలించిన ధర్మాన్ని స్థిరం చేసిన చతురచరితుడు. ధీ విశేషం సాధనంగా రాజనీతిని విస్తరించినవాడు. దాన వినోదుడు.[18] భూభరణ దక్షతలో ఆదివరాహవతానికి గానీ తీసిపోనివాడు. తరుణ రుచిరమూర్తి. ధర్మ తంత్రానువర్తి.[19] వేమారెడ్డి సర్వోర్వీ దక్షుడుగా ఎఱ్ఱనచేత కొనియాడ బడడంలో వింతలేదు. ఎఱ్ఱన రాజరాజును 'మహాకావ్య రసప్రయోజనా రూఢమతీ' అని కూడా ప్రస్తుతించాడు.[20]

పై విశేషణాల్ని పరిశీలించినపుడు ఎఱ్ఱన తనకాలం నాటి ప్రజలు రాజులో ఆశించిన స్వరూప స్వభావాది అంశాలు ఇవి: శుభ లక్షణాల్తో తేజోవంతమైన ఆకారం, దర్పం, శరీరదారుఢ్యం, పరాక్రమం, అకళంకమైన వైభవం, జగన్మంగళమైన ప్రసంగం, వితరణం, నీతిగరిమ, వివేకం, సకల సమృద్ధులు, సత్ప్రవర్తన, ఉదారత్వం, అరిషడ్వర్గ అతీతత్వం, సంప్రదాయపరిరక్షణ, ధీచాతుర్యం, భూచరణదక్షత, యవ్వనం, మానినీమన్మథత్వం, కళాపోషణ లాంటివి మరెన్నో ఆదర్శవంతుడైన రాజుకు ఉండాలని ఎఱ్ఱన వాక్కులు.

2.1.5. రాజాస్థానం - అస్థాన మర్యాదలు: రాజు దిన కృత్యాల్లో ముఖ్యమైన అంశం కొలువు దీరడం. భద్ర సింహాసనంపై కూర్చున్న రాజు ప్రజల కష్ట నిష్ఠురాల్ని విని తీరుస్తాడు. సామంతరాజులు, మంత్రి, సేనాపతి మొ॥న అనుచరుల్తో మంతనాలాడతాడు. వాళ్ళని సందర్భోచితంగా సన్మానిస్తాడు. కొలువుకూటంలోనే నృత్యం, గానం, కవితా పఠనం, అవధానాది కళలు దర్శనమిస్తాయి. సభికుల హృదయాల్లో వినోద విజ్ఞానాల్ని వెదజల్లుతాయి. నన్నయరాజ రాజు కొలువు కూటాన్ని వర్ణించాడు. తిక్కన నామమాత్రంగా పేర్కొన్నాడు. ఎఱ్ఱన కూడా హరివంశ పీఠికలో వేమజన నాథుండొక్కనాడు ప్రమోదంబు మిగులంచేరొలగంబుండి' అని మాత్రమే పేర్కొన్నాడు కానీ, ఎఱ్ఱన రచనల్లో కథాగతంగా కొలువు కూటాల ప్రసక్తి లేక పోలేదు.

2.1.5.1. హరివంశంలో మేరు పర్వతంపైనున్న ఆదిదేవుని కొలువు కూటాన్ని ఎఱ్ఱన వర్ణించాడు. ఆదిదేవుని సభ మయనిర్మితం. కామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గామిని, కామదోహిని, కామరూపిణి అని కీర్తి పొందింది. అందులో ఉన్నతాసనం తాను అధిష్టించి బ్రహ్మ మొదలుగా దేవతల్ని వారికి తగిన ఆసనాల్లో కూర్చోమన్నాడు విష్ణువు.[21] నృసింహ పురాణంలో హిరణ్యకశిపుని సభామంటప వర్ణన ఉంది. అది 'సమంచిత కాంచన రత్నరచిత మహాస్తంభ శతసంభారమంటపం.'[22]

రాజు కొలువు దీర్చినపుడు ఆ కొలువులో ఎవరెవరుంటారు? లక్ష్మీ నరసింహుని పేరోలగంలో మౌనీంద్రులు, యోగీంద్రులు, సురేంద్రులు ఉన్నారు. వారు భక్తి వినయ సంభావ గంభీరులు. కరపుట క్రమ ఫాలతలస్ఫారులు.[23] హిరణ్యకశిపుని ఆస్థానభవనంలో 'సకల సురరిపు ప్రకరంబులు' పరివేష్టించి ఉన్నారు.[24] మరో సందర్భంలో హిరణ్యకశిపుని కొలువులో పెద్దలు, ప్రెగ్గడలు, దొరలు పరివేష్టించి ఉన్నట్లు చెప్పబడింది.[25]

2.1.5.2. ఈ సందర్భంలో ఆస్థానమర్యాదలు కొన్ని ఎఱ్ఱన రచనల ద్వారా మనం గమనించవచ్చు.

1. రాజు సింహాసనాసీనుడవుతాడు. హిరణ్యకశిపుడు కొలువు 'కూటంబునకు వచ్చి సింహాసనాసీనుండై' అనే మాటలు,[26] 'పూర్వాద్రీంద్రభద్రాసనంబున నొప్పెన్ గ్రహరాజు'[27] అనే పలుకులు, హిరణ్యకశిపుడు 'పెద్దగద్దియపై నుండి' అనే వాక్కులు,[28] 'సభయందు వేఱువేఱనుచితంబుగాఁ బెట్టియున్న పీఠములలో నున్నతాసనము దానొంది విష్ణుఁడబ్జజాదుల నందఱను పూర్వినుండ నియమింపనొప్పె' అనే పద్యభాగంపై అంశాన్ని బలపరుస్తాయి. వచ్చిన వారి గౌరవాన్ని, పదవుల్ని బట్టి తగిన ఆసనాల్లో కూర్చోబెట్టే విషయం కూడా తేటతెల్లం అవుతుంది.

2. రాజు వద్దకు పనిమీద వచ్చేవారికి రాజాజ్ఞమేరకు ఎవరో ఒకరు వచ్చి ఎదుర్కోలు ఇవ్వడం, స్వాగతం చెప్పడం, రాజు వారిని క్షేమ సమాచారాలడిగినట్లు చెప్పడం రాజాస్థాన మర్యాదల్లో ఒకటి. తన్ను చూడవచ్చిన దేవతల్ని తోడ్కొని రావడానికి, ఆదిదేవుని ఆదరం చెప్పడానికి వైనతేయుడు ఎదుర్కోలిచ్చాడు.[29] కొలువు కూటానికి తీసుకు వెళ్ళాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. రాజువద్దకుగాని, దేవతల వద్దకుగాని వెళ్ళినపుడు మొక్కడం, అంజలించడం, వినుతించడం మర్యాద. ఈ అంశాన్నే బృందారకులు సాగిలబడి మ్రొక్కి, మస్తక ప్రశస్తాంజలులయ్యారని ఎఱ్ఱన చెప్పాడు.[30] ఆదిత్యులు, ఆదిమునులు ప్రహ్లాదపురస్సరంగా 'అభినందనములొనరించుచునంజలి పుటంబులు నిటలంబుల ఘటియించి' వినుతించారు నృసింహదేవుణ్ణి.[31]

4. రాజు దర్శనానికి వెళ్ళే ప్రజలు తమ శక్త్యనుసారం కానుకలు తీసుకొళ్ళి సమర్పించడం మరో రాజాస్థాన మర్యాద. శ్రీకృష్ణునివద్దకు వచ్చిన వసిష్ఠాది మహర్షులు 'తమ తెచ్చిన బదరీఫలసము దయములు.... ఉపహారముగ' సమర్పించారు.[32]

5. రాజదర్శనం అయిన తర్వాత అతిథులు వీడ్కోలు పుచ్చుకోవడం సర్వసాధారణం. నరకుని దుశ్చేష్టలు చెప్పి, కృష్ణునివద్ద అభయంబొందిన వసిష్ఠాదిమహర్షులు 'దేవా! మేము వోయివచ్చెదమని యమ్మహానుభావుని చేత వీడుకోలువడసి' బదరికాశ్రమానికి వెళ్ళిపోయారు.[33]

6. రాజుగా ఉన్నవాడు పెద్దలఅనుమతి పొంది సాహసం చేయబూనడం, రథం ఎక్కేటప్పుడు అన్న మొదట ఎక్కడం కూడా రాజమర్యాదలే. సప్తవృషభాల్ని చంపబోవాలనుకున్న శ్రీకృష్ణుడు అన్నఅనుమతి తీసుకొని సన్నద్ధుడయ్యాడు.[34] 'ఇదే రథం బాయితంబైయున్నయది యగ్రజపూర్వకంబుగా నారోహణం బొనర్పు' మన్నాడు అక్రూరుడు శ్రీకృష్ణున్తో.[35]

7. రాజును పూర్ణకుంభంతో, నీరాజనంతో, అద్దం చూపించడంతో, పూలకాన్కల్తో, మంగళవాద్యాల్తో మేల్కొలపడం ఎఱ్ఱననాటి రాజమర్యాద. ఎఱ్ఱన ఆలంకారిక శైలిలోనే ఆరాజ మర్యాదను దర్శిద్దాం. 'కమలాక్షుఁడు మేల్కనియెన్బమోధి పెందరగల మ్రోత మంగళమృదంగ ధ్వనియై చెలంగగన్'

'నెరసిన చిక్కని యిరుచన్నుగవచెన్ను
పరిపూర్ణకుంభ విభాతియనఁగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెలి(క్రాలు కన్నులఁ(బోలయు మెఱుంగుల
కోలు నీరాజన లీలలనఁగ
జిగిమీఱు పలుచని చెక్కుల చెలువంబు
రమణీయ దర్పణ రచనయనఁగ
తళుకొత్తు చిఱునవ్వు తెలుపుల సొంపులు
పుష్పోపహార విస్ఫూర్తియనఁగ
తన మనోహరభావంబు దనవిభునకు
నుచిత మంగళ విధములనుల్లసిల్ల
మున్న మేల్కని మున్నీటి ముద్దుకూఁతు
రమరె, నీలాబ్జ మధుపగానములు చెలగ'[36]

ఈ పద్యంలో ఎఱ్ఱన (ప్రబంధపరమేశ్వరత్వంతోపాటు, నాటి రాజమర్యాదకు అద్దంపట్టడం మనం దర్శించవచ్చు.

2.1.6. రాజు కర్తవ్యాలు: "(ప్రజల సుఖమే రాజునకు సుఖము. ప్రజల హితమే రాజునకు హితము. తన (ప్రియమే రాజునకు హితము కాజాలదు. (ప్రజలకేది హితమో అదియే రాజునకు హితము"[37] అని కౌటిల్యుని అర్థశాస్త్రం నిర్దేశిస్తుంది. (ప్రజారంజనం కోసం వ్యక్తిగత సుఖాన్ని కోల్పోడానికి ఎందరో రాజులు సిద్ధపడ్డారు

"స్నేహం దయాం తథాసౌఖ్యం యదివా జానకీమపి
ఆరాధనాయ లోకస్య ముఞ్చతో నాస్తిమేవ్యథా"[38]

ప్రజల ఆరాధనకోసం స్నేహం, దయ, సౌఖ్యం, చివరికి జానకిని గూడా ఏమాత్రం బాధపడకుండా త్యజిస్తాను అన్నాడు రాజా రాముడు. అందుకే (ప్రజా సంక్షేమరాజ్యానికి రామరాజ్యం మారు పేరయింది. ఎఱ్ఱనకావ్యాల్లో రాజుకర్తవ్యాలు ఎలా నిర్వచించబడాయో గమనిద్దాం.

1. మార్కండేయుడు ధర్మరాజుతో మీరు దివ్యులు. దేవహితార్థం పుట్టారు. (ప్రశస్తపరా(క్రమంతో 'శ(త్రునిర్మథన కర్మమొనర్చి, మహీభరంబుదీర్చి, నియతిఁబెక్కు జన్మములుచేసి' దేవభావం పొందుతారు అన్నాడు.[39]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. కార్తవీర్యుడు దత్తాత్రేయునికోసం పదివేలేండ్లు తపస్సు చేస్తాడు. కొన్నివరాలు పొందుతాడు. ఆ వరాలు ఏవి? యుద్ధాల్లో అతనికి వేయిచేతులు రావడం, 'ఎప్పుడు దుష్టుదండించు మహిమయు, ధర్మ సరణీ దప్పక పృథివి యంతయు నేలుశక్తి, సకల ప్రజానురంజనము వెరవు' అనేవి-[40] ఆ వరాలు.

3. 'దుర్బలస్యబలంరాజా' అని ఆర్యోక్తి. విదేహదేశంలో కుంభకుడనే యాదవునింట ఏడు ఎద్దులు పుట్టాయి. కాలనేమి పుత్రులే ఎద్దులుగా పుట్టి, ఆ ప్రాంతంలో ఉండే పొలాలునాశనం చేశాయి. ఎదురు పడిన ఆబోతుల్ని చంపాయి. ఆవుల్ని, దూడల్ని చావబొడిచాయి. కాపుండేవారికి మృత్యువులయ్యాయి. ఆదేశంలో ఉండే రైతులందరూ రాజు వద్దకి వచ్చి మమ్మల్ని మీరుదప్ప మరెవరూ రక్షించలేరు. మా చేటుచూసి మమ్మల్ని కాపాడండని మొరపెట్టుకున్నారు.[41] మీకుప్రజలు కావలసి ఉంటే ఏదో ఒక ఉపాయం చేయండి అన్నారు.[42] ఎద్దుల్ని పట్టి కట్టించు' అని రాజు కుంభకుణ్ణి ఆజ్ఞాపించాడు.

4. ఆశ్రితరక్షణకోసం, ఏదోఒక ఉపాయాన్ని ఆలోచించడం, నిర్వహించడం రాజుల కర్తవ్యాల్లో ఒకటి. బ్రహ్మచేత వరాలుపొంది హిరణ్యకశిపుడు దేవతల్ని హింసిస్తున్నాడు. బ్రహ్మవద్ద వాడు చావు లేకుండా అనేక ప్రకారాలు ఆలోచించుకుని మరీవరాలు అడిగాడు. ఆ విధాలలో ఏదీకాకుండా 'ఒక్కటి తత్ప్రశమనోపాయంబు నిరపా యంబుగాఁ బ్రయోగించుటకు నూహించినవాడను'. అందుకోసం నరసింహావతారమెత్తుతాను. బాధపడకండి.

'వినుఁడాశ్రిత రక్షణమే యనువ్రనఁగా వింతునొక్కయని యని శముఁనే మనమునఁ దలపోయుదు మఱతునె శరణాగతుల మిమ్ము' అన్నాడు.[43]

5. కుంభకుని మదించిన ఎద్దుల్ని చంపాలని నిశ్చయించు కున్న కృష్ణుడు బలరాముని అనుమతికోర్తూ' రిపువధంబ పశ్యకర్త వ్యంబు, బంధురక్షణ సుకృతం బొక్కటియుఁగన్యా కరగ్రహణలాభం బును, శోభనంబులుగావె? శ్రీధాముతోడి సాఖ్యంబును నాకు సపేక్షణీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యంబు' అంటాడు.[44] శత్రుజయంతోపాటు కృష్ణుడు బంధురక్షణ కూడా చేస్తాడు. కన్యాపరిగ్రహణం, శ్రీధామున్తో చెలిమి కలుగుతాయి.

6. ప్రజలసొమ్ముల్ని అపహరించే దొంగల్ని దండించడం కూడా రాజు కర్తవ్యమే. హిరణ్యకశిపుడు 'సురల నందఱ ముచ్చులఁ బోలెఁ దీవ్రదండమునను జంపి' లోకాన్నేలుతానంటాడు.[45]

7. పృథుడు భూపతి అవుతాడు. ప్రజలకు కోరినఫలాలు ఇవ్వాలని లేకుంటే చంపివేస్తానంటాడు భూదేవితో. భూదేవి అంగీకరించదు. ఎవరూ ఆమెను రక్షించలేక పోతారు. చివరికి పృథువునే శరణు వేడుతుంది. నేను చెప్పినమాట వినని నిన్ను 'త్రుంచియేనీ వివిధ ప్రజా వితతి నిక్కటి దాల్చి సమగ్ర జీవన శ్రీవెలయించి'-నామహిమ సకల ప్రపంచంలో ప్రతిష్ఠిస్తానంటాడు. భూదేవి చివరికి అంగీకరించక తప్పలేదు.

9712

8. దేవ దానవుల యుద్ధం జరుగుతుంది. విష్ణువు సాయంతో దేవతలు గెలుస్తారు. దానివల్లఫలితం? "లోకంబులు ప్రమోదమేదురంబులై పొదలెనెందునుం దొంటియట్ల మహాధ్వరంబులు ప్రవర్తిల్లె .... ధర్మంబును ప్రబలంబై నలుకాళ్ళను మోపి నడచె. సమ్యక్పరిపాలనంబుగాంచి భూదేవి భూరి స్థైర్యంబు వడసె. వర్ణంబులు నాశ్రమంబులు నిజాచారంబులంగీకరించెను."[46]

పై చర్చమూలంగా-ఎఱ్ఱనతన కావ్యపురుషుల ప్రవర్తన ద్వారా, తన కృతిపతి వేమారెడ్డి ద్వారా రాజుకర్తవ్యాలు ఇవని నిర్ణయించాడు అని తెలుస్తుంది.

1) రాజు పరాక్రమంతో శత్రువుల్ని చంపాలి. 2) దొంగల్ని, దుష్టుల్ని దండించాలి. 3) తద్వారా భూభారం తీర్చాలి. 4) ఆశ్రితరక్షణ, బంధురక్షణ రాజుకర్తవ్యాలు. 5) ధర్మసరణితో రాజ్యం ఏలి, ధర్మం నాలుగుపాదాలనడిచేట్లు చూడాలి. 6) యజ్ఞాలు, యాగాలు చేసి, తద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక తత్త్వాన్ని పెంపొందింపజేయాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7) వర్ణాశ్రమ ధర్మాల్ని పరిరక్షించాలి. 8) రాజ్యపాలనలో స్థిరత్వం ఉంటేనే ఇవన్నీ సాధ్యం. కాబట్టి పాలనలో స్థిరత్వం కల్పించాలి.

2.1.7. రాజు వర్గత్రయం: ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే నాలుగూ పురుషార్థాలు. వీటిలో మొదటిమూడు 'వర్గత్రయం' అని పిలవబడతాయి. మొదటిమూడూ భౌతికాలుకాగా నాల్గోది ఆధ్యాత్మికం. త్రివర్గంలో ఉత్తమ, అధమత్వాల్ని విదురుడు ఇలా రూపిస్తాడు.

'వినుధర్మంబున ధనమగు, ధనమున సిద్ధించుఁగామతంత్రం బటుగావున మధ్యమంబునధమము ధన కామములుత్తమంబు ధర్మంబు'-అని.[47] 'విదురుని వాక్యంబు సిద్ధాంతంబు' అని ధర్మరాజు అంగీకరిస్తాడు.[48]

1. ప్రజల్ని పాలించేరాజు తాను ధర్మవర్తనుడు కావాలి. ధర్మ మార్గంలో అర్థం సంపాదించాలి. ఆ అర్థాన్ని ప్రజలకోసం వ్యయపర చాలి. సక్రమమైన మార్గంలో కామాన్ని తీర్చుకోవాలి. ఇలా తాను ప్రజలకు ఆదర్శంగా ప్రవర్తించాలి.

2. 'ప్రజలు తమ్ముఁగావ ధర్మంబు నడపను' క్షత్రియుని 'గద్దియనిడి పట్టబద్ధు'ణ్ణి గావిస్తారు.[49] 'వేనుడు వేదవిరుద్ధ దుర్వృత్తి మరగి' ప్రజల్ని ఏసుకృతం చేయనీలేదు. అందువల్ల జపాలు మాసిపోయాయి. వేదంపేరు వినబడలేదు. యజ్ఞయాగాదులు, దేవతా పూజలు, దానధర్మాలు కరువయ్యాయి. రాజు 'అఖిల ధర్మపరాఙ్ముఖు'డయినందువల్ల ప్రజలూ అలాగే అయ్యారు. 'యథారాజా తథాప్రజా' అనేమాట సార్థకం అయింది.[50] ఇలా ఉండకూడదని ఎఱ్ఱన సమకాలీన రాజులకు సద్బోధ చేశాడేమో అని అభిప్రాయపడ్డారు డా॥ యశోదారెడ్డి గారు.[51]

3. రాజు బలియుడైనా తగవు పాటించాలి. ప్రజల్లో ఎవరికైనా అన్యాయం జరిగినట్లు తెలిస్తే న్యాయంచేయాలి. కృష్ణుని అగడాలు చెప్తూ గోపాంగనలు 'గోతి నీవకా గారాబు కొడుకుఁగంటి వేము పడుపాటు లరయుప మెట్టి బలియురైనఁదగవు పాటింపరే' అని నిల దీస్తారు.[52] అన్నీ విన్న యశోద 'మీ సేగు తెల్లనచ్చెద...... మీరు లేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేగునె'[53] అంటుంది. అధికారంఉన్నా ప్రజలమాట వినాలని, వారికి తమవల్ల నష్టం కలిగితే అచ్చుకోవాలని ఎఱ్ఱన ఈ సంఘటన ద్వారా చెప్పినట్లయింది.

4. ప్రజలనుండి పన్నులరూపంలో, సామంతులనుండి కప్పం రూపంలో లభించిన ధనాన్ని రాజు ప్రజలకోసం ఖర్చుచేయాలి. ఈ అంశాన్ని ఎఱ్ఱన అక్రూరుని కథ ద్వారా తెలియపరుస్తాడు. అక్రూరునికి శ్యమంతకమణి లభిస్తుంది. ప్రతిదినం ఆ మణిద్వారా లభించే బంగారును, రత్నాల్ని 'అల్పంబు నాత్మోపభోగంబునకుఁ గొనక దానములు, ధర్మములు, హుతంబులు, బంధుపూజనంబులు నూర్జితములుగ జరుపుచు' 'దానపతి' అని ప్రఖ్యాతిపొందాడు.[54]

5. రాజులు ఏదో ఒక శుభ సందర్భాన్ని పురస్కరించుకొని దానధర్మాలు చేయడం పరిపాటి. ప్రహ్లాదుడు పుట్టినపుడు 'కవి ప్రముఖ భూసురలోకంబు నతిలోక ధననివహ దానంబుల నానందహృదయుఁడై యానందంబు' పొందించాడు[55] హిరణ్యకశిపుడు.

6. వేమారెడ్డి 'పరాక్రమ సంభృత ధనకోటికి ఫలము పాత్ర దానము' అని నమ్మినవాడు కాబట్టే —

"అగ్రహారములు విద్యాతపో వృద్ధులకిచ్చియజ్ఞ కర్తలుగఁ బనిచెఁ
గోమరారఁ జెఱువులుగుళ్ళు ప్రతిష్ఠించి లోకసంభావ్యములుగనొనర్చె
నిధులు నల్లిండ్లును నిలిపెఁ దోటలు సత్రములు చలిపందిళ్ళు
వెలయఁబెట్టె
హేమాద్రి పరికీర్తితామిత వ్రతదాన నివహంబు లన్నియు నిర్వ
హించెఁ
జేసెఁజేయుచునున్నాఁడు సేయనున్నవాఁడు పునరుక్త కృత
శుభావలులనెల్ల
...... వశమె వర్ణింపఁ దద్భాగ్యవైభవంబు'' అంటాడు ఎఱ్ఱన.

7. శ్రీకృష్ణుడు తాను శత్రురాజులనుండి గెల్చుకొన్న 'నిజభుజ విజితధనంబులు...కమనీయములు బహుమూల్యములు ననర్ఘ్యములు నైనయవి గురులకుఁ జుట్టములకుఁ జెలులకు' ఉచితక్రమంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచ్చాడు. వారందర్తో-మహాత్ములైన మీరు నిర్వహించే దాన దయాది సాధు వర్తనముల శక్తి నరకుణ్ణి చంపిందిగానీ, నేనుకాదు అంటాడు. అందువల్ల 'సొమ్మున కొడయులు మీరు' అని అభినందించాడు.[57]

పై అంశాల్ని పరిశీలించినపుడు రాజు తనధనం అంతా ప్రజలదిగా భావించి, వారికి తగినంత ఇవ్వడం లేదా వారికి ఉపయోగకరమైన పనులుచేయడం ద్వారా ఖర్చుపెట్టాలని, అగ్రహారాలు బ్రాహ్మణులకివ్వడం, చెరువులుకట్టించి పంటలకు నీరు అందించడం, గుళ్ళు ప్రతిష్ఠించడం, నిధులు, నల్లిండ్లు నిలపడం, తోటలు సత్రాలు చలిపందిళ్ళు ఏర్పాటు చేయడం, వ్రతాలు దానాలు నిర్వహించడం రాజు అవశ్యంగాచేయాలని ఎఱ్ఱన చెప్పినట్లయింది. రెడ్డిరాజులు పైప్రజోపయోగకార్యాలు చేసినవారే. హేమాద్రి చెప్పిన వివిధమహాదానాలు నిర్వర్తించినవారే. (వీటి సంగతి తర్వాతి అధ్యాయంలో విపులంగా చర్చించుకొందాం.)

2.1.8. రాజుకీర్తి-అపకీర్తి : రాజు పరాక్రమం వల్ల, ప్రజారంజకం అయిన పనులవల్ల కీర్తి పొందుతాడు. రాజు మరణించినా అతని కీర్తి మాసి పోనంతకాలం అతడు చిరంజీవే. నన్నయాది కవులు కావ్యాల ద్వారా తామేగాక తమ కృతి భర్తల్ని కూడా యశఃకాయుల్ని చేశారు.[58]

1. నన్నయ రాజరాజును 'విశుద్ధయశ శరదిందు చంద్రికా రాజిత సర్వలోకుఁడు' (భారత. ఆది. 1.3) అన్నాడు. వేమారెడ్డి కీర్తిని, దాని మూలాన్ని ప్రత్యేకంగా ఒక పద్యంలో కీర్తించాడు ఎఱ్ఱన.

'గజతాఘోటకహాటక ప్రముఖముల్ గప్పంబు లొప్పించుచున్
విజితారాతులు క్రమ్మగ్గ దిక్కుల హిమానీ కాశనీకాశలై
నిజకీర్తుల్ నిగుడంగ లక్ష్మికతులోన్మేషంబు పోషించెన
క్షజమై వేమనరేంద్రు పేర్మి జగదాకల్పంబుగా కల్పమే'[59]

2. వేమారెడ్డి పరాక్రమంవల్లనే వైరిరాజులు ఏనుగులు,అశ్వాలు, బంగారు మొ॥న వాటిని కప్పంగా చెల్లించారు. శత్రురాజులు మగ్గిపో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యారు. అందువల్లనే వేమారెడ్డి కీర్తి మంచుకంటె, రెల్లుకంటె తెల్లగా దశదిశలా ప్రాకింది. లక్ష్మికి అసమానవికాసాన్ని తెచ్చి పెట్టింది. వేమారెడ్డి కీర్తి ప్రపంచానికే అలంకారం అన్నాడు ఎఱ్ఱన.

3. కుంభకుని ఎద్దుల్ని చంపడానికి వెళ్ళే కృష్ణుడు అన్నతో ఇలా అంటాడు. 'ఈ భువిలో నేచిన గోపవిక్రమ కళాస్ఫూర్తుల్ లసత్కీర్తి నాకవుగాకిప్పుడ'[60] అని. అతిలోకపరాక్రమం చూపి, ప్రజల్ని రక్షించడానికి ప్రాణానికి తెగిస్తేనే కీర్తి దక్కుతుంది అని ఈ అంశం తెలుపుతుంది.

4. ఒక్కొకసారి పౌరుషం కీర్తించబడినపుడు ఆ ప్రశంసలోని పదాలే ఒక స్థలనామం అవుతుంటుంది. దీనికి ఉదాహరణ: హిరణ్యకశిపుని సంహరించిన నరసింహుని విక్రమాన్ని దేవతలు కీర్తించారు. నరసింహుడు వారితో 'మీరు మదీయ బలంబహోబల శబ్దపూర్వకంబుగాఁ బ్రశంసించితిరి గావున నీ తీర్థంబహోబల నామధేయంబునఁ ద్రిభువన పావనంబై వెలయుంగాత' అంటాడు.[61]

5. రాజులు తమ స్వభావం చేతగాని, తమ పనులచేతగాని, దుష్కీర్తి రాకుండా ప్రయత్నిస్తుంటారు. 'పుమాన్ దుష్కీర్తి సంయుక్తో జీవన్నపి మృతోపమః'అని ఆర్యోక్తి.

ఎఱ్ఱన మానధనుడైన రాజరాజుకు దుష్కీర్తి రాకుండా అడ్డుకున్నాడు. మూలంలో దుర్యోధనుణ్ణి గంధర్వులు బంధించినప్పుడు పాండవుల సాయం కోరినట్లు చెప్పబడింది. కానీ ఎఱ్ఱన 'పెఱకౌరవులును, పౌరులు నమాత్యులు.... ధర్మపుత్రు శరణుసొచ్చి' దుర్యోధనుణ్ణి విడిపించమన్నారు-అని మార్చాడు.[62] తద్వారా దుర్యోధనునికి ప్రాణంకంటె మానం ఎక్కువ అని నిరూపించాడు. అంటే ఆపత్సమయంలోకూడా రాజులు శత్రువుల్ని శరణు వేడరు. కోరి దుష్కీర్తి పాలు కారు. దుష్కీర్తి పాలైన రాజులు ప్రజలకు మొగం ఎలా చూపించగలరు? రాత్రులు, పగళ్ళు మబ్బులు కమ్ముకొన్నాయ్ వర్షాకాలంలో. ఇదెలా ఉండంటే—

'దినపతియు నిశావిభుఁడును, దన తన నామము నిరర్థతం బొందిన సిగ్గునఁ బొడసూపరో' అన్నట్లుంది.[63] దినపతి, దినరాజు-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూర్యుడు. నిశాపతి, రేరాజు-చంద్రుడు. వారు రాజులైనా దినాన్ని, రేయిని ప్రకాశవంతం చేయలేకపోయారు. అంటే ప్రజారంజనం చేయలేకపోయారు. అందువల్ల వారిపేర్లు నిరర్థకాలయ్యాయి. ఆ దుష్కీర్తిని భరించలేకనే సిగ్గుతో మొగం చూపలేక పోయారు.

2.1.9. రాజులపతనం : రాజుల పతనానికి బలవంతులైన బాహిర శత్రువుల్తోపాటు, అంతరశత్రువులు కూడా కారణాలే. వాటిలో కొన్నిటిని ఎఱ్ఱన తనరచనల్లో ప్రతిపాదించాడు. తద్వారా సమకాలీనరాజులకు ఇవి తగినవికావు-అని తన కావ్యాలద్వారా ఉపదేశించాడు.

1. రాజులకు అంతఃకలహాలు వినాశహేతువు. వారికేగాదు, వారి ఆశ్రితులకుకూడా. వేసవిలో వెదురు అడవులు రాచుకొన్నాయి. వాటితోపాటు తక్కిన చెట్లుకూడా దావాగ్నుల పాలయ్యాయి. ఈవర్ణన ఆధారంగా ప్రబంధపరమేశ్వరుడు పై అంశాన్ని ధ్వనిస్తున్నాడు చూడండి.

'తమలో రాయిడిగొన్న యున్నతుల సద్వంశంబులున్ రూపఱున్ సమయించుం దమయాశ్రితావళిని నెన్నంగా నిజంబిట్టి భావంబు సూడుండన్నట్లు'.[64] ఈ అంశాన్ని డా॥ గోదావరీబాయి ఇలా నిరూపించారు. "రెండు బలమైన పక్షములు ఘర్షణపొందినపుడు - బలిష్టులగు నాయకులతోపాటు వారి నాశ్రయించుకొనిన నిర్బలమగు వారి దళము గూడ నాశము నొందునుగదా! అసత్యమునే ఈ వంశవృక్షములు ప్రకటించుచున్నవట"[65] — అని.

2. రాజు పతనానికి కామరోషమోహాలు, సాధుద్విజ విద్వేషం కూడా కారణాలే. ఈ అంశాన్ని రజిసుతుల కథ ద్వారా ఎఱ్ఱన నిరూపించాడు. 'రజిసుతులు కామరోష ప్రజనితదర్పమున మోహపరులై ధర్మత్యజనంబుసేసి సాధు ద్విజ ద్వేషాదిదురితవృత్తి'[66] - ని అనుసరించినందువల్ల వారికి బలం, తేజం తప్పిపోయాయి. అందువల్లే ఇంద్రుడు వాళ్ళను సంహరించగలిగాడు. కాబట్టి రాజుల పతనానికి కామరోషాదులవల్ల జనించిన దర్పమోహాలు కూడా కారణాలే నరకుడు స్వర్గాన్ని జయించి దేవతల్ని కష్టాలపాలు జేస్తాడు. 'సుర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్యల వినుతరూప యౌవనగర్వితలగు వారినెనిమిదివేల' మందిని చెఱపడతాడు.[67] ఊర్వశిని పిలిపించి తనను 'సత్కరింపుము మనోజానీకసంక్రీడలన్' అంటాడు.[68] 'సంయమి కోటిభక్తితో నిను నఖిలాధ్వరంబులను నిత్య సమర్చితుఁజేసిరేని' నిన్ను సుఖింపజేస్తానంటుంది ఊర్వశి.[69] యజ్ఞాల్లో దేవేంద్రునికి బదులు తనను అర్చించమని నరకుడు మునుల్ని హింసిస్తాడు. వసిష్ఠాది మునులు వానిబాధలు పడలేక కృష్ణున్తో చెప్పడం - కృష్ణుడు నరకుణ్ణి చంపడం తర్వాత జరిగిన సంగతులు. పై సంఘటనద్వారా నరకుని చావుకు కామం కారణం అని బోధపడుతుంది.

3. రాజుల పతనానికి బ్రాహ్మణపీడ, స్త్రీలని అవమానించడం కూడా కారణాలవుతాయి. 'అధిక తపశ్శీలురగు బ్రాహ్మణులు పరిపీడితులగుటకుఁ బాతివ్రత్య భూషణంబగు యోషిద్గణంబు దూషణంబునంబడుటకును' - నరకుడు కారణం కాబట్టి వసిష్ఠాది మునులు శ్రీకృష్ణునితో మొరపెట్టుకుంటారు.[70]

4. రాజుల పతనంతో అరాజక పరిస్థితి ఏర్పడుతుంది. 'వైరమున నశేషవర్ణులు నన్యోన్య పీడ సేయుచును విభిన్న బుద్ధి నొక్కఁడొకడు మేరనుండక వర్ణ సంకరము సేయఁగలరు.[71] శూద్రులు శ్రుతి ధర్మాలు చెపుతారు. బ్రాహ్మణులు వారి సేవకులై నిందితులవుతారు.[72] అరాజకస్థితిలో జనపదాలు 'ద్రవిళాభీరతురుష్క బర్బర పుళింద వ్యాప్తి దుష్టంబులై' పాడవుతాయి.[73] ఇందులో 'తురుష్క' అనేపదం అమూలకం. ఎఱ్ఱన చేర్పు ఇది. ప్రోలయవేమునికి పూర్వం ఆంధ్రలో ఉన్న అరాజక పరిస్థితిని, తెలుగునాయకుల విప్లవయజ్ఞం నిరూపిస్తుందని డా॥ ఓగేటి అభిప్రాయం.[74] శూద్రబ్రాహ్మణుల విషయం ఎఱ్ఱన నాటిదేనని ఆ అంశాన్ని కలియుగ లక్షణంగా చెప్పాడని డా॥ నండూరి అభిప్రాయం.[75] ఆవిధంగా తురుష్కాక్రాంతమైన ఆంధ్రదేశాన్ని రెడ్డిరాజులు గెలుచుకొని, వర్ణాశ్రమధర్మప్రతిష్ఠాపన చేశారని ఎఱ్ఱన తన కావ్యాల్లో వర్ణించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.1.10. రాజు-రాజ్యం : వంశపారంపర్యంగా రాజైన క్షత్రియుడు తనకు లోబడిన రాజ్యం పాలిస్తుంటాడు. శత్రువుల్ని గెలిచి రాజ్యవిస్తీర్ణం పెంచుకుంటాడు. శ్రీకృష్ణుడు ధర్మరాజుతో 'చతురంభోధి పరీతక్షితి తల సామ్రాజ్యలక్ష్మికింబతివి' అంటాడు.[76] శ్రీశైలం తూర్పుపాదం మొదలుకొని తూర్పుసముద్రంవరకు గుండ్లకమ్మనది కిరువైపులనున్న దేశాన్ని 'పూంగిదేశం' లేదా 'పాకనాడు' అంటారు. అద్దంకి రాజధానిగా ఆప్రాంతాన్ని పాలించాడు ప్రోలయ వేమారెడ్డి.[77] అతడు 'తనకు సద్దంకి తగురాజధానిగాఁ బరాక్రమంబున బహుభూములాక్రమించి యనుజతనుజ బాంధవ మిత్రజనులకు.'[78]-ఇచ్చాడు.

1. రాజ్యం జ్యేష్ఠులకే రావాలి అంటాడు హిరణ్యకశిపుడు. 'అమరుల తల్లికంటెను మదంబ వరిష్ఠ త్రిలోకరాజ్యభోగములు నాక యోగ్యములు గాని నిలింపులకెట్లు గల్గును?'[79] అని ప్రశ్నిస్తాడు. ఇంద్రుని చంపగల కొడుకును కోరిన దితికి కశ్యప ప్రజాపతి వరం ఇస్తాడు. నూరేండ్లు గర్భం వహిస్తే అంతటివాడు పుడతాడన్న భయంతో ఇంద్రుడు ఆమె అశౌచంగా ఉన్నప్పుడు గర్భస్థశిశువును చంపాలని నిశ్చయించుకొని శుశ్రూషచేస్తానని దితివద్దకు వెళ్తాడు. ఆమె సంతోషంతో నూరేండ్లు ఇక్కడే ఉండు. తమ్ముని జూచేభాగ్యం అబ్బుతుంది. 'జగంబంతయును...మీరిద్దఱుఁగూడి' ఏలుకొందురుగాని అంటుంది[80]. ఎఱ్ఱనకాలంలో ప్రోలయ వేమారెడ్డి అన్నదమ్ముల్తో కూడిసుఖంగా రాజ్యం చేస్తున్నాడనే విషయం ఈ సందర్భం తెలియపరుస్తుంది. అమూలకమైన ఈ పద్యం సమకాలీన రాజకీయ విషయాల్ని ప్రతిబింబిస్తున్నదని డా॥ యశోదారెడ్డి పలుకులు.[81]

2.1.11. రాజధాని : ప్రోలయ వేమారెడ్డికి మొదటి రాజధాని అద్దంకి అని, తర్వాత కొండవీడు రాజధాని అయిందని చరిత్రకారులు అంటారు. ఎఱ్ఱన అద్దంకిని గాని, కొండవీటిని గాని వర్ణించలేదు. తన రచనల్లో కథానుగుణంగా పురవర్ణన చేశాడు. ఆ వర్ణనలు ఆధారంగా తనకాలం నాటి పురాల్ని ఎఱ్ఱన ప్రతిబింబించి ఉంటాడు అనడం సమంజసంగా ఉంటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. 'సమంచితోద్యాన ప్రాకార గోపురశోభిని' కృష్ణుని రాజధాని ద్వారకా నగరం.[82] దానిని విశ్వకర్మ నిర్మించాడు. దాని సమగ్ర స్వరూపం ఎఱ్ఱన మాటల్లోనే పరిశీలిద్దాం.

'కనకంపు పెనుగోట వినువీధి గడవంగ
మణి గోపురములు సమగ్రములుగ
బంధుర ప్రాసాదపంక్తులు నుత్తుంగ
హర్మ్యరేఖలు మనోహరతనలర
రాజమార్గం బభిరామంబుగాఁ బణ్య
పదములుజ్జ్వల శిల్పభంగినమర
నమరసద్మములుఁ జైత్యంబులు సభలును
బ్రపలునపూర్వంపు రచన మెఱయ
తోరణాట్టాలకంబులు తోరములుగఁ
గూపదీర్ఘికాసరసులు కొమరుమిగుల
కృతకపర్వతోద్యానంబు లతులములుగఁ
బరగు పురము నిర్మించె నచ్చెరువుగాఁగ'[83]

పై పద్యంలో రాజధాని పురంలో ఏమేమి ఉంటాయో, ఉండాలో స్పష్ట పడుతుంది. కోట, గోపురాలు రక్షణకోసం; ప్రాసాదాలు రాజు. రాజ బంధువులు, సహచరులు, అనుచరులకోసం; అంగళ్ళు వస్తువులకోసం; గుళ్ళు, చైత్యాలు మతంకోసం; ప్రపలు, బావులు, సరసులు జల సమృద్ధికోసం; కృతకపర్వతాలు ఉద్యానవనాలు విహారంకోసం ఉపయోగపడతాయి. నగరంలోపల రాజు-ప్రజలు వైభవంగా జీవిస్తుంటారు.

'అంభోధి పరిఘయై యలరార దేవతాదులకునసాధ్యంపు దుర్గమగుట' వల్ల ద్వారకాపురి ఇతర నగరాల కంటె గొప్పదని చెప్పబడింది [84]

ద్వారకాపురి ఎనిమిది యోజనాలు వెడల్పు, పండ్రెండు యోజనాల పొడవు. ఇంద్రుని పనుపున విశ్వకర్మ ద్వారకను అమరావతిలాగా తీర్చి దిద్దుతాడు. మణికనక ప్రాసాదాలు వేలాదిగా నిర్మిస్తాడు. కృష్ణునికి ప్రత్యేకంగా నలుచదరం నాలుగుయోజనాలుండేట్లు నగరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్మించాడు. కృష్ణుని మందిరం అర్ధయోజన విస్తీర్ణం. దానికి స్ఫటిక కంబాలు, వైఢూర్యపట్టికలు, వజ్రకవాటాలు, కనక కుట్టిమాలు, గరుడాశ్మకుడ్యాలు ఉన్నాయి. ఆ పురిలో క్రీడాపర్వతాలు, కేళీదీర్ఘికలు, శృంగారపు తోటలు, దేవోద్యానాలు కూడా మయుడు నిలిపాడు.[85]

విష్ణుచక్రం కాశీపురిపైబడి పార్థివామాత్య భృత్యపురోహిత బాంధవపౌర వారణ రథ తురంగ భాండాగార గోష్ఠగృహంబుల తోడనున్నత 'హర్మ్య ప్రాసాద సభాచయ చత్వరోప శోభితయగు నగరి' నంతా నిమిషంలో బూడిదచేసింది.[86] పై వర్ణనలో కోటలో ఎవరెవరునివసిస్తారో గమనించవచ్చు.

2. నృసింహపురాణంలో వైకుంఠపురాన్ని ఎఱ్ఱన సమగ్ర సుందరంగా వర్ణించి తన ప్రబంధ పరమేశ్వరత్వాన్ని చక్కగా నిరూపించుకున్నాడు. వైకుంఠపుర ప్రాకారాలు, హర్మ్యాలు, ద్వారతోరణాలు, కేతనాలు, అఖిలవస్తు సంపదలు పణ్యవీథులు, విలాసినులు, కేళీసరస్సులు, పురవనాలు, వర్ణితాలయ్యాయి. ఆ పురంలోని వైకుంఠునినగరిలో మేటిస్తంభాలు, మేటితెరలు మాంగళ్య రక్షాముద్రల్తో విష్ణువు శయ్యాగృహం విలసిల్లుతోంది.[87]

3. హిరణ్యకశిపుని రాజధాని రత్నవతీపురం. అది మహాశైలదురగోచర. ప్రాంశుప్రాకారపరివృత. ఉత్తాల విశాలాట్టాలక విలసిత. ఉదగ్ర గోపురాగ్ర సమధికోత్సేధసౌధ.[88] ఈ వర్ణన నాటి కొండవీడు దుర్గాన్ని తలపింపజేస్తుంది.

2.1.12. రాజు - పరివారం : రాజు పరాక్రమం ఒక్కటే రాజ్య పాలనకు సరిపోదు. రాజును శాంతి సమయాల్లో గానీ, యుద్ధ సమయాల్లోగాని సరైన మార్గంలో నడిపే వ్యక్తి మంత్రి. రాజుకు సన్నిహితంగా ఉండే మిత్రులు - రాజు చెప్పిన పనులుచేసే అనుచరులు ఉంటేనే రాజ్యపరిపాలన సుఖంగా నడుస్తుంది. స్వామి, అమాత్యుడు, మిత్రుడు, కోశం, జనపదం, దుర్గం, బలం అనేవి రాజ్యానికుండే సప్తాంగాలు. దేవతల మంత్రి బృహస్పతి, రాక్షసుల మంత్రి శుక్రుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుప్రసిద్ధ మంత్రులు. వారితో మంతనాలాడందే దేవతలూ, రాక్షసులూ ఏ కార్యానికీ దిగరు.

1. శ్రీకృష్ణుని మంత్రి ఉద్ధవుడు. కృష్ణుడు కైలాసయాత్ర వెళ్తూ సాత్యకికి ద్వారకను అప్పజెపుతాడు. ఉద్ధవున్తో ఇలా అంటాడు. 'విబుధాచార్యుని యంతవాఁడవు. మహావిఖ్యాత నీతిస్థితిం బ్రబలంబై భవదీయధీబలము .... విశ్వముం గబళింపంగ సమర్థము' - 'యదు వీరులు కేవల వీరవ్రతశౌండులు. పాండిత్య నిత్యుండవైన నీవు వీరల విక్రమోద్ధతి యనుద్ధత నీతిపేశల యగునట్లుగా నడుపుము అని.[89] ఈ సంఘటనద్వారా ఎట్టిన మంత్రిలక్షణాల్ని చక్కగా వివరించాడు. మంత్రి బుద్ధిబలం, రాజనీతి స్థితితో ప్రబలమై ఉండాలి. పాండిత్య నిత్యత ఉండాలి. రాజుల విక్రమం అసమయ సాహసాలవైపు పోకుండా రాజనీతిప్రకారం విలసిల్లేట్లు మంత్రి చూడాలి.

రాజుకు మంత్రాలోచనలో మంత్రి ఆశ్రయం తప్పనిసరి. హిరణ్యాకశిపుడు తపస్సుచేస్తుంటాడు. జగత్సామ్రాజ్యంలో సగపాలుకోసం దేవేంద్రుడు - దేవగురుడు, దేవమంత్రి అయిన బృహస్పతి ఆశ్రమానికి వెళ్తాడు. నిన్నాశ్రయించి కూడా నేను కడలేనివిచారంలో మునగడమా? 'ప్రతీకారం బొసరింపఁగదయ్యా దీనికూహించి కృపన్'[90] అని బృహస్పతితో అంటాడు. దీన్నిబట్టి రాజు శత్రువుల్ని తుదముట్టించడానికి సకల ఉపాయాలు ఆలోచించే బాధ్యత మంత్రిమీద నున్నట్లు తేలుతుంది. హిరణ్యకశిపుణ్ణి చంపడానికి దేవేంద్రాదిదేవతలు సురగురునితో మంత్రాంగం జరుపుతారు.[91] (మంత్రాంగం 2.13లో విపులీకరించబడుతుంది.)

2. రాజు పరివారంలో మంత్రులేగాదు; ఇంకా ఎందరో ఉంటారు. వారు కోటలోనే నివసిస్తూ రాజును కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటారు. కాశీపురంలో రాజప్రాసాదంతోపాటు 'పార్థివామాత్య భృత్య పురోహిత బాంధవ పౌర.... గృహాలు'[92] ఉన్నాయి.

3. రాజుకు చుట్టాలబలం గొప్పబలం. అన్నదమ్ములు, బావమఁదులు, చిన్నాన్న పెదనాన్నలు వారి పుత్రులు, మేనమామలు -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజుకు నమ్మినబంట్లుగా మేలు చేయగలరు. దీనికి వేమారెడ్డి సోదరులు, తదితర బంధువర్గమే సాక్షి. కుంభకునిఎద్దులు ప్రజల్ని కష్టాలపాలు చేస్తున్నాయి. మిథిలేశ్వరుడు కుంభకుణ్ణి పిలిపించి 'లావరులగు చుట్టలు గలవాఁడవు. నీకు సాధ్యంబు గానిది లేదు' అంటాడు.[93]

వేమారెడ్డి అన్నదమ్ములు, బంధువులు అతని రాజ్యస్థాపనలో, విస్తరణలో ఎంతగా ఉపయోగపడ్డారో ఎఱ్ఱన వర్ణించాడు. వేమారెడ్డి అన్న మాచవిభుడు 'అది రాజన్య తుల్యాచారనిధి.'[94] వేమారెడ్డి తమ్ములు అన్నారెడ్డి, మల్లారెడ్డి 'దైతేయారికి మాఱుటచేతుల క్రియ నొప్పి' వేమారెడ్డికి చేదోడుగా ఉన్నారు.[95] అన్నారెడ్డి 'అభిన్న బాహుబలభాసి. అవసన్న విరోధి.[96] మల్లారెడ్డి 'బాహుదర్పమునం బ్రతీప ధరణీపాలావలిం దోలి మోటుపల్లిఁగొని సప్తద్వీప సద్వస్తు సందోహము దనకిచ్చునెచ్చెలి సముద్రుం బ్రీతి బోషించుచు' ఉన్నాడు.[97] మల్లారెడ్డి వేమారెడ్డికి 'రామునకు లక్ష్మణుడు, ధర్మజునకు సుత్రామ సుతుఁడు.[98] వేమారెడ్డి కొడుకు పోతారెడ్డి 'అవ్యాజ తేజో మార్తాండుడు.'[99] పోతారెడ్డి తమ్ముడు కోమటి 'మానంబున పేర్మినసుపమానుఁడు.[100] వేమారెడ్డికి 'పరమ మిత్రుండును సకల జగజ్జైత్రుండు' - 'మాతుల ప్రియపుత్రుడు చిట్టయ నాక ప్రభుడు.'[101] వారిని వేమారెడ్డి సదా సంతోషపరిచేవాడు. 'పరాక్రమంబున బహుభూములాక్రమించి యనుజ తనుజ బాంధవ మిత్రజనుల'కిచ్చాడు.[102] చుట్టములెల్ల నాత్మసమశోభిత సంపదనొప్పెఁదాఁ జుట్టపుమేరు వన్నెనుతి సొంపున వేమనరేంద్రుడు' అన్న ఎఱ్ఱన పలుకులు స్వభావోక్తి రమ్యాలు.[103]

4. రాజధాని వదిలివెళ్ళేటప్పుడు రాజు విశ్వాసపాత్రులకు రాజ్యరక్షణ అప్పజెప్పిపోవడం సాధారణం. ఆ సందర్భంలో తన ప్రతినిధి శక్తిసామర్థ్యాల్ని ప్రశంసించడం కూడా పరిపాటి. శ్రీకృష్ణుడు కైలాస యాత్ర వెళ్తూ సాత్యకితో 'నీవు ధనుర్వేదంబునఁ బారీణుండవు. సమర ధురీణుండవు. నీవలన నిన్నగరంబు లబ్ధరక్షణంబు గావలయు నఖిల యాదవశ్రీయును నీకు నిల్లడ వెట్టితిని' అంటాడు.[104]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. రాజును సహచరులు ఏ విషయంలోనైనా అనుసరిస్తుంటారు. బృహస్పతివద్దకు వెళ్ళే దేవేంద్రుని వెంట దేవతలు వెళ్ళారు. 'బృహస్పతీ మతంబు తమకు నభిమతంబుగానేక మతంబున నమృతాశనులు మున్నిడుకొని' హరి వద్దకు వెళ్ళారు.[105]

6. రాజులు అనుచరుల్ని, సహచరుల్ని ఏదైనాపనికి పురికొల్ప డం-అందుకోసం ప్రశంసించడం - లేదా బెదరించడం వారి కార్య సాధనలో ఒకభాగం. మిథిలేశ్వరుడు కుంభకుణ్ణి పిలిపించి అతని ఎద్దుల్ని పట్టించి ప్రజలకష్టాలు తొలగించమంటాడు. 'నీవు దొరవుగాని తుచ్ఛుండవుగావు. లావరులగు చుట్టలు గలవాఁడవు. నీకు సాధ్యంబు గానిది లేదివ్విధంబ నాలస్యంబునఁ గైకొనకున్నఁదప్పక మెప్పమి వచ్చుం జుమ్ము పొమ్ము' అన్నాడు.[106]

7. కంసుడు రామకృష్ణుల్ని చంపడానికి చాణూరముష్టికులనే మల్లుల్ని నియమిస్తాడు. 'మల్లు తనంబునన్ భువన మండలి వీర పతాక మీకయై చెల్లుఁ బ్రియంబుతోడ ననుఁజేరినకొలెను నేనొనర్చుమే లెల్లను మీరెఱుంగుదుర...[107] రామకృష్ణుల్ని 'ఒక్క వ్రాపునన యాఘా తించి నాకున్ మహోదారంబైన శుభం బొనర్చుఁడు భవత్ప్రఖ్యాతి నిండారఁగన్'[108] అని ప్రశంసిస్తాడు ఈ మాటల్లో వారి శౌర్యం, కీర్తే కాకుండా తను చేసిన మేలునిగూడా గుర్తుచేస్తాడు రాజైన కంసుడు.

8. హిరణ్యకశిపుని తపంచెరచడానికి దేవేంద్రుడు రంభాది అప్సరో వనితల్ని పిలిచి సగౌరవంగా ఇలా అంటాడు. 'లావణ్యోదయ ముల్ ప్రియంబులు చితాలాపమ్ము లాటో పంబుల్ భావంబుల్ చతుర స్వభావములు చెప్పంబెద్ద' మీయందు - ఈ విశ్వంలో మీరు గెల్వలేని వాడులేడు. 'దేవేంద్ర-స్థితి మీరు కల్గుటఁగదా' దీపిం చింది-[109] 'మీయంచిత చారుచంచల కటాక్షము నమ్మిన యస్త్రము'[110]- 'జగద్ధితమగు పని యొక్కటి సంభావముతో మిముఁబనిచెద'- నిర్వ హించండి[111] అంటాడు. ఇందులో తన దేవేంద్రత్వం వారిమీద ఆధార పడింది అనడం అనుచరులైన వారికి ఎంత సంతోషం కలిగిస్తుందో చెప్పనవసరం లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలాంటి సందర్భాలలోనే రాజు నమ్మకం నిలుపుకోవడం కోసం తమ్ము గురించి అనుచరులు ఘనంగా చెప్పుకోడం, పంతాలు పల్కడం చేస్తుంటారు.

9. సాత్యకి కృష్ణున్తో నీయాజ్ఞ బలదేవుని సాయం ఉన్నాయి. 'ఎయ్యవియు నసాధ్యంబులు గలవేశక్ర యమవరుణ కుబేర పురస్సరులై సురులరుగు దెంచిన జయింతుఁ బౌంఢ్రుండెంత వాడు'[112] అని పంతాలు పల్కుతాడు. చాణూర ముష్టికులు రామకృష్ణుల్నిద్దర్నీ సుల భంగా చంపేస్తాము. ఇది ఒక పనిగా చింతించకండి. 'మాకెదురుగ నీయుదధివృతధాత్రి మల్లుల వెదకియుఁ గానము. భుజింపు విశ్వ శ్రీలన్'[113] అని తమ శౌర్యాన్ని మాటల్లో చాటుతారు. దేవేంద్రున్తో తిలో త్తమ-నేను తల్చుకొంటే బ్రహ్మ, విష్ణుమహేశ్వరుల్నే విరహ వేదనలో ముంచగలను. నేను అటు చూశానంటే 'అయ్యసుర తపము సొంపఱి వ్రత నిష్ఠాచరణము తూపరమగు గోచరమై మనసు త్రిప్పుకొని సోలం గన్' అని పంతాలు పల్కుతుంది.

10. మొదట శత్రువులుగా ఉండి తర్వాత అనుచరులుగా మారిన వారి వద్దనుండి అనర్ఘమైనవి రాబట్టడంలో నేర్పు రాజుకు ఉండాలి. రాజు మాటల్లో బెదిరింపు ఉండాలి. లాలనా ఉండాలి. ఈ అంశాన్ని శ్రీకృష్ణుడు అక్రూరున్తో - దానపతీ! శ్యమంతకమణి నీవద్ద ఉంది. ఇది దేశానికి హితం కాబట్టి నేను సంతోషించాను'. శ్యమంతకమణి 'నీ యొద్దన యుండుటయును, మా యర్థంబగుటఁజేసి మది నెఱిఁగియు నొండే యదియును బలుకము భవదీయ మహత్త్వంబు బహుమతి క్షమ మగుటన్' - నన్ను బలరాముడు నమ్మటంలేదు. మణిని నీవు చూపిస్తే నామీద నింద తొలుగుతుంది'[114] అంటాడు. అలాంటి సందర్భంలో రాజధిక్కారం కాకుండా ఎలా పలకవచ్చో అక్రూరునికి బాగా తెలుసు. 'ఊరకిచ్చిన నేమగునొక్క యెడయుఁడడుగుటయు భక్తినిచ్చెద నపుడ యేనునేఁడడుగు నెల్లి యడుగు నన్నిరజాక్షుఁడనుచుఁ గోరుదు భవ దీప్సితార్థకృతికి' అన్నాడు అక్రూరుడు.[115]

11. తమఅనుచరుల్ని ఇతరులు అవమానించినపుడు, వార్ని పిలిచి అనునయించడం రాజుధర్మం. ఈ విషయాన్ని విష్ణువు జయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజయుల్ని అనునయించడం అనే సందర్భం ద్వారా గ్రహించవచ్చు. సనక సనందులు విష్ణుద్వార పాలకులైన జయవిజయుల్ని శపించారు వారిని పిలిపించి విష్ణువు ఇలా అంటాడు. 'మీఅనమౌనులకనుకకుమాఱలుగక యున్న మీసమగ్రక్షమ వేమాఱుఁగొనియాడఁగాఁదగు' ను[116]. 'నన్ను భజియించిన దాసులగుటంజేసి పరమైశ్వర్య భాజనంబులగు జన్మంబులఁ దేజో విభవంబులనుభవించి తుదినస్మద్దైక్యంబు నొందంగలవారు... ...సనకాదుల కాదు శర్వుండైన మద్భక్తజనంబుల 'ధిక్కరింప శక్తుండగునె' ఇదంతా మీ మేలు కోసంనేను చేసినహాయ— అంటాడు.[117]

12. రాజు అనుచరుల్ని ఎవరూ ఏమీచేయలేరు. అలాచేస్తే రాజు అసమర్థుడు అనితేల్తుంది. దేవతలు ఇంద్రుని వద్దకు వచ్చి తమను రాక్షసులు ఏడిపిస్తున్నారని మొరపెడ్తూ'బలియు నింట బానిసనైనఁ బఱప వెఱచు నొరులు నీయింట దాసులనోట లేకమమ్ము నసుర భుజించుటమీకుఁ జెప్ప సిగ్గులయ్యెడు'[118]అంటారు.

కొందరు రాజ భృత్యుల్ని గురించి ఈసందర్భంలోనే చెప్పుకోవడం సమంజసం.

13. రాజు మందిరానికి కావలి ద్వారరక్షకులు. జయవిజయులు విష్ణువు ద్వారపాలకులు. రాజును చూడడానికి వచ్చినవారి విషయం రాజుకు చెప్పడం, రాజానుమతితో వారిని రాజమందిరంలోకి పంపడం వీరివిధి. పణిహారులు — విష్ణు మందిరంముందు తగు సమయం వరకు వేచి ఉండమని దేవతల్తో, సందడి చేయకుండా కాసేపు కూచోండి అని సిద్ధమునుల్తో, గంధర్వుల్తో, చారణుల్తో చెప్తున్నారు. వారు 'ఉద్ధత వేత్ర దండాభిరామ హస్తులు'.[119] సనక సనంద నాది మునులు సరాసరి విష్ణుమందిరంలోకి ప్రవేశింప బోయారు. 'ఇప్పుడే నిద్రలేచాడు విష్ణువు. సిద్ధులు, దేవతలు. గంధర్వులు వేచి ఉన్నారు గదా మీరూ కాస్సేపుండండి' అని ఆపారు.[120] వసిష్ఠాది మునులు ద్వారకకు వచ్చి'నగరివాకిట నిలిచి పణిహారులతో' దేవరకు విన్నపం చేయమని తాము వచ్చిన సంగతి తెలిపారు కృష్ణునికి.[121]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14 రాజభృత్యుల్లో చారులు కూడా ముఖ్యులే. 'రాజా నశ్చార చక్షుషః' అని రాజనీతి. 'రాజా పశ్యంతి కర్ణాభ్యాం' అని కూడా అంటారు. కృష్ణుడు సాత్యకితో 'చరులఁబనిచి వైరి తెరువులరసి' గెలిచే యుక్తిపన్నాలి అంటాడు.[122] చారులు శత్రురాజ్యాల్లో తిరిగి మేలివార్తలు తేవడంకద్దు. వసంతుడు వస్తున్న మేలి వార్తను దక్షిణానిలం అనేవాడికాడు అన్నివనాలకు తెలియజేశాడట [123] శ్రీ కృష్ణుడు చాణూరుని కోలెమ్ములు విఱిచాడు. ఆ 'ధ్వని' వార్తాహరుడై మూడు లోకాలకు ఈ శుభ వార్తను తెలిపింది [124]

15. రాజును కీర్తించడం 'స్తుతిపాఠకుల' వంతు. మండూకీపరిగీయమాన విలసన్మాహాత్మ్యలైకూలంకషలైన నదులు ఉద్రేకించినవి.[125] ఇక్కడ కప్పల అరుపులే స్తుతిపాఠకులకీర్తనలు. 'బహు విధేతిహాస పురాణార్థ జాతినెల్లఁదన చరిత్రంబె' పఠించడానికి హిరణ్యకశిపుడు[126] పంపాడు.

2.1.13. మంత్రాంగం : రాజ్యాభివృద్ధికి ప్రధానమైనవి గూఢచారులు, కోశం, మంత్రం అనేవి. వీటిలో మంత్రం అతిముఖ్యం అయింది. 'రాజునకు విజయమూలము రాజితమంత్రంబు' దానిని ప్రజలకు తెలియకుండా రక్షిస్తున్నావా? అని ధర్మరాజుని నారదుడు[127] అడుగుతాడు. విలుకాని బాణం ఒకష్టిచంపుతుంది. లేదా తప్పిపోతుంది. కానీ నేర్పరియైన వాని నీతి స్ఫురణము పగరాజు సతని భూమింజెఱచున్' అని విదురుని పలుకులు.[128]

సాధారణంగా రాజు మంత్రితో మంత్రాలోచనచేస్తాడు. హిరణ్యకశిపుడు రాజ్యం చేస్తూ, దేవేంద్రునికి కొరకరాని కొయ్యఅయ్యాడు. ఇంద్రుడు, దేవతలు రహస్యంగా వెళ్ళి బృహస్పతితో మంత్రాలోచన చేస్తారు. ఈ సందర్భంలో శత్రువు ఏ విధంగా దుర్జయుడో, ఏ ఉపాయం ఎందుకు వీలుకాదో, ఎలాచేస్తే శత్రువుని సాధించవచ్చో విపులంగా చెపుతాడు బృహస్పతి. హిరణ్యకశిపుని ముందు చతురుపాయాలు పనికిరావు-ఖలుడు కాబట్టి సామం, అసహాయసాహసుడు. కాబట్టి భేదం, నిధులన్నీ వానివే కాబట్టిదానం, అజేయుడుకాబట్టి దండంపనికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావు.[129] వాడు ఘనుడు, దుర్దముడుకాబట్టి సంధి విగ్రహాదులైన షడ్గుణాలు అప్రయోజనాలు.[130] స్థానం, వృద్ధివానికి బాగున్నాయి. త్రివర్గాలు దేవతలకు తక్కువగా ఉన్నాయి.[131] స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్ర దుర్గ బలాలనే సప్తాంగాల్తో హిరణ్యకశిపుని రాజ్యం సుసంపన్నమై ఉంది. దేవతలకులేచు. బ్రహ్మవరలాభంవల్ల వానికికాలబలంబాగుంది. దేవతలకు లేదు.[132] హిరణ్యకశిపుడు కామరోషాల్తో ఉద్రేకించి ఉన్నాడు వైభవంకళ్లు గప్పగా మతిహీనుడులా సౌఖ్యాల్లో మత్తిల్లి ఉన్నాడు.[133] వాడువిజయాభిమానతృప్తుడు. బహుజనద్వేషుడు. కామసంవృతోన్మాదుడు. వినోదజితుడు[134] కాబట్టి దైవబలంతో వాణ్ణిజయిద్దాం. విష్ణువు వద్దకు వెళ్దాం అంటాడు. బృహస్పతి. ఈ సందర్భంలో శత్రుభేదనానికి కావలసిన మంత్రాలోచనని ఎఱ్ఱన స్పష్టంగా వర్ణించాడు. అని సార్వకాలికం.

2.1.14. దుర్గరక్షణ అప్పగింత : శ్రీకృష్ణుడు కైలాసయాత్ర పోవలసి వచ్చింది. సాత్యకికి ద్వారకా నగరాన్ని అప్పజెప్తూ కొన్నివిషయాలు చెప్తాడు. అవి రాజులు తప్పక పాటించాల్సిన నియమాలు. కృష్ణుడు సభలో అంటున్నాడు. 'యదు వీరులారా! నా విక్రమం, పూతననుంచి నరకునిదాకా నేను రాక్షసుల చంపడం మీకుతెలుసు. ఇంకొక శత్రువున్నాడు. మూడులోకాల్ని గెలవగలిగిన అనంతవి కమ కళాశౌండుడు-పౌండ్రుడు. వాడంటే నాకుకూడా భయమే, వాణ్ణిజంపినంతవరకునాకు మరేదీ విజయంకాదు[135] నేను కైలాసానికి వెళ్లాలి నేనువేళ్తేవాడు రంధ్రాన్వేషి కాబట్టి వచ్చి ద్వారకాపురిని ముట్టడిస్తాడు. యదుహీనంగా జేయగలడు. నేను వచ్చేంతవరకు 'రేయునుంబగలునుద్యమ మెలర్పంగావవలయు ననాలస్యకలనం బురము'[136]- ద్వారాలవద్ద రక్షణబాగా ఉండాలి. ముద్రలేకుండా ఎవర్నీ లోపలికిగానీ, బయటికిగానీ పంపరాదు చతురంగ బలాలు సిద్ధంగా ఉంచాలి. వేట, తోట అని పురం వదలిపోకూడదు. చారుల్ని పంపివైరి తెరువులు తెలుసుకొని, మనం గెలిచేఉపాయాలు ఆలోచించి పరాక్రమం చూపించాలి[137]- అని చెప్పాడు. సాత్యకి పరాక్రమంస్తుతించి ద్వారకను నీకు అప్ప జెప్తున్నానన్నాడు. ఉద్ధవున్తో నీవు బృహస్పతి అంతటి వాడివి. సరైన మంత్రాలోచనచేసి యదువీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రుల్ని సరైన దారిలో నడపమన్నాడు. బలరామున్తో మహావిక్రమోద్దీపితుడవైన నీచేతిలో మాకు భద్రత ఉందిఅన్నాడు. ఉగ్రసేనాది పెద్దల నందర్నీ సంభావించాడు.[138] రాజు ఏ విధంగా ఎవర్ని సంభావించాలో ఎవరికి దుర్గరక్షణభారం అప్పజెప్పాలో, ఏయే జాగ్రత్తలు చెప్పాలో స్పష్టంగా శ్రీకృష్ణుని నోట పలికించాడు కవిఎఱ్ఱన.

2.1.15 దౌత్యం : విదేశాంగనీతికి షాడ్గుణ్యం ఆధారం. సంధివిగ్రహం, ఆసనం, యానం, సంశ్రయం, ద్వైధీభావం అనేవి షడ్గుణాలు.[139] రాజులకు 'తమకు బలం బెక్కైన తఱిసముచితమగు విగ్రహంబు, శత్రులకుత్సాహము మీఱినపుడు గర్తవ్యముసంధి'[140] అని భారతం చెపుతుంది. రాజు సంధికోరుతూ దూతను పంపుతాడు. ఇది 'దౌత్యం' అని పిలువబడుతుంది.

1. జరాసంధుడు మధురపై దండెత్తివచ్చి విందానువిందులనే దూతల్ని కృష్ణునివద్దకు పంపుతాడు. వారు ఇలా చెపుతారు. మా రాజు జరాసంధుడు మీతో చెప్పమన్నమాటలు. మారాజు వాక్యంగా చెపుతాము. మామీద కోపగించుకోకుండా వినండి అన్నారు - 'నీవూ, మీ అన్న కంసుణ్ణి చంపారు. అతడు నా అల్లుడు. నా కూతుళ్ళు విధవలై ఉండగా ఇన్నాళ్ళూ అశక్తుడిగా ఉండి, సిద్ధమై ఇప్పుడు వచ్చాను. నీవో, నేనో బ్రతికి ఉండాలి. ఆడదాన్ని, నీటిపామును, గాడిద, కోడి, గుఱ్ఱంగా అనుకోకునన్ను నేను జరాసంధుణ్ణి. ఎదురుపడి యుద్ధం చేసినా, పాఱిపోయి పాతాళంలో దూరినా అన్నదమ్ముల్ని ఇద్దర్నీ చంపుతాను. నీవుదప్ప మిగతా యాదవులు నాకో లెక్కగాదు. రెపే మధురాపురి సంరోధం చేయడానికి వస్తున్నాను' - అన్న జరాసంధుని మాటల్ని దూతలద్వారా విన్న కృష్ణుడు వార్తో - 'జరాసంధుని మాటలు మీరు చెప్పారు - తన అల్లుణ్ణి చంపినవాణ్ణి, తనని చంపకుండా వదుల్తానా? నేను దాడి చేదామనుకుంటె తానే వచ్చాడు. నా 'సగర్వదుర్విషహబాహాశక్తి'తో రాక్షసాంగనచేత అందదుకు అయిన జరాసంధునిశరీరాన్ని చెక్కలు చేస్తాను. కంసుణ్ణి చంపి ఉగ్రసేనునికి రాజ్యం ఇచ్చినట్లే జరాసంధుణ్ణి చంపి అతని కొడుకుకు ఇస్తాను' - అని చెప్పమన్నాడు కృష్ణుడు.[141]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. పౌండ్రకవాసుదేవుడు వాసుదేవునివద్దకి దూతను పంపాడు. అతని మాటలుగా దూత ఇలా చెప్పాడు. 'పుట్టిన నాటినుండి గొల్ల మందలో పెరిగి ధర్మం తెలియక స్త్రీ,గో, బంధువధ చేశావు. నాపేరూ, గుర్తులూ పెట్టుకున్నావు. నేను వాసుదేవుణ్ణి. కారణజన్ముణ్ణి. నేను గాక నీకు ఇవి ఎలా చెల్లుతాయి? చక్రం మొ॥నవి విడిచి, నా శరణు కోరడానికి నా వద్దకిరా'-అని. ఈమాటలు విని కృష్ణుడు ఇలా అంటాడు. 'దూతా! నీ రాజు మాటలు మంచివే. నేను తప్పక ఆచరిస్తాను. అన్ని ఆయుధాల్తో వస్తాను. చక్రం మొదలుగా ఆయుధాల్ని వదుల్తాను. అతని ఇంటికే వచ్చి నిర్భయంగా అతని సంపద హరిస్తాను. ధరణిలో పేరు కలవాడు గదా! అతని ఆజ్ఞ ఎలా దాటగలను? నేడు రేపట్లో వస్తానని చెప్పు' - అని వ్యంగ్యంగా అన్నాడు.[142]

పై రెండు దౌత్యాల్లోను శత్రురాజుల వాక్పారుష్యం, ఆత్మస్తుతి, పరనింద గోచరిస్తున్నాయి. రాజుల స్వభావాన్ననుసరించే వారి మాటలుంటాయి దౌత్యంలో కూడా అనడానికి ఇవి చక్కని ఉదాహరణలు. దూత చెప్పే వాక్యాలు రాజులవి కాబట్టి వాళ్ళని తప్పుపట్టకుండా గౌరవంగా చూడడం, తగినవిధంగా సత్కరించి పంపడం - ఈ రెండు సందర్భాల్లోనూ జరిగింది. ఇది సహృదయులైన రాజుల పద్ధతి.

2.1.16. శత్రుస్నేహితులు : రాజు తన శత్రువులెవరో, శత్రుస్నేహితులెవరో తెలుసుకొని తదనుగుణంగా నడుచుకోవాలి. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడు హరినిస్తుతించినప్పుడు అన్నమాటలు. 'తండ్రిమాట వినకపోతే కొడుకే శత్రువు. కాబట్టి 'పగతుఁ జంపగాఁ దగుఁబగవాని పక్షమైన వారు పగఱకారె'[144] - అని పగవాని పక్షం ఉండే వాడుకూడా పగవాడే అన్న రాజనీతి ఇందులో ఉంది. కొందరు స్వపక్షంలోనే ఉంటూ శత్రువులకు మేలుచేస్తారు తద్వారా స్వపక్షానికే ముప్పు తెస్తారు. హిరణ్యకశిపుడు దిగ్గజాల్ని పిలిపించి 'విడు మదీయ పక్షంబువాఁడై మా కులంబునకు నపకారంబు గావింపంగడంగె. నా పుత్రుండని విచారింపవలదు.'[145] ఏదోలా చంపండి - అని ప్రహ్లాదుణ్ణి అప్పగిస్తాడు. ప్రహ్లాదున్తో 'పయికి వెఱవకిట్లు పగవారివాఁడవై మమ్ము నేఁచెదవు' నిన్ననడం ఎందుకు-నీకు శక్తినిచ్చి పెనగించేవాణ్ణి అనాలి.'[146]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటాడు హిరణ్యకశిపుడు. పురోహితులు ప్రహ్లదునికి బుద్ధిచెప్తూ 'హరిగోవిందుడు అనంతుడు అని ఎందుకు పొగుడుతావు? - అరులను తెంచిన సైతురెనరపతులు' - ఇలాంటి తండ్రికిపుట్టి శత్రువులవైపు ఎందుకు చేరుతావు? 'ఇతని యుల్లమునకు నచ్చుతెఱఁగున మెలఁగెడు వాడవైన నితని రాజ్యంబు నీదకాకెవ్వరికగు'? అని ప్రశ్నిస్తారు. ఈ మాటలద్వారా శత్రువువైపు మాట్లాడేవాడు, స్తుతించేవాడు కొడుకైనా రాజుకు శత్రువౌతాడని, అలాటప్పుడు పుత్రవధ కూడా ఆత్మరక్షణ కోసం తప్పదనే రాజనీతిని ఎఱ్ఱన వెల్లడించాడు అంతేగాదు; తండ్రికి విధేయుడు కానపుడు పుత్రునికి తండ్రిరాజ్యం మీద హక్కు ఉండదని కూడా తెలుస్తుంది.

2.1.17 యుద్ధసన్నాహం : పౌండ్రక వాసుదేవుడు శ్రీకృష్ణునికి చెప్పి పంపాడు తన శరణుకోరమని-లేదా యుద్ధం చెయ్యమని. శ్రీకృష్ణుడు యుద్ధానికి వస్తానన్నాడు. పౌండ్రుడు తన మిత్రరాజులకు ఇదంతా చెప్పి 'వారునుం దానును సర్వసైన్యంబులంగొని వారణాసీపురంబు వెలుపల నాయితంబై మురారి రాకకెదురు సూచుచుండెఁగాశీవిభుం డును దనసేనల తోడచెలికాని వెనుకయై' నిలిచాడు. శత్రుసంహారానికి మే మంటే మేం అని సాత్యకి మొదలైనవారు పంతాలు పలుకుతూ ముందుకు వచ్చారు. కృష్ణుడు 'నా పరోక్షంలో మీరుచూపిన పరాక్రమం నాకు తెలుసు. నేనే స్వయంగా యుద్ధానికి వెళ్తాను. మీరంతా నిలవండి' అని పౌండ్రుని మీదికి దండయాత్ర వెళ్తాడు.[147] ఈ సంఘటనద్వారా రాజులు ఎలా యుద్ధానికి సన్నాహంచేతారో ఎఱ్ఱన తెలియబరిచాడు. ఈ సందర్భంలో వీరుల్ని పొగడడం పరిపాటి. శ్రీకృష్ణుడు యదువీరుల్ని 'కేవల వీరవ్రత శౌండులు'[148] అని ప్రశంసించాడు.

2.1.18. దండెత్తడం: శత్రురాజుపై దండెత్తాలంటే రాజుకు తగినంత సైన్యం ఉండాలి. శత్రురాజు ఆ సమయానికి తనకన్న బలహీనంగా ఉండాలి. కాలం అనుకూలంగా ఉండాలి. వర్షాకాలం లాంటిది యుద్ధానికి అనువుగాని కాలం. శరత్కాలం అనువైంది అని ఆముక్త మాల్యదలో చెప్పబడింది.[149]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శక్తి సమకూర్చుకొని దండయాత్రకు వెళ్ళడానికి జరాసంధుని కథ చక్కని ఉదాహరణ. అతడు శ్రీకృష్ణునివద్దకు దూతను పంపాడు. తనమాటల్ని వినిపించమని, నీవూ మీ అన్నా కంసుణ్ణి, అతని పక్షం వారిని చంపారు. అతడు నా అల్లుడు. నా 'గాదిలి కూఁతులు విధవలై శోకాగ్ని వేఁగుచుండ నింత కాలంబును నేనశక్తుఁడనుగా నుండితి, బిడ్డల యొప్పుచూడవలసి యాయితపడి యిదెవచ్చినాఁడ', యుద్ధానికి సిద్ధపడు' - ఇవి జరాసంధుని మాటలు. రాజు తనకు అవమానం, దుఃఖం, నష్టం కలిగినా ఊరకుండి తగినంత శక్తి సమకూర్చుకొని శత్రురాజుపై పగ దీర్చుకొనేందుకు దాడిచేయాలి అనే రాజనీతిని ఎఱ్ఱన ఈ సంఘటనద్వారా నిరూపించాడు.

2.1.19. సైన్యం విడియడం: సైన్యం శత్రురాజుపై దండెత్తి పోయినప్పుడు చేసే ప్రయాణాన్ని 'యానం' అంటారు. అర్జునుడు బ్రాహ్మణ కుమారుణ్ణి రక్షించడానికి ససైన్యుడై బయలుదేరాడు. అతని యానం 'గజవాజి స్యందనౌఘోత్కట సుభట సమగ్ర స్ఫురద్భూరి ఘోరధ్వజినీసన్నాహ మొప్పం దరతరమ మహాధన్యులై యోధులిద్ద ధ్వజరాజీ రమ్యలీలల్ దనర నడువ నుద్యద్రథస్థుడనై యా ద్విజ వంశేశుండు మున్నై తెరువిడఁ జనితిం దీవ్రయానోగ్రభంగిన్' అని యానవర్ణన. నాయకుడు సేనామధ్యంలో రథస్థుడై ఉంటాడు. ఏనుగులు, గుఱ్ఱాలు, రథాలు, కాల్బంట్లు, సేనా నాయకులు వారివారి హోదా ననుసరించి నడుస్తారు. ఆ ప్రాంతం తెలిసినవాళ్ళు ముందు నడుస్తారు-అనే అంశాలు పై వర్ణన ద్వారా తెలుసుకోవచ్చు.

'ఇట్లరిగి తదీయ గ్రామంబుసేరి తన్మధ్యంబున నఖిల యదువీర సమేతంబుగా విడిసి సైన్యంబుల నూరిచుట్టును' విడియించాడు అర్జునుడు.[150] "చేయఁబోవు యుద్ధమును బురస్కరించుకొని సైన్య సన్నాహముల వర్ణించినాఁడు ఎఱ్ఱాప్రెగడ" అని డా॥ యశోదారెడ్డి అభిప్రాయం.[151] శ్రీరాముడు వానరసేనతో 'సేతుమార్గంబున సాగరోత్తరణంబాచరించి త్రికూట పర్వతం బెక్కి, లంకానగరంబు చుట్టును శిబిరంబులు సంఘటింపంబంచిన...... లంకావన జాలంబులవిడిసె వృక్షచరసైన్యంబుల్.[152] కపిసైన్యం కాబట్టే వనాల్లో విడియం' విడిదిడిగడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2 1.20. పురసంరోధం: రాజు రాజధాని చుట్టూనాల్గు పొలిమేరల వీరభటులు కావలి ఉంటారు. నరకుని రాజధాని ప్రాగ్జ్యోతిషపురం. 'అవ్వీటినాల్గుపొలిమేరలకుం గావలియైమురహయగ్రీవ నిశుంభపంచ జనులను దనుజులనేకంబులగు ననీకంబులతో సమీకరసైకాయత్త చిత్తతందనరుదురు.'[153] అనేక సైన్యాలతో ఉన్న రాజధానిని ముట్టడించడం, పురసంరోధం చేయడం సులభసాధ్యం కాదు. 'ఏవత్తున్ ససైన్యుండనై, పురసంరోధమొనర్పరేప'అని చెప్పిపంపాడు జరాసంధుడు కృష్ణునికి.[154]

2.1.21. ఉత్తమవాహన అవసరం: యుద్ధంలో రాజుకు ఉత్తమ వాహనం ఎంతో అవసరం. శత్రువుపైకి దూకటానికిగానీ, ఆత్మరక్షణకు గానీ ఉత్తమవాహనం ఉండాలి. ఋష్యశృంగుడు 'శత్రుదారణంబను దనకై నిజమంత్ర బలంబు పేర్మి మేదినికి డిగింపఁగాఁ గొని.... శాత్రవ విఘూర్ణన ఘోరభుజాబలంబు'తో పురందరాదుల్ని కూడా లెక్కచేయకుండా విలసిల్లాడు.[155]

2.1.22. అనంతసైన్యం: రాజ్యవిస్తరణకోసం రాజుకు పెద్దసైన్యం సుశిక్షితమైంది కావాలి. వేమారెడ్డికి అనంతసైన్యంఉంది. అతని అశ్వసేన సాగర వేష్టితక్షితిలో వీరవిహారం చేసింది. ఎఱ్ఱన వర్ణన ఇది. చూడండి.

> 'వాలిమతోద్ధతారి జయవాంఛ నుదగ్రభుజుండు వేమభూ
> పాలుఁడనంత సైన్యభయబంధురలీలఁగణంగి యెద్దెసన్
> గ్రాలగఁ దీవ్రఘోటఖురఘట్టన మొందని చోటులేదువా
> చాల విలోల వీచిశతసంకులసాగర వేష్టితక్షితిన్"[156]

2.1.23. యుద్ధం: జరాసంధునితో కృష్ణుని ద్వంద్వ యుద్ధం హరివంశంలో వర్ణితం అయింది'కృష్ణుండును గోధరభసోద్దాముండై కామోదకి యాయితంబుగాఁ బట్టి యిలచలింపం ద్రొక్కుచు నక్కజంబుగా నడరి జరాసంధు సంధి బంధంబు బిట్టువ్రేసి బెడిదంపు, బిడికిటంబొడిచి యుఱక యుఱచేతం జఱిచిన గ్రేఁకరిల్లఁబడి తూలుచునతండు సేతి గద ప్రిదిలిపడ'గా తొలగి వెళ్లాడు[157] ఇది ఎఱ్ఱన నాటిద్వంద్వయుద్ధాన్ని తలపింపజేస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతివీరుణ్ణి పిలుస్తూ యుద్ధంలో ఎదురు నడవడం సహజం. ఇంద్రజిత్తు రథమెక్కి లంకానగరంలో నుంచి వస్తున్నాడు 'వనచరానీకంబులార్పుచు నెదురు నడచుటయు నతండు దాని నించుకయు సరకు నొనకకరతలంబెత్తి లక్ష్మణుని యుద్ధానికి పిలిచాడు.[158]

2.1.24. పరాజితులపాట్లు : యుద్ధంలో ఓడిపోయిన వారిపాట్లు ఎఱ్ఱన రచనల్లో అక్కడక్కడ వర్ణితాలయ్యాయి.

1. విష్వక్సేనుని సైన్యం యమునికింకరుల 'ముట్టికను పుగొట్టం దొడంగినం గని దైత్యపతి తానును భయభ్రాంతుఁడై డిగ్గి తొలంగి యభ్యంతర గృహంబునకుంబఱచి వెఱచఱచి సందులు బ్రిందులు గొందులు దూఱియుండెను.'[159] 'అసురాంతక భృత్యులు ... ... దితి సూను పురంబుగాల్చి' వెళ్ళారు.[160]

2. జరాసంధుడు శ్రీకృష్ణునో ద్వంద్వయుద్ధంలో దెబ్బలుతిని యుద్ధరంగంనుండి తొలగి వెళ్ళాడు అప్పుడు 'రాజన్యులందఱు సమ్మెటలు పెట్టిగుఱ్ఱంబులం దోలియు నంకుశంబులూని యేనుంగులం దఱిమియుఁ జేరుకోలల నడచి రథ్యంబులంబఱపియు నత్యంత భయార్తులై నలుదెసలంజనిరి. సర్వసైన్యంబులుం జెల్లాచెదరై కన్నవి కన్నదెసలం బాఱెను'.[161] ఓడిపోయి కోటల్లో దాగుకోవడానికి ఇంద్రునిశత్రువులు సాక్షులు. సముద్రం గిరులుడాఁగెడు గొంది, గిరిభేది పగఱకు బలు కోట'[162] అని వర్ణింపబడింది. ఎఱ్ఱన నాడుదుర్గాలు స్థలదుర్గాలు, వన దుర్గాలు, గిరుదుర్గాలు, జలదుర్గాలు అని నాలుగు రకాలుండేవి. ప్రోలయ వేమారెడ్డి కొండవీడు మొదలైన ఎన్నో దుర్గాలు కట్టించాడు. సముద్రం పర్వతాలు దాగడానికి అనువైన జలదుర్గంగా చెప్పబడింది.

3. వేమారెడ్డి శత్రువులపాట్లు వర్ణనాతీతం. వేమారెడ్డి శత్రురాజులు భార్యాపిల్లల్ని. మిత్రులు, బంధువుల్ని సిరిసంపదల్ని వదిలేసి 'కాంతారంబులు దూఱిశైలములు ప్రాఁకన్ బాఱి యంభోధితో యాం తర్భూముల దాఁటి యెన్నఁడును భీత్యంతంబెద కానకత్యంతక్లేశము నొందు చుండుదురు'[163] అని ఎఱ్ఱన వర్ణన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.1.25 పరాజితుల అవమానాలు : మానధనులైన రాజులకు తామోడి పోయినపుడు చావుకన్నా భయంకరమైన అవమానాలెదురవుతాయి. ఓడిపోయినవారి మొగంవైపు వేలుచూపిస్తూ బెదిరించడం 'తర్జనం' వేలెత్తి చూపడం అవమానానికి మారుపేరైంది. దేవతలు 'కల్పిత దానవతర్జనంబులన్వేల వెల బాఱు మోములివె'[164] అని ఇంద్రుని వద్దవాపోతారు.

హిరణ్యకశిపుడు దేవతల్ని ఓడించాడు. వజ్రాయుధాన్ని పెడచేత పెడమోము పడేట్లు కొట్టాడు. ఇంద్రుణ్ణి బాడుదల పట్టాడు. అమరావతి పురం కొల్ల గొట్టాడు. సురస్త్రీలను చెరపట్టాడు[165] అగ్నిదేవుణ్ణి నోరుతెరవకుండా మేరపెట్టాడు. మృత్యువు మెడద్రొక్కాడు. కింకరుల్ని జంకించాడు. 'పేదప్రాణులఁబూరిగొను బిరుదు మగఁడవగుదువీవని యందంద మొగము మీద జప్పటలు వెట్టి' యముణ్ణి అవమానించాడు.[166] పై సంఘటనల్లో తర్జని చూపడం. బాడుదల పట్టడం, మేర పెట్టడం, మొగం మీద చప్పట్లు గొడ్తూ వెక్కిరించడం - అవమానాల్లో వివిధాలు. విజితునికి ప్రాణాంతకాలు.

2.1.26. శత్రురాజులకు శిక్షలు : ఓడిపోయిన శత్రురాజులకు రాజులు వేసే శిక్షలు: రాజ్యం లాక్కోవడం, కప్పాలు పుచ్చుకోవడం, సిరిసంపదల్ని లాక్కోవడం - లాంటివి.

1. హిరణ్యకశిపుడు శత్రువులవైపు మాట్లాడే కొడుకుకు శిక్షగా అతణ్ణి రాజ్యంనుండి వెళ్ళగొట్టాలి అంటాడు. 'కాని తెఱఁగైన మనకును వీనిదెసంగార్యమేమి వెడలనడత మెచ్చైనైన నుండుఁగాక' అని హిరణ్యకశిపుని పలుకులు.[167]

2. వేమారెడ్డికి 'గజతాఘోటకహాటక ప్రముఖముల్ గప్పంబులొప్పించుచున్ విజితారాతులు మ్రగ్గిపోయారట.[168] కంస మందిరం 'అనేక నరనాయకోపాయన సహస్రంబుల జస్రంబులై క్రందుకొను కరితురగస్యందన సుందర వస్తు విస్తారంబుల నత్యుదారంబు' అని వర్ణింపబడింది.[169]

3, శత్రురాజుల అనర్ఘ వస్తు అపహరణ అనే అంశం నరకుని కథ ద్వారా తెలుస్తుంది. నరకుడు 'సురపతి వీడెల్లఁజూఱాడి సురతరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోటి యునుమ్మాలించికొని సుమేరు రత్నంబులన్నియుఁ బ్రవిత్తం డమ్ములు గొని...అదితిదేవి కుండలములనర్ఘరత్న శోభితంబులు'... హరించాడు.[170] అంతేగాదు; 'ఈ పదునాలుగు జగములనేపగిది సువస్తు కోటియెచటఁ గనిన మీరో పికొని వచ్చి నన్నుఁబ్రాపింపఁ జేయుఁడు' అని భటులకు ఆజ్ఞాపించాడు.[171] కృష్ణుడు నరకుని చంపిన తర్వాత అదితి కుండలాలేగాక ఇరవైవేలు ఏనుగుల్ని, లక్ష ఎనిమిది వేలు గుఱ్ఱాల్ని అపరిమేయ గోవులు, కోమల కంబళాజిన వల్కలాలు, చందనాగురు కర్పూర కస్తూరి కాదులు తీసుకువెళ్లాడు.[172]

4. శత్రురాజుల్ని చంపింతర్వాత వారిరాజ్యాన్ని వారి సన్నిహితు లకు ఇవ్వడం రాజధర్మాల్లో ఒక భాగం. కంసుని చంపింతర్వాత అతని రాజ్యాన్ని ఉగ్రసేనునికి ఇస్తూ కృష్ణుడు 'ఏనుగెలిచిన సిరినీకు నిచ్చుచున్న వాఁడ' అన్నాడు.[173]

2.1.27. శత్రువుల్ని చంపడం: యుద్ధంలో శత్రువుల్ని చంపడం, కసి తీర్చుకోవడానికి శత్రు రక్తంలో స్నానం చేయడం, శత్రు రక్తాన్ని పంటలకు బలిగా చల్లడం ఎఱ్ఱన కాలంలోని వాస్తవికాంశాలే.

1. శత్రువును బాణాలపాలు చేసి చంపడం హిరణ్యకశిపుని కథ ద్వారా తెలుసుకోవచ్చు శత్రు పక్షంవాడు కాబట్టి ప్రహ్లాదుడు తనకూ శత్రువేనని 'కావున నేను చూచుచుండ వీనినిప్పుడ యలుగుల పాలు సేయుండని' భటులకు అప్పగించాడు హిరణ్యకశిపుడు.[174]

2. ఎఱ్ఱన నాటికి విలువిద్య ఉచ్చదశలో ఉండేది. రెడ్డిరాజులు మంచి విలుకాండ్లు. "The Reddi Kings were expert archers. Prolaya Reddi, his son Vema Reddi and his son Anavema Reddi were especially praised for their skill in archery". అని మల్లంపల్లి సోమశేఖరశర్మగారి పలుకులు.[175]

3. శత్రు రక్తస్నానం విషయం నరసింహుడు హిరణ్యకశిపుని చంపిన సందర్భంలో ఉంది. 'పగయింతగాఁనిపోదనితగ దానవుమేని శోణితపు వెల్లువ నింపుగఁ దోఁగిరనఁగ నమరులు ప్రసుణిత రక్తాంగులైరి పరిమదము పేర్మిన్' అని ఎఱ్ఱన పద్యం.[186] నిజానికి దేవతలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రక్త స్నానం చేయలేదు. సంతోషంతో వారి శరీరాలు ఎర్రదనం పొందాయి.

శత్రు రక్తాన్ని పొలాలకి బలిగా చల్లడం అనే అంశానికి ఉదాహరణ 'నరహరి చల్లిన యసురేశ్వరు శోణిత శీకరములు వన పంక్తులపైఁ దొరిగి నిరంతర పల్లవ విరచిత నూతన వసంతవిభ్రమ మొసఁగెన్' అనే పద్యం.[177] 'శితనారసింహ నఖరాహత దైత్య మహీపసూప హారంబునఁ దర్పిత అయినట్లు త్రిలోక పీడ' వదిలింది.[178] పై సంఘటనల ద్వారా ఎఱ్ఱన నాడు రాజుల్లో ప్రబలంగా ఉన్న 'రణముకుడుపు' గుర్తుకు వస్తుంది. శత్రురక్తాన్ని ఎసరుగా బెట్టి బలికూడు వండి భూతప్రేత పిశాచాలకు బలిఅన్నం పెట్టడం అనాటి రాజులు పాటించే వారని ఎఱ్ఱన చెప్పినట్లయింది.[179]

2.1.28. ప్రజల పాట్లు : రాజులు దాడిచేసి ఓడించినపుడు ఆ రాజ్యాల్లోని ప్రజలు కాందిశీకులు కాక తప్పదు. జ్యామదుని దాడికి రాజులు పారిపోయారు 'అయ్యయమ్మ దమ్ముఁడనయని పిలుచుచుఁ దల్లిబిడ్డ పట్టెఱుఁగక తల్లడమున బాలవృద్ధ దుర్బలులు గీడ్వడఁగఁ గాందిశీకులైరి దేశముల యశేషజనులు.'[180] ఈ పద్యంలో జనులు కాందిశీకులైనపుడు పడేబాధలు సహజవర్ణితాలయ్యాయి.

ఒకరాజు శత్రురాజుల్ని గెల్చి ఆరాజ్యాన్ని తన రాజ్యంలో కలుపు కొన్నప్పుడు అక్కడి ప్రజల్ని వశీకృతుల్ని చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు. వారి అసంతృప్తి తొలగించే ప్రయత్నంచేస్తాడు. నరకుడు దేవలోకం ఆక్రమించాడు. విప్రులతో 'నన్ను పూజించండి. అభిమతాధ్వరంబులు మత్ప్రీతికై యొనర్పుడేను గడుమేలుసేయుదును' అన్నాడు.[181]

2.1.29. విక్రమాభినందనం : అతిలోక సాహసం చేసినపుడు, శత్రువుల్ని గెలిచినపుడు వీరునికి విక్రమాభినందనం జరగడం విశేషం కాదు.

1. కృష్ణుడు కపిత్థ వృక్ష నిర్మూలంచేసి తన ప్రజలకు చెప్పలేనంత గొప్పమేలు చేశాడు. తిరిగి వస్తున్న కృష్ణునికి 'ఒండొరులంగౌగిలించుచుఁ బరువులు పెట్టుచు దారుచు నెలుంగెత్తి నవ్వుచుఁబాడుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేణువీణాధ్వని మిశ్రంబుగాఁ బటు పటహ ధ్వని వాద్యవాదనంబు లొనర్చుచు గోపాలురు... అప్పురు పొత్తము ముందరం బిఱుందనుం బార్శ్వంబులను దత్పౌరుషంబు ప్రశంసించుచుఁ బెరసిరి.[182]

విక్రమం అరణంగా కన్నెను పెళ్ళాడడం అనే అంశానికి నీలా కృష్ణుల పెళ్ళి చక్కని ఉదాహరణ. "ఎవ్వఁడుజ్జృంభిత విక్రమోద్ధ రతఁ జేరి వృషంబులఁ బట్టికట్టు సంరంభమడంచు.... నతండు మత్తనూ సంభవకు నెవ్విభుఁడగు'నని ప్రతిజ్ఞచేశాడు కుంభకుడు.[183]

వీరుని విక్రమం కళ్లారా చూడటానికి ప్రజల్లో ఉండే తహతహ ఈ కింది పద్యంలో వ్యక్తం అవుతుంది. 'పాదులఁ బుట్టలు గట్టులు భూరుహములు నెక్కి కనుఁగొను జనకోటి యెల్లఁ బొగడునట్లు' ఘోష వంతుడు ఒక ఎద్దును పిడికిటితో పొడిచాడు.[184]

2.1.30. బిరుదాంకాలు: ఎఱ్ఱననాటి రాజులకు అనేక 'వీర వ్యవహారాలు'ండేవి. వారిశౌర్యాన్ని, విజయాల్ని, అవి చాటుతాయి. ప్రోలయ వేమారెడ్డికి పల్లవాదిత్యుడు, జగనొబ్బగండడు, అంగరక్షపాలుడు, కేశాధిరాయడు, సంగ్రామ ధనంజయుడు, భుజబలభీముడు, వీర నారాయణుడు, గుజ్జరిదళవిపాలుడు, జగరక్షపాలుడు, చంచుమల చూఱకారుడు, మండలీ కరగండడు అనేవి బిరుదులు.[185]

1. ఈ బిరుదులు వేమారెడ్డికి ఎందుకు వచ్చాయో ఎఱ్ఱన వివరించాడు. తేజో విలాసైకనిత్యుడు కాబట్టి 'పల్లవాదిత్యుడు' అన్న బిరుదు వచ్చింది. పల్లవాదిత్యుడు రెడ్డిరాజుల బిరుదు. పంటరాష్ట్రం ఒకనాటి పల్లవుల తొండ మండలంలోనిది కాబట్టి, పల్లవుల్తో సంబంధ బాంధవ్యాలు నెరపి ఉంటారు కాబట్టి 'పల్లవాదిత్య' బిరుదువచ్చి ఉంటుందని మల్లంపల్లి వారి అభిప్రాయం.[186]

2. ఉదాత్త పౌరుషోద్ధతుడై నందువల్ల 'జగనొబ్బగండడు' అనే బిరుదు వచ్చిందని ఎఱ్ఱన. కొండవీటి రెడ్డిరాజుల పూర్వులు చోడ తిక్కని సైన్యంలో నాయకులుగా ఉండి క్రీ.శ. 1240 ప్రాంతంలో హొయసాల వీరసోమేశ్వరుని సైన్య నాయకుడైన గొప్పయదండ నాయకుని ఓడించి, వారి బిరుదులైన 'దండినగోప' 'జగదొబ్బగండ' అనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బిరుదుల్ని పుచ్చుకున్నారు అని సోమశేఖరశర్మ పలుకులు.[187] జగనొబ్బగండ, జగదొబ్బగండ అన్నవి రూపాంతరాలు. 'ప్రపంచంలోనే ఏకైక వీరుడు' అని అర్థం. మళ్ళీ గెల్చుకుంటే తప్ప ఓడినవారి బిరుదులు గెల్చినవారు మాత్రమే పెట్టుకునే సంప్రదాయం మధ్య యుగాల నాటిది.

3. దురవగాహరిపు వ్యూహ వ్యపోహాభీలుండు కాబట్టి వేమారెడ్డి 'గుజ్జరిదళ విపాలుడు' అయ్యాడని ఎట్టిన వాక్కులు. ఘూర్జర అశ్వ సైన్యాన్ని ఓడించినవాడు' అని అర్థం. మహమ్మద్ బిన్ తుగ్లక్ కంపిలి మీదికి సైన్యాన్ని పంపాడు. వేమారెడ్డి, అతని సోదరులు కంపిలి రాజుకు తోడై ఆ సైన్యాన్ని తుదముట్టించారు. కాబట్టి 'గుజ్జరిదళ విపాలుడు' అనే బిరుదు వచ్చింది.[188]

4. చతుర్విధ దుర్గదారణ విహారోదారుడు కాబట్టి 'చంచుమల చూఅకారు'డని బిరుదు వచ్చిందని ఎట్టిన. చంచుమల అనేది శాసనాల్లో సాహిత్యంలో 'చెంజిమల' అని కూడా ఉంది. 'చెంజిమలను కొల్లగొట్టిన వాడు' అని భావం. చెంజి లేదా జింజి దుర్గాన్ని వేమారెడ్డి గాని అతని పూర్వీకులు గాని జయించిఉంటారని అందుకే 'చంచుమలచూఅకారు'డనే బిరుదు వచ్చి ఉంటుందని మల్లంపల్లి వారి నిర్ణయం.[189]

5. ప్రతిభట వేదండ ఖండన ప్రచండుడు కాబట్టి 'మండలీకర గండడు' అనే బిరుదు వచ్చిందని ఎట్టిన ఇది ఆనెయమండలీకరగండడు' అన్న బిరుదని, క్రీ.శ. 1294లో ఆనెగొంది మండలేశ్వరుని గెలిచినందువల్ల ఈ బిరుదు వచ్చిందని మల్లంపల్లి వారి అభిప్రాయం.[190]

6. సంగతానేక నరపాలన పరిపాలనశీలుడు కాబట్టి 'అంగరక్షాపాలుడు'; సకల కళాధికృత విస్మృమరకేళీ విధేయుడు కాబట్టి 'కేళాధిరాయుడు; అనుభూతాద్భుత సమర విజయుడు కాబట్టి 'సంగ్రామ ధనంజయుడు'; అఖిల శత్రు విదారణ ప్రతిజ్ఞా పూరణోద్దాముడు కాబట్టి 'భుజబలభీముడు', అసాధ్యసాధక వీరవ్రత నిర్వహణ పరాయణుడు అయినందువల్ల 'వీరనారాయణుడు' ఆశ్రిత రక్షణ వ్యవసిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దయాలోలుడు కాబట్టి 'జగరక్షపాలుడు' అనే వ్యవహారాలవల్ల బిరుదులు వచ్చాయని ఎఱ్ఱన వివరించాడు.[191]

2.1.31. ప్రత్యేక గౌరవాలు: మల్లయోధులకు, వీరులకు రాజులు ప్రత్యేక గౌరవాలిచ్చేవారు. అందులో 'వీరపతాక' ఒకటి. దీన్నే 'బిరుదు టెక్కెము', లేదా 'బిరుదుపడగలు' అని పిలిచేవారు. చాణూర ముష్టికులు మల్లయుద్ధంలో ఎదురులేనివారని కంసుడు 'వీరపతాక' బహుకరించాడు. 'మల్లు తనంబునన్ భువన మండలి వీరపతాక మీకయై చెల్లు'నన్నాడు కంసుడు.[192]

పై విధంగా ఎఱ్ఱన రచనల్లో నాటి రాజకీయ పరిస్థితులు ప్రతిబింబిస్తున్నాయి. తద్వారా నాటి ప్రజా జీవితాన్ని తెలుసుకొనే అవకాశాలు ఎఱ్ఱన తన రచనల్లో కల్పించాడు.

సూచికలు

1.	అమర కోశము,(గురుబాలప్రబోధిక)	పు. 468
2.	మహాభారతం. శాంతిపర్వం.	2-265
3	హరివంశము. పూర్వ.	8-130
4.	" "	1-1నుంచి4
5.	భారతము. శాంతి.	1-371నుంచి375
6.	హరివంశము-పూర్వ.	1-116
7.	నృసింహపురాణము.	2-105
8.	హరివంశము. పూర్వ	- 7-111
9.	హరివంశము "	- 5-39
10	" "	- 1-13
11.	" "	- 1-118
12	" "	- 9-3

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13. హరివంశము. పూర్వ. - 9-5
14. " " - 1-12
15. " " - 1-13
16. " " - 1-35
17. ఆంధ్రమహాభారతము. అరణ్య - 7-471,472
18. ,, ,, - 4-416
19. ,, ,, - 4-417
20. ఆంధ్రమహాభారతము. 7-1
21. హరివంశము. పూర్వ. 5-13
22. నృసింహపురాణము. 5-170
23. ,, " 5-139
24. " ,, 3-118
25. " " 5-4
26. ,, " 5-4
27. " " 5-4
28. ,, ,, 5-43
29. ,, ,, 3-11,12
30. ,, ,, 3-15
31. ,, ,, 5-110
32. హరివంశము. ఉత్తర. 4-79
33. ,, ,, 4-106
34. హరివంశము. పూర్వ. 6-158
35. ,, ,, 8-174
36. నృసింహపురాణము. 1,71,72.
37. కౌటిల్యుని అర్థశాస్త్రము. పుట 56
38. ఉత్తరరామ చరితనాటకమ్. ప్రథమాఙ్కః శ్లోకం. 5
39. ఆంధ్రమహాభారతము-అరణ్య - 4-181
40. హరివంశము. పూర్వ. 3-112
41. ,, ,, 6-126,128
42. ,, ,, 6-129.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

43.	నృసింహపురాణము.	3-53,54,55.
44.	హరివంశము. పూర్వ.	6-158
45.	నృసింహపురాణము.	2-8
46.	హరివంశము. పూర్వ.	4-134
47.	ఆంధ్రమహాభారతము. శాంతి.	3-453
48.	,, ,,	3-463
49.	హరివంశము. పూర్వ.	1-106
50.	,, ,,	1-103
51.	తెలుగులో హరివంశములు. పుట.	168
52.	హరివంశము. పూర్వ.	5-212
53.	,, ,,	5-233
54.	,, ,,	3-220
55.	నృసింహపురాణము.	3-145
56.	హరివంశము. పూర్వ.	1-19
57.	హరివంశము. ఉత్తర.	4-237 నుంచి 242 వరకు
58.	ప్రాచీనాంధ్ర తెలుగుకావ్యాల్లో కృతికర్త - కృతిభర్త	పుట-85
59.	హరివంశము. పూర్వ.	1-16
60.	,, ,,	6-157
61.	నృసింహపురాణము.	5-122
62.	ఆంధ్రమహాభారతము. అరణ్య-	5-401
63.	హరివంశము. పూర్వ -	6-108
64.	,, ,,	6-36
65.	ఎఱ్ఱయ తీర్చిన హరివంశము. పుట.	127-8
66.	హరివంశము. పూర్వ.	3-48
67.	హరివంశము. ఉత్తర.	4-45
68.	,, ,,	4-42
69.	,, ,,	4-43
70.	,, ,,	4-58

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

71.	ఆంధ్రమహాభారతము. అరణ్య.	4-288
72.	,, ,,	4-304
73.	,, ,,	4-290
74.	ఎఱ్ఱన అరణ్యపర్వశేషము. పుట.	34
75.	ఆంధ్రసాహిత్యము—సాంఘిక జీవనప్రతిఫలనము. పుట	88
76.	ఆంధ్రమహాభారతము. అరణ్య-	4-161
77.	రెడ్ల చరిత్రము - రెడ్డిసంచిక.	పుట 28.
78.	హరివంశము. పూర్వ.	1-23
79.	నృసింహపురాణము.	2-8
80.	హరివంశము. పూర్వ.	1-85
81.	తెలుగులో హరివంశములు.	పుట. 167
82.	హరివంశము. ఉత్తర	- 4-264
83.	,, ,,	4-166
84.	,, ,,	4-63
85.	,, ,,	4-225
86.	,, ,,	6-253
87.	నృసింహపురాణము.	43 నుంచి 59 దాకా
88.	,,	2-109
89.	హరివంశము. ఉత్తర.	5-134,5
90.	నృసింహపురాణము.	2-25 నుంచి 27 దాకా
91.	,,	2-133 నుంచి 146 దాకా
92.	హరివంశము. ఉత్తర.	6-253
93.	,, పూర్వ.	3-130
94.	,, ,,	1-22
95.	,, ,,	1-24
96.	,, ,,	1-26
97.	,, ,,	1-28
98.	,, ,,	1-29
99.	,, ,,	1-30
100.	,, ,,	1-31

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

101.	హరివంశము. పూర్వ.	1-33
102.	,, ,,	1-23
103.	,, ,,	1-20
104.	హరివంశము. ఉత్తర.	5-132
105.	నృసింహపురాణము.	3-2
106.	హరివంశము. పూర్వ.	6-130
107.	,, ,,	9-55
108.	,, ,,	9-57
109.	నృసింహపురాణము.	2-45
110.	,, ,,	2-46
111.	,, ,,	2-51
112.	హరివంశము. ఉత్తర.	5-132
113.	,, పూర్వ.	9-59,60
114.	,, ,,	3-235 నుంచి 238 దాకా
115.	,, ,,	3-240
116.	నృసింహపురాణము.	1-95
117.	,, ,,	1-101
118.	,, ,,	3-47
119.	,, ,,	1-80
120.	,, ,,	1-84,85,86
121.	హరివంశము. ఉత్తర.	4-64
122.	,, ,,	5-131
123.	నృసింహపురాణము.	2-60
124.	హరివంశము. ఉత్తర.	4-261
125.	,, పూర్వ.	6-116
126.	నృసింహ పురాణము.	2-130
127.	భారతము. సభా-	1-28
128.	భారతము. ఉద్యోగ-	2-36
129.	నృసింహపురాణము-	2-135
130.	,, ,,	2-136
131.	,, ,,	2-137
132.	,, ,,	2-138

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

133.	నృసింహపురాణము-	2-141
134.	,, ,,	2-142
135.	హరివంశము. ఉత్తర.	5-126 నుంచి 128 దాకా
136.	,, ,,	5-129
137.	,, ,,	5-130,131
138.	,, ,,	5-132 నుంచి 140 దాకా
139.	కౌటిల్యుని అర్థశాస్త్రము. పుట.	368.
140.	భారతము. శల్య.	1-56
141.	హరివంశము. ఉత్తర.	1-7 నుంచి 16 దాకా
142.	,, ,,	6-206 నుంచి 211దాకా
143.	,, ,,	1-17,6-211
144.	నృసింహపురాణము.	4-26
145.	,, ,,	4-45
146.	,, ,,	5-44
147.	హరివంశము. ఉత్తర.	212 నుంచి 214
148.	,, ,,	5-134
149.	ఆముక్తమాల్యద	4-75
150.	హరివంశము. ఉత్తర.	5-66,67
151.	తెలుగులో హరివంశములు.	పుట. 563
152.	భారతము. అరణ్య.	7-54,55
153.	హరివంశము. ఉత్తర.	4-48
154.	,, ,,	1-13
155.	,, ,,	3-80
156.	,, పూర్వ.	1-14
157.	,, ఉత్తర-	1-142
158.	భారతము. అరణ్య.	7-115
159.	నృసింహపురాణము.	5-31
160.	,, ,,	5-36
161.	హరివంశము. ఉత్తర.	1-142
162.	నృసింహపురాణము.	1-37

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

163.	హరివంశము. పూర్వ.	1-15
164.	నృసింహపురాణము.	3-48
165.	నృసింహపురాణము.	2-116
166.	,, ,,	2-118,119
167.	,, ,,	5-8
168.	హరివంశము. పూర్వ.	1-16
169.	,, ,,	9-41
170.	,, ఉత్తర.	4-46
171.	,, ,,	4-47
172.	,, ,,	4-186
173.	,, పూర్వ.	9-186
174.	నృసింహపురాణము.	4-27
175.	History of the Reddi Kingdoms	P. 239
176.	నృసింహపురాణము.	5-105
177.	,, ,,	5-104
178.	,, ,,	5-107
179.	History of the Reddi Kingdoms	P. 249-50
180.	హరివంశము. పూర్వ.	3-127
181.	,, ఉత్తర.	4-57
182.	,, పూర్వ.	6-104
183.	,, ,,	6-133
184.	,, ,,	6-151
185.	,, ,,	1-11
186.	History of the Reddi Kingdoms	P. 59.
187.	,, ,, ,,	P. 62
188.	,, ,, ,,	P. 64
189.	,, ,, ,,	P. 63
190.	,, ,, ,,	P. 64
191.	హరివంశము. పూర్వ.	1-11
192.	,, ,,	9-55

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3

ఎఱ్ఱన నాటి సాంఘిక పరిస్థితులు

3. ఎఱ్ఱన నాటి సాంఘిక పరిస్థితుల్ని, ఆయన రచనలు ఆధారంగా పరిశీలించడం ఈ అధ్యాయం ధ్యేయం. కులం, పురం - పౌరులు, గ్రామం - గ్రామీణులు, ఆహార పద్ధతులు, వస్త్రధారణ - అలంకరణ, ఆరోగ్యం - వైద్యం, వినోదవిలాసాలు - ఆటలు, పురస్కారాలు - తిరస్కారాలు అనే ఎనిమిది శీర్షికలలో వివిధ అంశాల్ని పరిశీలించి ఎఱ్ఱన నాటి సాంఘిక పరిస్థితుల్ని తెలిపే ప్రయత్నం జరుగుతుంది.

3.1. కులం : సజాతీయ సమూహం కులం అని అమరకోశం, విశ్వకోశం. జన్మ ప్రాతిపదికగా ఏర్పడిన సామాజిక విభాగాలు కులాలు. ఇతరులతో కలియక, తమ సమూహంలోనే భోజన వివాహాదులను జరుపుకుంటూ సాంప్రదాయ సిద్ధంగా వచ్చే వృత్తిని అవలంభిస్తూ, ఇతర సమూహాలతో భిన్నమైన సామాజిక గౌరవ ప్రవత్తులు కలిగిన ఒక సవర్ణ ప్రజా సముదాయాన్ని కులం అనవచ్చని డాక్టర్ అభిప్రాయం.[1]

మనుధర్మశాస్త్ర ప్రకారం యజనము, యాజనము, అధ్యయనం అధ్యాపనం, దానం, ప్రతిగ్రహం బ్రాహ్మణుల వృత్తిధర్మాలు. క్షత్రియులకు పరిపాలన వృత్తి. వైశ్యులకు పశుపోషణ, వ్యవసాయం,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్తకం వృత్తులు. పై మూడు వర్ణాలవారికి సేవచేయడమే శూద్రుల ధర్మం.[2]

ఎఱ్ఱనకాలంలో మంత్రిత్వం, యజ్ఞయాగాలు చేయించడం, శుభ కార్యాలు నిర్వర్తించడం, వేదవేదాంగాలు శాస్త్రాలు నేర్పడం, హరి కథలు లాంటివి చెప్పడం, విద్యాధికారిత్వం, ఆస్థానకవి పండితులుగా మెలగడం లాంటి పనులు బ్రాహ్మణులు నిర్వహించేవారు. రెడ్డి, కమ్మ లాంటి కులాలవారు రాజ్యాలేలి క్షత్రియ ధర్మాన్ని నిర్వహించారు. వర్తక వ్యాపారాల్ని వైశ్యులు నిర్వహించారు. యాదవులు పశుపాలనం చేసేవారు. ఈ విషయాన్ని ఎఱ్ఱన రచనలద్వారా నిరూపించవచ్చు.

రెడ్డిరాజ్యం స్థాపించబడక ముందు సంఘంలో అరాజకత్వం ప్రబలింది. మహమ్మదీయుల దాడివల్ల కాకతీయులు చేసిన దాన ధర్మాలు అడుగంటాయి. వర్ణాశ్రమ ధర్మాలు పాడయ్యాయి. ఈ అంశాన్ని ఎఱ్ఱన కొన్ని పద్యాల్లో ధ్వనించాడు. 'వైరమున నశేషవర్ణులు నన్యోన్య పీడ సేయుచును విభిన్న బుద్ధినొక్కొడొక్కఁడు మేరనుండక వర్ణ సంకరము సేయఁగలరు-కలియుగమున'[3] అని ఎఱ్ఱన అమూలక పద్యం. అంతే గాకుండా 'శ్రుతి ధర్మంబులు శూద్రులు ప్రతిభం జెప్పంగ వినుచు బ్రాహ్మణులు కడున్ మతిసెడి తత్సేవకులై యతి నిందిత కర్మకారులయ్యెదరు'[4] అని కూడా ఈ సందర్భంలోనే చెప్ప బడింది. పై రెండు పద్యాలు మహమ్మదీయుల దాడి జరిగిననాటి సంఘానికి దర్పణాలు. 'సమ్యక్ప్రరి పాలనంబు గాంచి భూదేవి భూరి స్థైర్యంబు వడసె. వర్ణంబులు నాశ్రమంబులు నిజాచారంబు లంగీక రించెను'[5] అన్న ఎఱ్ఱన అమూలక వచనం రెడ్డిరాజులు గద్దెనెక్కిన తర్వాత సంఘం కుదుటపడిన స్థితిని తెలుపుతుంది.

3 1.1. బ్రాహ్మణులు: ఎఱ్ఱననాడు బ్రాహ్మణులు సంఘంలో భక్తి గౌరవాలకు అర్హులుగా ఉండేవారు. నాటి రెడ్డిరాజులు వారిని నెత్తిన పెట్టుకొని పూజించారు. 'యథా రాజా తథా ప్రజా' అన్నట్లు నాటి ప్రజల్లోగూడా బ్రాహ్మణులపై పూజ్యభావం ఉండేది అనడానికి ఎఱ్ఱన రచించిన ఈ పద్యాలు అక్షర సాక్ష్యాలు, సనకసనందనాది మునులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమని విష్ణు మందిరంలోకి పోనీలేదని జయవిజయుల్ని శపించారు. విష్ణువు వార్ని సముదాయిస్తూ బ్రాహ్మణప్రభావం వర్ణిస్తాడు.

'నారూపంబులు మేదినీసురులు నానారూప దీవ్యత్తప
స్సారోదారులు భూరి తేజులు జగత్సంభావ్య కోటి ప్రసా
దారంభ ప్రతిభావిభాసితులు విశ్వాధారులామ్నాయసం
స్కారాకారులు లోక సమ్మత యశో గంభీరతా జృంభితుల్.'[5]

భూదేవసేవ అజ్ఞానరోగానికి దివ్యౌషధం. పురుషార్థ సిద్ధులకు విప్రార్చన కల్పవృక్షం. దురితాంధకారానికి భానురుచి బ్రహ్మభాషితం. దుఃఖ భయాలకు అభయమంత్రం బ్రాహ్మణాశ్రయం. వారి పాదధూళి సార భద్రం. వారి పాదజలం భవ్యతీర్థం. అన్నిజన్మలకు చేరేచోటు అగ్ర జన్మకులం.[6] దైవాధీనం త్రిజగం. దైవం మంత్రవశం. మంత్రం బ్రాహ్మణవశం కాబట్టి దైవాలకు దైవాలు బ్రాహ్మణులు.[7] విప్రవరుల్ని గౌరవించే వారే విష్ణుని గౌరవించేవారు.[8] బ్రాహ్మణులు ఏంతటి పూజల కైనా, మన్ననలకైనా తగినవారు.[9]

రాజగౌరవాన్ని పొందినవారు బ్రాహ్మణులు. ఎఱ్ఱన తాత తాత భీమన. 'వెలనాటిచోడునివలన మిగుల మన్ననగన్న భీమన మంత్రి.[10] అని ఎఱ్ఱన వాక్కులు. పరిపాలనలో రాజులకు చేదోడు బ్రాహ్మణులు. 'ఎఱ్ఱన తాత ఎఱపోతసూరి వేఁగినాఁటఁగరాపత్తి వృత్తిమంతుఁడు.'[11] బ్రాహ్మణులు వేదవేదాంగాలు తెలిసినవారు. 'వేదముల వేదాంగం బులం గోవిదుండై వర్ధిల్లు మహాద్విజుండొకఁడు'[12] - అని ఎఱ్ఱన పలుకులు.

కవిత్వం మొదలైన కళల్లో బ్రాహ్మణులదే అందెవేసిన చేయి. ఎఱ్ఱన తాత ఎఱపోత సూరి.[13] ఎఱ్ఱన తండ్రి సూర్యసుకవి.[14] అతడు అప్రతిమాద్భుతోభయకవిత్వ ప్రౌఢ శబ్దార్థ యోగా జ్ఞాసిద్ధుడు.[15] ఎఱ్ఱన ఉన్నత సంస్కృతాది చతురోక్తిపదంబుల కావ్యకర్త. ప్రబంధ పర మేశుడు.[16] సకలభాషా కవిత్వ విశారదుడు.[17] అంతేగాదు, సరసబహు పురాణ ధర్మశాస్త్ర కథా విస్తరవేది.[18]

ఎఱ్ఱననాటి బ్రాహ్మణులు మత సహనం కలిగినవారు. ఎఱ్ఱన తాత కంసారిచరణకమలమధుకరపతి.[19] అతనికి అహోబలేశ నర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సింహుడు ప్రియదైవతం.[20] ఎఱ్ఱన తండ్రి సురన ఆరాధ్యసర్వజ్ఞుడు.[21] ఇకపోతే ఎఱ్ఱన శివపదాబ్జసంతత ధ్యాన సంసక్తచిత్తుడు.[22] శంభు దాసుండనగఁ బరగియు గోవింద గుణాదర సంభృత సౌమనస్య ధన్యుఁడు[23] ఈ అంశాలు పరిశీలిస్తే నాటి బ్రాహ్మణులు హరిహరాద్వైతం పాటించారని, వారి రాజులుకూడా అలాగే ఉన్నందువల్ల నాటి సంఘానికి తమ మతసహనం ద్వారా ఆదర్శమయ్యారని చెప్పగలం.

ఎఱ్ఱననాటి బ్రాహ్మణులు గురుభక్తి చూపేవారు. ఎఱ్ఱన 'గురుభజన పరాయణుడు'.[24] 'శంకరస్వామి గురుండు మాతలఁపు సర్వముఁ దానయి యుండుఁ గావుతన్'[25] అని, 'శంకరస్వామి మునీంద్రు భక్తజన వత్సలు మద్గురు నాశ్రయించెదన్'[26] అని గురుస్తుతి చేశాడు. తద్వారా ప్రజల్లో గురుభక్తి పెరిగే అవకాశం జరిగింది.

బ్రాహ్మణప్రయోజనం అన్నికార్యాలకంటె ప్రధానం అయిందిగా నాటిరాజులు భావించేవారు. 'కృష్ణుండు బ్రాహ్మణ ప్రయోజనం బను క్షేమం బగునేని సర్వంబునుజ్జగించి యెల్ల భంగులం జను దెంచును.[27] అనే మాటలు ఈ అంశాన్ని నిరూపిస్తాయి.

ఏదైనా కార్యాన్ని ప్రారంభించేటప్పుడు విప్రులకు నమస్కరించేవారని 'అమ్మహాబ్రాహ్మణవర్గంబునకు నమస్కరించి'[28] అనే మాటలు తెలుపుతాయి. విషవృక్షాన్ని నరకడానికి వెళ్ళేటప్పుడు జరిగింది. శుభం కలిగినప్పుడు బ్రాహ్మణుల్ని పూజించడం 'విప్రవరులు గోప వృద్ధుల వలన సమర్చనంబునొంది నిజస్థానములకుంజనిరి' అనేవాక్కులు తెలుపుతాయి.

బ్రాహ్మణుల్లో కొందరు భూతావేశంపొంది కష్ట సమయంలో ఏం చేయాలో చెప్పేవారు. గోవులకు గోపాలకులకు వింతరోగాలు వచ్చి బాధపడేసమయంలో 'మహాద్విజుండొకఁడు భూతావేశంబొంది' నర్తించాడు.[30] కాలకలి అనే రాక్షసుడు కపిత్థవృక్షమై పుట్టాడు. అది విషవృక్షం దాన్నిఛేదిస్తే సరిపోతుంది అని చెప్పాడు.

ఉత్సవసందర్భాల్లో విప్రభోజనాలు, దక్షిణలు ప్రజలు నిర్వహించేవారు. గిరియజ్ఞమహోత్సవం జరిపిన తర్వాత పాయసాల్తో,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బూ రెల్తో, నేయి, పాలు, తేనెల్తో విప్రభోజనాలు, దక్షిణల్తో సత్కరించారు, గోపప్రముఖులు.[30]

బ్రాహ్మణద్వేషం, తిరస్కారం మంచిదికాదని, నాశనహేతువు అని ఎల్లనాటి ప్రజలఅభిప్రాయం. రజిసుతులు ద్విజవిద్వేషాది దురితవృత్తుల తగిలి బలం, తేజం కోల్పోయారు.[31] ఇంద్రుడు వార్ని సులభంగా ఓడించాడు. నరకుడు అధిక తపస్వీలురగు బ్రాహ్మణుల్ని పరిపీడితుల్నిచేశాడు.[32] కృష్ణునిచేతిలో మరణించాడు. ఒకవేళ బ్రాహ్మణులవల్ల ఇబ్బందులుక గినా వారిని తిరస్కరించగూడదు అని విష్ణువు జయ విజయుల్తో అంటాడు. 'ఎంత గొఅంతఁ జేసియు మహీసుర ముఖ్యులు నాకుఁజూడఁగా నెంతటి వారికైనను సహింపగఁ బాత్రములు'[33] 'బ్రాహ్మణావమానపరులైనవారలు నన్నునాత్మ నొల్ల కున్నవారు'[34] అన్నమాటలు పైఅంశాన్ని నిరూపిస్తాయి.

3.1.2. రెడ్లు: 'ఆర్థికంగా లేదా రాజకీయంగా లేదా సంఖ్యాపరంగా ఏకులం అయితే ఆధిక్యతను కలిగిఉందో అట్టికులం ఆధిపత్యకులం. ఆంధ్రప్రదేశ్ పెక్కు గ్రామాలలో రెడ్లు, కమ్మవారు ఆధిపత్య కులాల వారు.'[35] ఆంధ్రదేశంలో క్షత్రియ అనే కులంపేరు ఉండేది. అగ్ని కుల క్షత్రియులకే (పల్లి లేదా వన్నియ)నని, రాజులు అనబడేకులానికి కాపు, కమ్మ, వెలమకులాలు మూలమని థర్స్టన్ అభిప్రాయం. రెడ్డి కులానికి రట్టకుడి/రట్టగుడి, రట్టోడి, రట్టడి, రడ్డి, రెడ్డి అనేవి ఆయా కాలాల్లో ఉన్నపేర్లు. శాసనాల్లో రట్టకుట్ట (క్రీ.శ. 625-50), రట్టకుడి (క్రీ.శ. 739), రట్టగుళ్ళు (క్రీ.శ. 641), రట్టిడి (క్రీ.శ. 914), రట్టొఱ్లు (క్రీ.శ. 600-25),రటోడి (8.5), రట్టోడి (క్రీ.శ. 945-70), రెట్టెడ్లు (క్రీ.శ. 945-70)అనే రూపాలు శాసనభాషలో కనిపిస్తాయి.[36] రట్టకుడి శబ్దానికి సంస్కృతీకరణం రాష్ట్రకూట. 'రట్ట'అంటే జిల్లా లేదా రాజ్యభాగం అని 'కుడి' అంటే రైతు లేదా కాపు అని రెడ్డి కాపుఅనేది ఆంధ్రదేశంలో వినిపించే పదమేనని,గ్రామాధికారిగా ఉంటూప్రజలనుండి పన్నులు వసూలుచేసి రాజుకు అందించేవారు రెడ్లు అని మల్లంపల్లి వారు నిరూపించారు.[37]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రోలయవేమారెడ్డి పంటరెడ్డి కులస్థుడు. 'పంట పదునాల్గు కులా'లని ఒక చాటువు.[38] పంటవంశంలోవే పంట, దేసటి శాఖలు. వేమారెడ్డి పంట, దేసటి వంశస్థుడుగా ఎఱ్ఱన చెప్పాడు. కొమ్మన,శ్రీనాథుల కావ్యాల్నిబట్టి కూడా వీరు పంటకులస్థులని, దేసటి ఇంటివారని నిర్ణయించవచ్చు. 'These Literary evidences prove beyond cloubt that the Reddi rulers were of the panta clan and of the Desati family'అని మల్లంపల్లి మాటలు.[39] పంటరాష్ట్రానికి 'మట్టియంపాక్కమ్' (గూడూరు తాలూకా, నెల్లూరు జిల్లా) ముఖ్యనగరం అని. దేసట్ల అనే ఊరు ఉండేదని కూడా మల్లంపల్లి పేర్కొన్నారు.[40]

ఎఱ్ఱన రచనల్లో రాజులుగా ఉండేరెడ్లను గురించిన విషయాలు తెలుస్తాయి. రైతులుగా ఉన్న రెడ్లను గురించికాదు.

ఎఱ్ఱన రెడ్డిరాజుల్ని ఎక్కడా 'రెడ్డి'అని పిలవలేదు. రాజు అనిఅర్థం వచ్చే వివిధవిశేషణాల్ని వాడాడు-పీఠికలోనూ, ఆశ్వాసాద్యం తాల్లోను 'వేమ' అనే పేరుకు ప్రభువు అనిఅర్థంఇచ్చే అధీనుడు, ప్రభువు,విభుండు, శౌరి అనే విశేషణాలు; నరపతి అని అర్థాన్నిచ్చే జనపతి, జనపతి వర్యుడు, జననాథుడు, నరేంద్రుడు నృపుడు; భూపతి అని అర్థమిచ్చే భూవిభుడు, భూపాలుడు, భూమీశ్వరుడు, క్షమానాథుడు, క్ష్మాతల పతి, క్ష్మాధిపుడు, క్ష్మావల్లభుడు, క్షితిపాలుడు, ఛత్రీపతి, మహానాయకుడు అనే విశేషణాలు ప్రయోగించాడు. తర్వాతి కవుల వలె క్షత్రియులు సూర్యవంశం వారనికాని, విష్ణుపాదోద్భవులు, గంగతోబుట్టిన వారు. ఉత్తమచతుర్థకులజులు అనిగానీ ఎక్కడా చెప్పలేదు.

నాటి రెడ్డిరాజుల వంశశ్రేష్ఠత, పరాక్రమం, వితరణ, కళాపోషణ, విప్రపోషణలాంటి గుణగణాల్ని ఎఱ్ఱన తన రచనల్లో ప్రతిబింబించాడు.

1. అన్వయపావిత్ర్యం: 'శ్రీమత్పంట కులాంబుధి సోమ'[41] అని, పంటకుల స్వామి, అన్వయైకపావనుడు[42] అని, దేసటివేమా'[43] అని వేమారెడ్డి అన్వయపావిత్ర్యం కీర్తితమైంది.

2. సుచరిత్ర: వేమారెడ్డి గుణాఢ్యుడు[44] అని, అమృత సేవనము చందమున సుత్తమధర్మతాత్పర్యము వేమారెడ్డికి అధికమోదం ఇచ్చిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డని. జాహ్నవీ ప్రవాహము భంగి చరిత మఖిలభువనపావనపరిపూర్తితో విలసిల్లిందని[45] ఎఱ్ఱన కీర్తించాడు.

3. ఆంధ్రదేశపాలన - ప్రజారంజన : వేమారెడ్డి సప్తాంగరమావిశాలుడని,[46] శ్రీమాద్యదంధ్ర దేశ క్షేమదకరపాలుడని,[47] శ్రీమథ్యాంధ్ర సుదేశ క్షేమదకర పాలుడని[48] ఎఱ్ఱన పేర్కొన్నాడు. అంతేగాక వేమారెడ్డి సర్వోర్వీరక్షణదక్షుడు.[49] రక్తసమస్త ప్రజాభరణసమర్థుడు.[50] అఖిలజనరంజనం బొనర్పుటంజేసి రాజశబ్దంబునకు' భాజనమయ్యాడు [51]

4. రాజనీతి చతురత్వం : వేమారెడ్డికి 'కరతలామలక విఖ్యాతి నాతత నీతి గరిమంబు నిజవివేకమున' వెలసింది [52] అతడు శక్తిత్రయ ధౌరేయుడు, యుక్తచతుష్పాద్ర సంప్రయుక్తోపాయుడు.[53] నయ వినయ సమర్థుడు.[54] మహాసూక్ష్మపాయ హృతాన్యభూపవిభవుడు[55]

5. పరాక్రమం: వేమారెడ్డి పరాక్రమాన్ని ఎన్నోవిధాల కీర్తించాడు ఎఱ్ఱన. వేమారెడ్డి ఉదాత్త పౌరుషోద్ధతుడు. అనుభూతాద్భుత సమర విజయుడు. అఖిలశత్రువిదారణ ప్రతిజ్ఞాపూరణోద్దాముడు. అసాధ్య సాధక వీరవ్రత నిర్వహణపరాయణుడు దురవగాహరిపువ్యూహ వ్యాపాహాభీలుడు. చతుర్విధ దుర్గదారణ విహారోదారుడు. ప్రతిభటవేదండ ఖండనప్రచండుడు.[56] అతనికి అనంతసైన్యం ఉంది. భయంకరమైన అశ్వబలం ఉంది.[57] గజాల్ని, అశ్వాల్ని, బంగారును శత్రురాజులు కప్పంగా ఇస్తున్నారు.[58] బహుభూముల్ని ఆక్రమించాడు [59] యవన నృపబలాబ్ధి ఖడ్గౌర్వ వేగుడు.[60] సమస్తక్షాత్ర జైత్రోద్యమ త్వరితానీక రథాశ్వహస్తి సుభటోద్యత్ సైన్యదైన్యక్రముడు.[61] దుర్దాంతోదగ్ర శరాసనప్రథితవిద్యాద్రోణుడు.[62] పై విశేషణాలద్వారా వేమారెడ్డి పరాక్రమం సాటిలేనిదని, మహమ్మదీయుల్నేకాక సాటి హిందూరాజుల్నికూడా ఓడించాడని, అతనికి పెద్దసైన్యం ఉండని, ఏనుగుల్ని చంపడంలో, దుర్గాల్ని పట్టుకోవడంలో, విలువిద్యలో ప్రవీణుడని ఎఱ్ఱన నిరూపించాడు

6. యజ్ఞాలుచేయించడం— పురాణాలు వినడం: వేమారెడ్డి సత్కావ్య ప్రముఖ శ్రీప్రీత గీర్వాణుడు [63] యజనముఖ సుకర్మప్రాపితాభంగ కీర్తి ధ్వజుడు.[64] అగ్రహారములు విద్యాతపోవృద్ధవిప్రులకిచ్చి యజ్ఞకర్తలుగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంపాడు.[65] ధనానికి పాత్రతవానం అని 'బహుపురాణముఖముల' విన్నాడు[66] శ్రుత సకలపురాణుడు.[67] రామాయణ హరివంశ శ్రీమన్మధుర ప్రసంగ సిద్ధచిర యశస్యామర్త్యకరణ నిపుణుడు [68]

7. దేవతా,గురుభక్తి : శ్రీకంఠచరణ సేవకుడు. వైకుంఠ గుణావధాన వర్ణన నిపుణుడు.[69] శ్రీనాథ కథాశ్రుతి నిత్యానంద స్యందమందిరాంతః కరుణుడు.[70] శ్రీపర్వతాహోబల నిర్మితసోపానుడు. పంచారామ ప్రతిష్ఠుడు.[71] గుళ్ళు ప్రతిష్ఠించాడు [72]

ఘాడెరాయ గంగరాయ వంశస్థులు రెడ్డిరాజులకు గురువులు. వేమారెడ్డిని ఘాడెరాయ గంగగురు కృపాస్థాపిత సామ్రాజ్య సముద్దీపితుడుగా ఎఱ్ఱన వర్ణించాడు.[73]గురువచో దత్తస్థిరానుగ్రహుడు వేమారెడ్డి.[74]

8 వితరణశీలం : వేమారెడ్డి వితరణశీలాన్ని పలురకాల వర్ణించాడు ఎఱ్ఱన. విఖ్యాతపోవృద్ధ విప్రులకు అగ్రహారాలిచ్చాడు నల్లిండ్లు నిలిపాడు తోటలు, సత్రాలు, చలివందిళ్ళు పెట్టాడు. హేమాద్రి పరికీర్తిత వ్రతదాన నివహాలు నిర్వహించాడు.[75] చింతారత్నోదయ సమగుణ స్ఫీత సమ్యగ్వినీతుడు.[76] కరవిలసిత దానాకల్ప కల్పప్రతిష్ఠుడు.[77] దానకేళీ సతృష్ణుడు.[78]

9 కళాపోషణ: వేమారెడ్డి 'కవితాగర్వితధీరుప్ గ్రామావళీ ప్రతిష్ఠత విభవస్తోముడు.'[79] శ్రీకర కవి ప్రబంధానేకముఖ వినిర్గతాత్మ కీర్తి.[80] నృత్యగీత కళాలీ లీలోపేతోత్సవ నిరశయాలంకృత భాగ్యుడు.[81]

10. మానినీమన్మథత్వం: వేమారెడ్డి కాంతాభీళన పుష్పబాణుడు.[82] శ్రీనందన సమ సౌందర్యానందిత యువతి హృదయుడు.[83] జగజ్జన సుందరుడు.[84] నాటి రాజుల దక్షిణనాయకత్వాన్ని, విలాసినీలాలనను తెలుపుతాయి. ఈ విశేషణాలు.

11. చుట్టపు మేరువు : వేమారెడ్డికి మాచారెడ్డి అన్న. అన్నారెడ్డి, మల్లారెడ్డి తమ్ములు. శత్రువుల్ని పారద్రోలి మల్లారెడ్డి మోటుపల్లిని ఆక్రమించాడు. అందువల్లసప్తద్వీపాలనుండి సద్వస్తుసందోహం,రత్నాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లాంటివి తెచ్చుకొనే అవకాశం కలిగింది మల్లారెడ్డి వేమారెడ్డి అర్జున ధర్మరాజుల్లా, రామలక్ష్మణుల్లా ఉండేవారు.[85] నిర్వంచక సోదరత్వ నిత్యారాధ్యుడు వేమారెడ్డి[86] అన్నదమ్ముల్ని, కొడుకుల్ని, మాతుల పుత్రుల్ని సాదరంగా చూసేవాడు. వేమారెడ్డితన చుట్టాలందరు తనంత వైభవంగా ఉండేటట్లు చూసి చుట్టపు మేరువయ్యాడు.[87] వేమారెడ్డి బహు భూముల్నాక్రమించి 'అనుజ తనుజ బాంధవ మిత్రజనుల' కిచ్చాడు.[88] వేమారెడ్డి తానూ, తన సోదరులూ, బంధువులూ కలిసి ఉమ్మడి కుటుంబంలా వ్యవహరించారని, తమ పరాక్రమంతో రెడ్డి రాజ్యాన్ని స్థాపించి వ్యాపింపజేసుకున్నారని ఎఱ్ఱన రచనల ద్వారా గమనించవచ్చు.

3.1.3. వైశ్యులు : వైశ్యుల ప్రసక్తి ఎఱ్ఱన రచనల్లో దాదాపు మృగ్యం అనే చెప్పాలి. సంస్కృత భారతంలో దుర్యోధనుణ్ణి గంధర్వులు 'నచేతయతిదో రాజా మందబుద్ధిః సుయోధనః యోస్మానాజ్ఞా పయత్యేవం వైశ్యానివదివౌకసః' అంటారు. వైశ్యుల్ని బెదిరించినట్లు మమ్మల్ని బెదిరిస్తాడా? అనిభావం, ఇది తన కాలంనాటి వైశ్యుల్ని కించపరచేటట్లు ఉందని ఎఱ్ఱన వైశ్యపదాన్ని పరిహరించాడు.[89]

రెడ్డిరాజుల పేర్లలో 'కోమటి' కనిపించడం విశేషం. ప్రోలయ వేమారెడ్డిని 'కోమటివేమ' అని ఎఱ్ఱన సంబోధించాడు.[90] మాచారెడ్డి కొడుకు పెదకోమటిరెడ్డి. అతనికొడుకు కోమటివేముడు.[91] కొండవీడు దండకవిలలోను, కొండవీడు కైఫియత్‌లోనూ 'కోమటి' అన్నపదం రెడ్డిరాజుల్లో ఉండడానికి కారణం చెప్పబడింది. దొంతి వంశస్థుడు అల్లాడరెడ్డి. కోమటి కులస్థుడు వేమన. అల్లాడరెడ్డి వద్దకి వచ్చి తన వద్ద పరశువేది ఉందని, దాంతో ఇనుమును బంగారంగా చేయవచ్చని చెప్పాడు. కొన్నాళ్ళ తర్వాత అల్లాడరెడ్డి ఆశపడి వేమనపరశువేది దాచిన ఇంటికి నిప్పెట్టాడు. పరశువేదిని దొంగిలించాడు. వేమన తిరిగి వచ్చి శోకంతో ఆమంటల్లో పడి కాలిపోయాడు. అల్లాడరెడ్డికి కలలో వచ్చి తనపేరు పెట్టుకోక పోతే అతనికి వంశనాశన మౌతుందన్నాడు అప్పట్నుంచి అల్లాడరెడ్డి వంశంలో కోమటి, వేమ. అనేపేర్లు ప్రాచుర్యంలోకి వచ్చాయి. పరశువేదితో తయారైన బంగారంతో సైన్యం సమీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరించి రెడ్లు రాజ్యం స్థాపించారు. అల్లాడరెడ్డే ప్రోలయ వేమారెడ్డి అని మల్లంపల్ల అభిప్రాయం.[92]

3.1.4. యాదవులు : ఎఱ్ఱన నాటి యాదవులు పసుల కాపర్లు. యాదవులు నాటి రాజులకంటె హోదాలో తక్కువవారిగా పరిగణింపబడ్డారు, "గొల్ల పల్లియలో నందగోపునింటి పసులగాపరియగునె నాసాటి" అని రుక్మి ఈసడిస్తాడు.[93]

యాదవుల జీవనం గురించిన విషయాలు గ్రామం-గ్రామీణులు అనే శీర్షికలో విపులంగా చర్చింపబడతాయి. (చూడండి. 3.3.).

3.2. పురం — పౌరులు : ఎఱ్ఱన రచనలు ఆధారంగా నాటినగర నిర్మాణం ఎలాంటిదో, పౌరజీవనం ఎలా ఉండేదో పరిశీలిద్దాం.

ప్రోలయవేముని మొదటిరాజధాని అద్దంకి. తనకు నద్దంకి తగు రాజధానిగా బరాక్రమంబున బహు భూములాక్రమించి' అని ఎఱ్ఱన పద్యం.[94] అద్దంకి పురాన్ని గురించిన చక్కని శ్లోకం ఈ క్రిందిది.

'ఆస్తే శ్రీగిరి పూర్వ పాదనికటాదా పూర్వపాదోనిదేః
కుండీ తరంగిణీ ముభయతః శ్రీపూంగి నామాంకితః
తస్మిన్ భాసుర సౌధ గోపురవతో నిత్యోత్సవాలంకృతా
నందల్ పౌర జనా విభాతి నిత రామద్దంకి నామాపురీ'[95]

అద్దంకి పురం సౌధాల్తో, గోపురాల్తో నిత్యోత్సవఅలంకారాల్తో ఆనందించే పౌరుల్తో విలసిల్లుతున్నట్లు పైశ్లోకం తెలుపుతుంది.

ప్రోలయ వేముని కొడుకు అనవేమారెడ్డి రాజధానిని కొండవీటికి మార్చాడని శాసనాధారాలున్నాయి. కాని మంచాళ్ళ శాసనంలో 'స రాజధానీం జగతీ ప్రసిద్ధాం శ్రీ కుండినీనామపురీమతిష్ఠత్ దిగంత భూమోశ్వరమౌళిమణి ద్యుతిద్యోతిత పదపంకజః' అన్న శ్లోకంలో వర్ణింపబడ్డ కుండినపురం కొండవీడేనని, ఈ శాసనం ప్రోలయవేమా రెడ్డి కాలంనాటిదేనని రెడ్డిసంచిక తెలుపుతుంది.[96] ప్రోలయవేమారెడ్డి ఎనభైనాలుగు స్థలాల్లో దుర్గాలు నిర్మించి, బంధువుల్ని వాటిలో నిలిపాడు.[97]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎఱ్ఱన తనరచనల్లో ద్వారక, వైకుంఠపురాల్ని విస్తృతంగా సూక్ష్మ వివరాల్తోను, రత్నావతీపురాన్ని ముఖ్యాంశాల్తోను వర్ణించాడు. ఆ వర్ణనలు చూస్తే ఎఱ్ఱననాటి నగరాలున్నతీరు బోధపడక తప్పదు.

3.2.1. ద్వారకాపురి : కృష్ణుని రాజధాని ద్వారకాపురి 'సమంచి తోద్యాన ప్రాకార గోపురశోభిని'[98] విశ్వకర్మ నిర్మించిన ద్వారకాపురి సుందర రూపం ఇది:

"కనకంపుపెనుగోట వినువీధి గడవంగ మణిగోపురములు సమగ్రములుగ బంధుర ప్రాసాదపంక్తులు నుత్తుంగహర్మ్యరేఖలు మనోహరతనలర రాజమార్గం బభిరామంబుగాఁ బణ్యాపదములుజ్జ్వల శిల్ప భంగి నమర సమర సద్మములుఁ జైత్యంబులు సభలును బ్రపలు నపూర్వం పురచన మెఱయఁ దోరణాట్టాలకంబులు తోరకములుగఁ, గూప దీర్ఘికా సరసులు కొమరు మిగుల, కృతక పర్వతో ద్యానంబుల తులములుగఁ బరగు పురము."[99]

ఆ మహాపురిలోని 'అభినవానేక విచిత్ర రచనాచతురంబగు రాజమందిరంబును' శ్రీకృష్ణుడు అధిష్ఠించాడు.[100] అది ప్రభూత హస్త్యశ్వరథ సంకీర్ణయుఁ బ్రసిద్ధ నరనారీఁ (సం) చరణ శోభినియు... ప్రవృద్ధ సంపత్సంపూర్తి కలిత' అయ్యింది.[101] ద్వారకాపురికి ఇతర నగరాలు సాటిరావని చెప్పిన కారణాల్లో 'అంభోధి పరిఘయై యలరార దేవతా దులకు నసాధ్యంపుదుర్గమగుట' అన్నది ఒక కారణం.[102] ఇది ఎఱ్ఱన నాటి జలదుర్గాల్ని గుర్తుకు తెస్తున్నది. శ్రీకృష్ణుడు దేవతలకోసం ఎన్నో యుద్ధాలు చేస్తుంటాడు. నేను స్వర్గంలో ఎలా విహరిస్తానో అతడు భూలోకంలో అలా విహరించాలి. కాబట్టి ద్వారకాపురికి ఇంకా అందాలు కూర్చాలి. 'జగంబుల యెన్నియేని సద్వస్తువులు గలవన్నియుఁదెచ్చి యచ్చుటన యునుపుము' అని దేవేంద్రుడు విశ్వకర్మతో అన్నాడు. విశ్వకర్మ ద్వారకాపురిని పునరలంకరణ చేశాడు. ఎనిమిదియోజనంబుల పఱపును, పండ్రెండుయోజనంబుల నిడుపునునైన యమ్మహానగరి తద్ద్విగుణ ప్రమాణో పవేశ మహనీయము ననేక రాజమార్గ రథ్యాచరణ లలితయు, మణికనక భాసుర ప్రాసాద సహస్ర శోభితయుఁ గావించి, వాసుదేవునగరు నలుదెసల నాలుగు యోజనంబులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గలుగ రచియించి మొగసాలలు నరుగులుఁ బసిడివ తీర్చి, యతని మందిరం బర్ధయోజనవిస్తీర్ణంబై విరజంబను పేర నూరు హస్తంబుల పొడవునం బొలుపార స్ఫటికంపుఁగంబంబులు, వైడూర్యపట్టికలు, వజ్రకవాటంబులుం గనకకుట్టిమంబులు గరుడాశ్మకుడ్యంబులుగా'[103] నిర్మించాడు. అష్టమహిషులకు తగిన గృహాలు నిర్మించబడ్డాయి. స్వర్గంలో ఉండే అందాలన్నీ తెచ్చి అన్నిటినీ అలంకరించాడు. వైజయంతం, హంసకూటం, మేరుశిఖరాల్ని క్రీడాపర్వతాలుగా, దివ్యసరస్సుల్ని కేళీదీర్ఘికలుగా చేశాడు. నందనంలోనిచెట్లు శృంగారపుదోటలో నాటాడు. కోటలు, గోపురాలు, ద్వారసంక్రమాలు అపరిమిత యంత్రాట్టాలకా పతాకాకలితాలుగా సంఘటించాడు. పాతాళ స్పర్శినులు, తిమిమకరసంకీర్ణాలు, పూర్ణసలిలసేవ్యాలుగా పరిఖలు నిర్మించాడు. చుట్టూఉండే రైవతక, లతావేష్టన, అక్షమయ, వేణుమంత గిరులకు కొత్తవిశేషాలు కల్పించి వాటి పార్శ్వాల్లో చిత్రకం, భార్గవం, పాంచజన్యం, పుష్పకం అనే దేవోద్యానాలు ప్రతిష్ఠించాడు. నలిని, పుష్కరిణి మొదలైన దేవనదుల్ని పురపరిసరంలో సాగరగా మినులుగా కల్పించాడు.[104]

3.2.2. వైకుంఠపురం : వైకుంఠపురాన్ని విపులంగా, పవిత్రసుందరంగా వర్ణించాడు ఎఱ్ఱన. వైకుంఠపురం సహజ తేజోవిరాజితం. కనక ప్రాకార పరిక్షిప్తం. తరళపతాకా పల్లవిత కేతువనవిలసితం. ఉత్తుంగ మంగళ మణిభర్మనిర్మిత నిర్మలహర్మ్యశిఖరాలు, బహుయోజనసహస్రసంవ్యాయుత విశాలసన్నివేశం, రమణీయరమ్య సహస్రముఖసంచార చతురప్రాకారం, ద్వారతోరణస్ఫురణా విభూషితం.[105] ఆపురిలోనిఒప్పిదాలు పోలికలకు మిగిలి ఒప్పతాయి[106] విష్ణుదేవుణ్ణి పూజించేమహాత్ములు, ప్రాజ్ఞులు, సత్పురుషులు, సద్వర్తనులు జన్మ చాలించివచ్చి భవ్యసుఖాలను అనుభవించవలసిన ఊరుకాబట్టి 'అఖిల వస్తుసంపదలకు ఆకరంబు' వైకుంఠపురి.[107] ఆపురంలో అమ్మేవస్తువులు 'సారవిముక్తిపదమ్ములు'. అమ్మేవారు విష్ణుశాసన సమీహితులైన మహాత్ములు. వెల 'శ్రుతిమతధర్మయోగములు' కొనేవారు 'భూరిహివిత్రవ్రతపారగులైన బోధనులు.'[108] ఆపురిలోని అంబుజాయ తాక్షు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లకు వాడిచూడ్కి, తియ్యపలుకులు, వింతచెయ్యువాలు, ముద్దునవ్వులు
అలంకారాలు. వారు చొక్కమందులు, సోయగాలగనులు, సుఖమా
నిక్కలు. అనుపమానమూర్తులు. మహారసికుడు, సమగ్రసారశృంగార
రసాధిదేవత విష్ణువు. అలాంటి శృంగారికి రసైకపాత్రం ఆపురరత్నం.[110]
లక్ష్మీదేవికి, విష్ణువుకు పెళ్ళిచేసినవారు, బ్రహ్మపుట్టినపుడు లాలించిన
వారు ఆపురిలోనిపుణ్యభామినులు.[111] ఆపురంలోని కరులు హరిదాస్య
సంపత్తికరులు. కల్కి అవతారంలో అధిరోహించిన అశ్వంతోపాటు
పుట్టినవి అశ్వాలు. పుట్టుచావులేనివారు పురుషులు. దివ్యవిమానమాత్ర
కలు ఇండ్లు. కౌస్తుభజ్ఞాతులు క్రమరత్నాలు. విరించిహంసకుతోడైనవి
రాయంచలు. కమలాక్షునాభిపద్మాలకు అన్నదమ్ములు ఆపురి కొలను
లలోనితామరలు.[112] ఆపురవనాలు సకలకాల కుసుమసంపదతో సొంపు
మిగిలి ఉన్నాయి.[113] ఆపురవనాల్లోని చిలుకలు హరిఅవతారాల్ని కీర్తి
స్తాయి. కోకిలలు సప్తసామాలు మునికోటిచేత చదివిస్తాయి. శ్రీకాంతుని
శృంగారకథల్ని శారికలు పేర్కొంటాయి. తుమ్మెదలు ప్రణవమం
త్రం పఠిస్తుంటాయి. ఉన్నతమైనచెట్లనీడ సంసారతాపనివారణం.
పుష్పాలు నిర్వాణగంధం వెదజల్లుతాయి.[114] ఆపురిలోనిసరస్సులు
విష్ణునిమూర్తులు.[115] వైకుంఠం వర్ణనాతీతవైభవం. వివిధవిలాసినీవిలస
నోల్లసితం. సుకవిముఖ విరాజమానం.[116] వైకుంఠపురంలో అంబుజా
క్షుని నగరు 'రాకాచంద్ర సహస్రకోటి తులనా రమ్యోల్ల సత్కాంతి
యుం, బ్రాకార ప్రతిహార తోరణ సభాప్రాసాద వేదీవితానాకీర్ణంబు, సుదీర్ఘ
కేతుతత సౌధాగ్రంబునై యొప్పులోకైకశ్రీకరము.[117] అందులో చక్ర
ధరుని శ్రీశయ్యానివాసంలో 'హేమ స్తంభ మణిప్రదీప మణులింపే
పారు. గర్పూర సారామోదం బెలరారు మేటితెరలొప్పారున్, లసన్మౌ
క్తిక స్తోమ ప్రస్ఫురితోపహారవితతు ల్సొంపారు మాంగళ్యరక్షాముద్ర
ల్దనరారు'[118] తాయి. హరిమందిరానికి చుట్టూ కల్పవృక్షాలు, పుష్పలతా
వితానాలు. కేళీశైలాలు. సిద్ధరసాంబువాహినులు, పూర్ణదీర్ఘికలు, కోకిల
కీరనాదాలు, హంసికాగతులు సొంపారుతుంటాయి.[119] ఆదివ్య మంది
రానికి అనేక శతసహస్రలక్షకోటి పద్మ సంఖ్యల మొత్తంబులైన విష్ణు
కింకరులు కావలి ఉంటారు. నాల్గుద్వారాలవద్ద అగణ్యసంఖ్యాలు
కావాలి. వీరందరికీ నాయకుడు విష్వక్సేనుడు.[120]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3.2.3. రత్నావతీపురం : హిరణ్యకశిపుని రాజధాని రత్నావతీపురం. ఆపురం మహాశైలదుర్గగోచర. ప్రాశుప్రాకారపరివృత. ఉత్తాల విశాలాట్టాలకవిలసిత. ఉదగ్ర గోపురాగ్ర గృహీత గ్రహమార్గ. సమధికోత్సేధసౌధదీధితి ధవళాయమాన దశ దిశాభాగ. సకలసమయ సముదిత సుమనోవి కాసభాసమానోద్యాన ద్యోతితరోడోంతర. సమస్తభోగ భూమి.[121] ఈ వర్ణననాటి కొండవీటిదుర్గానికి సరిపోవచ్చునేమో!

3.2.4. నగరం : నగరం సాధారణంగా రాజప్రాసాదంతో పాటు పార్థివా మాత్య భృత్యపురోహిత బాంధవ పౌరవారణ రథతురంగ భాండాగార గోష్ఠగృహంబులతోడ నున్నతహర్మ్యప్రాసాద సభాచయ చత్వరోపశోభితగా ఉంటుంది.[122] రాజు కోటవదిలి వెళ్ళేటప్పుడు రాజ ప్రతినిధికి కోటరక్షణ అప్పజెప్పతాడు. ద్వారాలవద్ద రక్షబాగాచేయడం, రాజముద్రలేకుండా లోపలికి, 'బయటికి ఎవర్నీపంపించకపోవడం. సైన్యం వివిధాయుధాల్తో కోటలోపల సిద్ధంగా ఉండడం చేస్తారు.[123] శత్రువులకు భయపడి బలుకోటల్లో దాగుకోవడం కద్దు. సముద్రం ఇంద్రునివైరులైన పర్వతాలు దాగుకోదగిన జలదుర్గం.[124]

శత్రుల్ని ఓడించినపుడు వారిపురాల్ని భస్మీభూతంచేస్తుంటారు. ఈ విషయం కృష్ణుని చేతిచక్రం కాశీనగరాన్ని కాల్చిన సందర్భం.[125] విష్వక్సేనుడు హిరణ్యకశిపునిపురం కాల్చడం అనేసందర్భం[126] తెలుపుతాయి. రాజులు శత్రుపురాల్ని ముట్టడించినపుడు పౌరులు 'అయ్యాయమ్మదమ్ముఁడనయని పిలుచుచుఁ దల్లిబిడ్డ పట్టెఱుఁగక తల్లడమున బాలవృద్ధదుర్బలులు గీడ్వడగఁ గాందిశీకులు' అవుతుంటారు.[127]

3.2.5. గృహాలు : నగిరి రాజమార్గంలో ఉంటుంది. ద్వారకకు వచ్చిన వసిష్ఠాది మునులు 'రాజమార్గంబుననల్లన యరిగి నగరివాకిట' నిలిచారు.[128] సౌధాలకుండే గృహపతాకాలు, సోరణగండులు, దీపాలు తోరణాలు ఎఱ్ఱన నృసింహపురాణంలో వర్ణించాడు. ప్రత్యూషసమయ సమీకరణం 'సోర్ణగండులుసొచ్చి సురతభేదమునందుఁ జెలువలఁ జెలువ' సేదదీర్చింది. గృహపతాకికలకు ఆటనేర్పింది.[129] 'గృహదీప వ్రాతముల్ .... సరసస్నేహఘనంబులు .... ఆయతదిశాసంసక్తములు కజ్జలస్ఫురితో పాంతములు.[130] బాలభానుసికిరణాలు 'త్రైలోక్యమం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దిర రత్నతోరణములు[131]. సురతభవనం రాజులకు ప్రత్యేకంగా ఉంటుం దనడానికి 'సురతభవనంబు వాహినీసుందరులకు'[132] సముద్రం అనే మాటలు తెలుపుతాయి. విమలసౌధతలంపైన రాజుభార్యతో మధురసం సేవిస్తాడు. అనేఅంశం హిరణ్యకశిపుడు 'తనదేవియుఁదాను నద్దనుజ విభుఁడు విమలసౌధతలమునఁగాంతాజనపరివృతుఁడై సురతరుజనితములగు మధురమధురసంబులు' వేడ్కతో సేవించాడు అనే పద్యంద్వారా తెలుసుకోవచ్చు.[133]

3.2.6. పౌరులు : వేసవికాలంలో పౌరులు 'మలయజవారిసేకముల మౌక్తికనూతనహారలీలలన్ వలిపెపుసన్నకావులను వారిహారుమలవీగు జన్నులన్ గలిగిన చల్మిరిం' బ్రదకగల్గారు.[134]తాలవృంతముల మందానిలంలో మలయపవనుడు తలదూర్చి బ్రతికి పోయాడు.[135] చలికాలంలో ఉత్తరపుగాలులు మంచుతోకూడి వీచి పౌరులశరీరాల్ని వ్రక్కలుచేసేవి.[136] విలాసినులకు నాగరకపుచందాలు కొత్తగాదు. దేవతల్తో సరసమాడిన అప్సరసలు 'నాగరికంపుఁజందముల్ పాదల విలాసహాసముల పూర్వగర్వములందలిర్ప నయ్యాదితసుతాహితుంగొలుతు రమ్మొడుపోయినట్లు' అని ఎఱ్ఱన పలుకులు.[137]

ఎఱ్ఱన చేసిన పురవర్ణనల్ని పరిశీలిస్తే-1. నగరానికికోట. పరిఖ, ప్రాకారం. గోపురాలు, చతురంగబలం రక్షణకోసం. 2. నగరంలో ప్రాసాదాలు, హర్మ్యాలు, రాజమార్గాలు, పణ్యవీధులు, సభలు,గుళ్ళు సరస్సులు. కృతకపర్వతాలు, దేవోద్యానాలు,కేళీ ఉద్యానాలు, అఖిల సద్వస్తువులు ప్రజలసుఖంకోసం 3. ప్రాసాదాలకు మొగసాలలు. అరుగులు, ఇండ్లమీద ఎగిరేపతాకాలు, ద్వారాలకు తోరణాలు. మేటి తెరలు, దీపాలు సోరణగండులు ఉండేవని తెలుస్తుంది.

3.3. పల్లె — పల్లీయులు: భారతదేశంలో ఎనభైశాతం పల్లీయులే. పల్లెల్లో జీవితం అనాదిసిద్ధం అయింది. నిసర్గజనజీవనానికి ఆటపట్టులు పల్లెలు. భారతీయజీవితానికి నిలువుటద్దాలు పల్లెలు. ఎఱ్ఱన తన రచనల్లో - ముఖ్యంగా హరివంశంలో తన కాలంనాటి పల్లీయ జీవితానికి ప్రతిబింబంలా కృష్ణుడు పెరిగిన గొల్లపల్లెను తీర్చిదిద్దాడు. కొన్ని అంశాలుగా విభజించుకొని ఎఱ్ఱన చిత్రించిన గ్రామజీవితాన్ని పరిశీలిద్దాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3.3.1. సంఘీభావం :మడుగులోనికి దుమికిన కృష్ణుని కాళీయుడు చుట్టుకున్నాడు. ఈవిషయం గోపబాలులువచ్చి వ్రేపల్లెలో తెలిపారు. 'లావరులెల్లం గైదువులుగొని' నడిచారు. యశోదతో పాటు 'చుట్టపు వెలందులు' వెళ్ళారు. 'ఆ బాలవృద్ధంబుగా వ్రేపల్లె యెల్లంగదిలి' వెళ్ళింది.[138] పాము చుట్టుకున్న కృష్ణుని విడిపించే శక్తిలేక నివ్వెఱపడి చూసిన 'గోపాలురుం దమలోనన వగచి యింక శోకింపంబనిలేదు. మన మిమ్మడుఁగులోనం గృష్ణుండుఱికినయట్ల యుఱికి యిక్కఱకుం బాముతోడనెఱ లావునం బెనంగి కుమారు విడిపింతము. గాకున్న నీతనితోడిద లోకంబుగాఁ గాళియ కాలాహి యను కాలుని పాలువడి చిక్కుదము'[139] అని నిశ్చయించుకున్నారు.

రోలుకు కట్టబడిన కృష్ణుడు మద్దిచెట్లమధ్యకు రోలునీడ్చి వాటిని పడగొట్టాడు. 'పెల్లగిలి కూలెఁ దరువులు గొల్లలెల్లఁగూడఁబడిరి. అపుడు కొందఱు' 'గోపసతులు పాఱి యశోదతోడ' ఈ విషయం చెప్పారు.[140] గ్రామంలో ఎవరికైనా ఆపదలువస్తే పల్లెపల్లే కదిలిరావడం సాయం చేయడం పల్లీయులసంఘీభావానికి ప్రతీకలుగా ఈసంఘటనలున్నాయి.

3,3.2. మంతనాలు : ఏదైనా పని చేయాలనుకున్నపుడు పల్లీయులు ఒకచోట కూర్చుని మంతనాలాడుతారు. వ్రేపల్లెలోని యాదవులకు తోడేళ్ళ బెడద ఎక్కువైంది. వీటికితోడు బెబ్బులులు, సింహాల గర్జనలు, వరాహాలుకూడా వాటికి తోడయ్యాయి. 'గోపప్రవరులందఱుం గూడఁబడి నందగోప సమేతంబు దమలోన మంతనంబుండి'[141] బృందావనం వెళ్తే బాగుంటుందేమోనని చర్చించుకున్నారు.

3.3.3. బండికింద పడుకోబెట్టడం : పల్లీయులు పిల్లల్ని చెట్టు కిందనో, బండి కిందనో పడుకోబెట్టడం ఇప్పటికీ ఉన్న అలవాటే. ఇంట్లోకంటె గాలి బాగా వస్తుందని, దూరంగానుంచి చూసినా పిల్లలు కనిపిస్తారని అలా చేస్తుంటారు, 'పాపని నిద్రబుచ్చి తగుపాన్పునఁ దచ్చకటంబు క్రిందఁదాఁ దీపెసలారనుంచి'[142] యశోద దగ్గరుండే నదికి స్నానానికి వెళ్ళింది.

3.3.4. ఘోషం : ఎఱ్ఱన ఎంత చక్కగా స్వభావోక్తి సుందరంగా వర్ణించగలడో చెప్పడానికి ఘోషవర్ణన సజీవఉదాహరణ. ఘోష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ణనలో గోవుల్ని - దూడల్ని, వెదయావుల్ని - కోడెల్ని, పాలుపిండే వారు, కోడెల్నిపట్టేవారు. చికిత్సచేసేవారు, చేపువచ్చేట్లు చేసేవారు, గొల్లల, గోపికలస్వరూపం, బాలికలు, కుటుంబినులు, మొత్తంమీద ఘోషం అనే అంశాలకింద వెంగడించి చూడవచ్చు. ఘోషం కాళిందీ.

1. గోవులు — దూడలు : తటంపైన 'నలుదెసలం బొడవుగా నమర్చిన బలితంపుములు వెలుగులం గరంబు జతనంబులై యొప్పు పెను దొడ్లున్నాయి. అందులో ప్రమోదంబున వేఁకువంబోకు మేసి వచ్చి రోమమంథ వదనంబుల విహితశయనలై సుఖియించు కదుపుల లోనఁ బేరుబేరం బిలువంబంచితిల్లుచు నుల్లసిత హుంకారంబులగు వదనంబులతోనున్ముఖులగు తల్లులకు నభిముఖంబులై హర్షప్రతినిన దంబులు వొదలం బొదులనుండి యొండొంటి దాటుకొని కలయుబాల వత్సంబుల యుత్సవసంచారం' ఉంది.[143]

2. వెదయావులు — వృషభాలు : వెదయావుల వెనుకందగిలి యొండొంటి జేరనీక బలియుఅంకెలం బొదివి కాలుద్రవ్వి క్రోడా డుచుఁబొగరు మిగిలి కఱకెక్కిన మెడలును, వలుద మూఁపురంబు లను, వెడఁద వీపులును, దోరంపు గంగడోళ్ళునునై క్రాలు వృషభం బుల దర్పవికారం'తో ఘోషం ఒప్పారుతూ ఉంది.[144]

3. పాలుపితికేవారు : 'మొదవుల నోరినురువులుం బెయ్యల రేణ ములుం బాలకుండ మసులునుం దమ యొడళులకు నెడపడని తొడ వులుగాఁ బిదికియురు ద్రాళ్లుం దలుగులు తలమొలలం జుట్టి యిట్టు నట్టునుం గలయంబాఱి క్రేపుల నేర్పఱించు' వారితో సందడిగా ఉంది ఘోషం.[145]

4. కోడెల్ని పట్టేవారు : ఘోషంలో 'వల్లియులు వైచి కోడెలంబట్టి పెనఁచి కాఱురులంబట్టి జట్టికాండ్రకు వసంబుసేయు' వారున్నారు.[146]

5. చికిత్సచేసేవారు: చూఁడుగొడుపులు, వాదోళ్ళు, ముకుబంతులు మొదలుగా గల సాధనంబులు గొనివచ్చి తెవులుగొంటులఁ జికిత్సించే వారు'న్నారు ఘోషంలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. చేపుకొనేట్లు చేసేవారు: 'క్రేపులం గొననియావులం దొలగంగట్టి పిళ్ళువెట్టియు, మందులు సల్లియుం జాలదుఃఖపఱచి చేఁపెఱుం గించు వారు'న్నారు.[147]

7. గొల్లపురుషులు : 'పెక్కువిధంబులఁ దమతమకై యెడపడని కావటిమోపులకతనం గండి కాయలుగాచి వంగిన వలుఁదమూఁపులును, ముదుకవెన్నులంటికొనుట మెదుకగొని మొదునయి పిడిచినం బొలవలచు చూచుతలలును బసులకొమ్ముల తాఁకుల నడవిక్రంప యేట్ల మన్నియమ్ముచ్చుల పొట్లబెరసిన గంట్లల గఱకెక్కిన యవయవంబులు నెఱ్ఱసెరలతోడి కపిలకన్నుల వెడంగు జూపులును బెడిదంబులగు గౌరుబెలుంగులుం గలిగి యెల్లయెడలనుం ద్రుళ్ళు గొల్లలు' ఘోషంలో పెల్లుగా ఉన్నారు.

8. నీళ్ళు తెచ్చే గోపికలు , 'చనుకట్టులుగట్టి భుజమూలంబుల జిగి సొంపులం గలసి మెఱసి నెఱయం జిలుమూరు నిత్తడి కడియంబులుం గంచుటుంగరమ్ములు నమరం గొమరారు నాఁచు దీగలు గలయం బ్రాకినఁ బొలుచు కెందామరలం దెగడు చేతులం గడవల వాతులు పదిలంబుగా నూఁది చెదరిన చికిలివెండ్రుకలు పొదువుటం జిఱుమొగులు మొలకలు బలసిన కొఱనెలలకుం బాటియగు నెన్నుదురుల నున్న చెమరులు దురంగలింప గరువంపు డప్పి యొప్పనిడు డయూర్పులుం దములో బెరసి యాడుమాటల తమకంబున నినుమడియై నిగుడ వడవడ వడఁకుచున్న చన్నుగవలును బ్రేఁగుపడు పిఱుందులుం బొలయు చూడ్కులునై యొకొక్కక్క తోయంబునంగూడి సరిత్తోయంబులం దెచ్చుజల వాహికల' నిసర్గ సౌందర్యం ఘోషంలో కనిపిస్తుంది.[149]

9. గోపబాలికలు: 'కాంచన కంకణ ఝణఝణ త్కారంబులం గంఠ సూత్ర వలనంబుల బాహులతాందోళనంబులం బయోధరసంఘర్షణంబుల శ్రోణి సన్నహనంబుల మృదుగీతమాధుర్యంబుల మనోహరంబులగు దధి మథన వ్యాపారంబులం (జాలఁ) బారీణలగు' బాలికల్లో ఘోషం ఒప్పిదం అయిఉంది.[150]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. గోపకుటుంబినులు : 'ఘృతతక్రవిక్రయంబు గృహసమ్మార్జనంబు శిశుసహాశ్వాసనంబు బాలక భృతుక భుక్తిప్రదానంబు మొదలయిన పనులం జిడిమాడిపాటు వెలయ మెలంగు గరిష్ఠ కుటుంబిను' లున్నారు.[151]

11. ఘోషం : పై విధంగా ఉండే 'గోపికల యుదాత్తచేష్టితంబుల వలనను సర్వప్రకార సుభగంబయి నది ఘోషం. ఇంకా నవతృణచ్ఛన్న కుటీకవాటంబును, ననర్గళాలకిత వాస్తుసీమంబును విశంకట శకట నికటార్పిత మంచకంబును, నాజ్యపచనసుగంధియును, తప్యమాన దుగ్ధఘూత్కార ముఖరంబును, నర్భకకబళ విగళిత మస్తుసిక్త కరీష స్థలంబును, రథిబిందుసుందర వేడికంబునైన' ఆ మహాఘోషానికి నందుడు యశోద తిరిగి వచ్చారు.[152]

12. పాలసమృద్ధి: వర్షాకాలంలో ఘోషంలో పాలసమృద్ధి పిదుకం గొలదిగాక పెయ్యాలు దనిసెౘ్రేపల్లె పసులుసేంపి పాలు గురియనడరి పాలవెల్లి యయ్యోనని ఎఱ్ఱనవర్ణన.[153]

3.3.5. గోపాలుల గృహాలు: గోపగృహాల్లో లోపలిగదులు (ఓవరి) ఉంటాయి. అందులో మూలగా దొంతులు పేర్చిఉంటాయి. ఇంటికి తలుపూ, తాళంవేసి ఉంటాయి. అయినా బాలకృష్ణుడు ఇండ్లలోకిదూరి వెన్నదొంగిలిస్తాడు. ఒక గోపిక 'ఓవరిలోన గొంది దెసనున్నవి యెన్ని యొయెన్నంబెద్ద భాండావళి దాళముందలుపు నావలం బోం బడమీటి చొచ్చె... త్రావెనొయేమి చేసెనొ ఘృతంబొక బొట్టును లేదు లోపలన్' అనిఫిర్యాదు చేసింది. యశోదతో.[154] మరో గోపిక కృష్ణుడు పడిపంట్ల నేయి, పాలు, పెరుగు వరదలుగా చల్లాడని, పనటులు పగలగొట్టాడని, పాయసం, కూరలు, కూడు తోటి పిల్లలకుపెట్టి దొంతులు పగలగొట్టాడని ఫిర్యాదు చేసింది[155] పాలు, పులకండం, పిండి, వెన్నబెట్టి వండిన మధురపదార్థాల్ని నాలుగేనలుకులదొంతి దించి అవి అన్నీ మింగేశాడని చెప్పింది మరో గోపిక.[156] కుంభకుని ఎద్దులుకుంభకుని 'లోగిటిలోని కుఱికి... అంకెలువైచుచుం గింకం గాల్ ద్రవ్వుచుం జిమ్ముచునండెడం నొ జెలంగి చెలంగి, భాండసంభారంబుపగులించి, గోడలుగోడాడి, గరిసెలు కూలందాకి బండులు విఱుగంగంబైదాటి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పందిళ్ళు పడ(దోచి, తలుపులు పగులనొత్తి' అల్లకల్లోలం చేశాయి.[157] గోపాలులు పనటుల్లో, చట్లలో పాలునేయి పెట్టేవారు. చట్లల్లో పెరుగు చిలికేవారు[158] తరి(తాడు, చేతికవ్వం ఉపయోగించేవారు పెరుగు చిలకడానికి.[159] వారి ఇండ్లలోపెయ్యదామెనత్రాళ్ళు. సెలగోల, రోళ్ళు ఉంటాయి.[160] పెయ్యదామెనతాడుతోనే రోటికి కట్టివేసింది యశోద. శ్రీకృష్ణుని సెల గోలుతో బెదిరించింది. పెద్దబానల్లో వెన్నపెట్టి ఇండ్లలో ఎత్తుగా ఉండే ఉట్లలో పెట్టడం గోపస్త్రీలకు అలవాటు. 'ఓలింగట్టిన యుట్లకు నుఱికి పెద్దబానలందున్న వెన్నలు బావుకొనుచు, నుట్టులను (వచ్చేబానలను రల(దోచి' పరుగెత్తుతాడు బాలకృష్ణుడు.[161]

3.3.6. గోపాలులవృత్తి : పాలు, పెరుగు, వెన్న, నెయ్యి అమ్ముకోవడం గోపాలులవృత్తి. తాము పేదవారం అని, కృష్ణుడు ఇలా ఇబ్బంది పెడితే (బతికేదెలా? అని గోపికలుయశోదను నిలదీస్తారు. పడిపనటుల నేయి. పాలు, పెరుగు కలియజల్లాడని, 'పూస(దాడుదు య్యనులేదు పాలతిమెడకు, పెరువు పాలింటనేడ్చిన బిడ్డకైన మిడువలే డెల్ల దానను(జెడితిమి, ఒల్ల(బోయితిమి' అని అంగలార్చారు. ఒక్కొసారి పిల్లలకూ్కడా చాలినన్ని లేకుండా పాలు, పెరుగు అమ్ముకొని, ఆభరణాలు కొనేవారని పైసందర్భంద్వారా తెలుస్తుంది.

3.3.7. చల్లచిలకడం : బాలకృష్ణుడు గోపికల్ని 'తరి(దాడు(జేతి కవ్వము దిరుగకయుండంగ' బట్టి వెన్నలు తెమ్మని అడుగుతాడు.[163] పెరుగు చిలికినప్పుడు మీదపడిన దధిబిందువుల్తో దేవతలు పాలసముద్రం చిలికినప్పుడు అమృతబిందువులు మీద చిలికిన విష్ణువులా ఉన్నాడు బాలకృష్ణుడు.[164] పెరుగు చిలికేచోట పిల్లలు ఉండడాన్ని డా॥ యశోదారెడ్డి ఇలా వ్యాఖ్యానించారు. 'ఇట్లుచేయుట (పతిబాలునకు సహజమైనది. అట్లుపెరువులు దరుచునప్పుడు పెరుగు చినుకులు బాలుర ముఖములపైనొడలియందు(బడవారలు వింత(గా గానవచ్చుటయు(బరిపాటే.[165]

3.3.8. గోవులు : గోవుల్ని వర్ణించాలనుకున్నప్పుడు ఎఱ్ఱనకు పట్టపగ్గాలుండవు. ఘోషవర్ణనలో వర్ణించడమే కాదు. మరికొన్నిచోట్లకూడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ణించాడు వేకువజామున గోవులు మందల్లో ఎలా విలసిల్లుతున్నాయో ఈ పద్యం స్వభావోక్తిసుందరంగా వర్ణిస్తుంది.

'ప్రమదముఖిల్లసిల్లఁదనుపారఁగ నిద్రలువోయి పల్మఱుం
గమియనెమర్చి మేపఱుగఁగాఁబొరిఁబెండలు వెట్టిలేచి వ
త్సములఁ దలంచి పంచితిలి చన్నులు చేఁపాదవంగఁ బెంపుతోఁ
గొమరుగఁజారుహుంకృతుల గోవులుచెన్నువహించెమందలన్'[166]

వర్షాలు బాగాకురిసి పంటలుబాగా పండి గడ్డిపుష్కలంగా ఉన్నపుడు 'పసుల కారోగ్యసంపదతోడఁ గూడఁగఁ బుష్టియుఁ దుష్టియుఁ బొలుపు' మిగిలింది.[167] కృష్ణుడు పుట్టినది : మొదలు 'గోవులు ప్రతి సంవత్సరంబును బ్రసూతులై క్రొవులు పురణించి వచ్చుఁబాలెన్ని పితికితి మంతయు ఘృతంబయిపేర్చు' నని నందుడు కుంభకున్తో అన్నాడు.[168] (గోవుల పావిత్ర్యం గురించిన పరిశీలన తర్వాతి అధ్యాయంలో ఉంటుంది.)

3.3.5. పశుపాలన : పశువుల్ని సాధారణంగా ఇంటిమగవాళ్ళుగాని, మగపిల్లలుగాని మేపుకొని వస్తారు. దూడల్ని ఇంట్లో కట్టివేసి ఆవుల్ని అడవికితోలుకుని వెళ్తారు. కృష్ణుడు చేసినఅల్లరి చూడండి: 'నాయావులఁ గ్రేపులం గలపియాడ్చి వెలార్చినఁబోయి ఘోరదుర్గావళి సొచ్చెనింట మగఁడాత్మ జులెవ్వరు లేరు' అని గోపిక తల్లడిల్లింది.[169]

అలా అరణ్యాలలోపలికి పోతే గోవులు క్రూరమృగాల వాతబడే ప్రమాదం ఉంది. వాటిని వెదికి తోలుకు రావాలంటే కష్టసాధ్యం. గోవుల్ని కాచేవారు లేకపోతే కారుపసులవుతాయి. అంటే అడవిపశువులై క్రూరంగా మారిపోతాయి. కాలకలిబంట్లు రాక్షసులు గోవులై పుట్టారు: ఆ గోవులఁ గాచువారు లేక తమయిచ్చం గారుపసులైతిరుగుచుఁ బ్రాణులవధియించు'నని ఎఱ్ఱనపలుకులు.[170] పశుపాలనచేసేవారు కోష్ఠపతులు. కోష్ఠాల్లో ఉండే పశువులకు గడ్డివేయడం, పేడదీయడం, పాలుపితకడం వీరే చేస్తారు. 'పసులలోనన యెరువుతిప్పలఁ బరుండి, మేలుకని యాలఁబిదుకఁగ మెలఁగుగోష్ఠపతుల'ను గురించి ఎఱ్ఱన తెల్పాడు.[171]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3.3.6. గోపులశ్రీమంతత్వం — అతిథిపూజ : కృష్ణదేవుని ఆదర మహిమతో ఏటేట గోవులీనడం, క్రేపులు వర్ధిల్లడం, వృషవ్యాపారం అవ్యాహతంగా జరగాయి.[172] అందువల్ల 'ఆ మందం గలుగుగోపులం దఱు తోడ్తోన్ మిగలగ శ్రీమంతులైరి.'[173] కంసుడు పంపగా కృష్ణబల రాముల్ని మధుర తోడ్కొని వెళ్ళటానికి. అక్రూరుడు వచ్చాడు. 'అతడుం దామును నొక్కబంతిన విచిత్రాహారముల్ గోరసప్లుతి హృద్యంబులు గాఁగఁగైకొని......ఒక్కచోటన మహాశోభాఢ్యశయ్యోపరింజతుర ప్రీతి శయించి మాట్లాడుకున్నారు.[174] వచ్చిన అతిథీ తామూ ఒకేబంతిలో కూర్చొని భోంచెయ్యడం, సమానశయ్యమీద అతిథిని పరుండజేయడం హిందువులకు ఆదినుంచి ఉండేమర్యాదే.

9712

3.3.7. అతి వృష్టితో గోనాశనం : తనకు చేయవలసినఉత్సవం చేయకుండా గిరిఉత్సవం చేసినందువల్ల దేవేంద్రుడు కోపించి అతివృష్టి కల్పించాడు. ఆవాన మింటికిమంటికి ఏకధారగా కురిసింది. 'పసులకు నొడ్డిన వలయై మసఁగిన యవ్వాన పశుసమాజము నెల్లన్ బసగరగొని యంతటఁ బోక సమస్తప్రాణిబాధక'మయింది.[175] అప్పటిగోవుల, గోపాలులస్థితి ఎంత దయనీయంగామారిందో ఈవర్ణన తెలుపుతుంది. 'అట్టి సమయంబున నిరంతర ధారాపాతంబునం దడిసి నలుదెసలంబఱచి వేఁయువాయువునఁ గొందలపోయి యొండొంటిచాటునకొదింగి కడ గానక నిలువంబడియుఁ గొమ్ములొడ్డి కన్నులుమోడ్చి కడరెప్పల నీళ్ళు గాఱం దలలుడిగ్గవైచి నెమరులుడిగి మూర్ఛలువోయినట్లుండియు వడఁకు సొచ్చి యఱచు క్రేఁపుల ముందటం బెట్టుకొని గంగడోళ్ళం బొదువుకొని యంభారవంబుల నాక్రందించియు, వెల్లువకతనఁ డెంకి లేక నిలువుగాలుండియుండి యొటఱి, కాళ్ళువడంక సైరణదప్పి నెఱి దప్పం బెనురొంపిలోనం ద్రెళ్లియుఁ బెలుచమెఱచు మెఱుంగులఁజెదరి యఁదరంట నుఱుము పేరుఱుముల బమ్మెరపోయి మందపట్లువిడిచి యిట్టునట్టునుం దెరలఁదిరిగియుఁ నాహారంబులేక యీఁద చాటువడి మేయంజాలక యెత్తువడి తెవ్వులు గొంట్లు ముదుసళ్ళును మడియ బలవంతబులైనవియుఁ జేవదక్కియుఁ బసులు పెక్కుబాధలం' దల్లడిల్లాయి. పశుపాలురును గుడిసెలుకూలిబండ్లు (దడబడం) దూలిసొమ్ములుశిధిలపడి పాకాదిక్రియలుమాలి దోహనంబులు నిలచి మహా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్లేశంబునఁ గొందలంబు నొందిరని ఎఱ్ఱన పలుకులు.[176] ఇంతకంటే ఏకవి స్వభావోక్తి రమ్యంగా వర్ణించగలడు ఈ దృశ్యాన్ని?

3.3.8. జడి — గొడుగు: వానజడికి గొడుగువేసుకోవడం ప్రజలకు పరిపాటి. గోవర్ధనగిరిని కృష్ణుడు గొడుగుగాచేసి గోవులను, గోపాలులను కాపాడాడు. గోవర్ధనపర్వతం ఎత్తినకృష్ణుని వ్రేళ్ళు 'వంజ'గా, కొండ మీదుండే మేఘాలు ఆవృత్తిగా శిఖరం గుబ్బగా, హస్తం కామగా రూపు దాల్చాయని ఎఱ్ఱన వర్ణన.[177]

3.3.9. పొగరుకోడెలఅగడాలు — వాటిని పట్టేవిధం: కాలనేమి కొడుకులు కుంభకునింట కోడెలైపుట్టి ప్రజల్నిబాధించాయి. అవి ఎది రించినకోడెల్ని ఓడించి వలియుఁ దోలాయి. నిలిస్తే చంపాయి. మందల్లో తిరిగి క్రేపుల్ని, మొదవుల్ని చావబొడిచాయి. పట్టను కొట్టను వచ్చిన వారిని లెక్కచేయవు. వెలుగులు దూరి వెళ్ళిపోతాయి. గోడలు, అల వలు దాటేస్తాయి, చేలల్లో పంటలేకుండా మేశాయి. కాపున్నవారిని పొడిచి చంపాయి.[178] వాటిని పట్టడానికి బలవంతులు సిద్ధమయ్యారు. 'వల్లయలువైచి యొదముల్ పెల్లుబ్రవ్వి, తార్చి వేసఱి యురులొగ్గి తఱిసిడయ్యఁ దోలి యొటరి పొనీక దొడ్డినాఁగి పొడువ నొడువను నలు దెసఁ బొంచి' ఓడిపోయారు.[179] వాటిని పట్టడానికి వచ్చినవారు ఇలా పంతాలుపలికారు. 'కొమ్ములు వడినూఁది కుదియింతుఁ బ్రోపఱన్' అని, పడవైచి యనువు దప్పఁబట్టి పెల్లుఱ ముక్కు' గుట్టుదును అని, గుదియల గుండులఁ జదియగుప్పి యదరంట గడియలో నాఁగి పట్టు దు'నని, పొదివి యెవ్వలను దిరిగెమొగతప్ప నందంద మోరలునులు (ఱు)పుదు'[180] నని వారిపంతాలు.

పొగరుకోడెను పట్టే వివిధమార్గాలివి. కృష్ణుడు వాటిని ఎట్లా సాధించాడో ఎఱ్ఱన మాటల్లోనే పరిశీలించడం సముచితం.

'పొదివిన నందంద మొదుకని యఱచేత వీఁకతో మోరలు వ్రేసివ్రేసి
పిఱుఁదోవ నందంద తఱిమి కొమ్ములువట్టి తొడరి నొండొంటిపై
ద్రోచిత్రోచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెదరిన నవలీల(జెనసి యొక్కొక్కటి తెరల(దోకలువట్టి త్రిప్పి
త్రిప్పి
తిరిగిన(బోనీక పరిగొని యన్నింటి నదరంట పొరిగొని యా(గి
యా(గి

ముట్టి గండముల్ వడి(గత్తిపెట్టు వెట్టి
వీపులడచియు దో(కలు వీ(క(దాచి
వెన్ను(డక్కడి వారికి వెఱ(గుగా(గ(

గడిమినాబోతు గమిబెట్టు గల(చి యా(డె[181] — తర్వాత ఒక్కొక్కపోటుతో వాటితలలు పగిలేట్లుపొడిచాడు. కన్నులముక్కున నోట నెత్తురుచెదరగా అవి కూలిపోయాయి.[182]

3.3.10. అప్పనాలు : గ్రామాధికారులు ఏటేటా రాజుకు అప్పనాలు సమర్పించాలి అనేవిషయం 'నందగోపాలాదులు నారాజునకు నయ్యేటం బెట్టవలయు నప్పనంబులు(బాడియావులు నెనుములు(బొగరు కోడెలు నజావిక ప్రముఖంబులు(గొని గోరసంబులు సాలం గూర్చుకొని వేగుజాము గలుగం బయనంబయి కదలిరి'[183] అన్నమాటల ద్వారా తెలుసుకోవచ్చు. వస్తురూపేణా చెల్లించేఅప్పనాలకు ఇది ఉదాహరణం.

3.3.11. న్యాయపాలన : గ్రామాధికారులుగా ఉండేవారు ప్రజల కష్టనష్టాలు వినాలని, వారికి తమవల్ల నష్టంకలిగితే అచ్చుకోవాలి అనే విషయాలు యశోద-గోపికల సంభాషణద్వారా గమనించవచ్చు. కృష్ణుడు గోపికలఇండ్లలో దూరి పాలు పెరుగు వెన్న తింటున్నాడు. పశువుల్ని అడవుల్లోకి తోలుతున్నాడు. ఆ సందర్భంలో ఒకగోపిక 'గో(తి నీవకా గారాబు కొడుకు గంటివేము పడుబాటు లరయువ యెట్టిబలియురైన(డగవు పాటింపరే'[184] అని నిలదీసింది. గోపికల్లో ఒకామె 'ఈపల్లెకు చిచ్చుపెట్టి యేగెద మేమున్ మాపనులును గలిగిన' ఎక్కడో ఒకక్కడ బ్రదుక్కుంటాంఅంది.'[185] వచ్చిన గోపికల్ని వేర్వేరుగా అనునయించి యశోద 'మీసేగులెల్ల నచ్చెదవేసరకుడు మీరులేక వేగునె మాకున్'[186] అంద. ఈ మాటలద్వారా తననాటి సంఘంలోనిదేకాకుండా సార్వకాలికసత్యాన్ని - ప్రజలు లేనిదే పాలకులు లేరు-అన్న సత్యాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్షరబద్ధం చేశాడు ఎఱ్ఱన. సాదారణంగా అధికారికి మగవారు చెప్ప లేనపుడు, స్త్రీలు వెళ్ళి అధికారి భార్యకు చెప్పడం అనే అంశం ఇక్కడ గమనార్హం.

3.3.12 పల్లెలనివాసాయోగ్యత : వ్రేపల్లె నివాసానికి ఎందుకు పనికి రాలేదో తెలుసుకొందాం. ఘోషం చాలాకాలం ఒకచోటనే ఉండ కూడదు. అలా ఉండినందువల్ల జరిగిందేమిటి?

'ఏరువు తిప్పలుగాని యెల్లమందలు గొనుజెక్క మేపుడుచోటు
 ద్రొక్కుపడియెఁ
దరులోలి నఱుక మొదళులు సిక్కంగ జొంపములేది జాడలు
 వడియెఁ బొదలు
మరువులు పసులకాల్మడిఁ బ్రుచ్చెదొరుగండి ప్రంతలు పెను
 రొంపిప్రంతలయ్యె
పూరిపంటలు చెడిపోయె రాయిడిఁగ్రంపలోనుగా దప్పులఁగానిలేదు

పులుగు పూరెడు పోపడి పొలములందు
మెలఁగి వెదకినఁ బుట్టదు మెకములడఁగెఁ
గూర కాయ కట్టియ విల్చికొనఁగవలసి

యునికి వ్రేపల్లె వీటిపట్టునకు దొరఁగె.'[187] — తమపశువులకు గాని తమకుగాని సౌకర్యాలు లేకుండా పోయాయి. చివరికి కూరగాయలు కట్టెలుకూడా కొనవలసి వచ్చింది. 'కావున మనమింక నిచ్చోట వసి యించుట దుఃఖావహంబు' అంటాడు కృష్ణుడు. అందరూ బృందా వనానికి వెళ్ళడానికి తగిన ఉపాయంచేశాడు.

3.3.13. వలసవెళ్ళడం-విడియడం : వ్రేపల్లెనుంచి బృందావనా నికి వలస వెళ్ళేగోపాలురు, వారిప్రయాణసన్నాహం, ప్రయాణ విధా నం, తగుచోటు చూసి విడియడం కన్నులకు కట్టినట్లు ఎఱ్ఱన వర్ణిం చాడు. అది ఎఱ్ఱననాటివలసవిధానాన్ని సూచిస్తుందనడంలో సందేహం లేదు. బృందావనానికివెళ్ళమని నారదుడు వుపదేశించాడు. నందగోపుడు చెప్పగా 'సర్వజనంబులుం బయనంబు' సమకట్టారు. వ్రేపల్లెలో అంతా కోలాహలంగా మారింది. వారిలోవారు ఇలాపురమాయించుకున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బండ్లమెట్టింపుకోసం బరువు లెక్కించండి. దళ్ళను పూన్చండి. పది లంగా నేతిపనటులు కావళ్ళలోఉంచండి. క్రొత్తగోనెసంచుల్లో వడ్లు, నెమలివడ్లు, బదిర్రపాలు, బియ్యంపోసి బండికెత్తి, వాటిమీద చాపలు మంచాలుకట్టండి. దామెనలు, వల్లెత్రాళ్ళు, తలుగులు, కవ్వాలు, కొడవళ్ళు, కత్తులు, సూండు కొడుపులు, వాదోళ్ళు మొదలైన అన్ని కొరముట్లు మరచిపోకుండా తెండి. కంటలపుటెడ్లను, అయితంసే యండి. ముదుసలివార్ని ఆడువార్ని, గంపమోపుల వార్ని, ముందే బయలుదేరమని చెప్పండి.[183] అని ఇంకా రకరకాల గొంతుల్తో కోలాహలం ఎక్కువకాగా మందఅంతా కదిలింది. 'లావుమానుసులు కదుపులంగొని' ముందునడిచారు. వారివెంట బండ్లు, బండ్లజాడన తక్కిన ప్రజలు నడిచారు. యువతీయువకులు వేళాకోళాలాడుకుంటూ ముందుకు వెళ్ళగా పంగ్వంధు జరత ప్రముఖులు గుస్సియోలాకుపడ నెడనెడం గావలియైతగువారు నడిపింపగా వెళ్ళి బృందావనం ప్రవేశించి ఉచితప్రదేశాల్ని నివేశంబులుగా గోపాలముఖ్యులు నిరూపించారు. ఒకఆమడ పరిధిలో అర్ధచంద్రాకృతిగా బండ్లు విడిశాయి. ప్రజలూ విడిదిచేశారు.[189] ఆతర్వాత—

> 'గుడిసెలు పన్నియున్ ఘననికుంజము అంధులుగాగఁ జొచ్చియున్
> బెడఁగగు జొంపముల్గలిగి పేర్చినమ్రాకుల క్రిందనుండియుం
> గడకరమెలర్చ దొడ్లకును క్రంపలు వైచియు నొక్కనాఁటిలో
> నడరఁగ బ్రాఁతకాపులయి రక్కడ గోపకుటుంబులందఱున్.[190]

3.3.14 అమూల్యవస్తుగోపనం : ఎల్లునాడుకూడా దొంగతనాలులేకపోలేదు. దొంగలు చీకటిరాత్రుల్లో విజృంభించేవారు. దొరికితే వారికి రాజుమరణశిక్ష విధించేవాడు. మన్నెప్రాంతాల్లో గోపాలులమీదపడేవారు.' మన్నియమ్రుచ్చుల పోట్ల బెరసినగంట్ల'తో కఱకెక్కిన అవయవాలు కలవారు గోపాలులు.[191] అమూల్య వస్తువుల్ని దొంగలబారిపడకుండా ఎక్కడెక్కడ దాచేవారో క్రిందిపద్యం తెలుపుతుంది. శతధన్యుడు శమంతకమణి తస్కరించాడని వాణ్ణి చంపుతాడు కృష్ణుడు. చంపిన తర్వాత శతధన్వుని చేరబోయి—'మొలయును జీరయు నోరనుదలయును శోధించి చూచి తత్తునువున నవ్విలసిత రత్నము గానఁడు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణుడు.[192] ఆముక్తమాల్యదలో దొంగలు గనపరాకులు నిగిడ్చి చెప్పెటట్టలు శోధించారు. సిగలువిప్పివెదికారు.[193]

3.3.15. దర్శనోత్సుకత : విక్రమంచూడడానికి పల్లీయులు చూపే ఉత్సాహం ఇంతింతకాదు. కుంభకుని ఎద్దుల్ని ఎవరు శిక్షిస్తారో చూద్దాం అని 'పాదలు(బుట్టలు గట్టులు భూరుహములు నెక్కి కను(గొను జనకోటి యెల్ల(బొగడునట్లు' ఘోషవంతుడు ఒక ఎద్దును పిడికిటితో పొడిచాడు.[194]

(గోపాలుల వినోదాలు, ఆటలు, అలంకరణలు, నమ్మకాలు మొదలైనవి తర్వాతి పుటల్లో పరిశీలింప బడతాయి. కాబట్టి వాటి నిక్కడ చర్చించలేదు.)

3.4. ప్రజలఆహారపద్ధతులు : శ్రీనాథున్లాగా ఎఱ్ఱన నాటిప్రజల ఆహారపద్ధతుల్ని గురించి విపులంగా వర్ణించలేదు. అక్కడక్కడ నామ మాత్రంగా తడివాడు.

3.4.1. చతుర్విధాన్నాలు : శ్రీకృష్ణుడు విషవృక్షాన్ని ఖండించివచ్చాడు. యమునలో జలక్రీడలాడాడు. నందుడు 'ఆయత్తంబు సేయించిన చతుర్విధాన్నంబులు గొని 'గోపకుటుంబినులు వచ్చారు. బలరాముడు 'అగ్రపాత్రంబునందు నిలువ'గా తానూ, పెద్దలు, చెలికాండ్రు భోంచేసి తాంబూలాలు వేసుకున్నారు.[195] భక్ష్యం, భోజ్యం, లేహ్యం, చోష్యం అనేవి చతుర్విధాన్నాలు.[196]

3.4.2. పాయసం - పిండివంటలు - చల్దివంటకం : వాసుదేవుడు, భరద్వాజుడు అనే మునులు తీర్థస్నానానికి వచ్చారు. కృష్ణుడు వారితో 'మేలిమిగల మీగడతోడిపెరుగునం గలపిన చల్దివంటకంబు చిక్కంబున నున్నది, మఱియును శర్కరామిశ్రంబగు పాయసంబు వలసినయంతయుం దెచ్చినారము మీకు ప్రియంబయిన విధంబున నారగింపనర్హులరు'అని అభ్యర్థించాడు.[197] 'కలయగ(బాలు పిండి పులకండము వెన్నయు(బెట్టియట్టులైయలవడ' వండినది ఓ గోపిక భర్త,పిల్లల కోసం దొంతిదించి కృష్ణుడు తినేసాడు.[198] ఒక గోపభామిని బానలో పల యవపిండి పంచదార(గలపి యొదవ(గలిపి'మూలదాచిపెట్టింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణుడంతా తినేశాడు.[199] కుంభకునిఇంట్లో నందాదులు' పాయస ఘృతబహుళంబగు నాహారంబునందృప్తి' పొందారు.[200]

3.4.3. విచిత్రాహారాలు, గోరసం. నెయ్యి లాంటివి : అక్రూరుడు కృష్ణబలరాములు 'ఒక్కబంతిన విచిత్రాహారములో రసప్లుతి హృద్యంబులుగాఁగ' భోంచేశారు.[201] గోరసం అంటే మజ్జిగ.

3.4.4. కూడు, కూరలు: కృష్ణుడు ఒకగోపికఇంట్లో దూరి 'పాయసము గూరలును గూడు పడుచులకుఁబెట్టి' దొంతుల్ని పగుల గొట్టాడు.[202] 'గూనెఁడు సంతసమున బావికొనియెఁగల కూడంతయును విష్ణుమాయ'[203] అంది ఒక గోపిక. కుండడు కూడంటే మాటలామరి?

3.4.5. గోపాలుని గిరియజ్ఞనైవేద్యం : పాయసంబులు నపూపంబులు మోదకంబులును లోనగునన్నములును, బెక్కుమాంసంబులును హృద్యమధువులు, బహువిధ వ్యంజనంబులును దధ్యాజ్యదుగ్ధములును' కావళ్ళమీద, బండ్లమీద తెచ్చారు. మహా శైలాన్నుద్దేశించి అర్చనచేసి బహ్వాపూపసూప పశూపహారసహితంబగు నైవేద్యంబు సమర్పించి కృష్ణుడు అందర్నీ నమస్కరించమన్నాడు.[204] ఇది తామసాహారం. నిన్నమొన్నటిదాకా అహోబలం నృసింహస్వామికి చెంచులు జంతుబలి ఇచ్చేవారని తెలుస్తున్నది. పై వర్ణనను పరిశీలిస్తే ఎఱ్ఱన ఆ సన్నివేశాన్ని గుర్తుకు తెచ్చుకున్నాడు అనిపించక పోదు.

3.4.6. విప్రభోజనాలు : గిరిమహోత్సవం అయిపోతూనే విప్రులకు భోజనాలుసిద్ధంచేశారు. 'పాయసంబులరొంపులన్ బహుభంగి బూరెలతిట్టలున్ నేయుఁబాలును దేనియల్ గడునిండి పాఱెడు నేఱులున్, వేయివేలు దలిర్పనొప్పెడు విప్ర భోజనముల్' అని తన నాటి విప్రభోజనాల్ని తనివి తీరాభుజించి.[205] మత్తకోకిలలై ఎఱ్ఱన గానం చేశాడు.

3.5. ఆరోగ్యం — వైద్యం : ఎఱ్ఱన తన రచనల్లో నాటి ప్రజల ఆరోగ్యం, వ్యాధులు పశువులరోగాలు, వాటిని పోగొట్టేందుకు ప్రజల నివారణోపాయాలు వర్ణించాడు. వాటిని విపులంగా పరిశీలిద్దాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3.5.1. దౌహృదలక్షణాలు: తెలుగుకవుల్లో చాలామంది దౌహృదాన్ని వర్ణించిన వారే. ఎఱ్ఱన దేవకీదేవిగర్భం, రుక్మిణీదేవిదౌహృదం, లీలావతీదౌహృదం వర్ణించాడు. పూర్వదిశాసతిచూలును నామమాత్రంగా పేర్కొన్నాడు. ఇందులో దేవకీదేవి, లీలావతీదౌహృద వర్ణనచేసేటప్పుడు గర్భవతి లక్షణాలకు కడుపులో పెరుగుతున్న శిశువులక్షణాలు కారణాలని ఆలంకారికంగా లంకెపెట్టాడు, దేవకీదేవి నాభితనరారడం, చనుమొనలనలుపు, కన్నులతెలుపు, శరీరంలోఅలసత్వం లాంటి లక్షణాలకు గర్భస్థశిశువుగానున్న విష్ణువే కారణం. ఈక్రింది ఎఱ్ఱన వర్ణన మాధుర్యాన్ని ఆస్వాదించండి.

'పొక్కిట నెత్తమ్మి పొలుచు నియ్యమపట్టి కనువిధంబునఁ దనరారె నాభి, హరినీలవర్ణుఁడే హరిణాక్షి సుతుఁడనుచాడ్పున నలుపెక్కెఁ జన్నుమొనలు ధవలాబ్జనిభము లీతరుణి పుత్రుని కన్నులను లీలఁ గడుఁదెలుపారెఁ జూడ్కు, లధిక నిద్రాళుఁ డీయబలతనూజుఁడన్భాతిఁ జెయ్వుల జడభావ మొందెఁ దనువు వెలరువారె, దగిలెకోర్కులు, కౌనువొదలె, వళులువిరిసెనొడవెఁజెయట లినసమాన గర్భజనితశ్రమ సమీరణమ్ములమరె వికచనలినముఖికి.'[206]

రుక్మిణీదేవి 'నితాంతసౌమ్యతా నిత్యమనోహరమగు గర్భము' ధరించింది.[207] ఆమెకు నడుముబలిసింది. నాభితనరింది. అంగాల్లో అలసత్వం, కుచద్వయంబలుపు, మైఁదీగెవెల్లబాఱడం, కోర్కెలు ఎక్కువకావడం, కన్గోనలలో తంద్ర పరిస్ఫుటమయ్యాయి.[208]

లీలావతికి నెలమసలింది. గర్భస్థశిశువు ప్రహ్లాదుడు. అతని ఉజ్వలకాంతి వెలికివచ్చినట్లు ఆమెమేను వెలరువాఱింది. అతని నిర్మలబుద్ధి తెలుపులా ఆమె కన్నుగవ తెలుపువాఱింది. అతనిసహజ విరక్తిలా ఆమెకు అరుచి పొడసూపింది. అతని విలోకవిజ్ఞానక్రమంలా ఆమెనాభి వికసించింది. అతని 'గుణాలి' పెరిగినట్లు ఆమెనడుము పూర్ణమైంది.[209] బాలుడు అమృతం క్రోలడానికి నించి కనకకుంభాల పైన నీలపుఁ గుప్పెలు నిలిపినపోలిక లీలావతి చనుమొనలకప్పు ఒప్పింది.[210] తనఉదరస్థశిశువు అఖిలగుణరత్నాలకు నెలవు. అతడే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భువనభూషణం. అలాంటివాడు నాగర్భంలో ఉండగా వేరే అలంకారాలేల? అనుకున్నట్లు లీలావతి తన్నుతాను అలంకరించుకోలేదు.[211] పాలసంద్రంలో పవళించేదేవుని తనమనస్సులో ఉంచుకొని యోగనిద్రలో ఉన్నబాలుడు ఆమెగర్భంలో ఉన్నాడు కాబట్టే ఆమె తన పనుల్లో అలసత వహించింది.[212] ఆమె గర్భస్థశిశువు ప్రహ్లాదుడు కాబట్టే హరికీర్తన, విష్ణుదాసులకు మొక్కడం, దేవునిమహిమలు భావించి ఆనందించడం హరి అవతారకథలు వినాలనుకోవడం—లాంటి విష్ణుభక్తి లక్షణాలు లీలావతిలో కన్పించాయి [213] ఈ విధంగా 'ప్రతి దిన ప్రవర్ధమాన గర్భలావణ్యలలిత' అయింది లీలావతి.[214]

పూర్వదిశాంగన చంద్రుణ్ణి గర్భంలో ధరించింది. అందువల్ల ఆమెచెక్కిళ్ళు తెల్లబడ్డాయి—అన్నట్లు చంద్రోదయంముందు తూర్పు దిక్కున తెలుపుతోచింది.[215]

పైవిధంగా ఆరోగ్యవతియైన గర్భవతిలక్షణాల్ని సమగ్రంగా వర్ణించాడు ఎఱ్ఱన.

3.5.2. శిశుపోషణ: శిశువులపెంపకాన్నిగురించి ఎఱ్ఱన సందర్భోచితంగా అక్కడక్కడ వర్ణించాడు.

రాత్రివేళ సూర్యుడు పుట్టినట్లు కారాగృహంలోపలిగది గుడి కాంతివంతమైంది.'నెఱులై యొప్పవినీలకేశములు నున్నిద్రాననాబ్జంబు నేడ్తెఱ నూత్నాంబుదతుల్యకాంతి యును నై దివ్యప్రభావంబునన్ గఱయుం మాగును లేక పుట్టనశుభాంగం' కృష్ణశిశువది.[216] ఇది అప్పుడే పుట్టిన శిశువువర్ణన. కృష్ణుడు దైవం కాబట్టి 'కఱ, మాఁగు,' లేకుండా పుట్టాడు.

కృష్ణుండు 'తనరి మువ్వంటులదినములయంద పూతన చన్నుఁబాలతోఁద్రాగె నుసుఱు.'[217] అని ఎఱ్ఱన పలుకులు. మువ్వంటుల దినాలు అంటే నెలపురిటిలోపల అనిఅర్థం.

బోరగిలపడడం, ప్రాకడం, కలకలనవ్వడం, కాలుచేతులమీద దేకడం,తప్పటడుగులు వేయడం, నడయాడడం-శిశువు పెరుగుదలలో క్రమపరిణామకార్యాలు. వీటిని ఎంతచక్కగా వర్ణించాడో ఎఱ్ఱన!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పాలుపారఁగా బోరగిలి పాన్పు నాల్గుమూలలకును వచ్చును
మెలఁగిమెలఁగి

లలిఁగపోలంబులు గిలిగింతలుపుచ్చి నవ్వింపఁగలకల నవ్వినవ్వి
ముద్దులుదొలుకాడఁ బ్రాకాలఁనేలను తడవుచు నెందునుతారితారి
నిలుచుండుఁబెట్టి యంగుళులూఁతసూపఁగాఁ బ్రీతిఁదప్పడుగులు
పెట్టిపెట్టి

యన్నఁగంటిఁ దండ్రినిఁ గంటి నయ్యఁగంటి
నిందు రావయ్య విందులవిందు వనుచు
నర్థిఁదన్నుఁ బిలువఁగ నడయాడియాడి
యుల్లసిల్లెఁగృష్ణుఁడు శైశవోత్సవముల[218]— ఈ పద్యంలో ఎఱ్ఱన ప్రయోగించిన క్రియాద్విరుక్తి - మెలగిమెలగి, నవ్వినవ్వి, తారితారి అడుగులుపెట్టిపెట్టి, నడయాడియాడి-ఆ బాల్యచేష్టలు అసంఖ్యాకంగా జరిగాయని తెలపడానికే.

తల్లి శిశువుకు పాలుతాగిస్తూ ఏంచేస్తుందో క్రింది పద్యంలో ఎఱ్ఱన వర్ణించాడు. 'చాలఁగ నిచ్చలు వెన్నయుఁ బాలుఁగుడుకలగొని తల్లి పట్టికి సెలవిన్ వ్రేలిడి యింతింతియుకాఁ గ్రోలించును వెరవుతోడరుచి గొలుపు క్రియన్'[219]

ఈ సందర్భానికి తగినవ్యాఖ్యానం డా॥ యశోదారెడ్డిగారిది. 'సాధారణముగ మాతృస్తన్యము కాక యితరముల నలవాటు చేయించు నప్పుడు శిశువున కాప్యాయనమగునటుల నాపాలను దొప్పలు లేక కుడుకలవంటి యాకారముగల చిన్నగిన్నెలలో గొని పోయుదురు. అట్లుపోయునపుడు పసిపిల్లలా పాలనుమియుటయు, నోరుతెరువక బిగబట్టుటయుఁ గలదు. కావునఁదల్లి పాపనోటి ప్రక్క సెలవియందు వ్రేలిడి కొంచెముకొంచెమూ పోసి యాపాలరుచికి నలవాటు పడునట్లు మిక్కిలినేర్పుతో చేయును. ఈ విధానమునే యశోద కృష్ణునకుపాలు వెన్నల నలవాటు చేసినదని కవి యెంతయో స్వాభావికముగా వర్ణించి సామాన్యవిషయములందు సయితము తనకు గల నిశితపరిశీలన మును గనబఱచినాడు.'[220]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యశోదకృష్ణునికి 'ముదముతోఁ గడ్పునకుఁ బెట్టిమూతిజిడ్డుమోమునను మేనఁ జమరి......యక్కుగలయ' నిమురుతుంది.[221]

'ఇందు తెలుగు జాతీయత నిండారియున్నది........కడ్పునకుఁ బెట్టుటయనఁగా వెన్నఁదినిపించుట ....వెన్నపెట్టినపుడు మూతిజిడ్డు తీసి ముఖమునకు, శరీరమునకు రాయుట పరిపాటి. వెన్నలుపెట్టిన తరువాతనే స్నానముచేయింతురు. పద్యమందు జానపదులయాచారములన్నియు నాచరించుచు కుమారుని లాలించు మాతృమూర్తిని దర్శింపఁజేసినాడు.' ఎఱ్ఱన అని డా॥ యశోదారెడ్డిసమర్థన.[222]

3.5.3. తల్లిచనుబాలు గొప్పదనం : పాలకోసం, వెన్నలకోసం బాలకృష్ణుడు గోపికల ఇండ్లలో దూరుతున్నాడు. గోపికలు వచ్చి బాలుని పైఫిర్యాదుచేశారు. యశోదమాతృహృదయం క్షోభించింది. లోకరీతికి తప్పిప్రవర్తిస్తున్నాడే కృష్ణుడు! తక్కన పాలకంటె గొప్పతల్లిపాలు అనే నానుడినే బొంకు చేస్తున్నాడే! అని బాధపడింది.'తల్లి చనుబాలు గ్రుక్కెడు తక్కనయవి పుట్టెడు నొక్కరూపన భూమిఁబరగునోడువు బొంకయ్యెఁ జన్నిత్తు'నని కృష్ణున్తో అంటూ కడుపార పాలిచ్చిందియశోద ఈనాడు వైద్యులు చెప్పేమాటలు ఆరువందలయాభైఏండ్లక్రిందనే కవి చెప్పాడు. సార్వకాలికసత్యం ఇది!

3.5.4. వైద్యం : రోగాలు, వైద్యం, మందులు మంత్రాలకు సంబంధించిన అంశాలు కొన్ని ఎఱ్ఱన రచనల్లో కనిపిస్తాయి.

1. ధాతువులు : కృష్ణుడు గోవర్ధనపర్వాతాన్ని ఎత్తినప్పుడు 'ఒత్తువడి కాంచనాదిధాతూచ్చయములు రసము'[224] జొబ్బిలినవని ఎఱ్ఱన వర్ణన. బంగారం, వెండి, రాగి, తగరం, సత్తు, సీసం, ఇనుము అనేవి సప్తధాతువులు[225] వీటనే గైరికాదిధాతువులంటారు. ఆయుర్వేదంలో వీటిని ఉపయోగిస్తుంటారు.

కృష్ణశిశువు పూతన 'పయోధరాగ్రముల్ కుత్తుక దాకఁబెట్టికొని క్రోలెఁ గ్రమంబునఁ జన్నుఁబాలతో నెత్తురు మున్నుగాఁగ గణనీయములై చనుసప్తధాతువుల్' అని వర్ణించాడు ఎఱ్ఱన.[226] 'రసాసృఙ్మాంసమేదో z స్థిమజ్జా శుక్రాణి ధాతవః' - అని శార్ఙధర సంహిత చెపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంది.(1-5-12)రసం, రక్తం, మాంసం,మేధస్సు, అస్థి, మజ్జ, శుక్రం అనేవి శరీరంలోని సప్తధాతువులు.[227]

2. రోగాలు—నివారణోపాయాలు : ఎఱ్ఱన కొన్నిరోగాల్ని, వాటి నివారణోపాయాల్నిగురించి తనకావ్యాల్లో వర్ణించాడు,ఇవి అతనికాలం నాటివే అనటానికి సందేహంలేదు. పాముకాటుకు 'కెంపు' మందు తూర్పుదిక్కును చీకటి అనే కాలాహి కాటువేసింది. మూర్ఛబోయిన తూర్పును వేకువఅనేవైద్యుడు'కెంపు'అనేమందుతో మూర్ఛతేర్చాడు[228]

పిచ్చికి మందులేమిటో ఎఱ్ఱనమాటల్లోనే పరిశీలిద్దాం. వేదుఱు గొన్న మానవుని వేమఱు గంటియు బెట్టుగాల్చియున్ మోఁడియునీటఁ ద్రొక్కియును' బాగుచేయాలని ప్రయత్నిస్తాడు వైద్యుడు.[229]

3. గోపాలులరోగాలు : విషవృక్షగంధం పీల్చినగోపాలులు అనేక రోగపీడుతులయ్యారు. గోపాలులు కొందరు జ్వరవేగంతో తూలి పారలారు. కొందరు సంలుసందులు సొచ్చి చదిసిపడ్డారు. రోమకూపాల్లో నెత్తురుకారగా, అవయువాలు చీములుకట్టగా, పళ్ళు కదిలిపోగా, ఎముకలు వికలమైపోగా, జిహ్వాధర ఘ్రాణ కర్ణములు పాక్కులై బాధించగా అంతులేని బాధ అనుభవించారు. గోపమందిరాలు'కుష్ఠ దుర్గంధ మయము' లయ్యాయి.[230]

4. ఔషధాలు : ఎఱ్ఱనకాలంలో ప్రాయంతెచ్చుకోడానికి, పుంస్త్వం పెంచుకోడానికి, వశీకరణకు మందులు ఉపయోగించేవారనడానికి నిదర్శనాలున్నాయి. 'భూమి హరితతృణ లతారుణ కోమలాంగి యగుచు' కొత్తఅందాన్నివర్షాకాలంలో తెచ్చుకొంది. ఇది 'ఘనరసోపయోగంబునఁ గ్రమ్మఱంగఁబడసె బ్రాయంబు' అన్నట్లుంది.[231] 'కుముదినీ రాగరసబద్ధ గుళికయనఁగఁ గామినీరంజ నౌషధకబళమనఁగ' చంద్రుడు పుట్టాడు,[232] వైకుంఠపురంలోనివిలాసినులు చొక్కుమందులలాంటివారు.[233]

3.5.5. గోవులరోగాలు—వైద్యం : గోవులకు, గోపాలులకు రోగాలు రావడానికి విషవృక్షగంధం కారణం. ఆగాలి సోకిన నదీజలం గూడ చెడిపోయింది.[234] విరోచనునికొడుకు కాలకలికపిత్థ (వెలగ) వృక్షమై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట్టాడు. అదే విషవృక్షం[235] పశువులు కొన్ని 'పడకుచు రోమకోటి నిలువంబడి మేనులు దూలఁ గన్నులందుడుగక బాష్పముల్ వడియు చుండఁదలల్ దిగవైచి నోరఁద్రేగుడుదొరుగంగ నెంతయును గ్రుస్సి ఖురంబులు ద్రస్సి పుర్వులఁగ్గడుపు(గగాఁ' కష్టపడ్డాయి.[236]

3.6. వేషభూషణాలంకరణలు : ఈ శీర్షికక్రింద ఎఱ్ఱనరచనల్లో ప్రతిబింబించే నాటి ప్రజలరూపాలు. వేషభూషణాలు, వస్త్రధారణ, అలంకరణ పరిశీలించే ప్రయత్నం జరుగుతుంది.

3.6.1. స్వరూపం: ఎఱ్ఱన తననాటి స్త్రీపురుషస్వరూపాల్ని మూర్తి కట్టించాడు. నిశ్చలరూపాలు కొన్ని, చలరూపాలు కొన్ని; నిశ్చల రూపాల్లో బాలకృష్ణుని, బాలయాదవుల, గోపుల రూపాలు దర్శన మిస్తాయి.

ఘోషంలో ఉండే గొల్లలరూపం ఇది. పెక్కువిధంబులఁదమకై యెడపడని కావటిమోపులకతనఁ గండి కాయలుకాచి వంగినవలుద మూపులను, ముదుకవెన్నులంటికొనుట మెదుకగొని మొదుకనయి పిడిచినంబొలవలుచు చుంచుతలలును, బసులకొమ్ములతాఁకుల నడ విక్రంపయేట్ల మన్నియ(ముచ్చులపొట్ల బెరసినగంట్లం గఱకెక్కినయవ యవంబులు, నెఱ్ఱసెరలతోడి కపిలకన్నుల వెడంగుఁజూపులును, బెడి దంబులగు గౌరుటెబంగులు' కలవారు వారు.[245]

బాలయాదవుల స్వరూపం : చిఱుతకూఁకట్లు దూఁగాడఁజేతి చల్దిచిక్కములు సెలగోలలు చెలువుమిగులఁ గఱచెప్పులు దొడినున్న గఱితడుపులు కట్టి' ఉన్నారు.[246]

యౌవనవికాసంలో కృష్ణుని-నల్లని, నున్నని వెండ్రుకలు కొప్పు నకు అందాయి. నూగారుమీసాల్తో మొగంలో తళుకు, కన్నుల్లో కొత్త జిగి, వక్రువనడుము, వెడదకఱకైనపేరురము, పొడవు, చాపు చక్క దనంకల్గిగిన మూపులు, అగ్గలికయినచేదోయి, పఱపయిన వెన్ను, విప్పైనకంఠం, బెడగైనపిఱుదు, ఒప్పిదమైననడకతో ఒప్పారుతున్నా డు.[247] ఆకారానికి తగినట్లు'నునుపగు పచ్చఁబట్టునఁ గనుంగొననొప్పుగ డిండుగట్టి నూతనమగు బర్హిదృఢదామము నెట్టెముసుట్టి క్రమకానన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరుపుష్పమాలిక తనర్చునురస్థలి నుద్ధరించి యింపానరంగ వేణునాద సరసోత్సుకుడై' కృష్ణుడు ఒప్పుమీరాడు.[248]

ఎఱ్ఱన వర్ణించిన చలరూపాల్లో జలవాహికలు, పెరుగుచిలికే బాలికలు ఇటుసటు తిరిగేకుటుంబినులు, పూలుకోసేఅప్సరస దర్శన మిస్తారు. జలవాహికలచలరూపం దర్శించండి - నదీజలాన్నితెస్తూ ఘోషంవైపు నడుస్తున్నారు వీరు. చనుకట్టులు గట్టి భుజమూలంబుల జిగిసొంపులం గలసిమెఱసి నెరయం జిలుమూరునిత్తడికడియంబులుం గంచుటుంగరమ్ములు నమరం గోమరారునాఁచుదీఁగలు గలయం బ్రాకినం బొలుచు కెందామరలందెగడుచేతులం- గడవవాతులు పది లంబులుగా సూఁదిచెదరినచికిచికివెండ్రుకలు పాదవుటం జిఱుమొ గులుమొలకలు బలసిన కొఱనెలలకుం బాటియగు నెన్నుదురులనున్న చెమరులు దురంగలింప గరువంపుడప్పియొప్పనిడుదయూర్పులుం దమలోబెరసి యాడుమాటలతమకంబున నినుమడియై నిగుడ,వడవడ వడంకుచున్న చన్నుగవలును, వ్రేగుపడుపిఱుందులం బొలయు చూడ్కులునై యొక్కొక్కతోయంబునంగూడి సరిత్తోయంబులందెచ్చు జలవాహికలు'[249] పేదవారే. అందుకే ఇత్తడికడియాలు, కంచు ఉంగరాలు.

పెరుగుచిలికే గోపబాలికలఆకారం. కాంచనకంకణ ఝణ ఝణత్కారంబులం, గంఠసూత్రవలనంబుల, బహులతాందోళనం బులం, బయోధరసంఘర్షణంబుల, శ్రోణి సన్నహనంబుల, మృదు గీతమాధుర్యంబుల మనోహరంబులగు దధిమథనవ్యాపారంబులం (జాలి) బారీణలగు బాలికలు వారు.[250]

ఊపిరిసలపనిపనుల్తో చిడిముడిపడే గోపకుటుంబినుల స్వరూ పం'ఘృతతక్రవిక్రయంబు,గృహసమ్మార్జనంబు,శిశుసమాశ్వాసనంబు, బాలకభృతక భుక్తప్రధానంబు మొదలైన పనులం జిడిముడిపాటు వెలయు మెలంగుగరిష్ఠకుటుంబినులు' ఘోషంలో ఉన్నారు.[251]

పూలుకోసేఅప్సరలేమ చలత్సౌందర్యం జగన్మోహనం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మునికాళ్ళు మోపి నిక్కనఁబడచ్ఛవిసేలయును బల్లవించిన
యొప్పుమెఱయ
వలులేది నతనాభిజెలసి యెక్కింతసాగిన మధ్య మెంతయు
ఘనత్వదీయ
మొగమెత్తి మీదికి నిగిడించుచూడ్కులఁ గన్నులవిప్పెల్లఁ
గానఁబడగఁ
గడలొత్తు కరమూలఘనకాంతి చూపఱడెందంబుతో
నిక్కడెక్కనంగ

నొయ్యడాకేల దవ్వులనున్న తీగఁ
దిగిచి నఖదీప్తులంతంత దీటుకొనఁగ
తలఁబెఱకేల నచ్చురలేమ యోర్తు
గోసెఁబువ్వులు'[252]—అని ఎఱ్ఱన వర్ణన.

3.6.2. అలంకరణ : ఈశీర్షికలో విష్ణు, కృష్ణ, పార్వతి, గోపభామల, బాలకృష్ణుని అలంకరణను పరిశీలిద్దాం.

1. విష్ణువు : మౌళిమీద ఉత్తంసదామకంతో, కౌస్తుభోజ్జ్వలపదకంతో, చారుహారాల్తో, కటిమీద కనకసూత్రంతో, పీతాంబరంతో, శంఖచక్రగద అభయచిహ్నాల్తో విష్ణువుయోగనిద్రలేచి నప్పుడున్నాడు.[253]

2. కృష్ణుడు : నీలాద్రిమీద మాణిక్యశిఖరంలా రత్ననూత్నకిరీటం, నడిఆకాశంలోని సూర్యుడ్లా కౌస్తుభం, వక్షంమీద సముద్రంమీది సంధ్యమేఘంలా పీతాంబరం, నీలాకాశంలో మెఱిసేహరివిల్లులా వనమాలతెల్లదమ్మివిరుల్లాంటి కన్నుదోయితో శ్రీకృష్ణుడు విలసిల్లాడు.[254]

3. పార్వతి : పరమేశ్వరుని దోర్మధ్యసరసి నోలాడుచున్న అంబ అలంకరణ ఇది : శివునికంఠకాళిమ పార్వతికంఠానికి నూత్నకస్తూరికాదీప్తి విస్తరింపజేసింది. చందురునిఅమృతబిందువులు పార్వతి అలకలలో చిన్నిపువ్వులయ్యాయి. శివునిమెడలోనిపాము నిశ్వాసం పార్వతి చెవిలో ఉంచుకున్న ఉత్పలాన్ని మెల్లగా కదిలించింది.[255]

4. గోపకాంతలు : గోపకాంతలు భూషణవితానకములు, క్రొమ్ముడులు ఉజ్వలశిఖామణులు, ఉత్తరీయాలు అలంకరించుకొన్నారు [256]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోపభామలు పుష్పాల్తో అలంకరించుకొన్నవిధం : బంధూకతిలకములు సౌగంధికకర్ణావతంసములు, ఉద్యద్గంధినవోత్పల కుచతట బంధురభూషలు' వారికమిరాయి.[257] గోపాంగనలు అవతంసకాలుగా వాసంతీకుసుమాలు, సీమంతసీమల్లో పాటలపుష్పాలు వేసవిలో అలంకరించుకున్నారు.[258] అవి చల్లదనాన్నిస్తాయి.

5. బాలకృష్ణుడు : సందర్భాన్నిబట్టి అలంకరణ మార్తుంది. గోవులకాయడానికి వచ్చినకృష్ణునిఅలంకరణ మడువులోకిదుమికేటప్పుడు మారింది. 'ఒడిసికుక్కొసగా చెక్కి, మడిసందిలో ఉన్నతలుగులు, త్రాళ్ళు ప్రక్కన పడవైచి ఎడమచేతిలోని ఢక్క, చంకనున్న వేణువు వేరే 'పిల్లవానిచేతికిచ్చి, పింఛపుదండతీసేసి, వెండ్రుకల్ని జడగాఅల్లి ముడివేసి, మొలకచ్చకట్టుపై మలగినపచ్చనునుగొంగుదిండుగాచుట్టి, చెప్పులుతీసేసి, కదంబతరువెక్కి పెడబొబ్బవేసి మడుగులోకి దుమికాడు బాలకృష్ణుడు.[259]

కృష్ణుణ్ణిచూసినవారు ఎత్తుకొని ముద్దులాడేవారు, 'మువ్వలు గంటలున్మొరయ ముందటికూకటి రావిరేకతో'కృష్ణుడు ఆడేవాడు[259][a] స్త్రీలుపిల్లలు నుదుటధరించే ఆభరణం రావిరేక. ఆనాటిఆభరణాల్లో అదొకటి.

3.6.3. వస్త్రాలు ; ఇంతకు ముందుపుటల్లో విష్ణువు, కృష్ణుడుకట్టుకున్న పచ్చపట్టువస్త్రం, గోపకాంతలఉత్తరీయాలు గమనించాం. ఇక్కడ మరికొన్ని వస్త్రాల విషయం, అంబరశయ్యమీద వెన్నెలవెల్లపచ్చడం పరచబడింది ఈ పచ్చడంపైనశయనించే రాత్రికన్య, చంద్రుడు ప్రేయసీ,ప్రియులు.[260] కృష్ణుడు ధరించినపచ్చపట్టు' నునుంగచ్చులు క్రొమ్మెఱుగై'చలించాయి.[261] మహికాంత కట్టుజీర సముద్రం.[262] గోపాలురు 'పరిధానాదులు నలంకృతులై మనోజ్ఞవేషంబులతో నిలిచారు.[263] రామకృష్ణులు 'ధౌతాంబర ప్రముఖ పరిష్కారంబులు' గ్రహించారు.[264] 'కుముదినీ నవతపః క్రమవల్కలంబులు'గా సూర్యకిరణాలు రూపింపబడ్డాయి.[265] 'నందగోపుడు కట్టిన చెంగావికాసెలేఁజిగురులజిగి' తెచ్చుకొంది.[266] విష్ణువు 'శిరోభూషణ పద్మరాగర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్నంబునఁ బరగురాగంబు కెంబట్టు' తలకుచుట్టుకోగా వింతఅందాన్ని చ్చింది.[267] దేవకీదేవి ఎనిమిదోసారి ప్రసవించిందని తెలుస్తూనే 'తలయుం జీరయు వీడ'గాకంసుడు పరుగెత్తివచ్చాడు.[268] వేసవి రాత్రులలో చెమట అంటుకొన్నందువల్ల 'కాంతల విస్ఫురన్నితంబంబులఁదలిర్చుసన్నవలిపంబులు' జారిపోలేదు[269] జలవాహికలు 'చనుకట్టులు' కట్టారు.[270] ఎఱ్ఱననాటికి కూడా 'చీర' స్త్రీపురుషవస్త్ర సామాన్యవాచిగా ఉంది.

3.6.4. ఆభరణాలు : గోపబాలికల కంఠసూత్రాలు. కాంచన కంకణాలు, విష్ణువు ధరించినహారాలు, కౌస్తుభరత్నం, కటిమీద కనక సూత్రం కృష్ణునిరత్నకిరీటం, గోపకాంతలభూషణాలు. శిఖామణులు, జలవాహికల ఇత్తడి కడియాలు, కంచుఉంగరాలు - ఇంతకుముందే తెలుసుకున్నాం. ఈ శీర్షికలో మరికొన్ని ఆభరణాలసంగతి విష్ణువు శిరోభూషణంలో పద్మరాగరత్నం ఉంది.[271] విష్ణువుచతుర్భుజాలు 'మణివలయ మండితంబు'లయ్యాయి.[272] కరశాఖలందు అంగుళీయ మాణిక్యమయూఖరేఖా నివహంబు' లున్నాయి[273] మెడలో రత్నగ్రైవేయకల ఉంది.[274] అవతంసమౌక్తికాలున్నాయి.[275] శరదృతువులోని ఆకాశం అనే రాజుకు తెల్లమబ్బులే కిరీటం[276] నరకుడు కూలిపోయినప్పుడు అతని 'భూరి భుజాంతరాభరణముల్' తెగిధూళిపాలయ్యాయి. రమణీయకుండలాలు ఏమైపోయినవని నరకునికాంతలు శోకించారు.[277] వేమారెడ్డికి 'కేయూర కంకణాంకిత పరాక్రమవితరణములు బాహుభూషణత'ను పొందాయి.[278] లాలిత హారాద్యలంకారములకంటెఁ బూరుషాకారంబు భూషణముగ' నున్నవాడు వైనతేయుడు[279] పెరుగు చిలికే గోపాలభామలకు హారపంక్తులు తూగాడుతున్నాయి. కమనీయ కంకణాలు కదిలి ధ్వనిస్తున్నాయి. పిరుదుల్తోపాటు మేఖలావళులు కదుల్తున్నాయి.[280] 'పాలఁతి మెడకు దుయ్యాను పూసత్రాడు లేదు'[281] అని ఒకగోపిక అంది. పూసలతాడు కూడా లేకుండాపోవడం దారిద్ర్య చిహ్నం. అప్సరసల కాంచీనినాదాలు తుమ్మెదలఝుంకారాల్లాగా ఉన్నాయి.[282] తుమ్మెదలశబ్దాలు వనదేవతఅందియలమ్రోతలాగా ఉన్నాయి.[283] అందియలు సెలంగ' హంసను పట్టడానికి పరుగెత్తింది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక అప్సరస.[284] అమరలేమల 'చరణతామరసాంచిత నూపురంబు లామ్రేడితనిస్వనంబులు' వారి భోగాల్ని తెలిపాయి.[285] 'వీనులమాని కంపుటాకులఁబొరిఁద్రిప్పుచున్' ఒక అప్సరస అద్దంచూసుకుంది.[285a] మాణిక్యపుటాకులు మాణక్యాల కమ్మలు.

3.6.5. మైపూతలు : కస్తూరి చనుగవకు, అంజనం నేత్రాలకు, తాంబూలం బింబాధరాలకు, తిలకం నుదుటికి అప్సరలకు వన్నె నిచ్చాయి.[286] కంసునిభార్యలు రోదించినపుడు వారి కరతాడనముల వల్ల 'చన్గవలపై లత్తుక చట్టలుచఱిచి' నట్లయింది. ఎండిపోయిన పెదవులపై 'తాంబూలరక్తిమ' సోకవహ్నికక్కినట్లుంది.[287] 'కుండలికన్యకా కుచకుంభ కుంకుమక్షాళన'తో కెరిపారేవి యమునానది నీళ్ళు.[288] 'కజ్జలస్ఫురితోపాలతములు ...... కామినీనేత్రభాసుర' కాంతులు.[289] మగపిల్లలకూడా తల్లులు కాటుకపెట్టడం పరిపాటి. కృష్ణశిశువు 'మోమెల్ల బాష్పాంజనస్మేరమై తిలకింప'గా ఏడ్చాడు. కండ్లునులుము కొన్నందువల్ల, ఏడ్చినందువల్ల కంటికాటుక మొగమంతాఅయింది.[290] వైన తేయునికి 'అంచితహరిచందనాంగరాగముకంటె రాజితంబగు ముఖరాగ'ం ఒప్పింది[291] వెన్నెల 'శరీరంబునకు చందనాసారంబు' అయింది.[292] భవనాశినీ జలం 'అసురాంగనాకుంకుమాంగరాగంబున నరుణోదయచ్ఛాయ'తో ఒప్పారింది.[293] విరహశోకంబుతో రుక్మిణి శిరోజాలంకరణ చేసుకోలేదు. అందువల్ల 'పాటన యెడలుటఁ బాపట రూపేది కడుమాసినది నీలకచభరంబు'[294] 'శబరకుటుంబినీ కబరికా వనమాల్యవలితంబులైన శైవాలము'లతో యమునానదిఒప్పారింది.[295] ఇది ఎఱ్ఱననాటి చెంచుఇల్లాండ్ల అలంకరణ కావచ్చు. కావచ్చుఏమి? నిజమే! భవనాశినీనది 'శబరికాశ్రవణ ప్రశస్త బర్హిచ్ఛదచిత్రితోర్ములు'తో విలసిల్లుతుంటుంది.[296] అని సాక్షాత్తు ఎఱ్ఱనే పలికాడు. కాబట్టి ముమ్మాటికీ నిజం.

3.6.6. అద్దంలోచూసుకోవడం : ఒక అప్సరస అద్దంచూస్తున్నది. చూడండి. ఎంత ముద్దొస్తుందో!

'వలపలడాపలన్ వరుసవాలు గనుంగొనఁజూపు లార్చుచున్
దిలకము దీర్చుచున్ గురులుదీటుచు వీనుల మానికంపుటా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కులంఁ బోరిఁ ద్రిప్పుచున్ దశనకోరకముల్వెలయంగ మోవిమె
ప్పులరఁగ మోము విచ్చుచును సద్దముఁజూచె నొకర్తు వేడుకన్.[297]

3.6.7. శోకచిహ్నాలు: అలంకరణ ఆధారంగా విరహాన్ని, శోకాన్ని కనుక్కోవచ్చు. కృష్ణునికోసం విరహవేదనలో ఉంది రుక్మిణి. 'ఇంకిన చనుదోయి ఏకావళీ సూత్ర భూషితంబైనది పాలుపుదక్క' అనిఎఱ్ఱన మాటలు.[289] అంటేఏకావళి ఒంటిపేటహారం. నరకుడు అసంఖ్యాకంగా దివ్యస్త్రీలను చెఱ బట్టాడు. వారు 'అందఱు ఏకవేణీధారిణులు నన వరతబాష్పలోచనలు' అయ్యారు.[299] ఏకవేణిధారణ శోకచిహ్నం.

3.6.8. ఏనుగులఅలంకరణ : చంద్రుడు 'తోయధి వెడఁగ్రుంకి తోఁచు పురంధర కుంభిసింధూరితకుంభ' మనేట్లున్నాడు.[300] 'వాసర వారణవదన సింధూరము' లన్నట్లు సూర్యకిరణాలున్నాయి.[301] పై ఉదాహరణలద్వారా ఏనుగుకుంభానికి కుంకుమపూస్తారు అని తెలుసుకోవచ్చు. గిరులమీద నున్నజలధరాలు మదగజానికి 'మొగవడములు' లాగా ఉన్నాయి అని ఎఱ్ఱన.[302] ఏనుగుమీద కప్పేనల్లనికంబళి మొగవడం. ఈ విధంగా ఎఱ్ఱనరచనల్లో వేషభూషణాలంకరణల ప్రస్తావన ఉంది.

3.7. వినోదవిలాసాలు, ఆటలు — ఉపచారాలు: ఎఱ్ఱనరచనలు ఆధారంగా నాటిప్రజలవినోదాలు, విలాసాలు, ఆటలు, ఉపచారాల్ని ఈ శీర్షికలో తెలుసుకొనే ప్రయత్నంజరుగుతుంది.

3.7.1 వినోదాలు : విహారం, పుష్పాపచయం, హంసనుపట్టుకో బోవడం, చిలుకకునేర్పడం, బాల్యక్రీడలు, వినోదాలక్రింద చేర్చడం జరిగింది. నాటిరాజకన్యలకు మొదటినాలుగూ వినోదాలు. బాల్యక్రీడలు నాటిపల్లెపిల్లల వినోదం.

1. విహారం : హిరణ్యకశిపుడు, లీలావతి అనుదినం అచ్చరలు వెంటరాగా దివిజవిహారభూముల్లో విహరించాడు. 'అమృతశీకరసేక హరిత్రవనావళీ సుందరమందిరకందరములు, రత్నపుష్పామోద రమ్య కాంచనలతాకోమల మేరునికుంజములు, కనకాంజబుకీద పునరుక్త వాలుకా లలితమందాకినీపులినములు, హంసకుటుంబనిత్యావాస హేమాబ్జచారుమానససరిత్తీరములు' మొదలైన దివిజవిహారభూముల్లో అన్నింటతానై హిరణ్యకశిపుడు భార్యతో, అచ్చరలు తోడురాగా విహ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రించాడు.[303] నాటిరాజులు పరరాజధానుల్ని ఆక్రమించినప్పుడు అక్కడ నున్నసుందరప్రదేశాల్లో విహరించేసంగతి దీనివల్లతెలుసుకో వచ్చు.

2. పుష్పాపచయం: నాటిరాజకన్నెలకు చెలికత్తెల్తో ఉద్యానవన విహారంచేయడం పరిపాటి. ఉద్యానాల్లో పుష్పాపచయంచేయడం కూడా అలవాటే...... అప్సరసలు చేసిన పుష్పాపచయఁ, చంద్రోదయ వర్ణనలో కుసుమాపచయం, పుష్పాపచయం నెపంతో వచ్చిన మధు సమయాధిదేవతల్లాంటి అప్సరసల్ని ఎఱ్ఱన వర్ణించాడు. అప్సరసల హస్తపద్మాలకాంతి చివుళ్ళు. నవ్వులుపూలు, పయోధరాలు పూలగుత్తులు, అధరాలుఫలాలు, నిశ్వాసం గంధపవనం, సల్లాపాలు చిలుకల అందెలనాదాలు తుమ్మెదఝంకారాలు. మధుసమయాధి దేవతలు శుభాకారాలు దాల్చారా అన్నట్లున్నారు పూలుకోయవచ్చిన అప్సరసలు.[304] అందనిపూలకోసం అఱ్ఱులుచాస్తున్న ఈఅప్సరసను తిలకించండి. 'మునికాళ్ళ మోపి నిక్కనఁబడచ్చవినేలయును పల్లవించిన యొప్పమెఱయవలులేది నతనాభిజెలసి యొక్కంత సాగినమధ్యమెంతయు ఘనలఁ దీయ మొగమెత్తిమీఁదికి నిగిడించు చూడ్కులం గన్నులవిప్పెల్లఁగానఁబడఁగఁ గడలొత్తు కరమూలఘనకాంతి చూపఱ డెందంబుతో నిక్కడెక్కనంగ.

నొయ్యడకేల దవ్వుల నున్నతీఁగఁ
దిగిచి నఖదీప్తులంతంత దీటుకొనఁగ
తీలఁబెఱకేల నచ్చరలేమ యోర్తు
గోసెఁ బువ్వులు ప్రమదవికాసమెసఁగ'[305] ఎంత స్వభా

వోక్తిరమ్యమో ఈ పదచిత్రం!

పూలుకోయడం ఆడవారి సొత్తుకాదని నిరూపించడానికా అన్నట్లు చంద్రుడు కూడా కుసుమాపచయం ప్రారంభించాడు. ఆకాశంచెట్టు. దిక్కులేకొమ్మలు. మెరిసే ఆకర్షణీయమైనతారలే పుష్పాలు, ఆపూలు కోయడానికా అన్నట్లు అతిపొడవైన కిరణాలే చేతులుకాగా చంద్రుడు ఆకాశం ప్రాకుతున్నాడు.[306] ప్రబంధపరమేశ్వరుని కల్పనాతిశయం ఔరా అనిపించదూ!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. హంసనుపట్టడం : నడకల్లో తమను అనుకరిస్తుందనేమో రాజ కన్యలకు హంసల్నిపట్టుకోవడం అంటే సరదా! హంసను పట్టబోయే అప్సరస పిఱిదిపెంపువ్రేగుపఱుప నందందపయ్యెద దొలంగ జన్నులదర నందియలుసెలంగ నలసయానమెలర్ప రాయంచఁబట్టఁ దిరిగె నబల యొర్తు.[307] అప్సరస ఆటవెలది. ఎఱ్ఱన వర్ణించిందీ 'ఆటవెలది'లోనే. ఛందస్సులో చమత్కారం అనవచ్చు!

4. చిలుకకునేర్పడం : నాటి రాజకన్యలు, విలాసినులు చిలుకల్ని పెంచడం వాటికి తమకిష్టం వచ్చినమాటల్ని నేర్పి పలికించి 'చిలుక పలుకులకు' మురియడం సర్వసాధారణం. జంకెనలు, బుజ్జగింపులు, కోపాలు చూపిస్తూ ఒకఅప్సరస అంకలు (ఆక్షేపణలు, గురుతులు), చదుళ్ళు (చమత్కారోక్తులు) చేతులమీద ఎక్కించుకొని అంకణాల్లో నవ్వుమాటల్తో చిలుకలకు చదువునేర్పింది.[308]

5. బాల్యక్రీడలు: ఇవి, అవి అనికాకుండా సమయానికి తోచినట్లు పిల్లలు ఎగురుకోవడం, అవీ ఇవీచేయడం బాల్యక్రీడల్లోని అంతర్భాగాలు. ఇవి 'పిల్లాటలు' అనిచెప్పుకోవచ్చు. బాలయాదవులు 'వృకములఁబోలి యార్చుచును, వేడుకఁబాడుచుఁ గూతవైచుచుం, బ్రకటమహీరుహాగ్రములు ప్రాకుచుజున్నులురేఁచి తేనెగోపకులకుఁ బోయుచున్ మధుర భక్తము సేకళులారగించుచున్ సకల మనోజ్ఞఖేలనరసంబు'లో తేలారు- అని ఎఱ్ఱనవర్ణనఇది స్వభావరమ్యం సమకాలీన పల్లెపిల్లల ఆటల్ని తలపింప జేస్తుంది.[309]

3.7.2. విలాసాలు : మధుసేవ, తాంబూలసేవనం, రతోత్సవం ఎఱ్ఱన వర్ణించిన విలాసాలు.

1. మధుసేవ : హిరణ్యకశిపుడు, అతనిభార్య, కాంతాజనం, సిద్ధులు, బలరాముడు మధుసేవచేసినవారు. హిరణ్యకశిపుని మధుసేవనం విపులంగా వర్ణితంఅయింది. పున్నమవెన్నెల కళ్ళకు అమృతసేచనంలా, శరీరానికి చందనాసారంలా, అంతరంగానికి ఆనందతరంగంలా ఉంది.[310] ఆసమయంలో తనదేవి, తాను కాంతాజనపరివృతుడై హిరణ్యకశిపుడు విమలసౌధతలంపై, విహరిస్తూ' మధురమధురసం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బులు తెప్పించి, సహజ సౌరభమొప్పారంగ దివ్యరుచి సమున్నత ములునై యుప్పొంగు వానిఁగనకపుఁ జిప్పల' నిండించాడు.[311] అం దర్నీ మధువుపుచ్చుకొమ్మని తానూ, తనదేవీ 'ఒక్కకోరం దనుపార దివ్యమదిరా మధురామృతపానకేళి యందంద యొనర్పఁగాఁ దొడ గెను'.[312] ఈ లోగానే కాంతామణుల విభ్రమక్రియాకందళితాలైన సవికారవిహారాలు మొదలయ్యాయి.[313] 'ఆరమణుల మదిరారస చష కముల'లో ప్రతిబింబించే పూర్ణచంద్రుడు వాసనకోసం వేసిన కర్పూ రపుపలుకుల్లా కనిపించాడు.[314] ఒక స్త్రీచేతి హరినీల శిలామయపాత్ర నిండుగా ఉండే వారుణిలో సుధాంశుమండలం వణుకుతున్నది- రాహువు చేతికి చిక్కిన దానిలా. మత్తెక్కినఆమెచేయి వణుకుతున్న దనిధ్వని.[315] ఇంకోసుందరి చేతిపానపాత్రలో నిండుచందురుడు కదులు తున్నాడు. ఆమెముఖపద్మవికాసవైభవంయొక్కసొంపులు దొంగిలించి పట్టుబడి భీతితో వణుకుతున్నట్లుంది[316] మరోసుందరి మధుపాత్రలో చంద్రుడు వెన్నముద్దలా కనపడుతున్నాడు. ఆమె తనముఖకాంతి, చంద్రునికాంతి ప్రవాహం కలియగా చిలికి తేర్చి వెన్నముద్దచేసిదాన్ని కళ్లుతోకలిపి తాగాలనుకొని చేతపట్టుకున్నట్టుంది.[317] మరొకస్త్రీ పాన పాత్రలో ప్రతిబింబించేచంద్రుడు ఆ'రమణీలలామ వదనేందునిఁ జెంది పవిత్రమైన' ఆవారుణిలో తీర్థమాడితే తప్ప తనకళంకం పాయ దన్నట్లు కనిపిస్తున్నాడు.[318] వరుణతనూజకు యమున అని రెండ ర్థాలు. వారుణిలో ఇద్దరుచంద్రులు కనిపిస్తున్నారు. ఒకడు సుందరీ ముఖచంద్రుడు. మరొకడు ఆకాశంలో ఉండే చంద్రుడు. ఇద్దరు స్నేహంకట్టాలని శపథంచేయటానికి వరుణతనూజలో మునిగినట్లు న్నారు.[319] రాగంబీజం. అందులోనుండి మొలిచినదర్పం హాసంపెద్ద కొమ్మలు. వారి మొగాల్లోని ఎరుపులు చిగుళ్ళు. కళ్ళనుంచి వెల్వడే కాంతులు పుష్పాలు. ఇలా ఉన్నారు తాగిననితంబినీజనం.[320] లీలా వతీహిరణ్యకశిపులు మదిరాపాన మత్తులైన మత్తకాశినుల ఉద్వృత్త విహారం చూసి ఆనందించారు.[321] మేరు పర్వతం 'నిపీతమధూత్కట సిద్ధ గీతికా చారువు'[322] బలరాముడు 'గోపికలందియాఁ బసిడికోర సుదార సుగంధిశీధు విచ్ఛాపరిపూర్తిగాఁగొని' నపుడు మదం వ్యాపించి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బళ్ళంతా తిరిగేట్లు చేసి, మత్తు ఆవహించి మనసు పరతంత్రమయింది.[323] సురాసురులనుంచి పరాజయం రాకుండా బ్రహ్మవరం ఇవ్వడం అనే నడమంత్రపుసిరి 'సురారసమువోలె నొడలుసొచ్చి' నరకుణ్ణి తబ్బిబ్బుచేసింది.[324] బాలుడు తాగడానికోసం కనకకుంభాల్లో అమృతంనించి, పైన నీలపుకుప్పెలు నిలిపినట్లుంది గర్భవతిఅయిన లీలావతి చనుమొనలకప్పు.[325] ఈ సందర్భాన్నిబట్టి మద్యంత్రాగడానికి రాజులు బంగారు గిన్నెలు (ప్రత్యేకంగా వాటికోసం చేసినవి) వాడేవారని, స్త్రీపురుషభేధంలేదని, వెన్నెలరాత్రులు అనువైనసమయాలని, సువాసనకోసం కర్పూరపుపలుకులు వేస్తారని, సిద్ధులు మధుప్రియులని, ఎక్కువైతే మధువు నడమంత్రపుసిరిలా బాగామత్తెక్కిస్తుందని, మధుపాత్రలపై నీలంకుప్పెలు మూతవేసేవారని తెలుస్తుంది.

2. తాంబూలసేవనం: కపిత్థవృక్షాన్ని నిర్మూలంచేసిన కృష్ణుడు యమునలో జలకాలాడాడు. నందుడాయత్తంచేయించిన 'చతుర్విధాన్నంబులు గొని గోపకుటుంబినులు దారకదారికా' సహితంబు వచ్చారు.[326] సముచితప్రదేశంలో 'అగ్రజుండగ్ర పాత్రంబునందు నిలువఁదానుఁ బెద్దలుఁ జెలికాండ్రుఁ దగఁగనారగించి తాంబూలములు' వేసుకొన్నారు. కృష్ణుడు తక్కినవారు.[327] కంసుడు మరణించినపుడు శోకిస్తున్న అతని భార్యల 'ఎండెడువాతెఱ నెసఁగు తాంబూలరక్తిమ శోకవహ్నిగ్రక్కెడు' విధంగాఉంది.[328] విందులచివర తాంబూలం వేసుకోవడం రాజస్త్రీలు విలాసంకోసం పెదవులకు ఎరుపురంగుకోసం తాంబూలం వేసుకోవడం ఎఱ్ఱననాడు అలవాటని చెప్పుకోవచ్చు.

3. రతోత్సవం : రాజులవిలాసాల్లో రతోత్సవం ఒకటిగా చెప్పుకోవచ్చు. విహారసౌధాల్లో, సాగరతీరవనాల్లో, రైవతకగుహల్లో, సరస్సమీపలతామండపాల్లో రుక్మిణితో కేళీరతుడయ్యాడు ముకుందుడు.[329] ఒకరిపై మరొకరిచూపులు, అన్యోన్యసల్లాపాలు, రోమాంచాలు, ఆశ్లేషంవల్ల సొక్కిపోవడాలు, గ్రామ్యపూరములైన పరస్పరచేష్టలు మనసుల్లోని మమతలు మరిగికరగగా సతీపతులు సౌఖ్యలహరిలో చిక్కారని ఎఱ్ఱన వర్ణన.[330] లక్ష్మితోత్తరచ్ఛదంబగు తల్పంబున తాను, హృదయదయితయు రాగాకులసుప్తి పొందాడు.[331] వెన్నెలవెల్లపచ్చడము ఇచ్చిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యంబరశయ్యామీద.... 'రాత్రియన్ కన్నియ కూర్మిచిక్కఁ దనకౌగిటఁ జేర్చి సుఖించాడు'[332]

3.7.3. ఆటలు: ఎఱ్ఱన కథానుగుణంగా వర్ణించిన ఆటలు ఉయ్యాల లూగడఁ, బంతిఆట, జలక్రీడ, నెత్తం అనేవి. ఆటల్లో ఓడినవారికి వేసేశిక్షలు కూడా వర్ణితాలే. నాడు అంతఃపురస్త్రీలకు, విలాసినులకు ఆటయిల్లులుండేవి జగముల గన్నతల్లి లక్ష్మీదేవి 'బల్లిదుఁడగు శౌరి పేరురములీలమెయిం దనయాటయిల్లుగా' చేసుకొంది.[332a]

1. ఉయ్యాలఊగడం: ఎఱ్ఱననాటి రాచకన్నెలఆటల్లో ఇదొకటి. అప్సరస తీగెఉయ్యాల ఊగుతున్నది. కెమ్మోవితావికి క్రమ్ముకొనే తుమ్మెదలు తూలేకురుల్లో తొడిబడుతున్నాయి. చలించేకర్ణోత్పలాల కాంతి, కడగంటి కాంతులు కలుసుకొంటున్నాయి. సీమంతంలో ఉండే సేసముత్యాలు, క్రుమ్మడి కమ్మవిరులు రాలుతున్నాయి. ఆందోళన శ్రాంతితో పాలిండ్లపై క్రమ్మినచెమట బొట్లు హారసమితికి తోడయ్యాయి. 'వకులలావున నలికౌను బలిసి నిలువ చూచువారికి చూడ్కికి నొప్పు చూఱలిదుచు లీలఁ బాడుచుఁదీఁగయుయ్యాలనెక్కి పోయియూఁపఁగ నొప్పారెఁ బొలతి యొర్తు'[333] వేకువసమయంలోని మందసమీరణం 'రాయంచకవల నిద్రలు దెల్పి కొలఁకులఁ దరఁగయుయ్యాలయాటకు తగులుపఱిచింది.[334]

2. బంతిఆట: ఎఱ్ఱననాటి అంతఃపురస్త్రీల, విలాసినుల ఆట కందుక ఖేలనం, బంతిఆడే ఒకముద్దియఅందం చూడండి. ఆమె కుచద్వయం కదుల్తున్నది. నడుము వణుకుతున్నది. బాహుమూలకాంతులు చెరురుతున్నాయి. లేజెమటతో మొగం కొత్తఅందం తెచ్చుకుంటున్నది. కంకణస్వనం ఒప్పిదంగాఉంది. మదనునిగర్వం అతిశయిస్తున్నది.[335] 'సఖ్యంబునకు నిశాసతియొసంగిన' 'బ్రాచిప్రాపించు గురివిందబంతి' లా ఉన్నాడు చంద్రుడు.[336] సఖ్యంగా ఆడే బంతిఆట (a friendly match)కావచ్చునేమో ఇది.

3. జలక్రీడ: ఎఱ్ఱన అప్సరసలాడిన జలక్రీడల్ని, గోపబాలులు ఆడిన జలక్రీడల్ని, చక్కగా వర్ణించాడు, అప్సరసలు సురనదిలో జలక్రీడలాడారు. కస్తూరి క్షాళితమయినందువల్ల వారికుచపార్శ్వాలలో'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'నఖపదశ్రీలు' మెఱిశాయి. కాటుకకరిగిపోయి వారినేత్రాల్లో కెంపువన్నెలు కనిపించాయి. తాంబూలఅరుణిమ పోయి బింబాధరాలపై దంతక్షతాలు అగుపించాయి. తిలకంజారిననొసటిని తడితో అంటుకొన్నశిరోజాలు పొదివాయి. సన్నని వస్త్రాలు తొడల్ని, పిరుదుల్ని అంటుకున్నాయి. 'ఆరులుజిగియెక్కయసదుఁగౌనునందు నేడ్తెర కాంతినిండారింది.[337] జలక్రీడలాడుతున్న అప్సరసల నిసర్గసౌదర్యం అది.

బాలకృష్ణుడు యమునమడుగులోకి దుముకబోతున్నాడు. అందుకోసం 'ఒడిచెక్క, మడిసందినఉండే తలుగులు, త్రాళ్ళూ పారవేసి, ఎడమచేత పట్టిసథక్క, చంకనున్నవేణువు వేరేపిల్లవాని చేతికిచ్చి, పింఛపుదండ తీసివేసి, వెంట్రుకల్ని జడగాఅల్లి ముడివేసి, మొలకచ్చకట్టుపై మలగిన పచ్చనునుకొంగును దిండుగా ఉంచి చుట్టి, చెప్పులు విడిచి, కదంబతరువు ప్రాకి పైకెక్క, పెడబొబ్బవేసి, ఆర్చి, అఁకగొనక మడువులోకి ఒక్క ఉదుటున దుమికాడు.[338] సాధారణంగా బావిలోకిదుమికే పిల్లలుకూడా ఇలానేచేస్తుంటారు. శ్రీకృష్ణుడు విషవృక్షఖండనతర్వాత గోపాలులతో కలిసి చల్లుపోరాడ్డం ఎట్టిన ఎంతోమనోహరంగా వర్ణించాడు. యమునానదిలో

ఒండొండ యిద్దరినుండి యద్దరిదాక నేపారుపురుడున యీదియీది
మునిగి లోలోననచని దవ్వుదవ్వుల ననువుననెగసి పెల్లార్చియార్చి
కడగానరాని పెన్మడువులఁ బఱతెంచియుఱికివే కడుఁవేలిమెఱసి మెఱసి
యొండొరుఁబేర్కొని యోలయోలని రేఁచియదటునఁ జల్లుపోరాడి యాడి

వాద్యభంగి జలము వాయించివాయించి
పాడి పాడి కెరలి యాడియాడి
తనిసి మూడుజాలతఱి ప్రొద్దొకించుక
చల్లవడిన నల్లనల్ల వెడలి' వచ్చారు వారు.[339]

ఎండాకాలంలో గోపాలులకు 'గోపతి ప్రియసుతావారికేళిలీల' తాపభయం మాన్పిందట. గోపతి ప్రియసుతయమునానది.[340]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4 నెత్తం-పాచికలాట : రాజులనుండి ప్రజలదాకా ఎఱ్ఱనకాడు పాచికలాట ప్రియంగా ఆడేవారు. రుక్మిసహచరులు అతనిని నీవు చిత్రపుజూదరివి'. బలరామునితో ఆడి ఓడిద్దాం అన్నారు. సభామంట పంలో పసిడిపలక, పాచికలు అమర్చిద్యూతంఆడారు. మొదట ఓడినా పట్టుదలగా ఆడినబలరాముడు కోటిసువర్ణాలు పణంపెట్టి ఆడి గెలిచాడు. రుక్మి 'అక్షధూర్తుడు' కాబట్టి తానే గెలిచానన్నాడు. సభికు లెవరూ పలుకలేదు. అకాశవాణి బలరాముడే గెలిచినట్లు చెప్పింది. బలరాముడు ముష్టిఘాతంతో రుక్మిని చిదిపి, నెత్తపలక ఎత్తికాళింగుని తలపగులగొట్టి, రుక్మిని తలనరికి చంపాడు.[341] ఇది కథలో భాగం అయినా జూదంవద్ద తగవురావడం, తలలుకోసుకోవడం ఎఱ్ఱన నాటిదే కాదు నేటిదికూడా.

పిల్లల్ని ఆడుకోవడానికి పిల్చుకవచ్చి ఆయాఆటల్లో ఒకసారైనా ఓడించి 'వీఁపడిచి యొక్కనినొక్కని నెక్కుఁ, బల్విరం గూడఁగఁ గూకటుల్ముడిచి కోయని యార్చుచు గాసిచేయు నెంతలావరియుఁ గీడ్పడి చిక్కఁగఁ గృష్ణుడుద్ధతిన్'.[342] ఆటల్లో ఓడినవారి వీపుపై ఎక్కవడం, జుట్లుముడివేసి కేకలువేయడం పల్లెపిల్లల్లో సాధారణ మైన సంగతి. ఈ అంశాన్ని ఎఱ్ఱన చక్కగా నిరూపించాడు.

3.7.4. శిశిరోపచారాలు : రుక్మిణి విరహవేదనతో కృశించింది. ఆమెకు తలిరుసెజ్జలు, చందనసలిలవృష్టి, యజ్ఞదళ కృతవీజనం బాది సఖులు గావించు శిశిరోపచార విధులు ఫలించలేదు. హరిని పొందిడే ఈబాధ తప్పుతుందని ఆమె సఖులతో చెప్పింది. తర్వాతి అధ్యాయంలో ఎఱ్ఱన నాటి సాంస్కృతిక పరిస్థితుల్ని పరిశీలిద్దాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూచికలు

1.	ఆంధ్రప్రదేశ్ దర్శిని.	పు. 685
2.	మనుధర్మశాస్త్రం.	1-88 నుంచి 91 శ్లోకాలు.
3.	భారతము. అరణ్య.	4-288
4.	హరి వంశము. పూర్వ.	4-134
5.	నృసింహపురాణం.	1-98
6.	"	1-97
7.	"	1-99
8.	"	1-100
9.	"	1-96
10.	"	1-15
11.	"	1-15
12.	హరివంశము పూర్వ.	6-61
13.	నృసింహపురాణము.	1-15
14.	హరివంశము. పూర్వ.	1-200
15.	నృసింహపురాణము.	1-26
16.	"	పీఠిక-17
17.	హరివంశము. పూర్వ.	1-38
18.	నృసింహపురాణము	1-19
19.	"	1-15
20.	"	1-21
21.	"	1-26
22.	భారతం. అరణ్య.	7-469
23.	నృసింహపురాణము.	1-18
24.	"	1-19
25.	హరివంశము. పూర్వ	1-18
26.	నృసింహపురాణము	1-11
27.	హరివంశము. ఉత్తర.	5-103
28.	హరివంశము. పూర్వ.	1-75
29.	"	6-104
30.	"	6-150

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

31.	హరివంశము. పూర్వ.	3-48, 49
32.	హరివంశము ఉత్తర.	4-58
33.	నృసింహపురాణము.	1-96
34.	"	1-100
35.	ఆంధ్రప్రదేశ్ దర్శిని.	పుట. 687
36.	ప్రాచీనాంధ్ర శాసనాలు (క్రీ.శ. 1100 వరకు)	పుటలు 456 నుండి 464.
37.	History of the Reddi Kingdoms - PPS.	70-75
38.	"	P. 51
39.	"	P. 54
40.	"	P. 56-58
41.	హరివంశము. పూర్వ.	3-1
42.	"	1-22
43.	"	9-1
44.	"	1-3
45.	"	1-14
46.	"	7-242
47.	హరివంశము. ఉత్తర.	2-1
48.	,, ,,	4-1
49.	హరివంశము. పూర్వ.	1-2
50.	,,	8-207
51.	,,	1-11
52.	,,	1-13
53.	,,	8-207
54.	హరివంశము. ఉత్తర.	5-250
55.	హరివంశము. పూర్వ.	1-197
56.	,,	1-11
57.	,,	1-14
58.	,,	1-16
59.	,,	1-23

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

60. హరివంశము. పూర్వ. 5-260
61. ,, 9-226
62. ,, 4-248
63. ,, 4-248
64. ,, 4-250
65. ,, 1-18
66. ,, 1-17
67. ,, 9-208
68. ,, 3-250
69. హరివంశము. ఉత్తర. 3-1
70. ,, 6-1
71. శ్రీశైలం - వీరశైవ మంటపంలోని శాసనం, ప్రోలయవేముడు వేయించింది.
72. హరివంశము. పూర్వ. 1-11
73. ,, ఉత్తర. 4-1
(వావిళ్ళ ప్రతిలో ఈ పద్యం పాఠాంతరం)
74. ,, పూర్వ. 8-206
75. ,, ,, 1-11
76. ,, ఉత్తర 2-188
77. ,, ,, 4-279
78. ,, పూర్వ. 3-250
79. ,, ఉత్తర. 5-1
80. ,, పూర్వ. 6-1
81. ,, ఉత్తర. 6-266
82. ,, పూర్వ. 3-248
83 ,, ఉత్తర. 8-1
84. ,, పూర్వ. 2-236
85. ,, ,, 1-22 నుండి 29
86. ,, ,, 2-237

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

87.	హరివంశము. పూర్వ.	1-20
88.	,, ,,	1-23
89.	ఆంధ్రభారతం. అరణ్య.	5-385, 6
90.	హరివంశము. ఉత్తర.	5-1
91.	History of the Reddi Kingdoms	P. 48
92.	,,	PPS. 67-68
93.	హరివంశము. ఉత్తర.	3-10
94.	,, పూర్వ.	1-23
95.	Epigraphia Indica. Vol. VIII. (రెడ్డి సంచిక-పు-28 నుండి గ్రహింపబడినది)	Page-3
96.	రెడ్డి సంచిక.	పుట. 28-29
97.	,,	పుట. 420
98.	హరివంశము. ఉత్తర.	4-264
99.	,,	2-166
100.	,,	2-167
101.	,,	2-167
102.	,,	4-63
103.	,,	4-225
104.	,,	4-225
105.	నృసింహపురాణము.	1-43
106.	,,	1-44
107.	,,	1-45
108.	,,	1-46
109.	,,	1-47
110.	,,	1-48
111.	,,	1-49
112.	,,	1-50
113.	,,	1-51
114.	,,	1-52
115.	,,	1-53

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

116.	నృసింహపురాణము.	1-55
117.	,,	1-56
118.	,,	1-58
119.	,,	1-59
120.	,,	1-62
121.	,,	2-109
122.	హరివంశము. ఉత్తర.	6-252
123.	,,	5-130
124.	నృసింహపురాణము.	1-37
125.	హరివంశము. ఉత్తర.	6-253
126.	నృసింహపురాణము.	5-36
127.	హరివంశము. పూర్వ.	3-127
128.	,, ఉత్తర.	4-64
129.	నృసింహపురాణము.	3-111
130.	,,	3-113
131.	,,	3-117
132.	,,	1-37
133.	,,	3-92
134.	,,	3-68
135.	,,	3-69
136.	,,	2-20
137.	,,	3-62
138.	హరివంశము. పూర్వ.	7-29
139.	,,	7-43
140.	,,	5-246, 247
141.	,,	6-8 నుండి 11
142.	,,	5-169
143.	,,	5-143
144.	,,	5-143
145.	,,	5-143

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

146.	హరివంశము. పూర్వ.	5-143
147.	,,	5-143
148.	,,	5-143
149.	,,	5-143
150.	,,	5-143
151.	,,	5-143
152.	,,	5-143
153.	,,	7-113
154.	,,	5-219
155.	,,	5-221
156.	,,	5-224
157.	,,	6-141
158.	,,	5-205, 206
159.	,,	5-199
160.	,,	5-244
161.	,,	5-208
162.	,,	5-21, 2, 3
163.	,,	5-199
164.	,,	5-202
165.	తెలుగులో హరివంశములు.	పుట 257
166.	హరివంశము. పూర్వ.	8-166
167.	,,	7-121
168.	,,	6-174
169.	,,	5-228
170.	,,	6-67
171.	,,	8-167
172.	,,	6-30
173.	,,	6-28
174.	,,	8-146
175.	,,	7-170

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

176.	హరివంశము. పూర్వ.	7-171
177.	,,	7-178
178.	,,	6-126
179.	,,	6-131
180.	,,	6-136
181.	,,	6-165
182.	,,	6-168
183.	,,	8-160
184.	,,	5-212
185.	,,	5-220
186.	,,	5-223
187.	,,	6-4
188.	,,	6-22
189.	,,	6-23, 2A
190.	,,	6-26
191.	,,	5-143
192.	,,	3-214
193.	అముక్తమాల్యద	6-78 (వావిళ్ళ. 1914)
194.	హరివంశము. పూర్వ.	6-151
195.	,,	6-162, 3
196.	సంకేతపదకోశము.	పుట. 36
197.	హరివంశము. పూర్వ.	6-187
198.	,,	5-224
199.	,,	5-226
200.	,,	6-139
201.	,,	8-146
202.	,,	5-221
203.	,,	5-227
204.	,,	7-145, 146
205.	,,	7-152

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

206.	హరివంశము పూర్వ	5-113
207.	హరివంశము. ఉత్తర.	3-177
208.	,,	3-178
209.	నృసింహపురాణము.	3-131
210.	,,	3-132
211.	,,	3-133
212.	,,	3-134
213.	,,	3-135
214.	,,	3-136
215.	,,	3-82
216.	హరివంశము. పూర్వ.	5-120
217.	,,	8-58
218.	,,	5-193
219.	,,	5-196
220.	తెలుగులో హరివంశములు.	పుట. 215
221.	హరివంశము. పూర్వ.	5-197
222.	తెలుగులో హరివంశములు.	పుట. 214-5
223.	హరివంశము. పూర్వ.	5-238
224.	,,	7-177
225.	సంకేతపదకోశము.	పుట. 106
226.	హరివంశము. పూర్వ.	5-151
227.	సంకేతపదకోశము	పుట. 106
228.	హరివంశము. పూర్వ.	8-164
229.	నృసింహపురాణము	5-12
230.	హరివంశము. పూర్వ.	6-48
231.	,,	6-111
232.	నృసింహపురాణము.	3-84
233.	,,	1-47
234.	హరి వంశము. పూర్వ.	6-68

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

235.	హరివంశము	పూర్వ	6-67
236.	,,		6-44
237.	,,		6-45
238.	,,		6-46
239.	,,		6-47
240.	,,		6-54
241.	,,		6-57
242.	,,		6-68
243.	,,		5-143
243a.	,,		6-4
244.	,,		5-143
245.	,,		5-255
246.	,,		6-180
247.	,,		6-182
248.	,,		5-143
249.	,,		5-143
250.	,,		5-143
251.	,,		5-143
252.	నృసింహపురాణము.		2-81
253.	హరివంశము.	పూర్వ.	5-9
254.	,,	ఉత్తర.	4-68
255.	,,	,,	7-70
256.	,,	పూర్వ.	8-183
257.	,,	,,	7-114
258.	,,	,,	6-32
259.	,,	,,	7-13
259a.	,,	,,	5-195
260.	నృసింహపురాణము.		3-89
261.	హరివంశము.	పూర్వ.	6-113

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

262.	నృసింహపురాణము.	1-37
263.	హరివంశము. పూర్వ.	6-102
264.	,,	6-102
265.	నృసింహపురాణము.	3-117
266.	హరివంశము. పూర్వ.	5-181
267.	నృసింహపురాణము.	3-14
268.	హరివంశము. పూర్వ.	5-124
269.	నృసింహపురాణము.	3-71
270.	హరివంశము. పూర్వ.	5-143
271.	నృసింహపురాణము.	3-14
272.	,,	3-14
273.	,,	3-14
274.	,,	3-14
275.	,,	3-14
276.	హరివంశము. పూర్వ.	7-111
277.	,,	9-158
278.	,,	1-13
279.	,,	3-12
280.	,,	8-168
281.	,,	5-223
282.	నృసింహపురాణము.	2-77
283.	,,	2-70
284.	,,	2-80
284a.	,,	2-86
285.	హరివంశము. ఉత్తర.	10-306
286.	,, ,,	7-84
287.	,, పూర్వ.	6-153
288.	,, ,,	7-5
289.	నృసింహపురాణం.	3-114
290.	హరివంశము. పూర్వ.	5-171

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

291.	నృసింహపురాణము.	3-12
292.	,,	3-91
293.	,,	5-154
294.	హరివంశము. ఉత్తర.	3-43
295.	,, పూర్వ.	7-5
296.	నృసింహపురాణం.	5-154
297.	,,	2-86
298.	హరివంశము. ఉత్తర.	3-43
299.	,,	4-43
300.	నృసింహపురాణం.	3-84
301.	,,	3-117
302.	హరివంశము. పూర్వ.	6-110
303.	నృసింహపురాణం.	3-65
304.	,,	2-77
305.	,,	2-81
306.	,,	3-86
307.	,,	2-80
308.	,,	3-84
309.	హరివంశము. పూర్వ.	5-256
310.	నృసింహపురాణం.	3-91
311.	,,	3-92, 93
312.	,,	3-94
313.	,,	3-95
314.	,,	3-95
315.	,,	3-96
316.	,,	3-97
317.	,,	3-98
318.	,,	3-99
319.	,,	3-100

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

320.	నృసింహపురాణము.		3-102
321.	,,		3-103
322.	హరివంశము.	పూర్వ.	5-11
323.	,,	ఉత్తర.	2-85
324.	,,	,,	4-15
325.	నృసింహపురాణం.		3-132
326.	హరివంశము.	పూర్వ.	6-102
327.	,,	,,	6-103
328.	,,	,,	9-153
329.	,,	ఉత్తర.	3-174
330.	,,	,,	3-175
331.	నృసింహపురాణం		3-104
332.	,,		3-89
332A	,,		3-6
333.	,,		2-85
334.	,,		3-111
335.	,,		2-79
336.	,,		3-84
337.	హరివంశము.	ఉత్తర.	7-84
338.	,,	పూర్వ.	7-13
339.	,,	,,	6-102
340.	,,	,,	6-40
341.	,,	ఉత్తర.	3-227 నుండి 243
342.	,,	,,	3-43

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4

ఎఱ్ఱన నాటి సాంస్కృతిక పరిస్థితులు

ఎఱ్ఱనకాలంనాటిప్రజల సాంస్కృతికపరిస్థితుల్ని, ఆయనరచనల ద్వారా తెలుసుకోవడం ఈ అధ్యాయలక్ష్యం. ఎఱ్ఱననాటిపరిస్థితులు, నాటిప్రజల ఆచారవ్యవహారాలు, ప్రజలనమ్మకాలు, కుళలు అనే ముఖ్యాంశాలద్వారా ఆ ప్రజల సంస్కృతిని అధ్యయనంచేసే అవకాశంవుంది.

4.1. మతం : మనం 'మతం' అనేమాటను సంస్కృతంలోని 'ధర్మః' అనే పదానికి సమానార్థకంగా ఉపయోగిస్తున్నాం.

'సత్యసాక్షాత్కారమే మతమను విషయము వేదాంతమునందలి ప్రథమసూత్రము. అనుభూతిగలవాడే మతజీవితముగలవాడు.' అని వివేకానంద బోధించారు.[1]

స్వామిపవిత్రానంద మతాన్ని ఇలా నిర్వచించారు. 'Religion is the out come of man's innerurge for freedom, it is the outer manifestation of his great hunger for the infinite. Religion didnot create man, but man ereated religion. Rather man Pursned his inner urge and found out the good, and the world named the path as religion. So Religion is not some thing extraneous to a man's life but, it is part and parcil of his very being.[2]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.1.1. వైదికమతం : హిందూమతాన్నే సనాతనధర్మం అని వైదిక ధర్మంలేదా వైదికమతం అనిపిలుస్తారు.[3] సరైనహిందువు ఈక్రింది సిద్ధాంతాల్ని నమ్ముతాడు. ఆచరిస్తాడు.

1. ప్రపంచాన్ని, మానవుని భరించేది దేవుడే. 2. దేవుడు తన ఇచ్ఛానుసారం సర్వప్రపంచాన్ని ప్రాణుల్ని సృష్టిస్తాడు. పోషిస్తాడు. నాశనంచేస్తాడు. ఈ క్రమాన్ని మళ్ళీమళ్ళీ కొనసాగిస్తాడు. 3. మనిషి అంతరాత్మలో దేవుడు నివసిస్తుంటాడు. 4. సత్యాన్వేషణ, భగవత్ సాక్షాత్కారం మానవజీవితలక్ష్యం. 5. నైతికజీవనం. భూతదయ, ఇతరులసేవద్వారా పైలక్ష్యాన్ని సాధించవచ్చు. 6. కర్మసిద్ధాంతాన్ని. పునర్జన్మ సిద్ధాంతాన్ని హిందువులు నమ్ముతారు.

4.1.2. దైవసాక్షాత్కారమార్గాలు : హిందూమతంలోని.శాఖోపశాఖల్ని పాటించెవారు దైవసాక్షాత్కారానికి వివిధ మార్గాలు ఎన్నుకొన్నారు. ఆవైనం ఎఱ్ఱన వర్ణించాడు.

1. త్రైవిద్యులు : ఋగ్యజుసామవేదాలు 'త్రయీ' అని పిలవ బడతాయి. మూడువేదాల్ని తెలిసినవారు, పాటించేవారు త్రైవిద్యులు. వారు విద్యలకెల్ల ఆద్యుడు, వేద్యుడు అయిన భగవంతుణ్ణి 'అభ్యు ద్యతకర్మరూపంగా' మనసులో భావించి, భక్తితో 'యజ్ఞపురుషుడుగా' పూజిస్తారు.[4]

2. సాంఖ్యులు-యోగులు : పరబ్రహ్మన్ని యోగంద్వారా పొంద వచ్చుననేవారు సాంఖ్యులు, యేగులు, శివాశివులకభేదం ఇందులో చెప్పబడుతుంది. 'దృష్టాదృష్టఫలస్పృహావిముఖులై-నిరస్తవైకృతుడు ఉదాసీనాత్ముడు, షడ్వింశుడు, విస్పష్టైశ్వరుడుగా భగవంతుణ్ణి సాం ఖ్యులు భావిస్తారు.[5] మనస్సు, శరీరం యమ నియమాల్తో అభివర్ధితాలు కాగా 'సంతతజీవ పరాత్మ తత్త్వరూపములు విభేదమై' యోగవర్గం సర్వం భగవంతుడు కాగా 'చిత్సుఖాను భవగర్వం' పొందుతారు.[6]

3. శైవులు : పదార్థపంచకం పాశాలుకాగా తూల్తూతిరిగేజీవుడనే పశువుదేశికపుణ్య కటాక్షవీధిని తత్పరమతితో చేరి-అపరబాధవిముక్తి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుభంఇచ్చే ఈశ్వరుడుగా, శాశ్వత చిన్మయాత్మకుడుగా భగవంతుణ్ణి (ఈశ్వరుణ్ణి) తెలుసుకుంటాడు.[7]

4. పాంచరాత్రులు : వైష్ణవశాఖల్లో 'పాంచరాత్రం' ఒక ప్రధాన శాఖ. ఈ విధానంలో విష్ణువును దేవాలయాల్లో, ఇండ్లలో పూజిస్తారు. మంత్రయంత్రాల ప్రాధాన్యం ఉంటుంది. వైష్ణవదీక్షపుచ్చుకొని పూజలు జరపవచ్చు. దాస్యం ఒకటే పరమధర్మంగా ఆచరిస్తూ అసంశయనిశ్చల భక్తి సంతతోపాస్యుని' పాంచరాత్రులు పూజిస్తారు.[8]

5. ఔపనిషదులు : ద్వైతభ్రాంతిని పోగొట్టి, రజ్జుసర్పసదృశ వ్యామోహాన్ని విచ్ఛేదించేతత్త్వం తెలుసుకొని ఔపనిషదులు 'అపరోక్షభేదచిత్సౌఖ్య విఖ్యాతుడైన' భగవంతుని సాక్షాత్కారం పొందుతారు.[9]

6. మహామాంత్రికులు : ధ్వస్తాశేషమతాఖిలాత్మతనుచేతశ్శుద్ధులు, ఉక్తాంగ విన్యస్త ప్రస్తుతమంత్రవర్ణులు ప్రాజ్ఞులు మహామాంత్రికలు హరిని అర్చించేవాసులు.[10]

7. వేదవిద్యాబోధకులు: వేదాలు మొదలైన అష్టాదశవిద్యలకు స్రష్ట విష్ణువు. ఆయావిద్యల్ని బోధిస్తుండేవారు హరిఆజ్ఞను పాలించేవారు.[11]

4.1.3. యజ్ఞం : వైదికమతంలో యజ్ఞయాగాల ప్రాధాన్యత అపారం. సనాతన హైందవధర్మానికి యజ్ఞాలుజరగడం పునఃప్రతిష్ట. వేమారెడ్డి వైదికమతనిర్వహణకోసం అగ్రహారములు విద్యాతపోవృద్ధవిపుల కిచ్చి వార్ని యజ్ఞకర్తలుగా పంపాడు.[12] ఈ క్రిందిపద్యంలో యజ్ఞసామాగ్రి నిర్వహణచేసేవారు, చేయించేవారు విపులంగా వర్ణితం. ఎఱ్ఱనకాలంలో మొదట జరిగిన తురుష్కాక్రమణలో యజ్ఞయాగాలకు వాటిల్లినచేటును తెలుపుతుంది.

'యజ్ఞశాలలు వచ్చి యగ్ని కుండంబులు పూడ్చి పశుశ్రేణి మాడ్చి విడిచి
హోతలఁ బ్రాహ్మయుద్గాతలఁ బొరిగొని యుపదర్శకులసదస్సులను మోది
యరణులుగాల్చియూపాళివిఱిచి దరలు స్రుక్స్రువములను బాఱవైచి
చరువులుఃభక్షించి సర్వాన్నరాశులు వెదజల్లి సోమంబు పదటగలిపి
.... యజమానులైన వారిజడలు మ్రాకులతోఁగట్టి చదియ
నడిచి'రాక్షసులు నరకాసురుని ఆజ్ఞమీద అల్ల కల్లోలం చేశారు [13]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీకృష్ణుడు చేస్తుండేయజ్ఞంలో 'పశువులు యూపసంబద్ధాలైఒప్పుతున్నాయి. త్రేతాగ్ని దీప్తంఅవుతున్నది. అధ్వర్యుడు చేసేక్రియలు అలరారుతున్నాయి. హోత ప్రవర్తించేఆహుతులు ఉద్గాత ఉదిత సామోదితప్రస్తుతులు, విధికలాపం దర్శించేసదస్యులు భక్ష్యభోజ్యాది తర్పణ భవ్యవస్తువితతితో ఆయజ్ఞం భువనసంపూజనీయంఆయింది.[14] శత్రుజయాన్ని తెలిపేశుభసూచనల్లో 'హవ్యవాహనుడు ప్రదక్షిణార్చి' నెలరారడం ఒకటి.[15] విష్ణువు భుజయూపంపైన గోవుల్ని గోపాలుల్ని ప్రోక్షించి, విక్రాంతి అనేయజ్ఞంలో అమ్మైమ్మ ప్రవర్తించి విబుధ ప్రమోద హేతువయ్యాడు.[16] గిరిఉత్సవం జరిపినకృష్ణుడు 'తానూ తనవర్గం వారు యజ్ఞశేషాన్నం బమృతంబుగా' ఉపయోగించారు.[17] రంతి దేవునికథలో 'వేదార్థనిరతులైన ధారుణీసురముఖ్యుల ద్వారములందుఁ బశువుల వధించినావారికి పుణ్యగతులుకలుగుతాయని చెప్పబడింది.[18] యజ్ఞంలో జంతు హింసను తప్పుబట్టరాదని ఎఱ్ఱనాటిసంఘానికి తెలియజేశాడు.

4.1.4 మంత్రం: వైదికమతంలో మంత్రాలకు ఎంతప్రాధాన్యత ఉందో చెప్పాల్సినపన్లేదు. బృహస్పతి ఇంద్రునికి 'అఖిల దురితోత్తారణం బైన నారాయణమంత్రంబు నవిశేషసంస్కారంబుగా నుపదేశించి 'యిడిపరమగోప్యంబైనజప్యంబు నీవు నియతమానసుండవై దీనిని సేవింపుము.' నీకు దుస్థితులురావు అన్నాడు.[19] దైవాధీనము త్రిజగము, దైవము తన్మంత్రవశము, తన్మంత్రము భూదేవతల చేతది'[20] అని విష్ణువు జయ విజయుల్తో పలికాడు. వైకుంఠంలో ఉద్యానవనాల్లోని తుమ్మెదలు 'ప్రణవమంత్రోన్మాద పరిపాకమింపార నభ్యాసంచేస్తున్నాయి.[21] పైఅంశాల్ని పరిశీలిస్తే దైవదర్శనానికి మంత్రం సాధనం అని, గురువు బోధించాల్సిఉంటుందని, మంత్రం రహస్యం అని తెలుస్తుంది. వేనునికాలంలో జరిగినఅకృత్యాల్లో 'జపములుగాయత్రిసహితంగా' మాసిపోవడం ఒకటి.[22]

4.1.5 పూర్వకర్మఫలం: పునర్జన్మసిద్ధాంతం నమ్మేహిందూమతం పూర్వజన్మలో చేసేకర్మలు తర్వాతిజన్మలో ఫలితాన్నిస్తాయిఅంటుంది వసిష్ఠాదిమహర్షులు కృష్ణుణ్ణి ద్వారకలో చూడబోయిఇలాఅనుకుంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనుల్నిరక్షించడానికి దేవుడు ఇక్కడే ఉండి కూడ మనం నరకుని చేత ఇన్నిపాట్లుపడ్డాము. ఎలాగైనా 'నెక్కొనకున్నెమర్త్యులకు నిక్కము ప్రాక్తనకర్మభోగముల్' అని చింతించారు.[23] 'పరద్రవ్య పరదార పరివాద పరిహరణము' పాపకార్యాలు. ఇంద్రియాలు చెప్పినట్లల్లా ఎన్నిజన్మల్లోనో ఆడిఆడి ఈపాపజన్మవచ్చింది. ఈజన్మలోనూ పాప కార్యాలుచేశాను. నాకు ఇంద్రియజయం ప్రసాదించు స్వామీ అన్నాడు ఘంటా కర్ణుడు శ్రీకృష్ణున్తో పరద్రవ్యం, పరదారను హరించడం, పర దారపై నిందలువేయడం పాపాలు అనేసంగతి ఎఱ్ఱననాటిది కూడా.

4.1.6 యోగం: భగవంతుణ్ణిపూజించేవిధానాలు నాలుగు. 1. జపం. 2. హుతం, 3. అర్చన. 4. ధ్యానం.[24] భగవంతుణ్ణి ధ్యానిస్తూ యోగం ద్వారాసిద్ధిపొందవచ్చు. ఎఱ్ఱననాడు యోగం ప్రబలంగాఉంది అనడా నికిఎఱ్ఱన అమూలకవర్ణనలే సాక్ష్యం. ఆది సిద్ధుడుగా కృష్ణుని వర్ణించి తద్వారా సమాధినిశ్చలగతుడై సిద్ధిపొందినయోగిని తన పద్యచిత్రంలో రూపు కట్టించాడు ఎఱ్ఱన.

'స్వస్తికాసనము నిశ్చలముగా బంధించి తనువుఁ గంధరయు మస్తకము సరిగ
చక్కనై నిలువ నానాశిఖరంబున నరమోడ్పు చూడ్కియేకాగ్ర సరణి
నిలిపి మూలాధార నిర్గతనిర్గుణధామంబు షడ్గ్రంథిదళనకారి
యై పోయి పరమాంబరామృతబింబంబుఁగరపంగఁదోడన తొరఁగు సోనఁ

దడిసి తన్మయానంద తంద్రాళువగుచు
నెఱుఁగని సామ నొకఁడు రస్యోదయమున
నరల నెంతయు నొప్పె నయ్యాదిసిద్ధుఁ
డఖిలసిద్ధులు తనసిద్ధి యభినుతింప.[25]

బదరీవనంలో అపరరాత్రి భవ్యసమాధివేళ కావడంవల్ల యోగ నిష్ఠ శ్రీకృష్ణునిఅంతరంగాన్ని చేరవచ్చింది. ఆసందర్భంలో పైవిధంగా సమాధియోగం పొందాడు [26]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రుక్మిణీదేవి 'పరమయోగ నిరూఢాత్మ పగిడిఁదన్ను మఱచె' నని వర్ణన. కారణం విష్ణువు కావాలనుకుని అతనిధ్యానంలో ఉండటమే.[27] ద్వైతభ్రాంత నివృత్తిఁ బొందఁగ సభేదబ్రహ్మబోధంబు సంభూతంబైన సశేషబంధనంబులం బోఁద్రోచు సిద్ధాత్ముసట్లు ... ఆత్మతత్త్వవిదుడై' పాముచుట్లు వీడిపోయేటట్లు నీర్లి నీటిమధ్య ఎగిశాడు.[28]

యోగనియమం గురించి 'యోగనియమంబునుంబోలెఁ బవన పరిచయ జనిత కుండల్యుల్లాసంబు' అని మఱ్ఱిచెట్టును గురించి ఎఱ్ఱన వర్ణించాడు.[29] హిరణ్యకశిపుని చంపిననరసింహుడు 'ఒండొండ వీడ్వడ నునిచినఁ బొలుపారు పదములఁ బర్యంకబంధమమర'గాతేజరిల్లాడు.

4.1.7 గురువు: హిందూమతంలో గురువుకు ప్రధానస్థానం ఉంది. విద్య నేర్పడంలోగాని, మతబోధలోగాని మార్గదర్శి గురువే. శైవవైష్ణవాల్లో మతదీక్ష గురువే ఇస్తాడు. లీలావతిని ఆశీర్వదించడానికి దైత్యవంశ గురువు శుక్రుడు వస్తున్నాడు. గురువును దూరంనుంచే చూసి సంభ్రమం, చక్షుఃప్రీతి, భక్తతత్పర భావం ఒప్పగా ఆమె 'ప్రత్యుద్గమాదర సంసక్తి' నమస్కరించింది. మహితఉద్యత్పీఠవిన్యాసుని చేసి స్థిరసంపూజలొనర్చి, అతని శుభాశీస్సులందుకొంది.[31] చేతులు మోడ్చిస్వామీ! రాత్రి ఒక కల వచ్చింది. నాభర్తతో చెప్పలేదు. దైవం, గురువు, బంధువు మీరు. మేము కోరే శుభ సద్భావాలు మాకురావడానికి మీరే కారణం—అంది.[32]

దేవేంద్రుడు తనగురువు బృహస్పతివద్దకి వెళ్ళి హిరణ్యకశిపుడు తననుపెట్టేబాధలు చెప్పుకొని తరణోపాయం అడిగాడు. గురువు ఉపదేశంపొంది వెళ్తూ 'మునివంశోత్తము నంఘ్రిపద్మము శిరంబుంజేర్చి వీడ్కొలతఁడొనరింప'గా తననగరానికి వెళ్ళాడు.[33] ప్రహ్లాదుడు శుక్రున్తో 'మీరు గురువులుగారె మీమాట యతనికి వినఁగవలదె,[34] వాసుదేవు మీదివైరం మానేస్తే ఏం? అన్నాడు తండ్రిని గురించి, గోగణాలు గురువుల్లాగా 'నిరంతరాను వర్తన పరితోష్యములు' అయినవని అని మరోచోట ఎఱ్ఱన వర్ణన.[35]

ఎఱ్ఱన హరివంశం, నృసింహ పురాణాల్లో గురుస్తుతి చేశాడు. వేమారెడ్డిగురువును గురించి కూడా చెప్పాడు. (ఈ అంశాలు ఇంతకు ముందే చెప్పబడ్డాయి.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.1.8. శైవం : ఎఱ్ఱననాడు శైవవైష్ణవాలు సమప్రాధాన్యంలోనే ఉన్నాయి. రాజులు మతసహనంతో శివాలయాలకు, విష్ణ్వాలయాలకు సమప్రాధాన్యం ఇచ్చి తగుసేవలు చేశారు. ఇందుకు సజీవసాక్ష్యం నాడు వేమారెడ్డి అటు శైవక్షేత్రంఅయిన శ్రీశైలానికి, ఇటు వైష్ణవక్షేత్రం అయిన అహోబలానికి మెట్లునిర్మించడమే. ఎఱ్ఱన తాను శైవుడైనా వైష్ణవకావ్యాలు రచించాడు. ఈ వైష్ణవకావ్యాల్లో అఱక్కడ కూడా అమూలకం అయినా శైవమతప్రసక్తి వచ్చింది.

కాళిందీనదితీరంలో బలరాముడూ తానూ ఆడుతూపాడుతూ వెళ్లేకృష్ణునికి 'సిద్ధసంయమిసమర్చిత సైకతాలింగ భూషితాగ్రములగు పులినములు' కనిపించాయి.[36] ఇందులో సైకతలింగపూజ ప్రస్తావించబడింది.

విషవృక్షదుష్ప్రభావంవల్ల గోపాలులు, గోవులు రోగ పీడితులయ్యారు. వ్రేపల్లెలోకి విదేహదేశంనుంచి వచ్చిన ఒకగోపవృద్ధుడు గోపాలులతో ఇలాఅన్నాడు. మనం పశువులవల్లే బతుకుతున్నాం. పశు సంఘానికి ప్రభువు వృషకేతనుడైన విషకంఠుడు. అతణ్ణి భక్తితో మనం అర్చిస్తే శాంతిఅవుతుంది. వేదపారగులైన విప్రవరులను పిలిపించి శాస్త్రసంభృతయుక్తి కల్పిత మార్గంతో దేవమందిరంలో అనుష్ఠానం చేయండి అన్నాడు.[37] శివభక్తి, తంత్రజ్ఞానం తదాచారధుర్యత ఉండే ద్విజోత్తముల్ని పిలిపించారు. వారు ఉపవాసం ఉండి ఆదగ్గర్లోఉండే సిద్ధిస్థానంలో ఋత్విక్కులద్వారా 'కుండమండలోదార పూర్వక మహిత తంత్రం అతిశయిల్లేట్లుచేసి, అధివాసనాదులు నిర్వహించారు.[38] అఖిలేశ్వరుని 'పంచామృతంబులఁ బంచగవ్యంబుల విమలోదకంబుల'తో క్రమంగా అభిషేకించారు. సముచితగంధసమితితో అర్చితుణ్ణిచేశారు. 'భూఅసౌరభ చారుపుష్పదామంబుల'తో పూజించారు. ధూపతతి ఇచ్చి, 'కపిలాఘృతవర్తికారమ్యదీపముల నారతు'ల మర్చారు. భక్ష్య భోజ్యలేహ్యపానీయాదినైవేద్యాలు ఘటించారు. ఇలా ఏడుదినాలు పగలూరేయీ పరిచర్యచేశారు.[39] మూడుదినాలపాటు శివమూర్తిశిరస్సుపై నిరంతరాయంగా నేయి అభిషేకంజరిగింది.[39] అగ్నిప్రతిష్ఠచేసి శివాలయంలో ఋత్విజులు శివసంహితామంత్రాల్తో ఆజ్యపాయసాపూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాల్ని హోమించారు. మృత్యుపరిహారమంత్రాలు, ఉపద్రవశమనకారులైన మహాదేవమంత్రస్తోత్రపఠనాలు, శాంతిప్రదాలైన కల్యాణ ధ్యానాలు అనుష్ఠించారు. కొందరు భక్త్యావేశనర్తనంచేసి ప్రదక్షిణ ప్రణామాలు చేశారు.[40] ఈ అంశంద్వారా నాడు రోగశాంతికోసం శివ పూజచేస్తారని ఎఱ్ఱన చెప్పాడు. అంతేగాక పూజా విధానంకూడా సమగ్రంగా వర్ణించాడు.

4.1.9. హరిహరాద్వైతం: మతసహనం చూపడమేకాక హరిహరుల అద్వైతంకూడా ఎఱ్ఱన నిరూపించాడు. కృష్ణుడు అర్జునుతో 'పరమేశ్వరుడు, పరబ్రహ్మంబు, పరమాత్మ అని పేర్కొనే ఆదిపురుషుడు నేనే. ఈశ్వరుడు నన్ను చూడాలనుకుని బ్రాహ్మణశిశువును నెపంగా ఎన్నుకొన్నాడు అన్నాడు.[41] తాను వెళ్ళి శంకరుణ్ణి ఆరాధించి కొడుకునుం బడసెద' నన్నాడు రుక్మిణీదేవితో.[42]

కైలాసపర్వతం చూస్తూ ఈ కొండల సెలయేరుతీరాల్లో నంది కోరాడుతుంది. ఈ గిరిపాదలు పార్వతీదేవిమెచ్చే పూపఱుపుల్తో మెరుస్తున్నాయి. గిరిపార్శ్వాలు ఈశుని తాండవరంగభూములు. ఈ పర్వతముతోట శివునిపూజకు భృంగికోసేపుష్పాల్ని పూస్తుంది. ప్రమథేశ్వరులు రుద్రకన్యాసహస్రం కేళికి సెలవులు[43] అని భావించాడు శ్రీకృష్ణుడు. తపం చేసినకృష్ణుతో శివుడు. 'నీపెల్లెన్నియొ యన్నియు, నా పేళ్లును నోముకుంద నాకున్నీకున్ రూపింపలేదు భేధం బేపగిదిని నిన్నుఁగనుటు యెఱుఁగుట నన్నున్'[44] అనడమేకాదు, శైవులు విష్ణుద్వేషం, వైష్ణవులు శివద్వేషం పెట్టుకోవలసిన పన్లేదు అనికూడా చెప్పాడు. 'నినునొల్లక ననుఁజేరుట, ననుమెచ్చక నిన్నుఁ గొలుచు నరునకు నరకాయనములుగఁ దెలుప హరిహర నిరూపణ తుల్యనుతులు విభులే యెడలన్'[45] అంటాడు శివుడు.

4.1.10. గుళ్లు — దేవోద్యానాలు : నగర నిర్మాణంలో గుళ్ళు, దేవోద్యానాలు ఒకభాగంగా ఎఱ్ఱననాటిరాజులు పాటించారు.

ద్వారకాపురాన్ని విశ్వకర్మ నిర్మించేటప్పుడు పురంలో 'అమర సద్మంబులుఁ జైత్యములు' నిర్మించాడు.[46] ఇంద్రునిఆజ్ఞపైన ద్వారకా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురిని అలంకరించినపుడు పురంచుట్టూ ఉండేదైవతకం, లతావేష్టనం, అక్షమయం, వేణుమంతం అనే గిరుల 'కెలంకులఁ జిత్రకంబు భార్గవంబు పాంచజన్యంబు పుణ్యకంబును దేవోద్యానంబులు' ప్రతిష్ఠించాడు.[47] ప్రోలయవేమారెడ్డి 'గుళ్ళుప్రతిష్ఠించి' లోకసంభావ్యాలుగా ఒనర్చాడు.[48]

4.1.11. క్షేత్రం: మొదట భూమి, ప్రదేశం అన్న అర్థాల్లో ఉండిన 'క్షేత్ర'శబ్దం తర్వాతికాలంలో అర్థగౌరవాన్ని సంతరించుకొంది. 'క్షేత్రస్యపతి' (ఋగ్వేదం, అథర్వణవేదం) 'క్షేత్రాణాంపతి' (అథర్వణవేదం) అంటే Tutelary Deity అనే అర్థం - ఉంది. క్షేత్ర శబ్దానికి బ్రిహ్మపురాణంలో 'A Sacred spot or district, place of piligrimage (as Banares & Co) అనే అర్థాలున్నాయి.[49]

1. అహోబలం: ఎఱ్ఱన నృసింహపురాణం మొదటిక్షేత్రమాహాత్మ్య కావ్యంగా చెప్పుకోవచ్చు. అహోబలక్షేత్రమహిమను కొనియాడుతుంది ఇది. కర్నూలుజిల్లా ఆళ్లగడ్డ తాలూకాలో ఉంది. నూటఎనిమిది దివ్య తిరుపతులలో తిరుపతి, అహోబలం కూడా చేరతాయి. దీన్ని తమిళంలో 'శిఙ్గవేఱుకున్ఱమ్' అంటారు. తిరుమంగైయాళ్వారు అహోబల నృసింహుని కీర్తించాడు.[50]

2. క్షేత్రనామం : హిరణ్యకశిపుని చంపినప్పుడు దేవతలు అతని బలాన్ని 'అహోబలశబ్ద పూర్వకంబుగాఁ బ్రశంసించిరి. కావున నీ తీర్థం బహోబలనామధేయంబునఁ ద్రిభువనపావనంబై వెలయుఁ గాత'[51] అన్నాడు నరసింహస్వామి.

3. అహోబలక్షేత్రమహిమ : 'ఏ తీర్థము కలియుగమున భూతాభయదాన చతురపుణ్యోన్నతి నుద్యోతించు?'[52] అన్న మహర్షులప్రశ్నకు రోమహర్షణుడు అహోబలక్షేత్రకథ తెలుపుతాడు. అహోబలం ద్వితీయవైకుంఠం. సకలకళ్యాణాలకు జన్మభూమి, సమస్తసంపదలకు ఆస్పదం. అఖిలధర్మాలకు ఆధారం. పరమభాగవతులకు నిత్య నివాసం.[53] కొన్నిచోట్ల క్షేత్రం తీర్థం సమనార్థాల్లో కనిపిస్తాయి. 'ఈయహోబలంబు సమస్తతీర్థసారంబు'[54] పాలకడలి, శ్రీపురుషోత్తం,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాంచీపురి, ద్వారక, శ్రీరంగం, శ్రీకూర్మం, సింహాచలం, బదరీవనం తనకు 'అహోబలతీర్థంబు కంటె నధికతల్లభంబులు కావు'[55] అన్నాడు హరి.

4. వేదాద్రి : అహోబలపర్వతంలో వేదాద్రి, గరుడాద్రి అనేవి రెండుశిఖరాలు. స్వామి అహోబలంపై నెలకొన్నాడు. వేదాలు సాకారాలై వచ్చితత్సమీప శైలంబున నవతరించి సవరించి చనుదెంచి లక్ష్మీ 'నరసింహుననేక ప్రకారంబులన్ బ్రస్తుతించెను.' అందువల్ల మునులా శైలాన్ని వేదాద్రి అన్నారు.[56]

5 గరుడాద్రి : 'నాచేత నధిరూఢమైన యిగ్గిరియును గరుడాద్రి యనం బ్రఖ్యాతివహించు'నని నరసింహుడు ఆనతిచ్చాడు.[57] అందువల్ల గరుడాద్రి అని పేరు వచ్చింది.

6. లక్ష్మీవనం : స్వామి అహోబలంలో నిల్చిపోగా ఆ ప్రదేశంలో ఉండే 'పున్నాగ నాగకేసర.... చందన చంపక మరువక తులసీ ప్రముఖ వివిధలతాలవాలకృతంబును.... అగు వనంబునందుండి ఆదిలక్ష్మి.... వచ్చి ముకుందు నంకతటిని' చేరింది[58]...'ఆ రమణీయోద్యానంబును లక్ష్మీవనంబను పేర నమరులచేతన్ గీర్తితం' బయింది.[59]

4.1.12. తీర్థం : తీర్థానికి ఋగ్వేదం, ఇతరగ్రంథాల్లో 'A passage, road; Stairs for landing or for deseent into a river, bathing place of pilgrimage on the banks of sacred streams, piece of water' అన్న అర్థాలున్నాయి.[60] అహోబలక్షేత్రంలోని తీర్థం భవనాశని. వేదాద్రి, గరుడాద్రులమధ్య ప్రవహిస్తుంది. ఇది రెండు పాయలుగా చీలి కుముద్వతి, పెన్ననదుల్లో కలుస్తుంది. ఈ నదిని అంతర్వాహినిగా పేర్కొంటారు.[61]

'శ్రీ కమనీయ మూర్తి నరసింహపదాంబుజ సేవఁగోరి మం
దాకిని ధాత్రిమీది కవతారమొనర్చె నింజాంగలీలన
స్తోక తరంగసంఘములతో సమఁదాలి మనోజ్ఞపంకజో
త్సేకముతో లసచ్ఛి శిరసేక మనోజ్ఞమహోత్సవంబుతోన్'[62]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలా అవతరించినమందాకినికి నృసింహుడు 'భవనాశిని' అని పేరు పెట్టాడు. భవనాశని 'భవరోగంబుల కౌషధంబు, భవపాప జ్వాలకున్ వైరి'.... భవనాశనిజలము నిత్యస్తుత్యము;63 భవనాశని అని ముమ్మారు ఉచ్చరిస్తే భవనాశని అవుతుంది భక్తులకు.64 నా కరుణారసంబు భవనాశని' అన్నాడు నరసింహుడు.65

9712

4.1.13. క్షేత్రదైవం : పుణ్యక్షేత్రంలో ఉండేది ఏదేవుడైనా ఆక్షేత్రం పేరుమీదుగా ప్రసిద్ధికెక్కుతాడు. అందువల్లే నరసింహస్వామిని (అహోబలతీర్థగ్రామణి, అహోబలతీర్థనాథుడు, అహోబలతీర్థనాయకుడు, అహోబలతీర్థస్వామి, అహోబలతీర్థస్థితుడు, అహోబలనాథుడు, అహోబలనాయకుడు, అహోబలనిలయుడు, అహోబలనివాసుడు, అహోబలపురీశుడు, అహోబలస్ఫారనివాసుడు,అహోబలాధీశుడు,) అహోబలేశనారసింహుడు, అహోబలేననారసింహడు, అహోబలేశుడు, అహోబలేశ్వరుడు అని ఎఱ్ఱన నృసింహపురాణంలో పలు చోట్లస్తుతించాడు 66

అహోబలేశ్వరునిమహిమను అనేకచోట్ల ఎఱ్ఱన వర్ణించాడు. అహోబలేశుడు అతిలోకుఁడు.67అహోబలేశుడు సంతానాన్ని,జయం ఆరోగ్యం, రక్షణ ఇస్తాడు.68 జాత్యంధునికి కన్నులు, కన్నెకు భర్త, గర్భిణికి సుతుడు,69 విమూఢునికి ఉన్నతవిద్యనమ్మి కొలిచిన వారికి ఇస్తాడు. ఇంకా 5.170, 176, నుండి 179, 182 సంఖ్యగల పద్య గద్యాల్లో కూడా నరసింహుని మహిమ వర్ణితం అయింది. గోగణంబులు 'పుణ్యతీర్థంబులుంబోలెనిత్యనిర్మలంబులు' అన్నాడు హరివంశంలో ఎఱ్ఱన.70

4.1.14. మఱికొన్ని క్షేత్రాలు-తీర్థాలు : ఎఱ్ఱన నృసింహపురాణంలో అహోబలక్షేత్రాన్ని, భవనాశనితీర్థాన్నే కాకుండా భారతదేశంలో తన నాటికి ప్రసిద్ధిగొన్న క్షేత్రతీర్థాల్ని పేర్కొన్నాడు. గాలవుడు తీర్థసేవనాత్యంతిక భక్తి మేదినిఁ బ్రదక్షిణవృత్తి నెల్లెడల' తిరిగాడు 71 వాటిపైనం క్రిందిపద్యంలో ....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అర్థిగంగా ద్వారమాడెఁ బుష్కరమాలు గనియెఁగురుక్షేత్రమునఁ
జరించెఁ
గౌశికిఁ గొనియాడెఁగాశి వసించెఁ బ్రయాగంబు సొచ్చెఁగయా
వటమున
నిలిచెఁ గంగాపయోనిధి సంగమముఁ జూచె శ్రీపురుషోత్తమ సేవజేసె
సింహాచలంబుపాసించె, గోదావరీ కృతగాహ నుండయ్యెఁగృష్ణవేణిఁ

దఱిసె శ్రీవేంకటాచలస్థాయిఁ గొలిచె
సహ్యజావేణిఁ దోఁగెఁ దత్సవిధ సీమ
సప్తసాలాంతరశయాను సరసిజాక్షు
రంగనాథుని నెఱఁగె శుభాంగుఁడగుచు[72]....ఇంకా గోకర్ణం,
సహ్యాద్రి, శ్రీకుల్యం, పుష్పనగం, సిద్ధాచలం చూస్తూవచ్చి అహోబలం
చేరాడు గాలవుడు.[73]

నరసింహుడు అహోబలంలో చిరస్థాయి అయ్యాడు. ఆ సంద
ర్భంలో క్షేత్రాలు, తీర్థాలు, సాగరాలు మొదలైనవి సాకారాలైవచ్చి
నృసింహుని సేవించాయి. అందులో గంగా యమునానర్మదా మహా
నదులు, ప్రభాసపుష్కర ప్రయాగసాలగ్రామ గయావట కాశ్మీరకాలం
జరకేదారాదిమహాతీర్థాలు, కాశీక్షేత్రకురుక్షేత్రాదిపుణ్యక్షేత్రాలుఉన్నాయి[74]
అహోబలం తనకు చాలాప్రియమైన క్షేత్రం. పాలకడలి, శ్రీపురుషో
త్తమం, ఆదికేశవం, అనంతాలయం శ్రీకాంచి, మధుర, శ్రీద్వారక,
శ్రీరంగం, శ్రీకూర్మం, సింహాచలం, ఆదివరాహసమాశ్రయం, మాధ
వం, గదాధరనిలయం, బదరీవనం, శార్ఙపాణిగృహం మొదలైన మహా
స్థానములు నాకు అహోబలం అంత ఇష్టంకావు అన్నాడు నృసింహ
స్వామి.[75]

గంగానదీ పావిత్ర్యం: హిందువులకు గంగకంటె పుణ్యనదిలేదు.
హిందూసంస్కృతి గంగానదితో పెనవేసుకుపోయింది. దేవతరంగిణి
'గిరిశజటాటవీ నియతఖేలన లోలతరంగ. సురాసుర నరసేవనీయ
జలశోభిత. అసమాన పావనస్థిరమహిమాఢ్య. ఆనదిని భూమికి ప్రవ
హింపజేసి తనకుమార్తెగా (బాగీరథిగా) ప్రస్తుతినొందజేశాడు. భగీర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఘుడు అని ఎఱ్ఱనవర్ణన.[76] వేమారెడ్డిచరిత్ర 'జాహ్నవీప్రవాహముభంగిఁ జరితమఖిల భువనపరిపూర్తిఁ బొలుపుమిగులఁ బరగు' నన్నాడు ఎఱ్ఱన.[77]

4.1.15. మతసాహిత్యం : వైదికమతానికి చెందినవేదాలు, పురాణాలు, శాస్త్రాలు, రామాయణం మొదలైన గ్రంథాలప్రసక్తి ఎఱ్ఱన రచనల్లో కనిపిస్తుంది.'వేదములాదిగగల యష్టాదశవిద్యలకును'విష్ణువు స్రష్ట.[77] వేదాలుపోగొట్టుకున్న బ్రహ్మకు మళ్లీతెచ్చి ఇచ్చాడువిష్ణువు, మీనావతారంలో 'చదువులు గోలుపోయి' అన్న మాటల్లో చదువులు అంటే వేదాలు అని అర్థం.[78] అష్టాదశవిద్యలు - వేదాలునాలుగు- ఋగ్యజుస్సామ అథర్వణ వేదాలు: వేదాంగాలు ఆరు-శిక్ష, వ్యాకరణం. ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం; మీమాంస, న్యాయం, పురాణం, ధర్మశాస్త్రాలు, నాలుగు ఉపవేదాలు-ఆయుర్వేదం-ధనుర్వేదం, గాంధర్వవేదం, అర్థశాస్త్రం అనేవి.[79] యమునాపర్యంతకాంతారంలో ఉండే ఒకమర్రిచెట్టు 'వేదంబునుంబోలె ననేకశాఖావలంబిద్విజగణ సేవ్యంబు'గా ఉందని ఎఱ్ఱనవర్ణన. వేదాల్లో బహుశాఖలున్నాయని, బ్రాహ్మణులు వేర్వేరుశాఖల్లో ప్రవీణులన్నీ ఈ అంశం ద్వారా తెలుసుకోవచ్చు.

బ్రహ్మస్తుతిలో ఎఱ్ఱన ఊహ అపురూపం.బ్రహ్మచుట్టూ 'ప్రోఢలు శిష్యులు గూడి. పెద్దయెలుంగునం' జదువుతున్నారు- ఇది ఎలా ఉంది? 'గద్దియయైనతమ్మివిరి కమ్మనితావికిఁ గమ్మతేఁటులేప్రొద్దును మ్రోయుచందమున' ఉంది.[81] రామాయణం,రామాయణపురుషులపై ఎఱ్ఱన అభిమానంవ్యక్తపరిచాడు. హరివంశమూలం రామాయణ పురుషుల్ని నామమాత్రంగా పేర్కొంది. కాని ఎఱ్ఱన రామాయణ పురుషులకు సాభిప్రాయవిశేషణాలు ప్రయోగించి తనఅభిమానం చాటుకొన్నాడు.[82] విఘటితరిపుదర్పోదయుఁడు, అఘవిరహితుడు దిలీపుడు. రఘువు అనఘుడు,భువనవనప్రఘణోజ్జ్వలరత్నదీపభాస్వరతేజుడు.[83] అజుడు ఊర్జితవివేకాలోక విస్ఫూర్తియందు అజుడు. దశరథుడునిత్యోదార్యసత్యక్షమా భజనోద్యన్మతి.[84] శ్రీరాముడు పితృప్రియకారి-దారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ణవ్రతవహనైక సంపదభిరాముడు, భూమికన్యకాస్మితయుత వీక్షణ ప్రసరసిద్ధమనోరథుడు. ఇద్ధచాపుడు. ఉద్ధత దశకంథరోన్మథన దర్ప ధురంధరుడు.[85]

నారదప్రవేశం : మూలంలో లేకున్నా ఎఱ్ఱనారదుణ్ణి రుక్మిణీకల్యాణ ఘట్టంలో ప్రవేశపెట్టాడు. అంతేగాక గోపాలులు వ్రజం విడిచి వెళ్ళ డానికి నారదుడు నచ్చుచెప్పడం కారణం.[86] ఈ అమూలకకల్పనకు ఎఱ్ఱననాటికి పురాణపఠనాల్లో నారదునిపాత్రకు ప్రాధాన్యంకల్గడం కారణంకావచ్చు.

4.2. ఆచారవ్యవహారాలు : ఎఱ్ఱనరచనల్లో ప్రతిబింబించే నాటిప్రజల ఆచారవ్యవహారాల్ని ఈశీర్షికలో తెలుసుకుందాం. 'ఒకసంఘంలో తర తరాలుగా పాటించేపద్ధతుల్ని ఆచారాలని స్థూలంగా నిర్వచించవచ్చు. కాలప్రవాహంలో కొన్నిఆచారాలు మాసిపోయి, కొత్తవి రావచ్చు. ఆకొత్త ఆచారాలు కాలనేపథ్యబలంతో తర్వాతితరాల్లో ప్రబల ఆచారాలుగా రూపొందవచ్చు.[87] ధానధర్మాలు, అతిథిసేవ, పరలోక క్రియలు, పుంసవన సీమంతాదులు, నోములు. ఉత్సవాలు. పండుగలు, జాత రలు, మైత్రీశపథంలాంటి ఆచారాలు ఎఱ్ఱననాటి ప్రజలు పాటించేవారు.

4.2.1. గోవుపావిత్ర్యం : నాటికీనేటికీ గోవుపావిత్ర్యం హిందూసమా జంలో చెక్కుచెదరలేదు. గోవుమాతగా అనాదికాలంనుండి ఆరాధిం పబడుతున్నది. వ్రజభూమిలో విలసిల్లేగోవులమందల్ని ఎఱ్ఱన అతి వేలంగా వర్ణించి తనవైదిక మతాభినివేశాన్ని చాటుకున్నాడు. గోవుల స్వరూపవర్ణన చేస్తూ అవి 'కృతయుగధర్మంబులుంబోలెనఖండితసం చారంబులు... శ్రుతివిభవంబులుంబోలె లోకోద్ధారకంబులు, విష్ణుకీర్త నంబులుంబోలె శ్రవణమంగళంబులు, సద్వ్రోత్సవంబులుంబోలె దర్శన పావనంబులు పుణ్యతీర్థంబులుంబోలెనిత్యనిర్మలంబులుమం త్రంబులుంబోలెరక్షణీయంబులు, దైవంబులుంబోలె 'నర్చనార్హంబులు గురువులుంబోలె నఖిలలోకోపజీవ్యంబులు. నీతిపథంబులుంబోలె నర్థా వహంబులు నిధులుంబోలె నక్షీణసంతానంబులు.[88] ఈ రచనంలో గోవుల్ని పవిత్రంగా చూడ్డం, రక్షించడం, పూజించడం చేయాలని వాటిదర్శనమే పుణ్యదాయకం అని, నాటిప్రజల్లో గోపూజ ఆచారం ఉందని మనం తెలుసుకోవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక్కడ మరోవిశేషం ఉంది. జనాల్ని కష్టపెడ్తూ ఉండేకోడెల్ని చంపవచ్చు. రాక్షసులు కోడెలైపుట్టి గోపాలుల్ని, గోవుల్ని హింసించారు. సాధారణంగా పశుహింసచేయని హరి ఆ కోడెలు రాక్షసులని తెలసి వాటిని చంపేశాడు. రాక్షసాంగనలు గోవులరూపంలో ఉన్నారు. తమకొడుకుల్ని చంపిన హరిమీదికి వచ్చారు. అప్పుడు కృష్ణుడు 'ఉఱికి తొలంగదాటియును నూరక తోఁకలువట్టి దప్పుగాఁబఱపియుఁ గొమ్ము లూడ్చి పెడఁబాయఁగ ద్రోచియుఁగేల లీలమై జఱచి కలంగఁ జేసి యును జంపగనొల్లక గోస్వరూపతన్ దొఱఁగిన రాక్షసాంగనలఁదోలె నతండు'[90] అని ఎఱ్ఱనవర్ణన. గోవుల్నిచంపరాదు అన్న హైందవాచారం ఈవర్ణనద్వారా ప్రస్ఫుటంఅవుతుంది.

ఎఱ్ఱననాటిగ్రామీణులు చేసేగోపూజను ఈ వచనంలో చూడ వచ్చు. 'పశుపాలులందఱుం బసులకొమ్ములర్చించియుఁ జిఱుగజ్జెల పేరులఱుతంగట్టియు, వనలతావలయంబులు తలలం జుట్టియుఁ బలుదెఱంగుల' నలంకరించారు.[91] ఇప్పటికీ రాయలసీమ పల్లెటూ ళ్ళలో సంక్రాంతిమర్నాడు (కనుము) పసుల పండుగ జరపడం, ఆదినం పశువుల్ని పనులుచేయించకుండా, కొమ్ములకు నీలిమందు పూసి కుప్పెలుగజ్జెలువేసి, మెళ్లోమూగల (మువ్వలు) పట్టెడలు వేసి ఉత్సవంజరుపుతారు. ఈ అంశం ద్వారా పశువుల్ని పూజించేఆచారం ఎఱ్ఱననాడు ఉన్నట్లు తెలుస్తుంది.

4.2.2. దానధర్మాలు : తమకున్నదాంట్లో ఇతరులకు అంతోఇంతో దానంచేయడం రాజులనుండి ప్రజలదాకా ఉండేఆచారం. ఈఆచారం పల్లీయుల్లో బాగానాటుకుని ఉంది. పూర్వజన్మలో దానధర్మాలుచేసిఉంటే ఈ జన్మలో సంపన్నులవుతామని, ఈజన్మలో దానధర్మాలుచేసి పై జన్మలోకూడా ధనవంతులు కావచ్చుని ప్రజలు అనుకుంటారు. 'మూడుజన్మల దరిద్రుణ్ణి వచ్చాను. బిచ్చం వెయ్యండమ్మా' అన్నా డట ఒక బిచ్చగాడు. పూర్వజన్మలో దానంచెయ్యలేదు కాబట్టే ఈ దరిద్రం. ఈజన్మలో చేయలేడు. కాబట్టి తర్వాతిజన్మలోనూ దరి ద్రుడే. అందువల్లే వాడు మూడుజన్మలదరిద్రుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దానధర్మాలు చేసేఆచారాన్ని ఎఱ్ఱన చాలాసార్లు కథాముఖంగా చెప్పాడు. ఆ క్రూరునికి శ్యమంతకమణి లభించింది.

అరత్నం కురిసేపసిడి, మణులు కొంతకూడా తనకోసం పెట్టుకోక దానములు ధర్మములు హుతంబులు బంధుపూజనంబులు జరుపుచు...... దానపతి' అనే పేరూ, ప్రఖ్యాతి తెచ్చుకున్నాడు.[92]

వేమారెడ్డి 'పరాక్రమసంభృతధనకోటికి ఫలము పాత్రదానమ' అని పురాణాల్లో విన్నాడు.[93] అందువల్ల ఇష్టాపూర్తరూపమైనకలాపం చేసేందుకు మొదలుపెట్టాడు.[93] విద్యాతపోవృద్ధులకు అగ్రహారాలిచ్చాడు. నిధులు, నల్లిండ్లు నిలిపాడు. తోటలు సత్రాలు చలిపందిళ్ళు పెట్టించాడు. హేమాద్రిపరికీర్తిత అమిత వ్రతదాననివహాలన్నీ నిర్వహించాడు. ఇలాచేశాడు, చేస్తున్నాడు. చేయనున్నవాడు[94] అని ఎఱ్ఱన వర్ణన. ఎఱ్ఱన మాటలో ఆవంతకూడా అతిశయోక్తిఉండదని విమర్శకుల అభిప్రాయం. బ్రాహ్మణులకిచ్చే ఊరుగాని, భూమిగాని అగ్రహారం అంటారు. సత్రాల్లో ఉచితభోజనవసతులు యాత్రికులకు లభించేవి. చలిపందిళ్ళల్లో వేసవికాలంలో చన్నీళ్ళు, ఒక్కొసారి మజ్జిగఇచ్చేవారు. 13శ. రెండోఅర్థంలో హేమాద్రి యాదవరాజులకొలువులో ఉన్నాడు. తీర్థకాండ, మోక్షకాండ ఉన్నాయి. అనుబంధంగా పరిశేషకాండఉంది. దానకాండలో హిందువులు చేయవలసిన అనేకదానాల ప్రస్తావనఉంది. హేమాద్రి చెప్పినవ్రతాలు, దానాలు అన్నీచేశాడని ఎఱ్ఱసమాటలు.[95] అహోబలంలో చేసే 'హేమ', రత్న, రజత, భూమి, కన్యాదిక దానాలు ఒకటొకటి కోటిఫలాన్నిస్తాయి.[96] దైత్యపతి పుత్రుడు పుట్టిన సందర్భంలో 'కవిప్రముఖభూసురలోకంబు నతిలోకధననివహంబుల నానందహృదయుడై యానందంబు నొందించాడని ఎఱ్ఱనమాటలు.[97] పర్వతోత్సవంజరిపివిప్రభోజనాలు పెట్టియథాన్యాయదక్షిణలు'ఇచ్చారు గోపాలులు. సమస్త దీనానాథ సముదయంబులం దనియం'జేశారు.[98] రుక్మిణీకల్యాణ మహోత్సవం సందర్భంగా గోవిందుడు'అనేకబ్రాహ్మణోత్తములకు నెనిమిదివేలు రథంబులుఁ బదునొకండువేలు నేనూఱు గజంబులు, నపరిమితహయంబులు, నసంఖ్యగోగణంబులు దానంబుగానిచ్చి.........సూతమాగధ గాయక నర్తక వందివైతాళికాదుల కపరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మితధనత్యాగంబుల ననురాగంబుకావించాడు.[99] కుంభకునిభార్య ధర్మద. ఆమె సార్థకనామధేయ. 'అర్థుల కనిశంబు నాజ్యదుగదధి తక్రదానంబు' తత్పరభావంతో చేస్తుంది[100] పైసంఘటనల్ని పరిశీలిస్తే ఉత్సవాల్లో, పెండ్లిళ్లలో దానాలుచేయడం ఒకఆచారంగా నిర్వహిస్తారని, అదేవిధంగా పుణ్యతీర్థాల్లో దానంచేయడం ఆచారంగా భావించేవారని, తమకున్నవస్తువులు ఏవిఅయినా దానంచేసేవారని తెలుస్తుంది.

4.2.3. అతిథిసేవ: అతిథిసేవచేయడం హిందువులనరనరానా జీర్ణించుకుపోయింది. తనకులేకున్నా అతిథిఅభ్యాగతులకు పెట్టేవారికిరంతిదేవుడు ఆదర్శం. అతిథిదేవుడని అభ్యాగతుడు విష్ణువేనని నమ్మిన ప్రజలు అతిథిసేవను ఒకఆచారంగా పాటిస్తారనడంలో సందేహంఏమి? ఎఱ్ఱన రచనల్లో తనకాలంనాటి ప్రజలఅతిథి సేవా పరాయణత్వాన్ని కథాముఖంగా వెల్లడించాడు.

వసిష్ఠాదిమహర్షులు ద్వారకకు వచ్చారు. వారిరాక విని 'మనమున సంభ్రమముతోడ మధురిపుడు' కుమారుడైన ప్రద్యుమ్నునివారిని ఆహ్వానించడానికి పంపాడు.[101] అతడు వారికి ఎదుర్కోలు ఇచ్చి కృష్ణుని దివ్యసభలోనికి 'సంప్రవేశంబు' జరిపించాడు.[102] దగ్గరగా వచ్చినపుడు కృష్ణుడు' ససంభ్రమంబుగా సముత్థితుండై సంయమితతికిం బ్రణామంబుసేసి యాసనార్ఘ్యపాద్య మధుపర్కంబులఁ బరిపాటితోడం బూజయొనరించి తరనుమతి నాత్మీయంబగునాసనంబున' ఆసీనుడయ్యాడు.[103] మీక్రతువులు నిర్విఘ్నాలేనా? అని కుశలప్రశ్నలడిగి మీరాకకు కారణంఏమి?అని అడిగాడు.[104] నన్ను 'సంభావ్యాన్వయోదగ్రు'ని కరుణించడానికి వచ్చారుఅన్నాడు.[105] అయినా ఏదో ఒకపని ఆజ్ఞాపించండి. చేసి సంతోషిస్తాను.[106] అన్నాడు.

నారదుడు కృష్ణునికోసం వచ్చాడు. 'యదుసమాజంబుచేతం బూజితు'డయ్యాడు.[107] కంసుడు రామకృష్ణుల్ని అక్రూరుని పంపి ఆహ్వానించాడు. అతిథిగావచ్చిన అక్రూరుని తమబంతిలోనే కూర్చొబెట్టుకొని 'విచిత్రాహారముల్ గోరసప్లుతి హృద్యంబులుగాఁగ' గైకొని, అందరూ ఒకేచోట 'మహాశోభాఢ్యశయ్యోపరిం జతురప్రీతి శయించి' రామకృష్ణులు, అక్రూరుడు మాట్లాడుకున్నారు.[108]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుంభకుడు మిథిలాపురంలో తనఇంటికి వచ్చిన 'నందగోపునకు నెదురువచ్చి తోడ్కొనిపోయి సముచితాసనవిన్యాస ప్రభృతులగు సంభావనలం బ్రీతుల'నుచేశాడు. యశోదధర్మదచేత 'సత్కృత' అయింది. శ్రీధాముడు కృష్ణుని కౌగిలించుకొని అతనికి, బలరామునికి తానే ఆసనాలుతెచ్చి అమర్చాడు. అందరు 'సరసపాయసఘృత బహుళంబగు నాహారంబునం దృప్తినొంది' ఇష్టాగోష్ఠి చేశారు.[109] తీర్థస్నానముచేయడానికివచ్చి సరైన రేవుకోసం అడిగిన వామదేవభరద్వాజులనే మునుల్తో కర్మానుష్ఠానంతీర్చుకొని 'విజయంచేయుడిదె మేలిమిగల మీఁగడతోడి పెరుగునం గలపిన చల్దివంటకంబు చిక్కంబుననున్నది. మఱియును శర్కరామిశ్రంబగు పాయసంబు వలసినయంతయుం దెచ్చినారము మీకుఁ బ్రియంబయినవిధంబున నారగింపనర్హులరట్లుగాక ధారోష్ణంబులగు గోక్షీరంబులు వలసితిరయేని నుపయోగించునది' అని అర్థించాడు కృష్ణుడు.[109a] పై సంఘటనలద్వారా గృహస్థులు అతిధులకు ఎదురువెళ్ళి ఇంటికి పిల్చుకురావడం, అర్ఘ్యాదిపూజాద్రవ్యాలు ఇవ్వడం, సుఖాసీనుల్ని చేయడం, కుశలప్రశ్నలడగడం, వచ్చినపని అడగడం, ఇష్టమృష్టాన్నాల్తో ఏకబంతిన విందుచేయడం, వారివారిఇష్టంమేరకు ఆహారపదార్థాల్ని చేయించడం - ఆచారంగా భావించి నిర్వహించేవారని తెలుసుకోవచ్చు.

4.2.4 షోడశకర్మలు : మానవుడికి సంబంధించిన షోడశకర్మల్లో పుంసవనము, సీమంతంకూడా ఉన్నాయి. గర్భవతిఅయినస్త్రీకి పుంసవనం, సీమంతంలాంటి శుభకార్యాలు చేస్తారు. రుక్మిణి గర్భవతి అయింది. శ్రీకృష్ణుడు తనపేర్మికి అనుగుణంగా రుక్మిణికి 'పుంసవన సీమంతాది' అనుపమకల్యాణకార్యాలు చేయించాడు.[110]

4.2.5. పరలోకక్రియలు: చనిపోయినవారిఆత్మలు పుణ్యలోకాలకు పోవడానికి హిందూసమాజంలో చేసేవి పరలోకక్రియలు, జాంబవంతునితో కృష్ణుడు ఒకగుహలో ఇరవైఒక్కడినాలు యుద్ధంచేశాడు. ఏడెనిమిదిదినాలు బిలంబయట కావలిఉన్నఅనుచరులు కృష్ణుడు గుహనుండి బయటికిరాలేదు కాబట్టి లోపల్నే మరణించి ఉంటాడనుకున్నారు. కృష్ణుడు నిహతుడయ్యాడు అని చెప్పారు. 'శోకించి చుట్ట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములు పరలోకనిధులు నడుప నిర్విలోపత విహితానేకతిలపిండదాన ములు' అర్పించారు.[111]

4.2.6. నోములు : పవిత్రమైన నోములువ్రతాలుచేస్తే మహనీయు లైనపుత్రులు పుడతారు - అని నోములునోయడం ఎఱ్ఱననాటిప్రజల్లో వ్యాప్తిగాంచింది. మధురాపౌరులు కృష్ణబలరాముల్ని చూసి గోప వేషోజ్జ్వలులు ఈపురుషశ్రేష్ఠులు, వీరితేజం, దర్పంచూస్తుంటే 'వీరి యమ్మ లెట్టినోమునోచిన కులవర్ధనులో' అని ఆశ్చర్యపోయారు.

4.2.7. వటప్రదక్షిణం : వటప్రదక్షిణం ఎఱ్ఱననాడు పుణ్యప్రదం అని ప్రజలు భావించేవారు. వామదేవుడు, భరద్వాజుడు 'భాండీరాభి ధాన వటనాయకంబు'ను దర్శించి తగు ప్రణామంబుఁ బ్రదక్షిణం బును' చేశారు.[113]

4.2.8. ఉత్సవాలు — జాతరలు : ఏదైనా ప్రత్యేకదినంలోగాని, ప్రత్యేకసందర్భాల్లోగాని ఉత్సవాలు, జాతరలు జరుపుకోవడం ఎఱ్ఱన నాటి ప్రజలఆచారం. ఉత్సవాలు దేవోత్సవాలు. నరులకు సంబంధిం చినవి అని రెండురకాలు.

దేవోత్సవాలు : అహోబలనృసింహస్వామికి నాటిప్రజలు చేసిన 'వసంతోత్సవ' వర్ణన నృసింహపురాణంలో ఉంది. భక్తితోవచ్చి సేవ చేసిన ప్రతిభక్తునికి అభీష్టాలుప్రసాదిస్తాను. అందునా విశేషించి పండుగ దినాల్లో వచ్చినవారికి విశేషంగా వరాలిస్తాను అన్నాడు నృసింహస్వామి. భక్తజనాలు, అమరాసుర సంయమి సిద్ధసాధ్యగంధర్వాదులు తమసిద్ధి కోసం. 'వసంతయాత్రాప్రసంగంబునం జనుదెంచి నన్నునారాధిం చెదరు.... వసంతోత్సవంబు నాకు మనఃప్రియంబైయుండు' అన్నాడు నరసింహస్వామి.[114] వసంతయాత్రకు వచ్చినజనులు తమతమ కల్మి ననుసరించి 'ఉదాత్తవిభూషణ పత్రగంధమాల్యములు...." ఉపా యనసంచయం సమర్పిస్తారు.[115] వసంతయాత్రలో తననుస్తుతించిన వారికి పుట్టువుచావులేని ప్రభుత్వం వైష్ణవరాజ్యలీలకు పట్టం కడతాను. వారిని చుట్టాల్లాగా చూస్తాను.[116] అన్నాడు నరసింహుడు.

కృష్ణుడు చెప్పినట్లు గిరియజ్ఞమహోత్సవం చేయడానికి నిశ్చ యించుకున్నారు గోపాలులు. విప్రులు పుణ్యాహవాచనపురస్సరంగా ఉత్సవం ప్రారంభించారు.[117]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనోహరస్థలం ఎన్నికొని, 'గోమయవిలిప్తంబును, రంగవల్లి విచిత్రంబును'[118] చేశారు. ఉత్సవంచేయడానికి వచ్చిన గోపాలుల సంబరం చూడండి.

'కైసేసి గోపాలకామినులొండొండ యాబాలవృద్ధులై యరుగుదేరఁ
తగదళత్కుసుమావతంసులై గోపకుమారులంతటికిని దారకడఁగఁ
బాయసంబులు నపూపంబులు మోదకంబులును లోనగునన్నము
లునుబెక్కు
మాంసంబులును హృద్యమధువులు బహువిధవ్యంజనంబులును
దధ్యాజ్యదుగ్ధ
ములనుగావళ్ల బండ్లను వలయుభంగి
నిడి యథోచితజనము లింపెలయ నడువ
వివిధవాదిత్రములు మ్రోయ వృద్ధగోపు
లోలినడిపింప జాతరయొప్పు మిగిలె'[119]

అలా తెచ్చిన 'యజనోపకరణంబులన్నియుం గైకొని మహనీయస్థండిలమున నమ్మహాశైలంబునుద్దేశించి మహితార్చనంబుచేసి బహ్వపూపసూపహారసహితంబగు నైవేద్యంబుసమర్పించి యఖిలగోపాలుర నక్కొండకుఁ బుష్పాంజలులొసంగను, నమస్కారంబులుగావింపను బనిచి' జాతరను కృష్ణుడు[120] నడిపించాడు. తర్వాత పశుపాలురు 'పసుల కొమ్ములర్చించియుఁ జిఱుగజ్జెలపేరులఱుతంబెట్టియు వనలతావలయంబులు తలలంజుట్టియుఁ బలుదెఱంగుల నలంకరించియార్చుచుఁ గొండచుట్టునొక్కవెల్లిగా వెలిచి యచ్చటచ్చట నివాళించి బడసివైచి మొ?క్కి' ఉల్లాసంపొందారు.[121] విప్రభోజనాలుపెట్టారు.[122] దీనానాథ సముదాయాల్ని తనియజేశారు. తమతమవరాల్తో యజ్ఞశేషాన్నం అమృతంగా భుజించి పండువునిండించి తిరిగివెళ్ళారు.[123] ఇది నాటిప్రజలు చేసుకుంటున్నజాతరలకు ప్రతీక. మాంసాహారం నైవేద్యంగా పెట్టడం కూడా నాటిజాతర్లలో ఆచారమే. వసంతోత్సవాలలో సిద్ధంచేసుకున్న దివ్య గంధాల్లాగా సంపెంగపూలు విప్పారాయి-అని ఎఱ్ఱన మాటల్లు.[124] ఆయాసందర్భాలు పురస్కరించుకొని కొన్నిఉత్సవాలు జరుపుకోవడం ఎఱ్ఱన నాటిప్రజలఆచారం. ఇందులో పుత్రోత్సవం ఎఱ్ఱన వర్ణించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హిరణ్యకశిపునికి ప్రహ్లాదుడు జన్మించాడు. అప్పుడు జరిగినపుత్రోత్సవ
సంబరం చూడండి. పురాన్ని పుష్పాల్తో అలంకరించండి. 'మంగళ
వాదిత్రసాంగత్య భంగులు' కలిగించండి. 'నిపుణవిలాసినీవిహారసం
చారంబు' ఘటించండి భాసురవైజయంతీసహస్రంబులు' కలిగించండి
అని హిరణ్యకశిపుడు పనులుపురమాయించకమునుపే దేవతలు 'దివ్య
కుసుమవర్షంబులు, దేవదుందుభిస్వనంబును. నప్సరోభినయగతులు,
కల్పభూరుహం బరపతాకలు' భువనహితజన్ముడైన ప్రహ్లాదుని మహి
మతో తనర్చాయి.[125] భూమిఅంతా వ్యాపించి పాతాళంలో స్వర్గంలో,
బ్రహ్మలోకంలో, ప్రహ్లాదుని పుట్టుకవార్త వ్యాపించింది,[126] వైకుంఠ
పురంలోని విష్ణువు నగరుతో బాటు వైకుంఠం నిత్యవైభవాల్తో ఏకోత్స
వంఅయింది.[127]

4.2.9. మైత్రీశపథం : ఒకరినొకరు కష్టసుఖాల్లో విడిపోనిమిత్రు
లుగా ఉంటామని ప్రతిజ్ఞచేయడం ఎల్లనాటి ఆచారాల్లో ఒకటి.

మధుపాత్రలో కామినీముఖచంద్రుడు, సుధాంశుడు బింబా
లుగా కనిపిస్తున్నారు. ఇదెలా ఉంది? 'అర్థిం దమలోనం జెలిమిసే
యంగ శపథమునకు వరుణతనూజలో మునిగినట్లు' అని ఎల్లనపలు
కులు.[128] నదిలో గ్రుంకులిడుతూ శపథంచేసేపద్ధతి ఈ వర్ణనద్వారా
గమనించవచ్చు. సూర్యుడు గురివిందబంతిలాగున్నాడు. 'సఖ్యంబు
నకు నిశాపతి యొసంగినబ్రాచి ప్రాపించు గురివిందబంతి'లాగా
ఉన్నాడు. సూర్యుడు.[129] ఇక్కడ మైత్రికొసం 'గురువిందబంతి'ఇస్తా
రని చెప్పినట్లయింది.

4.2.10. పెద్దలకిచ్చేగౌరవం : ఎల్లనకాలంలో పెద్దలకు గౌరవం
ఇవ్వడం, ఏదైనా కార్యంమొదలుపెట్టేటప్పుడు పెద్దలఅనుమతితీసు
కోవడంలాంటి ఆచారాలు పాటించేవారు.

పెద్దలఅనుమతి: రామకృష్ణులు అక్రూరునివెంట మధురవెళ్తున్నారు.
గోపాలురు అనుకుంటున్నారు. 'ఏలవ్రేపల్లె పెద్దవారిట్లు వెళ్లిగొనిరి!'
కృష్ణుని పోనిస్తే రాక్షసులుమొదలైనవారు చేసేఆపదల్లో మనకు దిక్కె
వరు? అని. దీన్నిబట్టి ఏదైనకార్యానికి వెళ్ళేప్పుడు ఊరిపెద్దల అనుమతి
తీసుకొనేఆచారం ఉందనితెలుస్తుంది[130]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దల్ని ముందుపెట్టుకొని ప్రయాణంచేయడం కూడా ఎఱ్ఱననాటి ఆచారమే. వసిష్ఠాదిమునులు ద్వారకకువచ్చేప్పుడు 'వృద్ధపురస్సరంబుగా 'దక్షిణాభిముఖులై బయలుదేరారు [131]

4.2.11. ఇలువేల్పుల పూజ: ఎఱ్ఱననాటి ప్రజల్లో ఇలువేల్పుల పూజ మిక్కుటంగాఉండేది. ఇంద్రోత్సవం బదులు కొండపండుగ చేద్దామన్నాడు కృష్ణుడు. తమజాతివేల్పులఁ గొలిచి యుభయలోక సుఖముగోరుట దగుఁగాకిలువేల్పులుండఁ గొలుతురెపలువేల్పుల నెవ్విధంబుపాలసునన్' అన్నాడు.[132] రైతులకు గ్రామసీమలు, అటవికులకు అడవులు, గోపులకు కొండపడియలు చోటులని, పర్వతాలు వేల్పులని పర్వతోత్సవంచేదామన్నాడు కృష్ణుడు.[133] ఇప్పుడుకూడా పల్లెల్లో కొన్నికొన్నికుటుంబాలకుఏదోఒకగ్రామదేవతఇలవేలుపు.ఆమెను పూజించడం, జాతర్లుచేయడం, ఆమెపేరు పిల్లలకు పెట్టుకోవడం ఆచారంగాఉంది.

పైసందర్భాల్ని పరిశీలించినపుడు ఎఱ్ఱన తనరచనల్లో సమకాలీనఆచారవ్యవహారాల్ని యథోచితంగా వర్ణించాడని తెలుతుంది.

4.3. నమ్మకాలు : కార్యకారణ వివక్షచేయకుండా ఒకవిషయాన్ని విశ్వసిస్తే అది 'నమ్మకం'అని చెప్పవచ్చు .... ఈ నమ్మకాలు ఆచారాల్లాగా తరతరాలుగా వ్యక్తులకు, సంఘానికిసంక్రమిస్తూఉంటాయి.[134]

ఎఱ్ఱననాటి ప్రజలనమ్మకాల్ని ఆయనరచనల ద్వారా నిరూపించవచ్చు.

4.3.1. శుభలక్షణాలు : ఫలానాఫలానా లక్షణాలుండే వాళ్లని శుభలక్షణమూర్తులుగా నిర్ణయించడం ఒకనమ్మకం. రామకృష్ణులు మిథిలాపురం వెళ్లారు. అక్కడిప్రజలు వార్నిచూసి 'రామలక్ష్మణతుల్యులీ రామకృష్ణుల లఘుభాగ్యలక్షణమూర్తులరసిచూడ' అనుకున్నారు.[135]

4.3.2. శుచిత్వం : మతిధారణకు శుచిత్వం అవసరం. కృష్ణుడు 'సకలకాలశుచులును, సంభృతబ్రహ్మచర్యులునునగు సుజనులచేత ధార్యమాణంబై యిమ్మానికంబు నిజప్రభావంబుఁ జూపుంగావుననే మెవ్వరము నింతనియమంబున కోర్వము. సర్వగుణసంబుద్ధభావం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డవు. నీవ తదీయధారణయోగ్యుండవు. నీకయిచ్చితి'నన్నాడు అక్రూరున్తో....[136]

4.3.3. శుభసమయం: శుభకార్యాల ప్రారంభానికి శుభసమయం ఎన్నుకోవడం ప్రజలనమ్మకం. హిరణ్యకశిపుడు 'రత్నావతీనామధేయ మునగు మహాపురి భార్గవోపదిష్ట శుభముహూర్తంబునం బ్రవేశించి' సుఖంగా ఉన్నాడు.[137]

4.3.4. శుభశకునాలు: ఏదైనా ఒకకార్యం ప్రారంభించినప్పుడు, ప్రారంభించబోయేటప్పుడు, లోకక్షేమకరం అయినవ్యక్తి పుట్టినపుడు తదనుగుణంగా శుభసూచనలు కనిపిస్తాయని ప్రజలనమ్మకం. వీటినే 'శుభశకునాలు' అంటారు.

దుష్టశిక్షణ శిష్టరక్షణకోసం కృష్ణుడు అవతరించినసందర్భంలో కనిపించినశుభశకునాల్ని చూడండి సకలచరాచరాలు ప్రమోదభరితాలయ్యాయి. మందసమీరుడు సమీరితసౌరభసుఖస్పర్శుడయ్యాడు. తాపసుల అగ్నిహోత్రాలు ప్రదక్షిణజ్వాలాజాలంబులై' వర్తిల్లాయి. సాగరాలు సమ్మదసంభ్రమాల్తో పొంగాయి. దిశలు ప్రకాశవంతాలయ్యాయి. 'అంబరచరంబులగు తేజంబులు తేజోతిశయంబున' మెరిశాయి. ఆదిత్యులు కుసుమవర్షం కురియించారు. దివ్యవాద్యాలు ధ్వనించాయి. గంధర్వగానాలు, అప్సరసలనృత్యాలు చెలరేగాయి. పాతాళవాసులు ఉల్లాసంపొందారు.[138]

ప్రహ్లాదుడు 'త్రైలోక్యభూతికరుడు'[139] అతడు పుట్టినప్పుడు దినకరుడు పటుదీప్తితో ఉల్లసిల్లాడు. అగ్ని 'ప్రదక్షిణభాసురార్చి' అయింది. సౌరభరమ్యతలతో అనిలుడు సంచరించాడు. దిక్కులు విమలాకృతితో ఒప్పాయి. భువనైకమంగళం తోచేట్లు ప్రకృతి ఒప్పింది.[140]

కంసుని చంపడానికి కృష్ణుడు ప్రయాణం మొదలుపెట్టాడు. 'కాళిందీ సారసఘనకోలాహలం' రథాంగమిథునహర్షధ్వనులు కృష్ణునికి శుభయాత్రాకాలం తెలిపాయి.[141] కంసారి సురవిరోధిధ్వంసానికి వెళ్లేకృష్ణుణ్ణి దర్శించేకోర్కెతో వచ్చాడా అన్నట్లు సూర్యుడు తూర్పు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొండపై ఉదయించాడు.[142] పౌండ్రకవాసుదేవుని చంపబోయేటప్పుడు 'భూతోత్కరమఖిలము' కృష్ణునికి శుభంకాంక్షించింది.[143]

విష్ణుడు, దేవతలు రాక్షసులమీదికి యుద్ధానికివెళ్ళేసమయంలో వారికి శత్రుజయం కలుగుతుందని తెల్పుతూ 'సూర్యుడు దీప్తవిభవంతో ఒప్పాడు. అన్నిదిక్కులు ప్రసన్నాలై తనరాయి. హవ్యవాహనుడు ప్రదక్షిణార్చితో ఎలరారాడు.... అనుకూలవర్తియై అనిలుడు వీచాడు. అట్టి కల్యాణనిమిత్తంబులకుఁ జిత్తంబుల నుత్సాహంబు' పొదివింది అమరులకు.[144]

కైలాసయాత్ర వెళ్ళాలనుకున్న కృష్ణునికి తోచినశుభశకునాలు: అతనినిర్మలబుద్ధిలాగా ప్రాభాతికద్యుతులు వెలిశాయి. తను ఉత్సాహించినపనికి విఘ్నాలు దూరంఅవుతున్నట్లు చీకట్లు తొలిగాయి. తన కోర్కెల్లోని అనురాగంలాగా తూర్పు అరుణిమదాల్చింది. తనమనసులోని వికాశంలాగా కమలాలు వికసించాయి.[145]

శ్రీకృష్ణుడు సాందీపునికి అతని మృతపుత్రుణ్ణి తెచ్చియిచ్చాడు గురుదక్షిణగా. ద్వారక ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భంలో 'ప్రజల ఉల్లంబుల్ వికసిల్ల మందపవనం డుద్గంధియైవీచె, వర్తిల్లెన్ భానుఁడు మేఘముక్తవిసరద్దీప్తి ప్రతాపతానంబుతో నుల్లాసంబు వహించె వహ్నులు విధూమోద్యమచ్ఛిఖా శ్రేణి శోభిల్లం బెల్లుగ' అని ఎఱ్ఱన పలుకులు[146] సమస్త పురంధ్రి పురుషవ్రాతం. వికాసంతో ఎలరారింది. 'గోగజాశ్వములవారణఁ బ్రస్ఫుట చేష్టలం బ్రమోదాతత హర్షము' తెలిపాయి.[147] వేల్పుల ప్రతిమలు ప్రసన్నతపొంది, ప్రజలకు భద్ర కాంతిశ్రీలను తెలిపాయి.[148]

4.3.5. దుశ్శకునాలు : తమకు జరగబోయే చెడ్డని దుశ్శకునాలు తెలుపుతాయని ప్రజలనమ్మకం. అందులో ఉత్పాతాలుకూడా ఒక భాగం. ఉత్పాతాలు దివ్యం, అంతరిక్షం, భౌమం అని మూడువిధాలు. అపూర్వ గ్రహనక్షత్రాదులు పుట్టడందివ్యం. పరివేషం, ఇంద్రధనుస్సు, కొఱవి, పిడుగుపడడం అంతరిక్షం. అపూర్వాలైన చరాచర వస్తువులు కలగడం భౌమం.[149]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్జునునికి కలగబోయే పరాభవాన్ని తెలిపిన ఉత్పాతాలు: సూర్యుడుండే దిక్కున నక్కలు, పక్షులు కర్ణకఠోరంగా కూశాయి. అకాలంలో సంధ్య కలిగింది. సూర్యుడు కాంతిహీనుడయ్యాడు. ఉల్క భీకర శబ్దంతో పడింది [150] మూలంలో ఈ వివరాలులేవు. 'శకునయో దీప్తా' అని మాత్రమే ఉంది.

బాణునికి పరాజయం సంభవిస్తుందని తెలపడానికి భూమి వణికింది. ధూమకేతువు తోచింది. ఇసుకచల్లుతూ గాలి ప్రచండంగా వీచింది. శోణితపురంపై రక్తవృష్టి కురిసింది. రాక్షసుల వేడుములు అన్నీ నాశనం అయ్యాయి.[151] హిరణ్యకశిపుని పట్టాభిషేక సందర్భంలో దేవతలకు అశుభసూచకంగా ఉల్కలురాలాయి. భూమికంపించింది. సూర్యుడు కాంతిహీనుడయ్యాడు. సముద్రం అల్లకల్లోలం అయింది. కొండలు వణికాయి. తీవ్రమైన గాలులువీచాయి. దట్టంగా చీకటి కమ్ముకుంది. అగ్నిజ్వాలలు పొగలుకమ్మాయి.[152] ఇప్పటికీ పల్లెల్లో తోకచుక్కలు కనబడడం, చంద్రుని లేదా సూర్యునికి గుడికట్టడం, ధూళిగాలులు చెలరేగడం, ఉల్కలురాలడం (చుక్క పడింది అంటారు) ఉత్పాతాలుగా భావిస్తుంటారు.

4.3.6. దృష్టితీయడం: కొందరి దృష్టి అశుభసూచకం అని ప్రజల నమ్మకం. 'నరునికంట నల్లరాయి పగులును' అని సామెత. కృష్ణ శిశువు చేతిలో పూతన చచ్చింది. నందుడు కృష్ణునెత్తుకొని 'గోకరీష మిశ్రితంబగు భూరజంబు పరగం గాలి రక్షాతిలకం'గా పెట్టాడు.[153] బాలుని ముందుభాగాన్ని విష్ణువు, వెనుకదిక్కు బ్రహ్మ, కుడిఎడమల విరూపాక్షుడు గుహుడు, పైనసూర్యుడు, దిగువ వాసుకి రక్షిస్తారు. తక్కినచోట్లు గాడ్పు రక్షిస్తుంది. వృషధ్వజుడు స్వస్తికావిస్తాడు. నిత్య శివలైన గోవులు, నియత పుణ్యఅయిన భూమి నిన్ను అన్నిచోట్ల రక్షిస్తాయి[154] - అని బాలరక్షణార్థం పూర్వమునులు కల్పించినమంత్రాలు జపించాడు.[155] ఇప్పటికీ పిల్లలకు మట్టితీసి నొసట రక్షగాపెట్టడం, వారిక్షేమంకోసం వివిధదేవతల్ని స్తుతించడం ప్రజలనమ్మకాల్లో ఒకటి.

4.3.7. అభిచారికవిధి : ఇతరుల్ని హింసించడానికి చేసే హోమ కర్మను 'అభిచారం' అంటారు. చేతబడిలాంటివి అభిచారాలు' ఎట్టిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాడు అభిచారికవిధిని నమ్ముతున్నట్లు ఈ క్రింది పద్యపాదం తెలుపుతుంది. విషమయమైన కపిత్థవృక్షం గోపాలులను, గోవులను భయంకరరోగపీడితుల్ని చేసింది. ఆ చెట్టు 'అభిచారికవిధియాభిజాత్యము సకలము మూర్తిమంతమై యమరె' నన్నట్లుంది అని ఎఱ్ఱన పలుకులు.[156] ఎఱ్ఱనకేకాదు నాటిప్రజలకు అలాగే కనిపించి ఉంటుంది ఆ చెట్టు.

4.3.8. భూతావేశం : ఎఱ్ఱనకాలంలో 'భూతంఆవేశించడం' అనే నమ్మకం బహుళవ్యాప్తిలో ఉంది.

గోపాలులు తమ రోగబాధలు పోవడానికి పరమేశ్వర పూజ చేశారు. విప్రుల్లో ఒకడు భూతావేశంపొంది 'తీవ్రావష్టంబముతోడ నొత్తిలి మహాహాసంబు గావించుచున్ దేవోద్ధీతియెలర్పఁ బాడుచును' కఠోరంగా నర్తించాడు.[157] ఆభూతం శంఖకర్ణుడు. శంకరకింకరుడు. శివుడు పంపగా వచ్చాడు. శివుడు చెప్పమన్నమాటలు చెప్పాడు-విరోచనునికొడుకు కాలకలి విషవృక్షంగా పుట్టాడు. మీ రోగాలకు అదే కారణం - అని.[158] విష్ణుపారమ్యం తండ్రితో ప్రహ్లాదుడు చెప్పినపుడు 'ఈ వెడగుదనంబు భూతమెయ్యదియో యిట్లా వేశించెంగా కితడీవిధమున నేలయఱచునిటు ప్రల్లదముల్' అన్నాడు.[159] రాక్షసబాలుని నోటివెంట అజన్మ వైరిఅయినవిష్ణువును గురించినస్తుతి వినవస్తే అలాఅనుకోక ఏంచేస్తాడు?

శక్తినిమించి ఎక్కువతింటే కడుపులో భూతాలుండి అలాతిన్నాడేమో అనుకోడం ప్రజలనమ్మకం. గోపికఇంట్లో దొంతిలోదాచిన పిండివంటలు అన్నీ తిన్నాడు కృష్ణుడు. ఇంత చిన్నపిల్లవాడు ఎలా తింటాడు అన్నీ? 'చోద్యమిది బూతములున్నవిగాక కడ్పునన్' అని ఆశ్చర్యపోతూ యశోదతో పలికింది.[160]

4.3.9. కల : రాబోయే శుభాశుభాల్ని అనుసరించి కలలువస్తాయనేనమ్మకం ఎఱ్ఱననాటిప్రజల్లో ఉంది. లీలావతికి కలవచ్చింది. జలదాసితవర్ణుడు, శంఖచక్రలాంఛనభుజుడు, వనమాలాసలక్షణవక్షుడు, వికసితవారిజాక్షుడు, పీతాంబరధారిఅయిన భూదేవుడు తన చేత సంతానఫలం ఉంచి, ఆమెమెడలోఉండేహారం గోళ్లతో లాక్కొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెళ్ళాడు.[161] దీనిభావం శుక్రుడు చెప్పాడు. కనిపించింది హరి. పుణ్య వంతుడైన పుత్రునిఇచ్చాడు. నీభర్తకు హరిమీద పగ. నీవైనా హరిని పూజిస్తుంటే చెడ్డజరగదు[162] అని.

4.3.10. రక్తబలిమొదలైనవి : గ్రహంసోకినపుడు రక్తతిలకం పెడితే పోతుందని ప్రజలనమ్మకం. సూర్యుడు 'తిమిర భూతమ్ము సోకుతెరల జగత్త్రియాలలన తాల్చిన' రక్తతిలకంలాగా ఉన్నాడు.[163]

రక్తబలి పొలాలపైచల్లితే పంటలు బాగాపండుతాయని ప్రజల నమ్మకం. దీన్నే రాయలసీమలో 'పొలిచల్లడం' అంటారు. నృసింహుడు చల్లినరాక్షసేశ్వరునినెత్తురుతుంపురులు వనాలపైబడి 'నిరంతరపల్లవ విరచిత నూతనవసంత' విభ్రమం కలిగించింది.[164]

పగచల్లార్చుకోడానికి శత్రువులరక్తస్నానంచేయాలి అనేనమ్మ కాన్ని - సంతోషంతో దేవతలశరీరాలు ఎర్రబడ్డాయి. ఇదెలా ఉంది? పగచల్లార్చుకోడానికి హిరణ్యకశిపుని రక్తపువెల్లువలో వారు స్నానం చేసినట్లుంది.[165] అనేవర్ణనలో ఎఱ్ఱన తెలిపాడు.

భూమి రక్తబలితో శాంతిపొందుతుంది అన్ననమ్మకం నరసిం హునిచేత చచ్చిన'దైత్యమహీపసూపహారంబున' సంతృప్తిచెంది,త్రిలోక పీడ పరిశాంతతనొందింది.[166] పాండ్రుడు మహోపకారమై నీమేను నొదవుఁగాక' అంటూబాణజాలంతో కప్పేశాడు.[167] కాశీపతి శిరస్సుతెగి భూమిపై పడింది.[168] అనే సందర్భాలద్వారా తెలుసుకోవచ్చు.

4.3.11. ఉత్తరక్రియలు , చనిపోయినవారికి ఉత్తరక్రియలుజరి పితే ఉత్తమలో కాలకువెళ్తారు. బతికిఉండగా జరిగితే వారికి 'సత్త్వ హానికలుగదు' అనేనమ్మకం ప్రజల్లోఉంది. చావువార్తవచ్చినవ్యక్తి చావకపోతే అతనిపీడ తొలగింది అంటారు.

శ్రీకృష్ణుడు జాంబవంతున్తో గుహలో ఇరవైఒక్కదినం యుద్ధం చేశాడు. వారందినాలుఉండి తర్వాత అనుచరులు తిరిగివెళ్ళి కృష్ణుడు చనిపోయాడని చెప్పారు. చుట్టాలు శోకించి పరలోక విధులు నిర్వ ర్తించరు. దానివల్ల అతడు 'సత్త్వహాని' పొందక బాగాఉన్నాడు.జాంబ వంతుడు నిరాహారత్వంతో, దెబ్బల్తో బలహీనుడై ఓడిపోయాడు.[169]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4.3.12. వైద్యంలోనమ్మకాలు : మూలికలు సేవించి ప్రాయంపొంద వచ్చునని, వశీకరణమందులున్నాయని ఎఱ్ఱననాటిప్రజలనమ్మకం. 'ఘనరసోపయోగంబునఁగ్రమ్మఱంగబడసె బ్రాయంబు' అన్నట్లు భూమిహరిత'తృణలతారుణకోమలాంగి' అయింది- వర్షాకాలంలో.[170] చంద్రుడు 'కుముదినీరాగరసబద్ధగుళిక' లాగా 'కామినీరంజనౌషధకబళం' అనేట్లు ఉదయించాడు.[171] వైకుంఠపురంలో ఉండే విలాసినులు 'చొక్కుమందులు' అనేట్లుఉన్నారు.[172]

ఈవిధంగా ఎఱ్ఱన తనరచనల్లో అమూలకంగా రచించినచోట్ల తననాటిప్రజలనమ్మకాల్ని చక్కగాఅభివ్యక్తంచేశాడు.

4.4. కళలు : ఎఱ్ఱనరచనలు ఆధారంగా ఆనాటికళల్ని, ప్రజలు కళలపైచూపే ఆదరణ తెలుసుకునేప్రయత్నంచేదాం.

కళలు చతుష్షష్టి అని చెప్పబడినా అందులో జనరంజకమైనవి సంగీతం, నాట్యం, చిత్రలేఖనం, సాహిత్యం, శిల్పంలలితకళలుగా పేరొందాయి. ఎఱ్ఱన రచనల్లో శిల్పప్రసక్తి మృగ్యం. కవినిగురించి చెప్పిన చోట రాజుల కళాపోషణ గురించి చెప్పినచోట సాహిత్యం కళగాఎలా పరిగణింపబడిందో కొంతచర్చించడంఅయింది. ఇక్కడ తక్కినమూడు కళల్ని గురించి బొమ్మలాటనుగురించిన పరిశీలనఉంటుంది.

4.4.1. సంగీతం : 'శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణిః,అని ఆర్యోక్తి. సంగీతం గీతంగాను, నాదంగానూ ఉండేఅవకాశంఉంది. వైకుంఠంలో 'సక్తిప్తసామములు సుస్వరముగ మునికోటిఁజదివించుఁగోకిలసముదయంబు' అని ఎఱ్ఱనవర్ణన. వేదపఠనం మునులకు వెన్నతో పెట్టినవిద్య. అయినా వైకుంఠంలో కోకిలలు అంతకన్నా ఘనాపాఠులు అని తెలుస్తుంది. ఉదాత్త, ఉదాత్తతర, అనుదాత్త, అనుదాత్తతర, స్వరిత,స్వరితోదాత్త, ఏకశ్రుతి అనేవి సప్తస్వరాలు వేదాల్లోని మంత్రాలు సుస్వరంగా చదవడం అంతసులభంకాదు.

1. 'గీతం' గురించినప్రసక్తి ఎఱ్ఱనరచనల్లో చాలాచోట్లఉంది. అప్సరసలు 'కలమధురోద్గీత కలకంఠరవములు' చేశారు.[174] ఒక లలితాంగి నాట్యంచేసేప్పుడు ఒకతె 'సమదగీతి' పచరించింది.[175] ఒక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్సర 'కలమనోజ్ఞభంగులర' పాడింది. అమృతపుసోన పైనచిలికినట్లు 'పాటచెన్నున' మ్రోళ్లలో చివుళ్లుపుట్టాయి. మారుతాహతినెపంగామ్రాకులు తలలుఊపాయి. ఇంపులగమిఅయిన ఆరాగరసంపల్లతీగలకు 'కోరక లపుకములు' ఉద్భవించాయి. సెలయేరులకు అశ్రుజలాలు దొరగిం చింది. గిరులుమంజులగీతికి కరిగాయి. అంతేగాదు; సచేతనాలెల్ల చిత్ర రూపులై నిలిచాయి.[176] హిరణ్యకశిపుడు 'నృత్తగీతవాద్యకళావిలాసం బులు' గారవించాడు.[177] 'కిన్నరవల్లకీమధురగీతులు వీనులకింపుఁ బెంపగా' అమరులుగర్వంతో తమను లెక్కచేయరని రాక్షసులకోపం.[178] 'గోపకన్యారమణీయగీతల'తో శారదచంద్రికలు 'వితతచారుమహో త్సవ'లయ్యాయి.[179] భూతావేశంపొందిన విప్రుడు 'దేవోద్గీతియెలర్పం' పాడుచు నర్తించాడు.[180] యమునలో జలక్రీడలాడి వచ్చినగోపాలులు ఎలుంగెత్తి నవ్వుచుంబాడుచు సంతోషించారు.[181]

2. వాద్యాలు : గోపాలులు 'వివిధవాదిత్రములు' మ్రోయగా గిరిపం డుగ చేయడానికి వెళ్ళారు.[182] విషవృక్షంఖండించిన కృష్ణునిపై పూల వానకురిసింది. 'ఆతోద్యంబుల్' మొరసినవి [183] తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము అనే నాలుగురకాల వాద్యాల్ని 'ఆతోద్యము' లం టారని శబ్దరత్నాకరము.

'గంధర్వుల చేతివీణెలు పిశాచులకిచ్చి పాడించిచూచి' నవ్వే వాడు హిరణ్యకశిపుడు.[184] 'కిన్నెరవల్లకీ మధురగీతులు' వినడం దేవ తల విలాసం.[185] వీణావేణుమృదంగ సంగత కళావిన్యాసము'తో హిరణ్యకశిపుడు ఆనందించాడు.[186]

వీణావాదనను ఎఱ్ఱన చక్కగా అభివర్ణించాడు. నారదుడు కృష్ణుణ్ణి కీర్తిస్తూవీణవాయించాడు.

'వీణాపల్లిక సక్కఁబూన్చిశ్రుతి కన్వీతంబుగాఁదంత్రులన్
బ్రాణంబుల్ నెలకొల్పినట్లు మధురప్రారంభసంభూతితో
రాణింపం బొయ్యనఁదీర్చి మూర్ఛన మనోరాగంబు గావింప ని
ర్వాణానందముఁబట్టిచూపెడుగతిన్ వాయించెధీయుక్తతన్'[187]

నారదునివీణావాదనను మరోచోట ఎఱ్ఱనపరవశంతో వర్ణించాడు. ఈ పద్యంలో వీణఆకారం, స్థానాలు, స్థితులు, స్వరాలు, మూర్ఛనలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తానములు-లాంటి సంగీతసాంకేతిక విశేషాలు చెప్పడం విశేషం, పై పెచ్చు ఎఱ్ఱననాడు 'వీణ'కున్న ప్రాధాన్యత కూడా తెలుస్తుంది.

'మందార తరుపుష్పమంజరీమండితమస్తకయై యొప్పుమహిత వీణ ప్రసరించి త్రిస్థాన బంధుస్థితి భేదములతోడ షడ్జంబు మొదలు గాఁగ సప్తస్వరంబులు సారణావధి నభివ్యక్తమూర్ఛనలతో నతిశయిల్ల వాయించి మధురదివ్యధ్వని మెఱయఁజిత్ర ప్రబంధతానోజ్జ్వల తాన రచనతో విష్ణునిదివ్యావతారాన్ని గురించి పాడాడు.[188]

గోపాలులు విషవృక్షనిర్మూలనతర్వాత సంతోషంతో 'వేణువీణా ధ్వనిమిశ్రంబుగాఁబటు పటహధ్వని వాద్యవాదనంబులొనర్చుచు' పాడారు.[189]

చరణతాళాల సంగతి ఎఱ్ఱనరచనల్లో కొన్నిచోట్లఉంది. ఒక అప్సరస నృత్యంచేస్తుంటే ఒకామె కరతాళమొనరించింది.[190] గోవులు 'చరణతాళంబుల హస్తవిన్యాసంబుల'తో భక్త్యావేశనర్తనంచేశాయి.[191]

4.4.2. నృత్యం : నృత్యాన్ని గురించినవర్ణన ఎఱ్ఱన చాలాచోట్ల చేశాడు.

1. 'మధుర మదిరారసోల్లా సయత్తమగుచు .... హరిగతులనాడె నొక్కతె లలితాంగి' అని ఒక అప్సరసనాట్యం వర్ణితంఅయింది.[192] హిరణ్యకశిపుడు అప్సరసల 'బంధురశ్రోణీ రమ్యఘనస్తనీ నటన చారుప్రేక్ష'తో పారవశ్యంచెందాడు.[193]

భక్త్యావేశనర్తనాన్ని ఎఱ్ఱన స్వాభావికంగా వర్ణించాడు. గోపాలులు 'పరమేశ్వరుముందటఁ గొందఱు భ్రూవిక్షేపంబుల నక్షివివర్తనంబులఁ జరణ తాళంబుల హస్తవిన్యాసంబులనతి మనోహరంబును గుతూహలావహంబుననగు భక్త్యావేశనర్తనంబు'గా ప్రవర్తించాడు.[194] భూతావేశంచెందినద్విజుడు 'తీవ్రావష్టంభముతోడ నొత్తిలి మహాహాసంబు గావించుచు.... నర్తించెన్ గఠోరంబుగన్'[195] అనేవర్ణనల్లో నాటిగ్రామీణులు భక్త్యావేశులైనపుడు నృత్యం ఎలాచేస్తారో చక్కనివివరణ ఉంది.

2. నాట్యంలో రసబోధ ఎలాంటిదో ఈ పద్యం తెలుపుతుంది. 'వీరరౌద్ర భయానక విస్మయాఖ్యరసములను బోధ్యభంగుల నెసక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మెసఁగ నఖిలభువన హృద్యంబుగ........ నిపుణవక్రతా నటనంబు'ను నరసింహుడు నిర్వహిస్తాడు.[196]

3. నృత్యభేదాలు కొన్నిటిని ఎఱ్ఱన తనరచనల్లో వర్ణించాడు. తాండవం: సముద్రం తాండవనృత్యం చేసేశివున్లా ఉంది. 'కడలు చేతులార్చుచు ఫేన ఘనతరాట్టహాసరుచితోఁ బ్రవాళజటాలి విదిచి యౌర్వశిఖిపాలలోచనాబనఁగ సింధుంవమరుఁ దాండవమాడెడు హరు నిఁబోలి.'[197] అలలనే చేతులు కదిలించడం, నురుగు అనే అట్టహాస కాంతి, పగడాలనే జడల్తో సముద్రం తాండవనృత్యం చేసేశివుణ్ణి తలపించింది.

పేరణి : కడవమీద చేసేనృత్యం పేరణి. 'క్షీరాబ్ధి తరగల పేరణిఁగూడిన ఫేనసంహతి చిక్కఁ బేరెనొక్కొ'[198] అని శ్వేతద్వీప వర్ణన. క్షీరాబ్ధితరగలపైన ఫేనసంహతి పేరణినృత్యం చేసిందని ఎఱ్ఱన ఊహ. భ్రిమణనర్తనం గరుత్మంతుడు దిగివస్తున్నప్పుడు విష్ణువుకా మోదకి 'ముదమలరార....బహువిధభ్రమణ వేగమున' నర్తనమొనర్చి నదని ఎఱ్ఱనమాటలు.[199]

భ్రూనటన : ఇందిరాదేవి 'నయనాంచలచంచలతా సవిభ్రమ భ్రూనటనంబు' విష్ణువుమనస్సును ప్రమోదరసయుగ్నం చేసింది.[200]

4. నాట్యప్రదర్శన : నాట్యంచేయడంలో రంగం, నాట్యగత్తె, నటనావిధానం, తెరలు, పుష్పాంజలులప్రసక్తిని. వర్షాకాలవర్ణనలో ఎఱ్ఱన వర్ణించాడు. నాటినాట్యప్రదర్శనను ఇది గుర్తుచేస్తుంది. 'లలిత గగనరంగంబున నలయక క్రొమ్మెఱుగుగొండ్లియైయాడెడుచో నలవడియె మొగులుదెరలును, బొలుపలవడగండ్లగముల పుష్పాంజలులున్'[201] మెఱుపుతీగె ఆకాశం అనే లలితగగనరంగస్థలంపై నృత్యంచేసింది. నాట్యారంభంలో మబ్బులనేతెరలు లేచాయి. వడగండ్లే పుష్పాంజలు లయ్యాయి.

రంగస్థలం 'సురుచిరతారకా' కుసుమశోభినభోంగణభూమి, సూత్రధారి 'కాలమన్గరువపు సూత్రధారి'అతని ప్రయత్నంతో దిక్పతి కోటి ముందటన్ సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బెండెర' అన్నట్లు సంధ్యారాగం ఒప్పింది.[202] నటునికి జయపెట్టడం అతని నాట్యపాటవాన్ని మెచ్చి. ఈ సంగతి 'లయకాలకేళితాండవ భయంకరుఁడైన భర్గునిభంగిఁదనరు కాళియమౌళి రంగనటునకు'సకలలోకచారులు ప్రీతితో జయపెట్టారు.[203] యుద్ధరంగం'కంకాళ వీణల కబంధనటనంబుల గోమాయువిరుతగానంబుల'తో సంగీతస్థలంఏ మో అనిపించిందట.[204]

5. నాటకప్రదర్శన: కృష్ణునిదుశ్చేష్టల్ని చెప్పడానికి గోపికలు యశోదవద్దకు వచ్చారు. ఒకగోపిక నీవొక్కదానివే గారాబుకొడుకును గన్నావా?మాఅగచాట్లుచూడవా?ఇలా అల్లరిచేయడానికి వదిలావానీకొడుకును అంది. ఇంతలో మరొకగోపిక యశోదముందుకువచ్చి తమఇంట్లో ఉండే పాలూపెరుగునేయి తాగేశాడు అంది. ఇంతలోనే 'ఒకగోపిక నర్తించువిధంబున చేతులు చాస్తూ' యశోదదగ్గరకు వచ్చి ఇలాఅంది. ఇంట్లోలోపల పెద్దకుండల్లోపల దాచినా అవన్నీ పగులగొట్టాడు అని చెప్తూఉండగానే ఒకగోపిక ఆగ్రహంతో అందర్నీ త్రోసుకుంటూవచ్చి తనగోడు చెప్పుకుంది. మరొకగోపిక పలుచనియెలుంగున'తన ఇంట్లో పిండివంటలు అన్నీతిన్నాడని చెప్పింది. ఇంతలో మరొకామె వచ్చి కృష్ణునిచేష్టలు వివరించింది. ఇంకొకామె'నెమ్మొగమునం గడుదైన్యము దోఁపఁగవచ్చి' ఆవుల్నీదూడల్నీ విప్పి తరిమేశాడు. అని ఫిర్యాదు చేసింది. అందరూ కలిసి యశోదతో మేము ఎక్కడికైనా పోతాము నువ్వు నీచొక్కపుకొడుకు ఇక్కడే ఉండండి-అని అధిక్షేపించారు.[205]

'ఈ ఘట్టమును ఆయాభూమికలను ధరించిన చిన్నపిల్లలును, అభినయమందుప్రావీణ్యమును సంపాదించినయువతులును నర్తించుట కనువుగానున్నది. ఇందు ఆహార్య, వాచక, ఆంగికాభినయములు గావించి సామాజికుల రంజింపజేయనవకాశమెంతయోయున్నది.అంతేగాక యొక్కొక్క గోపికముందుకు వచ్చి మాటాడుటఁజూడ 'సూత్రధారుఁడాడింపఁదెరపైనాడు తోలుబొమ్మల నాటకము తలపునబారుచున్నది-అన్న డా॥ యశోదారెడ్డిగారి పలుకులు ఎంతైనాసమంజసాలు.[206]

4.4.3. చిత్రలేఖనం: ఎఱ్ఱనరచనల్లో సకృత్తుగా చిత్రలేఖన కళా ప్రసక్తి వచ్చింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక అప్సర 'కలమనోజ్ఞభంగులలర'గా పాడింది. ఆగానమాధుర్యానికి సచేతనంబులెల్లఁ జిత్రరూపునట్లు సోగి'నిలిచాయట'[207] నీలను పెళ్లాడాలనుకున్న గోపాలులకు సప్తవృషభాల్ని చంపడం ఎలా అని నిరుత్సాహం కలిగింది. వారు 'చిత్రవిన్యస్తదేహులపోలె నిరుత్సాహులై నిశ్చేష్టభావంబున' చూస్తున్నారు.[208] అక్రూరుడు రామకృష్ణుల్ని మధుర తీసుకవెళ్తున్నాడు. గోపకాంతలకు దిగులైంది. 'గోవిందునిఁదగిలి చిక్కువడిన చూపులు దిగువనుపాయమేది కొఱలి మిన్నక నిలిచిరి గోపకాంతలందఱును జిత్రరూపుల యట్టికరణి.'[209] ఈ విధంగా ఎఱ్ఱన చిత్రలేఖనంలో ఉండే నిశ్చలరూపుల్ని చిత్రించాడు.

ఎఱ్ఱననాడు కళలకు రాజాస్థానంలో చక్కనిఆదరణ ఉండేదన డానికి ప్రోలయ వేమారెడ్డి కళాప్రియుడు అని చెప్పడంకంటె సాక్ష్యం ఎందుకు? ఇదిగో ఆపద్యం.

కేళాధిరాయ వితరణ
కేళీనిరపాయ నృత్యగీత కళాలీ
లీలో పేతోత్సవ నిరతిశ
యాలంకృత భాగ్య సుస్థిరాయుర్భాగ్యా![210]

ఈ విధంగా ఎఱ్ఱన తననాటికళల్ని, వాటికి ప్రజల్లో ఉండే ఆదరణను వర్ణించాడు.

వచ్చే అధ్యాయంలో ఎఱ్ఱననాటి సమాజంలో స్త్రీస్థానం ఏమిటో తెలుసుకుందాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూచికలు

1.	శ్రీ వివేకానంద సంపూర్ణ గ్రంధావళి-సంపుటం - 2. పుట.	276
2.	Modern man in Search of Religion. PPs.	67-69
3.	A saivite Hinduism - A primer for beginners. P.	1
3a.	,, ,, P.	2
4.	నృసింహపురాణం	3-23
5.	,,	3-24
6.	,,	3-25
7.	,,	3-26
8.	,,	3-27
9.	,,	3-28
10.	,,	3-29
11.	,,	3-30
12.	హరివంశము. పూర్వ.	1-18
13.	,, ఉత్తర.	4-57
14.	,, ,,	5-55
15.	,, పూర్వ.	4-77
16.	,, ,,	6-176
17.	,, ,,	7-153
18.	భారతం. అరణ్య.	5-55
19.	నృసింహపురాణం	2-38
20.	,,	1-99
21.	,,	1-52
22.	హరివంశము. పూర్వ.	1-103
23.	హరివంశము ఉత్తర.	4-70
24.	Agamas and South Indian Vaisnavism - P.	95
25.	హరివంశము. ఉత్తర.	5-164
26.	,, ,,	5-163
27.	,, ,,	3-79
28.	,, పూర్వ.	7-46
29.	,, ,,	6-183

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

30.	నృసింహపురాణం	5-109
31.	,,	3-114
32.	,,	3-121, 122
33.	,,	2-43
34.	,,	5-18
35.	హరివంశము. పూర్వ.	7-120
36.	,,	7-5
37.	,,	6-54
38.	,,	6-55, 56
39.	,,	6-59
40.	,,	6-60
41.	,, ఉత్తర.	5-103, 104
42.	,, ,,	5-120
43.	,, ,,	5-9
44.	,, ,,	6-84
45.	,, ,,	6-85
46.	,, ,,	2-167
47.	,, ,,	4-225
48.	హరివంశము. పూర్వ.	1-18
49.	వైష్ణవక్షేత్ర మాహాత్మ్య కావ్యములు - అనుశీలనమునుండి గ్రహీతం.	పు. 69
50.	నూటయెనిమిది తిరుపతుల వైభవము.	
51.	నృసింహపురాణం	5-122
52.	,,	1-2
53.	,,	5-136
54.	,,	5-164
55.	,,	5-169
56.	,,	5-129
57.	,,	5-122
58.	,,	5-124 నుండి 126

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

59.	నృసింహపురాణం.	5-127
60.	Willium, Monier, Sanskrit-English Dictionary	P. 449
61.	Fairs and festivals of Kurnool District.	P. 41
62.	నృసింహపురాణము	5-123
63.	,,	5-151
64.	,,	5-152
65.	,,	5-153
66.	ప్రాచీన తెలుగుకావ్యాల్లో తెలుగునాడు	పు. 76
67.	నృసింహపురాణం. పీఠిక.	1
68.	,,	5-166
69.	,,	5-167
70.	హరివంశము. పూర్వ.	7-120
71.	నృసింహపురాణం	1-10
72.	,,	1-11
73.	,,	1-13
74.	,,	5-134
75.	,,	5-169
76.	హరివంశము. పూర్వ.	2-71
77.	నృసింహపురాణం	3-30
78.	,,	3-33
79.	సాంకేతిక పదకోశము.	పుట. 205
80.	హరివంశము. పూర్వ.	6-183
81.	నృసింహపురాణం. పీఠిక.	3
82.	తెలుగులో హరివంశములు	పుట. 170-1
83.	హరివంశము. పూర్వ.	2-75
84.	,,	2-76
85.	,,	2-77
86.	తెలుగులో హరివంశాలు	పుట. 202, 206
87.	తెలుగు సామెతలు - జనజీవనం.	పుట. 278

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

88.	హరివంశము.	పూర్వ.	7-120
89.	,,		6-86
90.	,,		6-89
91.	,,		7-151
92.	,,		3-220
93.	,,		1-18
94.	,,		1-19
95.	History of the Reddi Kingdoms		P.P. 327 (Foot note)
96.	నృసింహపురాణం.		5-174
97.	,,		3-145
98.	హరివంశము.	పూర్వ.	7-152
99.	,,	ఉత్తర.	3-167
100.	,,	పూర్వ.	6-119
101.	,,	ఉత్తర.	4-64, 5
102.	,,	,,	4-66
103.	,,	,,	4-74
104.	,,	,,	4-75
105.	,,	,,	4-76
106.	,,	,,	4-77
107.	,,	,,	4-245
108.	,,	పూర్వ.	8-146
109.	,,	,,	6-139
109a.	,,	,,	6-187
110.	,,	ఉత్తర.	3-178
111.	,,	పూర్వ.	3-189
112.	,,		9-5
113.	,,		6-184
114.	నృసింహపురాణం		5-171
115.	,,		5-172
116.	,,		5-173

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

117.	హరివంశము.	పూర్వ.	7-144
118.	,,		7-148
119.	,,		7-145
120.	,,		7-146
121.	,,		7-151
122.	,,		7-152
123.	,,		7-153
124.	నృసింహపురాణం		2-64
125.	,,		3-139
126.	,,		3-141
127.	,,		3-142
128.	,,		3-100
129.	,,		3-84
130.	హరివంశము.	పూర్వ.	8-182
131.	,,	ఉత్తర.	4-62
132.	,,	పూర్వ.	7-132
133.	,,	,,	7-133
134.	తెలుగు సామెతలు - జనజీవనం.		పుట. 298
135.	హరివంశము.	పూర్వ.	6-138
136.	,,		3-244
137.	నృసింహపురాణం		2-109
138.	హరివంశము.	పూర్వ.	5-117
139.	నృసింహపురాణం		3-137
140.	,,		3-144
141.	హరివంశము.	పూర్వ.	8-169
142.	,,		8-171
143.	,,	ఉత్తర.	6-214
144.	,,	పూర్వ.	4-77, 78
145.	,,	ఉత్తర.	5-121

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

146.	హరివంశము.	పూర్వ.	9-216
147.	,,	,,	9-217
148.	,,	,,	9-218
149.	శబ్దరత్నాకరము.		పుట. 84
150.	హరివంశము.	ఉత్తర.	5-68
151.	,,	,,	7-44
152.	నృసింహపురాణం		2-107
153.	హరివంశము.	పూర్వ.	5-160
154.	,,		5-161
155.	,,		5-162
156.	,,		6-79
157.	,,		6-61
158.	,,		6-64,68
159.	నృసింహపురాణం		4-19
160.	హరివంశము.పూర్వ.		5-224
161.	నృసింహపురాణం.		3-123
162.	,,		3-125 నుండి 128
163.	,,		3-84
164.	,,		5-104
165.	,,		5-105
166.	,,		5.107
167.	హరివంశము.	ఉత్తర.	6-241
168.	,,	,,	6-242
169.	,,	పూర్వ.	3-188, 9, 190
170.	,,	,,	6-111
171.	నృసింహపురాణం		3-84
172.	,,		1-47
173.	,,		1-52
174.	,,		2-77

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

175.	నృసింహపురాణం		2-82
176.	,,		2-83
177.	,,		3-103
178.	,,		2-102
179.	హరివంశము.	పూర్వ.	7-119
180.	,,		6-61
181.	,,		6-104
182.	,,		7-145
183.	,,		6-95
184.	నృసింహపురాణం		2-127
185.	,,		2-102
186.	,,		3-64
187.	హరివంశము.	ఉత్తర.	3-29
188.	,,	పూర్వ.	5-51
189.	,,	,,	6-104
190.	నృసింహపురాణం.		2-82
191.	హరివంశము.	పూర్వ.	6-60
192.	నృసింహపురాణం.		2-82
193.	,,		3-64
194.	హరివంశము	పూర్వ.	6-60
195.	,,		6-71
196.	నృసింహపురాణం		5-113
197.	,,		1-34
198.	,,		1-40
199.	,,		1-75
200.	,,		1-78
201.	హరివంశము.	పూర్వ.	6-109
202.	నృసింహపురాణం.		3-78
203.	హరివంశము.	పూర్వ.	7-53

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

204.	హరివంశము.	ఉత్తర.	1-111
205.	,,	పూర్వ.	5-211 నుండి 231 దాకా
206.	తెలుగులో హరివంశములు.		పు. 254
207.	నృసింహపురాణం		2-83
208.	హరివంశము.	పూర్వ.	6-148
209.	,,	,,	8-184
210.	,,	ఉత్తర.	6-266

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5

ఎఱ్ఱననాటి సమాజంలో స్త్రీ

5. ఎఱ్ఱనరచనలు ఆధారంగా నాటిసమాజంలో స్త్రీస్థానం తెలుసుకొనే ప్రయత్నం ఈ అధ్యాయంలో జరుగుతుంది. కన్యగా, వధువుగా గృహిణిగా, తల్లిగా స్త్రీస్థానం ఏమిటి? ప్రతివ్రతాతత్వం ఏమిటి? స్త్రీకి నాటి సంఘంలో ఉండేభద్రత ఏపాటిది? అనేప్రశ్నలకు సమాధానాలు ఈ అధ్యాయంలో తెలుసుకుందాం.

5.1. కన్యశుభలక్షణాలు : సౌకుమార్యమైనఅవయవకల్పనం, లావణ్యంతో కూడినసౌంధర్యం, సౌభాగ్యాన్ని సూచించే సరసరేఖాక్రమం, సౌశీల్యానికి తోడుగాఉండే ఆభిజాత్యస్థితి కన్యాశుభలక్షణాలుగాఎఱ్ఱన నాటిసంఘంలో పరిగణింపబడేది. అందుకు క్రిందిపద్యంసాక్షి. రుక్మిణీదేవి ఆనందరుచిరమూర్తి.

'సౌకుమార్యమునకు సౌకుమార్యస్ఫూర్తి గలిగించు నవయవ
కల్పనంబు
సౌందర్యమునకు సౌందర్యసంపద యొదవించు లావణ్యయోగ
మహిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌభాగ్యమునకు సౌభాగ్యవిభవంబు గావించు సరసరేఖాక్రమంబు
సౌశీల్యమునకు సౌశీల్యకలనంబు నందించు నాభిజాత్యస్థితియును

దనకు నైజంబుగా నొప్పు ధన్యజన్మ'.[1] రుక్మిణీదేవికి కన్యకు ఉండవలసిన అన్నిశుభలక్షణాలు ఉన్నాయి. కాబట్టే 'ధన్యజన్మ'గా రూపించబడింది.

కన్య ఎలాంటిది కాకూడదు? అన్న ప్రశ్నకు కూడా ఎఱ్ఱనరచనల్లోనే సమాధానంలభిస్తుంది. కన్యారతి తగదని, పెళ్ళికాకముందే తల్లిఅవడం దూష్యంఅని, గుప్తంగా ఉంచవలసినవిషయమని ఎఱ్ఱన భావన. నాటిప్రజలఅభిప్రాయం కూడా అదే.

సంస్కృతమహాభారతంలో కుంతీసూర్యులసమాగమం వర్ణింపబడింది. కానీ ఎఱ్ఱన అనువాదంలో 'సూర్యుండు తత్సమాగమంబునం బ్రీతుండయి' అని ఒక్కముక్కలో తేల్చేశాడు.[2] కన్యారతిని వర్ణించడం ఎఱ్ఱనకు ఇష్టంలేదు. నాటి సంఘానికీ ఇష్టంలేదు. సూర్యుడు కుంతితో 'మత్సమాగమమున మదిరాక్షి! నీకు కన్యావ్రతంబు చెడదు, నందనుండు నధికతేజుండుదయమగు, నిన్నులోకనిందయును బొందకుండు'నని చెపుతాడు.[3] సాధారణంగా లోకంలో కన్నెరతికిగాని, తల్లికావడానికి గాని పెళ్ళికాకుండా అనర్హురాలు. ఆమె కన్నెరికంచెడితే పతితగా లోకనిందపడకతప్పదు. ఈ సందర్భంలో మాత్రం అలాజరగదు. అని సూర్యుడు వరమిచ్చాడు. కుంతీగర్భవిషయం, ఆమె పుత్రుని గన్నవిషయం గోప్యంగాఉండాలని ఎఱ్ఱనభావించాడు కుంతీగర్భం పెరుగుతున్నా ప్రభాకరునిమహిమతో లోకవిదితంకాలేదని, ఆవిషయం దాదికూతురు ఒకదానికే తెలుసునని, కుంతి రాత్రివేళ కొడుకునుకన్నదని ఎఱ్ఱన అమూలకకల్పనచేశాడు; ఇదంతా కర్ణజననంగుప్తతను కాపాడడానికే.

5.2. వధువు: వధువుగా అలంకరింపబడిన రుక్మిణిని, శైబ్యను ఎఱ్ఱన వర్ణించాడు. దీన్ని ఎఱ్ఱననాటి రాజకన్యలవధూ అలంకరణగా మనం భావించవచ్చు. రుక్మిణికి అలంకరణలు ఎలా ఉన్నాయి? లాలితపర్జన్య లక్ష్మిని విభూషించిన నవమేఘపంక్తుల్లాగా. శారదరాత్రిని ప్రకాశించే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాకాసుధాకరప్రభల్లాగా. అశోకవల్లరిని అలరించే వసంతసంపదల్లాగా, ప్రభాత పద్మినినిపాటించే బాలారుణోదయతేలల్లాగా మోహనమంత్ర దేవతనుప్రసన్నజేసే సాధకునిసాధనశ్రీల్లాగా ఉన్నాయి.[4]

జ్యామదుడు నర్మదామృత్తికావతీనదుల ఉపాంతదేశాలపై దాడిచేశాడు. జనంకాందిశీకులైపరుగెత్తారు. ఒకకన్నెపిల్లఒంటిగా చిక్కిపోయింది. భయపడినప్పటిఆమెచేతలు వితతభద్రలక్షణాలై కనిపించాయి రాజుకు. ఆమె కాటుకకన్నీరు కస్తూరికాపత్రకాంతకపోల కాంతిని పెంచింది. వీడినపెన్నెఱివేణి విచిత్రనవాభ్రమై కమ్మవిరులు కురిసింది తూగాడేవియ్యెద మన్మథవైజయంతి అయింది. గరుపారు నెమ్మేను చైత్రకోరకితలతలాగా వుంది.[5]కన్నెపిల్ల భయంతోఉండేవిధం ఆమెను అలంకరించుకున్నవధువుగా చేసింది.

1. కన్యాశుల్కం : ఎఱ్ఱన రెండుమూడుచోట్ల కన్యాశుల్కంగురించి పేర్కొన్నాడు. సప్తవృషభాల్ని, 'మర్దింపనోపిన వాఁడొక్కరుండయిక్కన్నియ కరపంకజం బాక్షణంబ కైకొనువాండని'కుంభకుడు నీలపెళ్ళికి కన్యాశుల్కంగా ప్రకటించాడు. ఇది 'జనకుండు జానకీశుల్కంబగు శంకరశరాసనదమనంబు దాహరించిన విధం'గా ఉంది అని ఎఱ్ఱన మాటలు.[6] కృష్ణుడు సప్తవృషభాల్ని చంపినతర్వాత కుంభకుడు కన్నియను తీసుకొనివచ్చి'ఇది వీరవద్భుజవీర్యశుల్కమై నీకు చేరింది, పరిగ్రహించు! అన్నాడు.[7]

2. అరణం : కుమార్తెకు పెళ్ళిచేసి తనకున్న ధనం,భూమి,గోవులు లాంటివి అరణంగా తండ్రిఇవ్వడం అనేఅంశాన్ని ఎఱ్ఱన వర్ణించాడు. కుంభకుడు నందున్తో 'వేలు పదివేలు లక్షలు నీలకునరణంబుగాఁగ నీయింటికి మేలుగనిచ్చెద గోవుల'నన్నాడు.[8] అవి తమకు దండిగా ఉన్నాయని 'నీయిచ్చినధనంబులు మాకువచ్చినయవి' అని నచ్చ చెప్పాడు నందుడు.

3. పెళ్ళిలాంఛనాలు: వరునికి, అతని తల్లితండ్రులకు, బంధువులకు లాంఛనాలు ఇవ్వడం వధువుతండ్రి ఆచారంగా పాటిస్తాడు. 'నీళాస్వీకరణమహితుండయిన మాధవుననేకాభరణాంబరాదుల నర్చించి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యశోదానందగోపులకుఁ గట్టనిచ్చి, తక్కినగోపకుమారుల సంభావించాడు.[9]

5.3. గృహిణి : గృహిణిగా స్త్రీధర్మం ఏమిటో, ఆమె శుభలక్షణాలేమిటో ఎఱ్ఱన అక్కడక్కడా వర్ణించాడు. భర్తనిద్రనుండి మేల్కొనక ముందే గృహిణి నిద్రలేచి శుభలక్షణాల్తో కనిపించి భర్తను నిద్రలేపాలి. లక్ష్మీనారాయణులపరంగా ఈ అంశాన్ని వర్ణించాడు ఎఱ్ఱన.

'నెరసిన చిక్కని యిరుచన్నుగవచెన్ను పరిపూర్ణకుంభవిభూతి యనఁగ
చెలి క్రాలుకన్నులఁ బొలయుమెఱుంగులు కోలు నీరాజనలీలలనఁగ
జిగిమీఱు పలుచనిచెక్కుల చెలువంబు రమణీయదర్పణరచన యనఁగ
తళుకొత్తు చిఱునవ్వు తెలుపులసొంపులు పుష్పోపహారవిస్ఫూర్తి యనఁగ

తన మనోహరభావంబు దనవిభునకు
నుచిత మంగళ విధముల నుల్లసిల్ల
మున్న మేల్కని మున్నిటిముద్దుకూఁతు
రమరె నీలాబ్జమధుపగానములు చెలఁగ'[10]

అనుకూలగృహిణి భర్తను ఎల్లవేళలా అంటిపెట్టుకొని సుఖపెట్టాలి. వేమారెడ్డికి 'అనుకూలగృహిణిచాడ్పున నృపశ్రీ యెందుఁగదలక సకలసౌఖ్యముల' నొసగుతున్నది అని ఎఱ్ఱనపలుకులు.[11]

గృహస్థుడు, గృహిణి 'సమంచితాతిథిసేవనమున' తమజీవితం ధన్యంఅయిందని భావించే పంపాసరోవరం లాంటి వారు.[12]

భాండీరకం అనే మఱ్ఱిచెట్టు 'గృహస్థధర్మంబునుంబోలె నిరంతరశ్రాంతజనసమాశ్రయణీయంబు'గా ఉన్నదని ఎఱ్ఱన కల్పన.[13] ఇంటికి వచ్చిన అతిథులకు ఇష్టమృష్టాన్నాలు సిద్ధంచేసేబాధ్యత గృహిణిది. అతిథుల్లో స్త్రీలను గౌరవించే బాధ్యత కూడా ఆమిదే. కుంభకుని ఇంటికి యశోదానందులు రామకృష్ణులు వచ్చారు. నందగోపునికి కుంభకుడు అతిథిమర్యాదచేశాడు. 'యశోదయు ధర్మదచేత సత్కృతయయ్యె'నని ఎఱ్ఱన వాక్కులు.[14] ధర్మద కుంభకునిఇల్లాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భార్యాధర్మాల్లో రంభలాగా భర్తకు శయనసుఖం ఇవ్వడంఒకటి సతీపతుల శృంగారాన్ని ఎఱ్ఱన కొన్నిచోట్ల వర్ణించాడు. భర్తఆలింగన కేళికి తొందరపడేస్త్రీని వర్షాకాలవర్ణనలో ఎఱ్ఱన అభివర్ణించాడు.

'తెలినవ్వుల్ వెలిదమ్మి నెమ్మొగములం దీపార నేపారు చూ
పులు దారై మదలోల భృంగరచనల్ పొల్పార వీచి భుజా
వళి యాశ్లింగనకేళికుత్తల వడన్ వార్ధిందగం గూడుచోఁ
గలఁకల్దేఱె తనర్చె నేఱులు శరత్కల్యాణ కల్యాకృతిన్.'[15]

ఇందులో ప్రసన్నవదన అయినభార్య నవ్వుల్తో, వికసించిన ముఖంతో, శృంగారాన్ని కురిసే చూపుల్తో దర్శనమిస్తుంది.

వర్షాకాలంలో భార్యాభర్తల కౌగిళ్ళకు అంతులేదట.

'రేయును బవళును మెఱయుచు
మ్రోయు ఘనావళుల కలిమి ముద్దియలుదమాం
బాయక యుండఁగఁ బరిరం
భాయత భోగరుచులమరెనాత్మేశులకున్[16] అనివర్ణన.

హిరణ్యకశిపుడు త్రిలోకాల్ని గెలిచి వైభవంతో 'నిరంతరభోగ పరంపరారతిన్ దగిలి మనంబుగోరిన విధంబుల వేడ్కల తేలు తున్నాడు ధర్మపత్నితో.[17]

'నిరుపమభోగితల్పమున నిర్మలయోగ విశేషతలమైశరనిధి కన్యకామణి కుచద్వయకీలిత పక్షుఁడై మనోహర సుఖనిద్రనున్న కమలాక్షుఁడు'[18] భార్యాభర్తల అన్యోన్యతకు దివ్యాదర్శం.

5.4. తల్లి. జీవితంలో తల్లికావడం కంటె గొప్పఅదృష్టం స్త్రీమరొకటి ఉండదు. సంతానంకోసం నోములు,వ్రతాలు చేస్తుంది.కనిపించిన రాయిారప్పకూ మొక్కుతుంది.

కొడుకును బంగారుతోసమంగా చూస్తుంది. కృష్ణుడు మద్దిచెట్లను పడవేసినసంగతి గోపికలు యశోదతో చెప్తూ 'క్రమ్మనఁజని బంగారముఁ బోలెడు కొడుకున కేరూపుననైనఁబాపుమీ సంకటమున్' అంటారు.[19]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొడుకులు ఎందరున్నా తల్లికి తనివి తీరదు. రుక్మిణి కృష్ణుతో అంటుంది. 'తనయుల బ్రద్యుమ్నాదుల(గనియు(దనియదాత్మ కొడుకు గములను, నానాధనధాన్యంబులను దనిసిన జనములు లేరందురది నిజంబు'[20] 'అట్లగుట రూపసియు బలియుండును విద్యావినతుండును శ్రీమంతుడునునై తేజంబున నిన్ను(బోలు పుత్రునింక నొక్కని(గోరె దను'అంది.[21]

శిశువులపెంపకంలో తల్లి ఎంతోమెలుకువ చూపిస్తుంది. శిశువుకు పాలు తాగించడం స్నానంచేయించడం, అలంకరణచేయడంలాంటి పనుల్ని తల్లే స్వయంగా చేస్తుంది. పిల్లవాడికి కష్టాలు వస్తే విలవిల్లాడుతుంది. (తల్లిశిశువుకు పాలు తాగించే విధం శిశుపోషణ శీర్షికలో చెప్పబడింది)

తల్లిపాలు గొప్పదనాన్ని ఎఱ్ఱన నాటి ప్రజల్లో ఉండే నానుడి ఆధారంగా తెలిపాడు. 'బాలకచాల(జేపెనిదె నాపాలిండ్లు పెన్సోనలై పాలొక్కుమ్మడి గ్రమ్ముచున్నయవి నీభావంబునం దృప్తిగా(గ్రోలం జాలవె'[22] అంటూ యశోద'తల్లిచనుబాలు గ్రుక్కెడు తక్కినయవి పుట్టెడును నొక్కరూపన(గ భూమి(బరగు నొడువు బొంకయ్యెనా'[23] అని అంగలార్చింది.

కాళీయునిచేత చుట్టబడిన కృష్ణునిగురించి నందుడు ఇలా అంటాడు. నేను, చుట్టాలు ఇంత తెలవికలిగినకతన ఈ శోకప్రవాహాన్ని ఈదగలం. 'అక్కట! కొడుకు(జూచి పనవుతల్లి తల్లడము మాన్పంగ వశమె?' అని లోకంలోకూడా పుత్రశోకాన్ని ఎక్కువగాపొందేది తల్లే.

సుతవతిఅయినస్త్రీతో మర్యాదగా ప్రవర్తించాలి. ద్రౌపది సైంధవుతో 'సుతవతిని ధర్మవతి నన్ను నితరకాంత(గా(గ(దలచి పెక్కులు పల్క(గాదు నీకు'[25] అంటుంది.

5.5. పతివ్రతాతత్వం: ఎఱ్ఱన కొన్నిచోట్ల పతివ్రతాధర్మం పేర్కొన్నాడు.

సీత రావణునిచెరలోబడి 'సంతతభర్తృ ధ్యానవివశయగుచు నుండె'ను.[26] దనుజాంగనలు చంపేస్తాం, తినేస్తాం అని బెదిరిస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలాగేచేయండి. నేను 'రాముఁదప్ప నొండొక పురుషుఁ జిత్తమునఁ దలంప నింత నిజము; నాకు జీవితేచ్ఛలేదు' అంటుంది.[27] నా బుద్ధి నీ చరణ స్మరణం తప్ప మరేదీ భావించదు[23] అంటుంది రామున్తో. పై ఉదహరణలు ఆధారంగా భర్తను తప్ప పరపురుషుని మనస్సులో కూడా భావించనిస్త్రీని పతివ్రతగా చెప్పుకోవచ్చు.

ఎంతక్రూరుడైనా, శాంతుడైనా భార్యకు అత్యంతబంధువు భర్తే. అతన్ని అతిక్రమించి వచ్చేసతికి శుభాలుకలుగవు. నీభర్తవద్దకి వెళ్ళిపో! అని సంజ్ఞాదేవితో తండ్రిచెప్పి భర్తవద్దకు తిరిగిపంపాడు. ఇది ఎఱ్ఱన నాటిధర్మం.

భర్త తనమీద కోపించి ఏంచేస్తాడో అని భార్య భయపడుతూ ఉంటుంది. తనద్వారా పొరపాట్లు జరగకుండా జాగ్రతపడుతూ ఉంటుంది. బండికింద పక్క వేసి కృష్ణుని పడుకోబెట్టి నీళ్ళు తేవడానికి నదికి వెళ్ళింది యశోద. తిరిగివచ్చేవేళకు బండితలకిందులైంది. క్షేమంగా ఉన్న బాలునెత్తుకుని ముద్దాడుతూ తాను అలావెళ్ళడం తప్పని, కృష్ణునితండ్రివచ్చి 'ఎన్నితెఱంగులం బఱుపఁడింతయుఁజూచి తనర్చు నల్క తోన్'[30] అని, బండివిషయం ఏమి చెప్పేది? నామీద నిందపడుతుందిగదా అని భయపడుతుంది.

భర్తకోసం, పిల్లలకోసం పిండివంటలు చేసి దొంతిలో దాచింది ఒకగోపిక. ఏమాత్రం మిగల్చకుండా తినేశాడు తుంటరికృష్ణుడు. 'మగఁడింక నన్ను సైచునె దిగవిడుచుంజంపుఁ గాక'[31] అంటున్నది ఆమె. తానుచెప్పినా నమ్మడుఅని అంగలార్చింది. ఎఱ్ఱననాటిసంఘంలో గృహిణులు భర్తఇంట్లో ఉంటేనే గౌరవంఅని, భర్తభయం బాగాఉండేదని, తప్పనుకుంటే భార్యను ఇంటినుండి తరిమివెయ్యడం, లేదా చంపడం చేసేవాడని తెలుస్తుంది.

5.6. స్త్రీఅభద్రత: కొన్నికొన్నిసందర్భాల్లో స్త్రీకి భద్రతలేదని ఎఱ్ఱన రచనలద్వారా తెలుసుకోవచ్చు. నరకుడు దేవలోకం ఆక్రమించి అనుచరుల్ని ఆజ్ఞాపించాడు. రాక్షసులు 'సకలదిక్కులం జరించి సర్వ జీవులకుం బరిపీడనంబు గావించి........ సమంచిత రూపవిభవాభిరామలగు రామలం జెఱలుదెచ్చి'[32] నరకునికి అప్పగించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్యామదుడనేరాజు దాడిచేసినపుడు రాజులు 'అత్యాతురులై కళత్ర తనయాప్త సుహృద్రథ వాజి వారణవ్రాతము లుజ్జగించి'[33] పారిపోయారు. ఒకకన్నె ఎక్కడికీ వెళ్ళలేక చిక్కపోయింది.[34]

భర్త చనిపోతే రాజస్త్రీలు కూడా అనాథలుఅయినట్లు శోకిస్తారు. కంసునిభార్యలు కంసునిశవంపైబడి, 'అనదలమైతిమి' అని దుఃఖించారు.[35] జరాసంధుడు కంసుడు తనఅల్లుడని, 'గాదిలికూఁతులు విధవలై శోకాగ్ని వేగుచుండ నింతకాలంబు నేనశక్తుఁడుగానుండితి' నని దూతల్తో చెప్పి కృష్ణునివద్దకు పంపాడు.

పైసంఘటనల్ని చూసినపుడు రాజులు శత్రుపురాలపై దాడిచేసి వార్ని ఓడిస్తే ఆపురస్త్రీలకు రక్షణలేదని, విధవలకు సంఘంలో భద్రత లేదని ఎఱ్ఱన తనకాలంనాటి స్త్రీ అభద్రతకు తెలిపినట్లయింది.

సూచికలు

1.	హరివంశము.	ఉత్తర.	3-164.
2.	Acrifical study of Errapreggaola's works	P.	264
3.	ఆంధ్రమహా భారతము. అరణ్య		7-338
4.	హరివంశము.	ఉత్తర	3-68.
5.	,,	పూర్వ	3-129
6	,,	,,	6-146
7.	,,	,,	6-170
8.	.,	,,	6-173
9.	,,	,,	6-171
10.	నృసింహపురాణము.		1-72
11.	హరివంశము	పూర్వ	1-13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12.	ఆంధ్ర మహాభారతము.	అరణ్య	6-364
13.	హరివంశము.	పూర్వ.	6-183
14.	,,	,,	6-139
15.	,,	,,	7-112
16.	,,	,,	6-114
17.	నృసింహపురాణము		3-61
18.	,,		1-71
19.	హరివంశము	పూర్వ	5-248
20.	,,	ఉత్తర	5-115
21.	హరివంశము	ఉత్తర	5-116
22.	,,	పూర్వ	5-237
23.	,,	,,	5-238
24.	,,	,,	7-35
25.	భారతము.	అరణ్య	6-156
26.	,,	,,	6-390
27.	,,	,,	6-392
28.	,,	,,	7-162
29.	హరి వంశము.	పూర్వ	1-177
30.	,,	,,	5-178
31.	,,	,,	5-225
32.	,,	ఉత్తర.	4-48
33.	,,	పూర్వ	3-126
34.	,,	,,	3-129
35.	,,	,,	9-165
36.	,,	ఉత్తర	1 8.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముందుచూపు

ఈ గ్రంథంలో చర్చించిన చాలావిషయాలు ఎల్లిననాటి సమాజాన్ని చిత్రిస్తాయనడంలో సందేహంలేదు. ఇలానే నన్నయ్య నుండి ప్రాచీన కవులందరి రచనల్లోని సాంఘికఅంశాల్ని వెలికితీయాల్సిన అవసరం ఎంతైనాఉంది. తెలుగులో సాహిత్యవిమర్శచాలామట్టుకు రచనల్లోని సొగసుల్ని వెలికి తీసేది. ఇలాంటి విమర్శ ఎక్కువగానే వచ్చింది. కొంతకొంత భాషావిమర్శకూడా- ప్రాచీనకావ్యసాహిత్యంపై వెలువడింది.

కానీ, వందలాది తెలుగుకావ్యాల్లో అసూర్యంపశ్యగా దాగిఉండే సంఘాన్ని వెలికితీయడం సాహిత్యవిమర్శకాదా? యేధావులూ, విమర్శకులూ ఆలోచించాల్సినవిషయంఇది. తెలుగుకావ్యాలు సమకాలీన సమాజాన్ని చిత్రించలేదు-అన్న అపప్రథను తొలగించేందుకయినా విమర్శకులు బద్ధకంకణులుకావాలి. ఇది నేటి సామాజికఅవసరం కూడా. ఇందుకోసం సమకాలీనశాసనభాషను కూడా వినియోగించుకోవచ్చు.

ఇలా ప్రతికావ్యంలోని సాంఘికఅంశాల్ని వింగడించు కుంటూ పోయి అవన్నీ కలిపిచూస్తే పదకొండోశతాబ్ది నుండి 19వ శతాబ్ది చివరిదాకా విలసిల్లిన తెలుసమాజత్రివిక్రమావతారం దర్శనమిస్తుంది.

వామనావతారంగా ఉండే 'సాంఘిక చరిత్ర' త్రివిక్రమావతారంగా మనం చేయుగలమా? ఆలోచించండి…….

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపజీవ్య రచనలు

1.	అప్పారావు. వడ్డాది	రెడ్డిసంచిక (1947)
2.	ఎఱ్ఱన	1. ఆంధ్ర మహాభారతము (1971) (అరణ్య పర్వము) 2. నృసింహపురాణము (1960) 3. హరివంశము (1947)
3.	కళావతి. వి	తెలుగులో వైష్ణవక్షేత్ర మాహాత్మ్య కావ్యములు - అనుశీలన (1988)
4.	గోదావరీబాయి. యస్	ఎఱ్ఱయ తీర్చిన హరివంశము(1985)
5.	చెంగారెడ్డి, డి	కవిత్రయ భారతం - రాజనీతి (1989)
6.	జ్ఞాన సూర్యన్, పి	Saivite Hinduism-A Primer for beginners (1982)
7.	నరసింహారెడ్డి, పి.	1. తెలుగు సామెతలు - జనజీవనం (1983) 2. ప్రాచీన తెలుగుకావ్యాల్లో తెలుగు నాడు. (1984)
8.	ప్రతాపరెడ్డి, సురవరము	ఆంధ్రుల సాంఘిక చరిత్ర
9.	యశోదారెడ్డి, పి	తెలుగులో హరివంశములు(1978)
10.	రఘోత్తమరావు. ఎ (సం.)	ఎఱ్ఱన సాహిత్యలహరి (1983)
11.	రాధాకృష్ణ, బి.	ప్రాచీనాంధ్రశాసనములు (1971)
12.	రామచంద్ర, వి.	A critical study of Errapreggada's Works
13.	లక్ష్మీరంజనం. ఖండవల్లి బాలేందుశేఖరం. ఖండవల్లి	ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి(1951)
14.	వరదరాజాచారి. వి	Agamas & South Indian Vaisvavism (1982)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15. వెంకటరంగయ్య, మామిడిపూడి (అను)	కౌటిల్యుని అర్థశాస్త్రము
16. వేంకటసత్యరామారావు, నండూరి	ఆంధ్రసాహిత్యము-సాంఘిక జీవన ప్రతిఫలనము (1979)
17. వేంకటేశ్వరశాస్త్రి, మామిళ్ళపల్లి.	అహోబలక్షేత్రమహాత్మ్యము(1985)
18. శ్రీహర్, ఆర్	సంకేతపదకోశము (1973)
19. సత్యనారాయణశర్మ, తేరాల	రెడ్డిరాజ్య చరిత్రము (1973) (1325 - 1448 AD)
20. సీతాపతి, పి	Sri Ahobala Narasimha Swamy Temple (1982)
21. సోమశేఖరశర్మ, మల్లంపల్లి	History of the Reddi Kingdoms (1948)

9713

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY

	Signature	Date
Access on		18/8/54
Class on		
Cat on		
Tag etc.		
Filing		
E.A.R.		
Any other		
Checked		

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎల్లన జనజీవన చిత్రణ

—డా॥ పాపిరెడ్డి నరసింహారెడ్డి

....

ఈ రచయితవే

అచ్చయినవి

1. ఆముక్తమాల్యద పదప్రయోగసూచిక
2. తెలుగు సామెతలు—జనజీవనం
3. ప్రాచీన తెలుగు కావ్యాల్లో తెలుగునాడు
4. భావవిహంగాలు (కవితలు)
5. పోషణ, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత (సందేశగేయాలు)
6 A linguistic study of **Amuktamalyada**
7. ప్రాచీనాంధ్ర కావ్యాల్లో కృతికర్త-కృతిభర్త
8. పూర్వాంధ్ర కవుల దృష్టిలో కవిత-కావ్యం
9. ప్రాచీనాంధ్ర కవుల కవి పండితస్తుతి-కుకవినింద

అచ్చులో...

1. అన్నమయ్య—హరిభక్తి
2. ప్రాచీనాంధ్ర కవుల ఇష్టదేవతాస్తుతి
3. దేశీయ విద్యావిధానం-విశ్వనాథ

ప్రతులకు

శ్రీమతి. పి. ప్రభావతమ్మ

15-89(1), పద్మావతీనగర్

తిరుపతి - 517 502.

వెల. రూ॥ 30/-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar